స్థాపకుడు
వి. వి. రాఘవయ్య

మేనేజింగ్ ఎడిటర్-
లీలావతి రాఘవయ్య

సంపుటి 23 జూన్-86 సంచిక 5

ఈనెల ప్రత్యేక నవలానుబంధం

ది విజిటర్

ఆంగ్లమూలం **రోల్డ్ డాల్**

తెలుగు అనువాదం వీరభద్రరావ్ పమ్మి

ఈ నెల ముఖచిత్రం: జితేంద్ర, శ్రీదేవి

జ్యోతి పో. బా. నెం. 1824. హైదరాబాదు-20. ఫోన్ — 61180

తెయగులీన తెలుపు, మిరుమిట్లు మెరుపు.



బిజ్ ఉచితం
500 గ్రాం. 4 ట్రిలో బిళ్ళలు కొంటే



క్రొత్త నీలి ట్రిలో డిటర్జెంట్ బిళ్లది ముందుకన్న సుందర రూపం. ఒక్క ఉతుకులోనే ఎన్నో ఉతుకుల తెల్లదనం. ఆ బట్టలు చూసినవారు ఇది తెలుపా లేక మెరుపా అని తికమక పడవలసిందే!

త్రివిధ చర్యగల సాటిలేని నీలి ట్రిలో తడిసినా సరే ముద్దయిపోదు. ఇందుచేత ఇది అంతగా అరిగిపోక, మరింతగా మన్నుతుంది. ఇతర ప్రముఖ డిటర్జెంట్ బిళ్లలకన్న ఇది 30 శాతం చౌకైనది. ఇక దీని ఉతుకులో ఎంత కాంతి వస్తుందంటే, అది తెలుపా లేక మెరుపా అని సందిగ్ధంలో పడవలసిందే!

మీరు కూడా నేడే ట్రిలో వాడండి, మెరిసిపోండి!

క్రొత్త ట్రిపుల్ ప్లస్ ట్రిలో నీలి డిటర్జెంట్ బిళ్ల

Godrej ఉత్పాదన

CHAITRA-B G 395 TEL



గోద్రెజ్ వారి విశిష్టఉత్పాదన మార్వెల్.

గోద్రెజ్ సోప్స్ (ప్రై) లిమిటెడ్ వారి మరో క్రొత్త విశిష్ట ఉత్పాదన-మార్వెల్.

మార్కెట్లో ఉన్న ఏ ఇతర సబ్బుకన్నా కూడా మూడింతలు ఎక్కువ కొబ్బరి నూనె మరింత క్రొవ్వు (చర్మం పొడిగా కాకుండా ఉంచేందుకు) అద్భుతమైన సువాసన తోనూ తయారు చేయబడిన మార్వెల్ సబ్బు ప్రఖ్యాతి గాంచిన విదేశీ "కామే" సబ్బుతో పోల్చ బడుతోందని ఇటీవల జరిపిన మార్కెట్ సర్వేలో వెల్లడయింది. సర్వేలో 61.2 శాతం గృహిణులు మార్వెల్ సువాసన మిగతా అన్ని సబ్బుల సువాసన కన్నా కూడా బాగున్నదని తెలిపారు.

హైదరాబాద్ విద్యానగర్‌లో 40రోజులపాటు జరిగిన శ్రీరామ పట్టాభిషేక మహోత్సవములో

హైదరాబాద్. విద్యానగర్‌లోని శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థాన ప్రాంగణములో మార్చి 12 నుండి ఏప్రిల్ 20 వరకూ శ్రీరామ పట్టాభిషేకమహోత్సవములు జరుపబడిన ఈ కార్యక్రమములు. జగద్గురువులు శ్రీపుష్పగిరి పీఠాధిపతుల సమక్షంలో ప్రారంభించ బడినవి. శ్రీ శనగల వెంకటప్పయ్యగారి ఆధ్వర్యంలో శ్రీ వి. పి. ఆర్. ఖిరళ్‌గారిచే ఈమహోత్సవములు నిర్వహించ బడినవి.

పాఠకులారా దీవించండి!

అవును. మీ అభిమాన మాసపత్రిక జ్యోతి 24 సంవత్సరాలు నిండి ఇరవై అయిదో ఏట అడుగిడుతున్న సందర్భంగా ప్రియ పాఠకులారా దీవించండి.

ఏ సంస్థ చరిత్రలోనైనా రజతోత్సవం ఓ అద్భుతమైన సంఘటన! అనుభూతి! ప్రతి వ్యక్తీ తనదంటూ ఓ ప్రత్యేకతను అలవర్చుకొని హృదయ సౌకుమార్యాన్ని పెంపొందించుకుంటూ జీవితంలో కదుగుపెట్టే అసలైన సమయం, వయస్సు ఇరవై అయిదో సంవత్సరం!

'జ్యోతి' ఈ అద్భుతమైన అనుభూతి అనుభవించటానికి పూర్తి కారణం మీరు.

ఒక పత్రిక చరిత్రలో ఇరవై అయిదేళ్ళలో ఎందరో పాఠకులు పత్రికను చదవడం, మానివేయడం సర్వ సాధారణం. కానీ జ్యోతి పాఠకులు మాత్రం జ్యోతితో విడదీయలేని అనుబంధాన్ని పెంచుకున్నారని మేము నిస్సందేహంగానూ, ఆనందంతోనూ చెప్తున్నాము.

ఇందుకు నిదర్శనం జ్యోతి అమ్మకాలూ, పాఠకుల సంఖ్యా! గత పదిహేను సంవత్సరాలలోనూ తెలుగు మాసపత్రిక లన్నింటిలోనూ అధికంగా పాఠకులు చదువుతున్నది జ్యోతి మాసపత్రికే అని బొంబాయికి చెందిన ఇండియన్ మార్కెట్ రిసెర్చి బ్యూరోవారు జరిపిన దేశవ్యాప్త సర్వేలలో తెలిపారు. ఇంతమంది పాఠకుల అభిమానాన్ని, అనురాగాన్ని సంపాదించుకోవాలంటే పాఠకుల అభిరుచులనూ, కోరికలనూ సదా గమనిస్తూ అందుకు అనుగుణంగా పత్రికను తీర్చిదిద్దితేనే సాధ్యమౌతుంది. అలా అని కొందరు పాఠకులు క్రైమ్ కథలు, ప్రేమకథలు, వయొలెన్స్ కథలు, శృంగారం ముసుగులో బూతు కథలు, చదువుతున్నారని, వారిఅభిరుచులకు అనుగుణంగా జ్యోతి ప్రవర్తించలేదు. అసభ్యతను, అసహజత్వాన్ని జ్యోతి ఎప్పుడూ ఆదరించలేదు.

ఉత్తమసాహిత్యం, హాయినిచ్చే వినోదంతో చక్కటి కొత్తదనమున్న ప్రయోజకరమైన సాంఘిక విషయాలకే జ్యోతి ప్రాధాన్యతనిచ్చింది. ఇస్తుందినూ. మీ అభిరుచులకు ఎప్పుడూ మొదటి స్థానాన్నిస్తూ మనసు చల్లబరిచే మన జ్యోతిలో ఇకముందు కూడా మీకేంకావాలో తెలియచేయండి. మీ కోరికలకు అనుగుణంగా జ్యోతిని మరింత ముద్దుముచ్చటగా తీర్చిదిద్దేందుకు మీ సలహాలు, సహకారం ఎప్పుడూ అందజేయమని కోరుతూ

మీ
జ్యోతి.

ఉత్తరాలు

ఆర్యా,

సీరియల్ కథ వున్న పేజీ వెనకాల గళ్ళనుడికట్టు వేయటంలో మీ ఉద్దేశ్యమేమిటి? ఏదైనా అడ్వర్‌టైజ్‌మెంట్ వేసి పేజీ వృధాకాకుండా చూడండి.

ఎమ్మెల్ కాంతారావు
విజయవాడ.

రాబందుల రెక్కల చప్పుడు-భయంకరంగా వినిపిస్తోంది. రాక్షసుడు హైలెట్ 'హైజాక్' గ్రేట్.

మేజిక్ రాజా-కోమలి
గోదావరిఖని.

ఆరుద్ర గళ్ళనుడికట్టు 24
అయ్యో ఆరోరుద్రా
అయ్యయ్యో రెండు, మూడు, ఆపైన
నాల్గున్
ఇయ్యవు నిలువుల క్లూలను
ఇయ్యక పూరింపగలడె ఈశ్వరు
డైనన్?

ఆరుద్ర నుడికట్టు
క్లూలేని కనికట్టు
సాల్వ్‌చేస్తే ఒట్టు
ఓ కూసలమ్మ

కె. యస్. ఆర్. శర్మ
విజయవాడ-9

యండమూరి 'రాక్షసుడు' రాక్షసంగానే ఉన్నాడు. కాకపోతే "ఫియట్ కారులో కొడుకుని ఉద్యోగపు ఇంటర్వ్యూకి తీసుకు వచ్చిన తాండ్రిని వెనుక బడిన వాడుగా గుర్తించం" అని చెప్పడానికి, ఎన్ని గుండెలుండాలి? ఇట్లాంటి మంచి మాటచెప్పే ధైర్యం మన రాష్ట్ర పతులకు మరో పాతికేళ్ళ తర్వాతనన్నా వస్తుందా?

అట్లాగే....మన బూటకపు సెక్యులరిజం, సోషలిజాలపై యండమూరి పెద్ద దెబ్బనే కొట్టారు-వాస్తవికంగా-కువిమర్శగా కాకుండా—

"కాలే కడుపులున్న దేశాన్ని పాలిందడానికి కార్ల్‌మార్క్స్ తెలియ నక్కర లేదు. కాగల కార్యమేదో కాస్త నిజాయితీగా ఆలోచిస్తే చాలు. వ్యవస్థ మారితే-

—చార్మినార్ ప్రాంతపు ఓట్లకోసం టోపీ పెట్టుకు వెళ్ళనవసరం లేదు.

—ముస్లిం ఓట్లకోసం ప్రధానమంత్రి పార్లమెంటులో విడాకుల చట్టం మార్చ అవసరం లేదు...

నిజం. నిజం. యివన్నీ నిజంగా నిజమైన మంచి విషయాలు.

అందంగా చదివించే నవలలో యిట్లాంటి నిజాలు పొందుపరుస్తున్న యండమూరికి హాట్సాఫ్ -

ఆర్. యస్. కె. మూర్తి
మచిలీపట్నం.

జ్యోతి మాసపత్రిక నేను చిన్నతనం నుంచి చదువుతున్నాను, అంటే జ్యోతి 75 పైసలు ఉన్నప్పటినుండి.

జ్యోతి నా అభిమాన మాసపత్రిక. కాని యిప్పుడు జ్యోతిలో అంతకు ముందెన్నడూ దొర్లనంత భారీగా అచ్చుతప్పులు దొర్లుతున్నాయి.

బాగా ఆకలిగొన్నవాడు భోజనానికి ఉపక్రమించగానే, ప్రతి ముద్దకోరాయి పంటికింద పడినంత బాధగాఉంది. తగిన శ్రద్ధ వహించగలరు.

అసలే ఆరుద్ర-పైగా ఆరుద్రకూర్చిన ప్రహేళిక - అందులోనూ అచ్చుతప్పులు దొర్లితే, జుట్టు పీక్కోవడంతప్ప మరో

మార్గంలేదు.

ఇకపై అచ్చు తప్పులు దొర్లవని ఆశించవచ్చా?

రాజకుమార్ మెహ్రా
బాపట్ల.

రాక్షసుడు నిజంగా రాక్షసుడిలానే విజృంభించాడు. భాస్కర్‌గారి సీరియల్ కూడా బాగుంది. ఇక పోతే కథల్లో లీల గారి అభిమాని బాగుంది. నవలాను బంధంలో ప్రేమలో దోమలు బాగా నవ్వొచ్చింది.

వి. సుమిత్ర
పేకులపల్లి.

"హ్యూమరాలజీ" ఫీచర్ వినోదంతో పాటు విజ్ఞానాన్ని కూడ అందిస్తోంది. రచయిత శ్రీ శాయిగారికి, ముఖచిత్రాల్ని అందంగా తీర్చిదిద్దుతున్న ఎడిటర్ గారికి ధన్యవాదములు.

బిక్కనూరి రాజేశ్వర్
పానకల్.

మీరు ఈనెల ప్రచురించిన నవలాను బంధం బాగుంది కాని దానిని బోనస్ బుక్‌గా ప్రచురించక పోవడం ఏమీ బాలేదు. విడిగా నవలానుబంధం ప్రచు రిస్తే మేము జాగ్రత్త చేసు కోడానికి బాగుంటుంది. దయచేసి ఇకముందు నవ లానుబంధాలను ఇదివరకులా విడిగా ప్రచు రించండి.

వి. శ్రీరామచంద్రమూర్తి
గుంటూరు.

అభిమాన జ్యోతికి
అభివందనాలు.

సీరియల్స్‌లో అగ్రతాంబూలం వహి స్తున్న రాక్షసుడు క్షణాక్షణం సస్పెన్సు తో సాగిపోతూ నేటి కుటిల రాజనీతిని బట్టబయలు చేస్తున్నది. ఇంతగొప్పగా వ్రాస్తున్న మా యండమూరి గారికి నా కృతజ్ఞతలు.

శాయిగారి సీరియల్ రాబందుల రెక్కల చప్పుడు కూడా రాజకీయాలను (నాటివి, నేటివి) ఇంత చక్కగా తెలియ జేస్తున్నందుకు వారికి నా అభినందనలు.

కథల సంఖ్య ఇంకా, పెంచితే బాగుంటుంది, ఈనెల కథలు గ్యాస్ గ్యాస్, మరియు పునరావృతం బాగున్నాయి. "హ్యూమరాలజీ" గూర్చి చెప్పేపని లేదు అది హైలైట్.

నవలానుబంధం సైజు మార్పు కావా లని కోరిక. ఇదేభావాన్ని ఎప్పటి నుండో వ్యక్తం చేయాలను కొంటున్నాను.

ఈ భావాన్నే కె. దామోదర్‌రెడ్డి గారు వెలిబుచ్చేరు. ఇదిసబబైన కోరిక నవల అనుబంధాన్ని భద్ర పర్చుకొనే విధంగా మారుస్తారని ఆశిస్తున్నాను.

ఎప్పుడూ పాఠక లోకాన్ని తన దైన శైలితో, కొంగ్రొత్త దనంతో ఆకట్టు కుంటూ, ఉత్కంఠతను గొలిపే శీర్షిక లతోమాహృదయాల్లో కలకాలం
నిలిచి పోవాలని ఆశిస్తూ-

—వేదాంతంసురేష్‌బాబు
న్యూమాజిరి (మహారాష్ట్ర)

జ్యోతిలోని సీరియల్స్ అన్నీ ఎంతో రమ్యంగా హృద్యంగా, కళ్ళకి కట్టినట్లు సాగుతున్నాయి. రచయిత (త్రి) లకి అభి నందనలు! కథలు కూడా జ్యోతిస్థాయికి తగ్గట్టుగా వుంటున్నాయి. మేనెల హ్యూమ రాలజీ ద్రాష్టో పాఖ్యానము, సరదాగా చదువుకోడానికి పర్వాలేదు! కాని బ్యాంకు సిబ్బందిని కొంచెం కించ పరచేలావుంది. ఏదైనా వెరైటీ రచన లందించటంలో 'జ్యోతి' సాటి లేని మేటి పత్రిక!

వేదుల పార్వతి.
హైదరాబాద్ ●



కళాసరస్వతిచే కళాస్రష్టలకు సత్కారం.

మద్రాసు తెలుగు అకాడెమీవారు ఉగాది రోజున దేశంలోని వివిధ రంగాల్లోని నిష్ణాతులైన మహా మహులను 'ఉగాది వెలుగులు' పేరిట సత్కరించారు.

అతి క్లిష్టమైన తెలుగు పత్రికారంగలోని ఏకైక మహిళా సంపాదకురాలు శ్రీమతి వి. లీలావతి రాఘవయ్యా, ప్రముఖ చలనచిత్ర నటి శ్రీమతి అంజలీ





దేవి, భారతీయ భాషలన్నింటి లోనూ పాడిన వాణీ జయరాం, భరత నాట్య మయూరి డా॥ పద్మాసుబ్రహ్మణ్యం, ఆధునిక నవలా రచయిత్రి వాసిరెడ్డి సీతాదేవి, జానపద సంగీత నిధులు అనసూయాదేవి, వింజమూరి సీత, చిత్ర నటి శ్రీమతి నిర్మల, కర్ణాటక సంగీత ఝరి శ్రీమతి డి. కె. పట్టమ్మాళ్ అవార్డులు స్వీకరించిన ప్రముఖులు.

ఈ అవార్డులను అకాడెమీ అధ్యక్షులు శ్రీ మంగళంపల్లి బాలమురళీకృష్ణ అందచేశారు.



హ్యూమరాలజి : 41

ఈ మధ్య మా కాలనీలో అందిరికీ "తెలుగు తనం" మరీ ఎక్కువగా వంట బట్టేసింది. ఓ పక్క అన్నగారు బలవంతంగా ప్రతి పదానికి ముందు "తెలుగు" పదాన్ని చేరుస్తోంటే మా వాళ్ళకు మరింత ఉత్సాహం పెరిగిపోయి తెలుగుగాలి, తెలుగునీరు, తెలుగువెన్నెల, తెలుగు చీకటి, తెలుగు వాన, తెలుగు మబ్బులు, తెలుగు చందమామ, తెలుగు ఎండ అంటూ మరింత ముందుకెళ్ళిపోయారు.

మా కాలనీ కల్చరల్ సెక్రటరీ పార్వతిదేవి ఇదే అదనుగా తీసుకుని అడపా దడపా తెలుగు సంస్కృతి మీద మీటింగులు పెట్టి శాయిరామ్‌కి కూడా మైక్ దొరక్కుండా లెక్చర్స్ ఇస్తోంది, "మన తెలుగుకి శ్రీ కృష్ణదేవరాయల తర్వాత ఇన్ని సంవత్సరాలకు మళ్ళీ ఇప్పుడు ఆదరణ లభించింది. అందుకే అన్నగారు శ్రీ కృష్ణ దేవ రాయ ల తో సమానం" అందామె ఆరోజు మీటింగ్‌లో.

"ఆ మాట నిజమే కాని, మనం ఈ పార్టీని ఎన్నుకున్నది మనల్ని సక్రమంగా పరిపాలించడానికి అంతేగానీ తెలుగు భాషాభివృద్ధికోసం కాదుగదా!" అన్నాడు రంగారెడ్డి మధ్యలో లేచి నిలబడి.

దాంతో ఆడాళ్ళంతా రంగారెడ్డి మీద విరుచుకు పడ్డారు.

"మీ మగబుద్ధి అంతే! ఎవరన్నా పడి చావరు! అందరినీ విమర్శించేయటమే మీ పని! పాపం ఆ కాంగ్రెస్ వాళ్ళన్నంత కాలం వాళ్ళను చీల్చి చెండాడేశారు. తెలుగు దేశానికి ఓట్లు వేశారు. తెలుగుదేశం రాగానే దానికి ఛీ కొట్టారు. నాదెండ్ల భాస్కర్రావ్ వస్తే నానా గొడవ చేసి మళ్ళీ అన్నగారిని తెచ్చారు. అన్నగారొచ్చాక ఇప్పుడు మళ్ళీ క్రిటిసిజమ్ మొదలు—"

రంగారెడ్డికేం చెప్పాలో తెలీలేదు. సహాయం కోసం నావేపు చూశాడు. వెంటనే నేను అందుకున్నాను.

"మన దేశం ఇలా అఘోరించటానికి కారణం యుగ యుగాలుగా అడ్డమైనాడికి 'జై' కొట్టే మెంటాలిటీ ఉండటమే! లేదా మన కెందుకులే అని మెదలకుండా ఊరుకోటం-అంతేగాని లోపాల్ని విమర్శించటం లేనేలేదు-"

నా మాట పూర్తి కాకుండానే ఆడాళ్ళందరూ చప్పట్లు కొట్టి కేకలు వేశారు- ఇంక ఆపేయ్ మని! నేను సైలెంటయిపోయాను.

పార్వతి దేవి మళ్ళీ ప్రారంభించింది.

యర్రంశెట్టి శాయి

ప్రపంచ తెలుగు సంస్కృతి మహాసభ-1

"కనుక ఈ శుభసందర్భంలో మన నిర్భయ్ నగర్ కాలనీ తరపున ప్రపరిచ తెలుగు సంస్కృతి మహాసభలు జరపాలని నేను ప్రెపోజ్ చేస్తున్నాను-"

మరుక్షణంలో అక్కడున్న వారంతా అమితోత్సాహంతో తప్పట్లు కొట్టారు. కుర్రాళ్ళు విజిల్స్ కూడా కొట్టారు.

ఇదే సందని జనార్ధన్ తన హెయిర్ స్టయిల్ సరిజేసుకుంటూ వచ్చి మైక్ తన చేతిలోకి తీసుకున్నాడు. అతను ఫుల్ మేకప్‌లో ఉంటున్నాడు - మద్రాస్ వెళ్ళి ఓ సినిమాలో నటించి వచ్చిన దగ్గర్నుంచీ ! మొదట్లో అతని మేకప్ చూచి కాలనీ పిల్లలు వెంట పడేవారుగానీ తరువాత అలవాటు పడి మానేశారు,

"సోదర సోదరీ మణులారా ! నేను సినిమా ఫీల్డుకి చెందిన వాడినయుంగీ కూడా-పార్వతీదేవిగారి ప్రపోజల్‌ని బలపరుస్తున్నాను."

అందరూ మళ్ళీ తప్పట్లు కొట్టారు.

జనార్ధన్ ఆ రెస్పాన్స్ చూసి మరింత విజృంభించాడు.

"సోదర సోదరీ మణులారా ప్రపంచ తెలుగు సంస్కృతి మహాసభలు జరపాలన్న ఆలోచన నాకూ పార్వతిదేవి గారికీ ఇవాళ కలిగింది కాదు. బతకమ్మ కుంట ఏరియాలో నేను హీరోగా నటించిన నా నూట నాలుగవ చిత్రం 'కాసుకో కొడకా' షూటింగ్ అవుతున్నప్పుడు..."

వెనుక వరుసలో నిలబడ్డ కాలనీ విద్యార్థులంతా "హో" అంటూ గేలిచేశారతనిని

"ఒక్క సినిమాలోనేగా నువ్వేసింది—" అరచాడొకడు.

జనార్దన్ ఆ ప్రశ్నకు బెదిరి పోలేదు. చిరునవ్వు నవ్వాడు.

"మిగతా 103 సినిమాలూ ప్రొడక్షన్‌లో ఉన్నాయ్. అంచేత - 104 వ చిత్రం షూటింగ్ అవుతున్నప్పుడు, మన కాలనీ లేడీస్ అంతా షూటింగ్ చూడ్డానికొచ్చారు. అప్పుడు షూటింగ్ విరామ సమయంలో నేను మేకప్‌లో వాళ్ళతో ఖుచ్చటిస్తూంటే ప్రపంచ తెలుగు సంస్కృతి మహాసభలు జరపాలన్న కోరిక కలిగింది. నేను సినిమా ఫీల్డుకి చెందిన వాడినయినా కూడా నాకు తెలుగు సంస్కృతి గురించి కొంచెం తెలియటం వల్లా వెంటనే పార్వతీదేవి గారికి ఆ



ప్రకటన.

'కృష్ణయోగిరాజు' అను నేను ఇందు మూలంగా తెలియ జేయడమే మనగా.... నేను "పదండి ముందుకు" చిత్రంద్వారా నటుడిగా పరిచయమయ్యాను. నేను రాసిన 'పది' కథల్లో "మార్గం చూపిన మానవుడు" కథ నిర్మాతల, డైరెక్టర్ల చేతుల్లో తిరిగినందువల్ల ఈ కథను నా అనుమతి లేనిదే ఉపయోగించి నట్లయితే చట్టరీత్యా చర్య తీసుకోబడును. అనుమతి పొందినట్లయిన "కథ" **ఉచితము** గా ఇవ్వబడును.

సంప్రదింపులకు:—
వి. కృష్ణయోగిరాజు
రచయిత.
గంగలకుర్రు.
తూ॥ గో॥ జిల్లా.

సభలు జరప వలసిందనీ, ఒక ప్రఖ్యాత సినీ నటుడిగా నేను ఆ సభలకు నా చేత నయినంత సహాయం చేస్తాననీ హామీ ఇచ్చాను. నిజానికి నేను ప్రస్తుతం మరో ఆరు సినిమాల్లో బుక్ అయి బిజీగా ఉన్న ప్పటికీ..."

"సినిమా ముసురొద్దు-ఇంక చాలు" అంటూ అరచారు కుర్రాళ్ళు మళ్ళీ.

దాంతో పార్వతీదేవి గాబరాపడి మైక్ లాగేసుకుంది.

"మీ అందరి తరపునా మన కాలనీ కమిటీని ప్రపంచ తెలుగు సంస్కృతి మహాసభలు జరిపేందుకు కావలసిన ఏర్పాట్లు చేయవలసిందిగా కోరుతు న్నాను-"

మళ్ళీ తప్పట్లు.

ఖాయీరామ్ ఆనందానికి పట్టపగ్గాలు లేకుండా పోయినయ్. ఒక్క దూకుతో మైక్ దగ్గరకు చేరుకున్నాడు.

"తెలుగు కాలనీ వారందరికీ తెలుగు నమస్కారం. తెలుగు ప్రపంచ తెలుగు సంస్కృతి తెలుగు మహాసభలు జరిపే మహోన్నత మయిన భారం మన కాలనీ కమిటీ స్వీకరిస్తోందని తెలియ జేయడానికి సంతోషిస్తున్నాను.

రంగారెడ్డి నావైపు చూశాడు.


"అసలు తెలుగు సంస్కృతి అంటే ఏమిటి?" అన్నాడు అయోమయంగా.

"ఏదో ఉండేఉంటుంది. లేపోతే ఇంతమంది దానిని గురించి మాట్లడరు" అన్నాను యావగిరికి నాజవాబు నచ్చినట్లు లేదు. తనే కొద్దిక్షణాలు ఆలోచించాడు.

"గసేంటి దేదో లేకుంటే ప్రభుత్వం ఇంత గట్టింగ 'తెలుగు తెలుగు' అనిలొల్లి పెట్టదు-అన్నాడు ఎటూ తోచక.

అప్పటి కప్పుడే రంగారెడ్డి, ఖాయీ రామ్, పార్వతీదేవి, జనార్ధన్, రాజేశ్వరి లతోపాటు ఒక హైపవర్ కమిటీని వేశాము ఆసభల వ్యవహారాలు చూడ్డానికి.

ఆ మర్నాటినుంచి ఆ సభల తాలూకు



సన్నాహాలు ప్రారంభమయాయ్. కాలనీ కమిటీ దగ్గరున్న డబ్బు చాలదు గనుక సావనీర్ ఒకటి ప్రింట్ చేసి వ్యాపార ప్రకటనలు సేకరించాలని సూచించాడు శాయీరామ్.

నేనూ, గోపాల్రావ్, యాదగిరీ సావనీర్ కమిటీ అయిపోయాము.

ఆరోజే అందరం వ్యాపార ప్రకటనల కోసం రోడ్డున పడ్డాము ఆటోల్లో ముందస్తుగా ఒక పెద్ద హోల్ సేల్ బట్టలు దుకాణం కెళ్ళాం.

మమ్మల్ని చూడగానే సాదరంగా ఆహ్వానించాడు. "రేయ్-డజన్ కూల్ డ్రింక్స్ లారే, అన్నాడు కుర్రాడితో.

"ఆప్‌కో క్యావెరైటీస్ చాహియే?" అడిగాడతను.

అబ్బే మేముబట్టల కోసం రాలేదండీ! అన్నాడు రంగారెడ్డి.

"ఉర్దూమే బోలో" అన్నాడతను.

"మేము బట్టల కోసం రాలేదు" అన్నాడు శాయీరామ్ ఉర్దూలో.

"ఫిర్?"

"సావనీర్ ఎడ్వర్టయిజ్ మెంట్ కోసం వచ్చామండీ-"

"క్యాసావనీర్?"

"ప్రపంచ తెలుగు సంస్కృతి మహాసభల సావనీర్-"

"ప్రపంచ్ తెలుగు సంస్కృతిమానే క్యాహై?"

అందరం మొఖాలు చూచుకున్నాం.

"తెలుగు సంస్కృతి అంటే-అదే-తెలుగు పీపుల్స్ కల్చర్-" అన్నాడు రంగారెడ్డి

"తెలుగు కల్చర్ మానే క్యాహై?"

"తెలుగు కల్చర్‌మానే-తెలుగువాళ్ళ కల్చర్-అంటే-తెలుగు ప్రజల ఇది-" అన్నాడు శాయీరామ్.

"ఇది బోలేతో క్యాహై?"

"ఇదంటే-ఇదే-ఇదన్నమాట-కల్చర్

ఇంకలాభం లేదని చప్పున పార్వతీదేవి కల్పించుకుంది.

"తెలుగు సంస్కృతి అంటే అన్నీనండీ! తెలుగు వారికి సంబంధించినవి-

వాళ్ళ ఆచారాలూ, అలవాట్లూ నమ్మకాలూ, పండగలూ, ఉత్తరాలూ, వేడుకలూ - అన్నీ కలిసి - సంస్కృతి -"

"వైసే సంస్కృతి పూరా హిందూస్తాన్ మే హైనా ?"

"కానీ మాది కొంచెం వేరండీ-"

బాయ్ కూల్ డ్రింక్స్ తెచ్చాడు.

"కూల్ డ్రింక్స్ కాన్సిల్" అన్నాడు సేఠ్.

కుర్రాడు వాటిని వెనక్కు తీసుకెళ్ళి పోయాడు.

సేఠ్ ఈసారి వచ్చీరాని తెలుగులో మాట్లాడాడు.

"దేఖో ! మీరు ఇంత అచ్ఛా కష్ట బడుతున్నారు. కష్టపడి కష్టం జేస్కోని మంచిగ బతకాల్ ! అంతనేగానీ ఇదేం గిట్టా-అడుక్కోని సంపాయించెడిది బహుత్ బురీ ఆదత్ హై-"

"ఏమిటి మేము అడుక్కుంటున్నామా ? మాటలు తిన్నగా రానీ - నేను సినిమా హీరోగా వేశాను !" చొక్కా చేతులు పైకి మడిచాడు జనార్ధన్.

"చల్ చలో మియ్యా ! ఏక్ తరఫ్ ఠీక్ మాంగ్ రహే హై - ఊపర్సే ఘుస్సా-"చల్ చల్"

అందరం బయటికొచ్చేశాము వాడి పోయిన మొఖాలతో.

"నేజెప్పలే-మనలాంటోళ్ళకి ఎడ్వర్టయిజ్ మెంట్స్ ఎవరూ ఇవ్వరు. మన సభలకు ఏ మంత్రినో గొప్పోడినో అధ్యక్షుడిగా చేసి అప్పుడు వాళ్ళ రికమెండేషన్మీద దొరుకుతయ్ —" అన్నాడు యాదగిరి.

"అవును ! అదే కరెక్ట్-" అన్నాడు శాయిరామ్.

"అయితే అన్నగారినే ప్రెసిడెంట్గా పెడదాం! అప్పుడు ఎడ్వర్టయిజ్ మెంట్స్ ఆటోమేటిగ్గా దొరుకుతయ్. అంతేకాదు-ప్రభుత్వ డిపార్ట్ మెంట్స్ కూడా సహాయం చేస్తాయ్-" అంది పార్వతీదేవి.

"కానీ అన్నగారిని కలుసుకుని వప్పించాలంటే మనం తెల్లారుజామున రెండింటికిలేచి నాలుగ్గంటలకు అన్నగారింటిదగ్గర రడీగా ఉండాల్సి వస్తుంది" అన్నాడు రంగారెడ్డి.

దాంతో అందరికీ మాటలాగిపోయినయ్.

"అందరం వెళ్ళనఖ్ఖర్లేదు కదా! ఎవరో ఒకరిద్దరు వెళ్తే చాలు" అన్నాన్నేను ! ! శాయిరామ్, జనార్ధన్ !

శాయిరామ్ ఉలిక్కి పడ్డాడు. "నేనేం చేయమన్నా చేస్తానుగానీ రెండింటికి లేవటం మాత్రం నావల్ల కాదు-

"మా సినిమా వాళ్ళం లేవాలంటే పన్నెండింటివరకూ షూటింగ్లో ఉండగలంగానీ తరువాత చేయకూడదు. ఫిగర్ దెబ్బతింటుంది" అన్నాడు జనార్ధన్.

"పోనీ గోపాల్రావ్..."

"నాక్కుదరదు- నేను నిద్ర మేల్కోకూడదని మా హోమియో డాక్టర్ చెప్పాడు." అన్నాడు గోపాల్రావ్.

"పోనీ రాజేశ్వరి."

"నాకూ కుదరదు ! రాత్రి పదినుంచీ ఒంటిగంటవరకూ డిటెక్టివ్ నవలలు రాసుకుని పడుకుంటాను - ఆ తరువాత ఛస్తే లేవను" అందామె.

అప్పటికప్పుడే ఆ ప్రపోజల్-కాన్సిల్ అయిపోయింది.

"మరెవరిని చేద్దాం ! అన్నాడు యాదగిరి.

"ఎవరికీ వద్దయ్యాబాబూ! ఎవరిని చేసినాగానీ మళ్ళీ పాలిటిక్స్ ఖారబ్బడి పోతాయ్-" పాలిటిక్స్ సంబంధం లేని వాళ్ళనే చూచుకుందాం!" అన్నాడు రంగారెడ్డి.

"అలాంటి వాళ్ళెవరున్నారు ?".

"ఎవరేమిటి ? ప్రముఖ పారిశ్రామిక వేత్త ఫకీరయ్య ఉన్నాడుగా - ఆయన్ని అధ్యక్షుడిగా పెట్టుకుంటే లక్షరూపాయలు అయిదు నిమిషాల్లో డొనేషన్ ఇస్తాడు-". అన్నాడు గోపాల్రావ్.

శాయీరామ్‌కాసలహా నచ్చలేదు.

"ఫకీరయ్యను అధ్యక్షుడిగా చేస్తారా? పైగా తెలుగు సంస్కృతి మహాసభలకా? మీకేమయినా మతి పోయిందేమిటి? వాడు ప్రభుత్వాన్నీ ప్రజలనూ ముంచేసి కోట్ల రూపాయలు సంపాదించాడని న్యూస్ పేపర్లు రాసినయ్, కోర్టుల్లో కేసులున్నయ్ వాడిని అధ్యక్షుడిని చేస్తే మోసాలు చేయటం, ప్రజల్నీ ప్రభుత్వాల్నీ ముంచటం - తెలుగు సంస్కృతి అనుకోరూ అందరూ?" అన్నాడు అయిష్టంగా.

"మరి అన్ని తెలుగు సాంస్కృతిక సంస్థలూ ఏ కార్యక్రమం జరిగినా ఫకీరయ్యనే అధ్యక్షుడిగా చేస్తున్నయ్‌కదా!" అన్నాన్నేను.

"పోనీ అదే తెలుగు సంస్కృతి అనుకుందాం! నష్టమేముంది!" అన్నాడు జనార్ధన్.

చివరకు ఫకీరయ్యనే అధ్యక్షుడిగా ఎన్నుకోవాల్సి వచ్చింది. ఆయనను కలుసుకున్న వెంటనే వివిధ రూపాల్లో లక్షరూపాయలు డొనేషన్ వచ్చేసింది. దాంతో సన్నాహాలు మరింత వేగంగా

జరిగి పోయాయ్. కాలనీ అంతా రంగు కాగితాలతో రంగు రంగుల దీపాలతో పెళ్ళిల్లులా తయారయింది. తెలుగు సంస్కృతి, తెలుగు యువత, తెలుగు అమరప్రేమ, తెలుగు పత్రిక, తెలుగు చిత్రం, తెలుగు ఆడపడుచు, తెలుగు కీర్తి పేర్లతో ప్రత్యేక ద్వారాలు అమర్చాము. గోపాల్రావ్ ప్రపంచ తెలుగు సంస్కృతి మహాసభలు మా కాలనీలో జరుపుతున్న విషయం అన్ని పేపర్లలోనూ పబ్లిష్ చేయించాడు.

ఆంధ్రప్రదేశ్ నాలుగు వేపులనుంచీ ప్రజలంతా అభినందనలు తెలియజేస్తే వాటిని రిసీవ్ చేసుకునేందుకు ప్రత్యేకంగా ఓ సెల్‌ని ఏర్పాటు చేశారు. ముఖ్యమయిన వారందరికీ ప్రత్యేక ఆహ్వానాలు వెళ్ళిపోయాయ్.

"మనం వెంటనే వెళ్ళి పోలీస్ బందోబస్తు కోసం ఇనిస్పెక్టర్‌తో మాట్లాడి వద్దాం!" అన్నాడు శాయీరామ్.

అందరం పోలీస్ స్టేషన్ కెళ్ళాం

పోలీస్ స్టేషన్‌కి ఏపనిమీద వెళ్ళినా పదిమందికి తక్కువ లేకుండా వెళ్ళటం మంచిదని అనుభవ పూర్వకంగా తెలిసింది మాకు.

ఇనిస్పెక్టర్ మమ్మల్ని చూస్తూనే గుర్తుపట్టాడు.

"మళ్ళీ ఏమిటి?" అన్నాడు అనుమానంగా.

"మా కాలనీలో ప్రపంచ తెలుగు సంస్కృతి మహాసభలు ఎల్లుండి నుంచీ మొదలయి రెండు రోజులు జరుగుతాయండీ! మాకు పోలీస్ బందోబస్త్ ఏర్పాట్లు చేస్తే...."

"తెలుగు సంస్కృతం సభలేమిటి?"

"తెలుగు సంస్కృతం కాదండీ! తెలుగు సంస్కృతి"

"అదేలేవయ్యా తెలుగు సంస్కృతం అంటే ఏమిటి? మతానికి సంబంధించినయ్యా, పొలిటికలా?"

"ఆ రెండూ కాదండీ!

ఆ రెండూ లేని సభలెలా ఉంటాయ్- నా సర్వీస్‌లో చూళ్ళేదు-"

అందరం ఆలోచించాంగానీ మా సర్వీస్‌లోకూడా ఆ రెండూ జోడబడని కార్యక్రమాలు ఎక్కడా జరిగినట్లు గుర్తు రాలేదు.

శాయీరామ్‌కి చటుక్కున ఫ్లాష్ వచ్చింది.

"ఆ! అదేనండీ-ఆ రెండూ లేకుండా ఫస్ట్‌టైమ్ ఈ సభలు ఏర్పాటు చేస్తున్నాం! వరల్డ్‌లో ఇదే ఫస్ట్‌టైమ్ ఇలా చేయటం! అందుకే ప్రపంచ తెలుగు సంస్కృతి మహాసభలని పేరు పెట్టాం.-"

ఇన్‌స్పెక్టర్ కింకా అనుమానంగానే ఉంది. మన దేశంలో మతం, రాజకీయం లేని పేవో జరుగుతాయనటం నమ్మబుద్ధి కావటంలేదు.

"సరే - మీకేంగావాలిప్పుడు?"

"ఆ రెండు రోజులూ పోలీస్ ప్రొటెక్షన్ ఇస్తే—"

"ఎంతమంది?"

"కనీసం అయిదారుగురయినా ఉంటే..."

"రెండువేలు కట్టండి-!"


అందరం ఆశ్చర్యపోయాం!

"రెండువేలెందుకు?"

"అన్నీ కలుపుకుని!"

"ఏవన్నీ కలుపుకుని?"

"మా రైటర్ చెప్తాడు - అక్కడి



కెళ్ళండి-"

అందరం రైటర్ దగ్గరకెళ్ళాం—

అతను మమ్మల్ని చూస్తూనే నవ్వాడు.

"నమస్తే రంగారెడ్డిసాబ్"

"నమస్తే" అన్నాడు రంగారెడ్డి.

"నన్ను గుర్తుపట్టారా?"

"ఆ-ఆ-" అన్నాడు రంగారెడ్డి గుర్తుపట్టక పోయినా.

"అదేసాబ్—మీ కాలనీ వాళ్ళందరినీ లాకప్‌లోకి నేనే తోశానారోజు-"

"ఓ-నువ్వా!" తకీమని గుర్తుకొచ్చేసిందతనికి.

"ఇనిస్పెక్టర్‌గారు రెండువేలిమ్మంటున్నారు అన్నీ కలుపుకుని-ఏం కలుపుకునో నువ్ చెప్తావన్నారు—"

అతను రంగారెడ్డిని చూచి మళ్ళీ నవ్వాడు.

"మీకు తెలీందేముంది సార్ - అదీ, ఇదీ, అక్కడా, ఇక్కడా అన్నీ కలుపుకుని అంతే అవుతుంది!"

అర్థమయింది మాకు సరిగ్గా!

"కానీ మాది వ్యాపారసంస్థకాదయ్యా! కళాసేవ-"

"కళాసేవయినాగానీ సావనీర్‌కీ దానికీ, దీనికీ, డొనేషన్లు పడతారు కదా సార్ - ఫకీరయ్య అధ్యక్షుడంటే కనీసం లక్షరూపాయలొస్తాయ్-" రెండు వేలకి మొఖం చూచుకుంటే ఎలా? లక్షలు ఖర్చుపెట్టి చేస్తున్న ప్రోగ్రాం సర్వనాశనమయిపోతుంది మా కానిస్టేబుల్స్ లేపోతే- "అసలే ఈ ఏరియాలో దాదాగిరి ఎక్కువగా నడుస్తోంది-"

ఇంక అతనితో వాదించడం అనవసరమనిపించింది.

"డబ్బు-వెయ్యి రూపాయలు చె[illegible]ండి!" అన్నాడు గోపాల్రావ్.

చివరకు పన్నెండు వందలకు బేరం కుదిరింది.

ఆ సాయంత్రానికే మాకు అనేక వేలు అభినందన సందేశాలు వచ్చాయ్. తీరా చూస్తే అవన్నీ ప్రవాసాంధ్రుల నుంచి వచ్చినవే! మన రాష్ట్రం నుంచి ఒక్కటి కూడా రాలేదు.

అది చాలా నిరుత్సాహం కలిగించింది మాకు.

(ముగింపు పై సంచికలో...!!) *


శుభాకాంక్షలు



ఆంధ్ర ప్రదేశ్ చలన చిత్ర వాణిజ్య మండలికి నూతన అధ్యక్షుడిగా లక్ష్మీఫిలింస్, ఆంధ్రా ప్రింటర్స్‌ల అధినేత అయిన శ్రీ జగదీష్ ప్రసాద్ ఎన్నికయ్యారు.

సర్వప్రథమంగా వారు ఆంధ్ర ప్రదేశ్ చలన చిత్ర మండలికి స్వంత భవనాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంలో వారికి జ్యోతి శుభాకాంక్షలు.



కళానికేతన్ ఆధ్వర్యంలో 19-4-86న రవీంద్రభారతి మినీథియేటర్‌లో జూలూరి వీరేశలింగం సంస్మరణసభ జరిగింది. ఈ సభకు జంటనగరాల వాటర్ సప్లైస్కీమ్ కమీషనర్ శ్రీ ఇ.ఎ.ఎస్. శర్మ ముఖ్య అతిథిగా, కళానికేతన్ వైస్‌ప్రెసిడెంట్ శ్రీ వి. దూర్వాసుల గుప్త అధ్యక్షత వహించారు. శ్రీ టి. సిద్దప్ప నాయుడు సంస్మరణోపన్యాసాన్నిస్తున్న చిత్రమిది.

శ్రీపతి గాడికేం పొయ్యే

కాలమమ్మా ఈవయసులో పీడిమొహానికి పెళ్ళేమిటి?"

"అసలే రోగిష్టివాడు. కూచున్న దగ్గర్నుండి లేవలేడు.":

"అయినా ఆ మగ బుద్ధులెలా పోతాయి వదినా."

"చచ్చే మగాడైనా చక్కని చిన్న దంటే లేచి కూచుంటాడు."

అన్నట్టు, ఆ అమ్మాయి చాలా అంద గత్తెట."

"అందుకే అంత తెగించాడు."

"అమ్మాయి కేమో నిండా పాతికేళ్ళు కూడా వుండవట. ఈ ముసలి పీనుగ సరైనా వయసులో పెళ్లాడి వుంటే - ఆ వయసు కూతురే వుండేదట."

అమ్మాయి తల్లిదండ్రులు ఎంతపేద వాళ్ళు కాకపోతే వీడికి తగల పెడతారు."

"కలికాలం వదినా కలికాలం," అంటూ అమ్మలక్కలు శాపనార్థాలిచ్చు కుంటూ లేచారు.

శ్రీపతిరావు వయసుకు మించిన వృద్ధుడిలాగ, సన్నగా, నీరసంగా వుంటాడు.


"ఏమండోయ్, మీ వాడెంత పని చేశాడో చూశారా:" పైకప్పు లేచిపోయే ట్టు అరుచుకుంటూ లోపలి కొచ్చింది అవధాని భార్య కాంతం.

ఏం కొంప మునిగిందే, ఆదివారం పూటయినా కాస్త తృప్తిగా రెస్టు తీసుకో నివ్వవు." అన్నాడు అవధాని విసుగు నటిస్తూ, అమ్మలక్కల సంభాషణలే విననట్టు."

"ఇంకా ఏం కొంపలు మునగాలండీ అథం శుథం తెలియని కన్నెపిల్లని మీ శ్రీపతి పెళ్ళి చేసుకున్నాడండీ. మీ మగా ళ్ళంతా దుర్మార్గులండీ, మీకు హృద యాలు లేవు."

"మగాళ్ళంతా అని ఎందుకంటావే, మీ నాన్న మీ అన్నలు మగాళ్లు కాదా: తప్పులు చేయడం మానవ నైజం."

"అబ్బా తెగ చెప్పారు నీతులు,



"ఎంతైనా పోనిచ్చారు కాదు మగబుద్ధులు" అంటూ మూతి విరుచుకుంటూ లోపల కెళ్ళింది కాంతం.

నిజ జీవితం ప్రారంభంలోనే ప్రేమలో పడ్డాడు. వచ్చిన జీవితాన్ని పాడు చేసుకున్నాడు శ్రీపతిరావు. జీవిత చరమ దశలో పెళ్ళి చేసుకున్నాడు. ఎందుకు చేసుకున్నట్టు? ఎవరి నుద్ధరించ డానికి చేసుకున్నట్టు? అర్థంకాక తలపట్టు కున్నాడు అవధాని.

ఇంకా చీకటి తెరలు విడి పోలేదు, ప్రత్యూషోదయానికి స్వాగతం పలక లేదు.

"ఏమండీ మీ ఫ్రెండ్ దాన్ని వదిలేసి పోయాడటండీ." అంది కాంతం గొప్ప హడావిడి చేస్తూ.

"అసలేం జరిగిందే?" అడిగాడు అవధాని నిద్రలేచే ఓపిక లేక.


"ఆ పిల్ల పసుపు తగిలి ఏడాది తిరక్కుండానే పోయాడటండీ!"

"ఎవరే?"

"ఇంకెవరు, మీ ఫ్రెండ్ శ్రీపతి చచ్చిపోయాడటండీ."

"ఆ," అంటూ లేచి కూచున్నాడు అవధాని, నిద్రమత్తు వదిలి పోయింది.

"ఏమిటనుకుంటున్నావు?" అడిగాడు మళ్ళీ అవధాని.



పరిష్కారం

యస్సార్ తురగా

"రాత్రి గుండెపోటొచ్చి పోయాడని కాలనీ వాళ్ళంతా వెళ్తున్నారండీ!"

"అయ్యో!" అంటూ గబగబా లేచి షర్టు వేసుకున్నాడు. ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయలేదు. వెంటనే బయట పడ్డాడు.

శ్రీపతి యింటిదగ్గర జనం మూగున్నారు. అవధాని హృదయం కలుక్కుమంది. శ్రీపతి నిర్జీవంగా నిశ్చలంగా పడి ఉన్నాడు. ఆ దృశ్యం బండరాతినైనా కరిగించేలాగుంది. అతని భౌతిక కాయం పక్క భార్య కూచొని వుంది. తనకేవేం పట్టవు అన్నట్టు ఆమె ఒడిలో బాబు ఆడుకుంటున్నాడు.

శ్రీపతి భార్య మొహంలో బాధ, వ్యథ వ్యక్తమవుతోవుంది. ఆమె పెడబొబ్బలు పెట్టి ఏడవడం లేదు, కానీ కన్నీరు ధారాపాతంగా కారుతున్నాయి.

"బిడ్డా నీకు శానఅన్యాయం జరిగిందే. ఓర్దా బద్మాష్ నిన్ను యిప్పుడెందుకు పెళ్ళి సేస్కుండో." అంటూ ఓ వృద్ధురాలు బాధగా శ్రీపతి భార్యను కావలించుకొంది

"అవును పసిదాని జీవితంలో నిప్పులు పోశాడు," అని వంత కలిపారు మిగతా అమ్మలక్కలు.

"మీరు ఆయన్ని అర్థం చేసుకోలేక కొందర పడుతున్నారు. ఆయన నా పాలిట దేవుడు" ఘొల్లుమంది శ్రీపతి భార్య సుమతి.

ఆమె హృదయంలో అగ్ని పర్వతం బ్రద్దలైంది. దుఃఖాన్ని అదుపులో పెట్టుకోలేక భోరుమని ఏడ్చింది.

శ్రీపతి ఈ వయసులో పెళ్ళి చేసుకున్నాడు అంటే ఇందులో ఏదో తిరకాసున్నట్టు అనుమాన పడ్డాడు అవధాని.

"అమ్మా నువ్వు బాధపడకు, నీకు అండగా మేమంతా ఉన్నాం."

ధైర్యమిచ్చాడు అవధాని

కాలనీలోని వాళ్ళంతా పోగయ్యారు. శ్రీపతి శవ సంస్కారం జరిపించారు. అందరు ఎవరిళ్ళకువాళ్ళు వెళ్ళిపోయారు. అవధానిమాత్రం మిగిలి పోయాడు. అతని మనస్సంతా శ్రీపతి వివాహం గురించి తెలుసుకోవాలని తహతహలాడుతూవుంది.


* * *

సాయంత్రమంతా ఎక్కడెక్కడో తిరగడం. ఎక్కడో కాస్త ఏదైనా తినేయడం, పడుకోవడానికి మాత్రం యింటికి చేరడం అలవాటు, ఆరోజు టాంక్‌బండ్ మీద బాగా పొద్దు పోయేదాకా తిరిగాడు. చివరకు కాళ్ళు పీకి ఒక బెంచిమీద కూలబడ్డాడు. నీటిమీద నుంచి వచ్చే చల్లగాలి అతని మనసుని ఉల్లాస పరిచింది. ఏవేవో ఆలోచనలు అతని హృదిలో అలలలలుగా మదిలాయి. అతన్ని ముంచెత్తాయి. "దబ్" మని శబ్దమైంది. శ్రీపతి గుండె ఝల్లుమంది. ఎవరో స్త్రీ నీళ్ళలో దూకింది. గబగబా లేచివెళ్ళి చూశాడు. ఆమె నీటిలో మునుగుతూ తేలుతూ వుంది. ఆమె ఆరాటం నీటితో పోరాటం కళ్ళారా చూశాడు.

"రక్షించండి, రక్షించండి." అరిచాడు శ్రీపతి భూమి దద్దరిల్లేటట్టు. తనకు ఆమెను రక్షించే శక్తిలేదు కాబట్టి.

జనం క్షణంలో చేరారు,

ఈత తెలిసిన యువకులు నీళ్ళలో దూకారు. అంతా గాలించారు. యువతిని వెదికి పట్టుకున్నారు. ఆమెను ప్రాణాలతో పైకి తీసుకొచ్చారు. కానీ ఆమె



స్పృహలోమాత్రం లేదు.

ఇంకా మనుష్యుల్లో మానవత బతికే వుందని మురిసిపోయాడు శ్రీపతి. ఆమెను గబగబా ఒక ఆటోలో వేసుకొని ఉస్మానియా ఆస్పత్రిలో చేర్చాడు.

ఆమెకు సగం రాత్రిలోగానీ స్పృహ రాలేదు.

శ్రీపతి ఆమెను ఆ టైంలో నానా రకాల ప్రశ్నలు వేసి విసిగించలేదు. ఆమెకు పూర్తిగా విశ్రాంతి నివ్వడమే ఆతని ఉద్దేశం.

పూర్తిగా తెల్లారి పోయింది. ఆమె బాగా కోలుకుంది.

"అమ్మా, అంత పనెందుకు చేశారు?" అన్నాడు శ్రీపతి మెల్లిగా. ఆమెను మాటలోకి దించే ఉద్దేశంతో.

"నన్ను కాపాడి మీరేదో నాకు మేలు చేశాననుకుంటున్నారు. వాస్తవానికి మీరు నాకు అపకారం చేశారు." అంది నిర్మోహమాటంగా నిర్భయంగా.

ఆమె కళ్లలో నీరు తిరగడం శ్రీపతి గమనించక పోలేదు.

"సమస్యలనేవి మానవ జీవితాల్లో భాగం. ప్రతి సమస్యకు పరిష్కారం లేకపోలేదు."

"కానీ, నా సమస్యకు పరిష్కారం లేదు. ఒకవేళ ఉంటే అది చావే." అంది ఏడుస్తూ.

"మీరు అలా అనవద్దు, మీకు తండ్రి లాంటివాణ్ని. మీ సమస్యకు నేనేమైనా పరిష్కారం చూపగలనేమో నాకొక అవకాశం యివ్వండి."

"నాసమస్య ఒక సగటు స్త్రీ సమస్యే, మీరు చేయగలిగింది ఏమైనా ఉంటుందని నేను అనుకోను." అంది నిర్లక్ష్యంగా.

"పోనీ మీ వాళ్లెవరైనా ఉంటే చెప్పండి వాళ్లదగ్గర దిగబెడతా."

"మీ కా శ్రమక్కర్లేదు, మావాళ్లెవరైనా ఉంటే ఆత్మహత్యకు పాలు పడాల్సిన అవసర మేముంటుంది?"

ఆమెను ఆస్పత్రిలోంచి డిశ్చార్జి చేశారు. శ్రీపతి ఆమెను వదిలి వెళ్లలేదు

"నా దారిన నన్ను వెళ్ళనివ్వండి మీ రెందుకు కష్టాల్ని కొని తెచ్చుకుంటారు?" అంది.

"ఆ కష్టాలేమిటో కాస్త చెప్పండి

పరిష్కార మేమిటో ఆలోచిద్దాం."

"అంత సులభమేమీ కాదు."

"మీరలా ఎందు కనుకుంటున్నారో నాకర్థం కావడంలేదు. మీరు అసలు విషయాన్ని చెబితే చట్టబద్ధంగానే పరిష్కరిద్దాం."

"నా సమస్యకు, చట్టం, సమాజం, సాక్షులతో ప్రమేయం లేదు. కేవలం హృదయాలకు మాత్రమే పరిమితం."

"పోనీ ఆ విషయ మే చెప్పండి. అన్నాడు శ్రీపతి బలవంతం చేస్తూ.

"నా పేరు సుమతి, మాది విజయ నగరం. నన్నొక యువకుడు ప్రేమించాడు, ప్రేమించినట్టు నటించాడు, నమ్మించాడు. మా తల్లి దండ్రులకు దూరం చేసి మోసం చేశాడు." ఆమె కంఠం పెగల్లేదు, రుద్ధమైంది. కళ్ళల్లో నీళ్ళు తిరిగింది.

జాలిగా శ్రీపతి ఆమె మొహంలోకి చూశాడు-నీది ప్రేమ కథేనా? అన్నట్టు.

"నన్ను తీసుకొచ్చి హైద్రాబాద్‌లో కాపురం పెట్టాడు. నగా నట్రా ఉన్నంత కాలం హాయిగానే కాలం గడిచింది. అవి అయిపోయే సరికి నన్ను వేశ్య వృత్తి లోకి దించాలని ప్రయత్నించాడు. ఒక కష్టమర్ని కూడా ఒక రోజు తెచ్చాడు. నేను నిరాకరించాను. నన్ను బెదిరించాడు, హింసించాడు. నా నిర్ణయం మార్చుకోలేదు. నన్నొదలి అతనెటో పారిపోయాడు. నేను ఒంటరిగా మిగిలి పోయాను. అందరికళ్ళూ నా మీదే, అవకాశం దొరికితే నన్ను రేప్ చేయాలని కొందరు, నయానో భయానో లొంగ దీసుకోవాలని మరికొందరు ప్రయత్నిం చారు. నాకు తిండి లేదు మా... సహాయం కూడా లేదు. ఆ పరిస్థితుల్లో నేనేం చెయ్యాలో చెప్పండి." అడిగింది సుమతి అరచినట్టు.

శ్రీపతి దగ్గర జవాబు సిద్ధంగాలేదు.

"తిండికోసం మానాన్ని పోగొట్టుకొని అనుక్షణం చావడమా? లేక ఒకే సారి చావడమా చెప్పండి. పైగా నేను వట్టి దాన్ని కాదు, నా కడుపులో పాప పెరుగుతూ వుంది." అంటూ వలవల ఏడ్చింది.

"మీ కాళ్ళమీద మీరు నిలబడ గలిగితే మీ సమస్యకు పరిష్కారం దొరికినట్టే."

ఆశగా తలెత్తి శ్రీపతి మొహంలోకి చూసింది సుమతి.

"నేనొక ప్రభుత్వోద్యోగిని. వయసులో మీ తండ్రిలాంటి వాడిని, నన్ను నమ్మండి, నేను చెప్పినట్టు వినండి."

"మరి నన్నేం చేయమంటారు?"

"ఈ సమాజంలో ఒంటరి స్త్రీకి రక్షణ లేదు. పైగా మీరు గర్భవతి. మీకు చట్టపరమైన, సామాజిక పరమైన రక్షణ కావాలి."

"అంటే?" అడిగింది ఆత్రుతగా.


"మిమ్మల్ని నేను చట్ట బద్ధంగా పెళ్లాడుతాను."

"ఆఁ" అరిచింది కోపంగా.

"కోప్పడకండి, వాస్తవ దృష్టితో ఆలోచించండి. లోకం దృష్టిలో చట్టం దృష్టిలో మనం భార్యాభర్తలం నిజ జీవితంలో తండ్రి కూతుళ్ళలాంటి వాళ్ళం."

"పెళ్ళి కాకుండా...." నసిగింది సుమతి.

"కాలం లేదు, మీకు రక్షణ కల్పించ



లేను. పైగా చట్ట రీత్యా నా పరంగా సంక్రమించే బెనిఫిట్స్ పొందలేరు. నేను గుండె జబ్బు మనిషిని, ఏక్షణంలో నైనా చావుకి బలై పోవచ్చు. ఈ చివరి దశలో నైనా మీ సేవలు పొందే భాగ్యం కల్పించండి. నా అన్న వారెవరూ నాకు లేరు." అన్నాడు హృదయం ద్రవించేలాగ,

సుమతి మనసు మెత్తగిలింది. జాలిగా అతనికేసి చూసింది. మీరు నా అండతో మీ కాళ్ళమీద నిలబడేటట్టు చేశాక, ఎవరైనా సహృదయుడయిన యువకుడు తారస పడితే, అతన్ని పెళ్ళాడి మీ జీవితంలో మళ్ళీ వసంతాలు...."

"అక్కర్లేదు, మీకంటే నాకు సహృదయులు దొరకరు. నేను కోరేదల్లా మీ ఆరోగ్యం. నాకు శారీరక సుఖాల మీద వాంఛ లేదు, చచ్చి పోయింది. మీకు సేవ చేయగలిగితే అంతే చాలు." అంది దృఢ చిత్తంతో.

శ్రీపతి రావు సుమతిని చట్ట సమ్మతంగా పెళ్ళి చేసుకున్నాడు. ఆమె మెడలో తాళి కట్టాడు. ఇప్పుడు వాళ్ళు చట్ట పరంగా దంపతులు.

* * *

శ్రీపతి రావు దివంగతుడయ్యాక సుమతి లక్షాధికారిణేకాదు– ఉద్యోగస్థురాలు కూడా అయ్యింది.

శ్రీపతి రాసిన వీలునామా ప్రకారం అతనికి ఉద్యోగరీత్యా, జీవితభీమాద్వారా యింకా ఇతరత్రా చెందవలసిన ఆర్థిక ప్రతిఫలాలు (ఫైనాన్షియల్ బెనిఫిట్స్.) సుమతికి చెందాయి. శ్రీపతి ఉద్యోగం చేస్తూ పోయాడు కాబట్టి మానవతా విలువల దృష్ట్యా (కంపాషనేట్ గ్రౌండ్స్) సుమతికి గుమాస్తా ఉద్యోగం కూడా దొరికింది.

సుమతి జీవితానికొక పరిష్కారం దొరికింది.

శ్రీపతి ఆత్మకు శాంతి చేకూరింది.

విషయమంతా తెలిశాక అవధానికి తన భార్య గుర్తుకొచ్చింది. ఆమె శ్రీపతి మీద చేసిన ఆరోపణకు నవ్వొచ్చింది

రాత్రి ఒంటిగంటకు, అతడు గాఢ నిద్రలో వుండగా ఇంటర్‌కమ్ మ్రోగింది. అతడు నిద్రలోంచే విసుగ్గా 'ఎవరదీ' అన్నాడు రిసీవర్ ఎత్తి.

గూర్ఖా కంఠం అవతల్నుంచి భయంగా పలికింది. "...మీ కోసం ఎవరో వచ్చారు సార్. ఎంత చెప్పినా వినటం లేదు. ఇప్పుడే కలవాలట."

"పేరు ?"

"కృష్ణమూర్తి అట సార్" అన్నాడు కొత్తగావచ్చిన ఆ గూర్ఖా.


అతడు ఆశ్చర్యాన్ని లోపలే దాచుకుని, "పంపించు" అన్నాడు, "ముందు జేబులు వెతికి..."

"అలాగే సర్."

ఆ నిముషం సేపూ అతడు ఆలోచనలో గడిపాడు__ ఇంత అర్ధరాత్రి తండ్రి ఎందుకు వచ్చాడా అని కాదు, ఇన్నేళ్ళు తండ్రీ కొడుకులుగా గడిపినా__ కలుసుకోబోయే ముందు జేబులు వెతుక్కునే స్థితికి వచ్చినందుకు.

పది సెకన్ల తరువాత జి.కే. వచ్చాడు. అతడు వచ్చిన వ్యక్తినిచూసి ఆశ్చర్యపోయాడు. అతడు జి.కే. అంటే నమ్మటానికి వీల్లేనట్టుగా వున్నాడు. దవడలు పీక్కుపోయి, జుట్టు చెదిరి, కళ్ళు ఎర్రగా అదోలా వున్నాడు. కళ్ళలో భయం స్పష్టంగా కనబడుతూంది.

రాగానే అతడి చేతులు పట్టుకుని "నన్ను క్షమించు" అన్నాడు. "...నేను నీకు చాలా ద్రోహం చేశాను. అన్న మాటకి కట్టుబడి వుండలేకపోయాను."



"ఇంతకీ యిప్పు డెందుకు వచ్చావు ? ఆ సంగతి చెప్పు-"

"చేసిన తప్పు తెలుసుకుని నీ తల్లిని నీకు అందజెయ్యటానికి___"

"దానికి ప్రతిగా, ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియాని మీకు 'పరిచయం' చెయ్యాలని నువ్వా, మీ వంకచెక్కా-రామ్మూర్తికి షరతు పెట్టారుగా."

"వాడి మొహం. వాడిని నమ్ముకునే ఇంతకాలం మోసపోయాను. ఏ షరతులూ వద్దు. బేషరతుగా నేను నీకిచ్చిన వాగ్దానం నెరవేర్చుకుంటాను."

అతడు మాట్లాడలేదు. జె.కె. దగ్గరగా వచ్చాడు. "నువ్వు నాకో సాయం చేయాలి. మళ్ళీ ఇదో షరతుగా భావించకు. నువ్వు నాకీ సాయం చెయ్యకపోయినా నీకు నీ తల్లిని చూపించే బాధ్యత నా మీద వుంది. కానీ మనం విడిపోయే సమయంలో నాకు ఈ కాస్త సహాయం చేస్తే సంతోషిస్తాను."

"ఏం సాయం ?"

"___ఆ దీవిని ఆర్మీ స్వాధీనపర్చుకున్నాక రామ్మూర్తి చేతులు విరిగిన వాడిలా అయిపోయాడు. ఈ రోజు కాకపోయినా, రేపయినా సాక్ష్యాలతో సహా దొరికిపోతాడు. ట్రాఫికింగ్ ఆఫ్ డ్రగ్స్ క్రింద అతడికి ఉరిశిక్ష తప్పనిసరిగా పడదు. చెప్పానుగా, అతడివల్ల నాకూ ప్రమాదం వుంది. సి.బి.ఐ. నా మీద కూడా ఎంక్వయిరీ ప్రారంభించవచ్చు. కానీ నీకు తెలుసు_ మొన్న నేను అతడి దగ్గరకి వెళ్ళాను. అతడి మత్తు పదార్థాల రవాణాతో నాకే విధమైన సంబంధం లేదు. దానికి నువ్వే సాక్ష్యం. నువ్వా మాట సాయం చేస్తే చాలు. పెద్ద శిక్ష నుంచి నేను తప్పించు



కుంటాను. ఈ వయసులో అండర్ గ్రౌండ్ కి వెళ్ళి దాక్కునే ధైర్యం నాకు లేదు."

అతడు కన్నార్పకుండా జి.కె. వైపు చూశాడు. జి.కె. చెప్పింది నిజమే! గంజాయి తోటల్తో అతడికేమీ సంబంధం లేదు. కానీ అతడు చేసినవి కూడా తప్పులేమీ కాదు. అదంతా వేరే సంగతి... ఇతడేమిటి ఇలా అయిపోయాడు?

ఒకప్పుడు రాజ్యాన్ని ఏలిన రాజేనా ఇతడు?

అతడికి ఇందిరాగాంధి, మొరార్జి దేశాయ్ గుర్తొచ్చారు. దేశాయ్ అధికారంలోకి వచ్చినప్పుడు ఆమె మానసికంగా కృంగిపోయింది. ఆమె తిరిగి అధికారంలోకి వచ్చాక అతడు గాలిలో కొట్టుకుపోయాడు. మారే స్థానాల్ని బట్టి మనుష్యు లింత ఎందుకు మారిపోతారో అర్థం కాదు. స్థానం విలువ అంత గొప్పదన్న మాట. ఇంత అర్ధరాత్రి జి.కె. ఇలా వచ్చేదంటే జానకీరాముడి దగ్గిర తన కున్న స్థానం! అంతే కాదు. తన స్థానం పట్ల జి.కే. కున్న అభిమానం.

"వీలైనంత వరకూ నేను చెయ్యగలిగినది చేస్తాను."

ఆ ఒక్క వాక్యానికే జి.కే. మొహం విప్పారింది. "నాకు తెలుసు— నాకు తెలుసు నీ మనసు" చేతులు పట్టుకుని ఊపేస్తూ అన్నాడు. "ఇక నిశ్చింతగా నిద్రపోతాను."

జనం కోసం సాహిత్యం ఉండాలి. అందరికీ!

"చెప్పొద్దన్నా వింటే కొంటాను. ఆవిడ కూడా నిలాగ తొందరపడుతూంది. ఇప్పుడే వెళ్ళి చెపుతాను."

"నేను కూడా ఇప్పుడే వస్తాను."

"ఇంత అర్ధరాత్రి పూట— వద్దు. ఇన్ని సంవత్సరాలు ఓపిక పట్టినవాడివి— ఇంకా కొన్ని గంటలు ఓపిక పట్టలేవూ ?"

అతడికి అదీ నిజమే అనిపించింది. ప్రత్యూష వేళ కొత్త వెలుగులో తల్లిని కలుసుకోవటం... అతడికి అప్పుడు జి.కే. మాటల మీద నమ్మకం కలిగింది. అతడేగానీ అబద్ధపు తల్లిని తెచ్చే వుద్దేశ్యంతో వుంటే— "ఇప్పుడే తెస్తాను. నాకీ పని చేసిపెట్టు" అని వుండేవాడు.

జి.కే. వెళ్ళిపోయాడు.

ఆ రాత్రి అతడికి మరి నిద్ర పట్టలేదు.

సింహాన్ని, వాణిని లేపి చెపుదామనుకున్నాడు. కానీ తన ఆలోచన తనకే హాస్యాస్పదంగా వుందనిపించింది. మనలో ఎంతో గొప్ప ఫీలింగు అవతలి వారికి అర్థం లేనిదిగా కనిపించవచ్చు.

దేముడిని ప్రేమించటంలో స్వార్థం వుంది. ఒక స్త్రీని ప్రేమించటంలో ప్రమాదం వుంది. ఆ స్త్రీ నిరసించిపోవచ్చు. ఆ స్త్రీనే మరొకరు ప్రేమించవచ్చు. గాయకుడికి వినే జనం కావాలి. సౌందర్యం నశించిపోవచ్చు. ప్రకృతిని ఆరాధించాలంటే భవబంధాలు తెంచుకోగలిగే భావుకత్వం కావాలి. జీవితాన్ని ఆనందంతో ముడిపెట్టి బతకాలంటే డబ్బు కావాలి. తల్లిని ప్రేమించటంలో ఇవేమీ అవసరం లేదు. స్వార్థం లేదు. నశించిపోవటం లేదు.

తెల్లవారుఝాము అయి వచ్చింది.

ఎర్రటి కళ్ళతో అతడు బాల్కనీలో చూస్తూ నిల

బడ్డాడు. ఉదయించే సూర్యుడి కన్నా ఎర్రగా వున్నాయి అతడి కనులు_ నిద్రలేమివల్ల.

అంతలో దూరంగా రోడ్డు మీద ఒక స్త్రీ గోచరమయింది.

తల నిండా ముసుగు కప్పుకున్నా ఆ నడక ఎక్కడో పరిచయమైన దాన్లాగే వుంది. అతడు ఎంత ఆలోచించినా ఆమె ఎవరో గుర్తు రాలేదు.

అంతలో ఆమె వచ్చి గేటు ముందు ఆగింది. లోపలికి రంపమన్నట్టు సైగ చేశాడు.

మెట్లు దిగి క్రిందికి వెళ్ళాడు.

ఆమె గాజు తలుపులు తెరుచుకొని లోపలికి వచ్చింది.

ఆమెని ఆ క్షణం అక్కడ చూసి అతడు దిగ్భ్రాంతుడై "తారకేశ్వరి" అన్నాడు తనలో తాను గొణుగుతున్నట్టు.

ఆమె ముసుగు తీసేసింది. "అవును నేనే. చాలా ప్రొద్దున్నే వచ్చాను కదూ."

అతడు మాటలు రానివాడిలా వుండిపోయాడు.

"నీతో ఒక ముఖ్య విషయం చెబుదామని వచ్చాను_ నిన్న రాత్రి చాలాసేపు మా ఆయనకీ, జి.కే.కీ సంభాషణలు జరిగాయి. అందులో తరచు నీ తల్లి గురించి ప్రస్తావన వచ్చింది. ఆ తరువాత అర్ధరాత్రి జి.కే. నీ దగ్గరకి బయల్దేరాడు. దీన్ని బట్టి ఆలోచిస్తూ వుంటే ఏదో మోసం జరగబోవచ్చు ననిపిస్తోంది. అది హెచ్చరించటానికే వచ్చాను_ ఇంత ప్రొద్దున్న"

అతడు అప్రతిభుడయ్యాడు.

అతడు వూహించని మలుపు ఇది. వాణి హెచ్చరిస్తూనే వుంది అప్పటికే! తన మూర్ఖత్వంతో, తనకు ఆనందాన్నిచ్చే విషయం కాబట్టి అది నిజమేనని, నిజమవ్వాలని

నవ్వుతూ వచ్చాడు. ఇన్నాళ్ళూ, ఇన్నేళ్ళూ, ఇంత తెలివి తేటలతో, నిగ్రహంతో ప్రవర్తిస్తూ వచ్చినవాడు ఈ ఒక్క విషయంలో ఎందుకింత అనూహ్యకంగా ప్రవర్తించాడు అంటే సమాధానం లేదు.

"ఓ.కే. తీసుకొచ్చేది నా తల్లిని కాదా ?"


"చెప్పలేను. నీ తల్లే అయి వుండవచ్చు ! ఆమె ద్వారా నీ మానసిక స్థితి తెలుసుకు రావటానికి ప్రయత్నిస్తూ వుండవచ్చు కూడా !! బహుశా రాత్రి వాళ్ళ సంభాషణలో నీ తల్లి ప్రసక్తి తరచూ రావటానికి కారణం అదే అయి వుండవచ్చు... లేదా దొంగతల్లి అయి వుండవచ్చు... ఒక వేళ అతడు తీసుకొచ్చేది నిజం తల్లే అయితే— ఒక అపూర్వ అవకాశాన్ని అనవసరమైన అనుమానాలతో పోగొట్టుకుంటావు నువ్వు".

"ఎలా ఇక ఎలా ? నా తల్లా కాదో ఎలా నేను తెలుసుకోగలను ?"

ఆమె ఆగి నెమ్మదిగా "నేను తల్లిని కాదు. బహుశా జీవితంలో ఎప్పటికీ తల్లిని కాలేనేమో. కానీ ఒక తల్లి తన కొడుకుని గుర్తుపట్టటానికీ— కొడుకు తల్లిని గుర్తుపట్టటానికీ భౌతికపరమైన సాక్ష్యాలూ, సాంకేతిక పరికరాలూ అవసరం లేదనుకుంటాను. నువ్వు తెలుసుకోగలవు" అని వెనుదిరిగింది వెళ్ళిపోవటానికి ఉద్యుక్తురాలవుతూ.

"తారకేశ్వరీ—" అన్నాడు అతడు. ఆమె తిరిగింది. "ఆ రోజు అడవిలో చావు నుంచి నన్ను రక్షించావు. మళ్ళీ ఈ రోజు నన్ను మానం నుంచి రక్షించావు. నీకు ఎలా కృతజ్ఞతలు చెప్పుకోను—" కళ్ళనీళ్ళతో అడిగాడు.

"ఎవరు ఏ పని చేసినా దాని వెనుక స్వార్థం వుంటుంది. ఎవరయినా మహాపురుషులు నిస్వార్థంతో సేవచేసినా



దాని వెనుక, వారి 'ఆత్మ సంతృప్తి' అనే స్వార్థం వుంటుంది. కాబట్టి కృతజ్ఞతలు అనవసరం—"

"మనం మిత్రులమా? శత్రువులమా తారకేశ్వరి?"

ఆమె నవ్వింది. "ఒకరి తెలివి తేటలు మరొకరికి వచ్చినవారు అంతర్లీనంగా ఒకరంటే ఒకరు ఇష్టపడతారు. వారు రెండు వ్యతిరేక సామ్రాజ్యాల్లో వున్నా సరే... మామూలు పరిస్థితిల్లో అయితే ఇది నీకు చెప్పే దాన్ని కాదు. కానీ తల్లంటే నీ కెంత ఇష్టమో నాకు తెలుసు. ప్రాణం కన్నా విలువైనది కాబట్టి- నీ ప్రాణాన్ని రక్షించిన నా మీద ఈ బాధ్యత కూడా వుందని అనిపించింది. అందుకే వచ్చాను. ఇంకో గంటలో— రాబోయేది నీ నిజమైన తల్లే అయితే, ఈ గంటసేపు బాధపెట్టినందుకు నన్ను క్షమించు."

ఆమె వెళ్ళిపోయింది.

• • •

జీవితపు ఆనందము, విషాదము— ఆటుపోటుల మధ్య అతడు ఊగిసలాడసాగాడు. ఎవరికీ ఇంత డోలాయమాన పరిస్థితి ఏర్పడకూడదు. నోటి వరకూ వచ్చిన పాయసంలో విషం కలిసిందేమో అన్న అనుమానం.

అంతలో జి.కే. నుంచి ఫోన్ వచ్చింది, "నీ తల్లిని

తీసుకు వస్తున్నాను" అని.

అతడు నిర్లిప్తంగా "మంచిది" అని పెట్టేసేడు. ఎంత నిర్లిప్తంగా వుందామనుకున్నా ఆ ఉద్వేగం ఆగటంలేదు.

అయిదు నిముషాల తరువాత ఇంటి ముందు కారు ఆగింది. ముందు జి.కే. దిగాడు. తరువాత వెనుక డోర్ తెరుచుకుంది.

అతడు వూపిరి బిగపట్టాడు. కిటికీ అద్దాల్లోంచి అవతలి దృశ్యం స్పష్టంగా కనపడుతూంది. ఎయిర్ కండిషన్డు రూమ్‌లో కూడా అతడికి చెమట పడుతూంది.

ముందు ఆమె కాళ్ళు దిగాయి- ప్రభాత ప్రాంగణాన రంగవల్లి దిద్దినట్టు.

ఆ కాళ్ళ చుట్టూ పవిత్రత నాపాదించుకున్నట్టు ధర్మవరం ఎర్రనేత చీర- కొండల్లోంచి ఎర్రమట్టిని లాక్కొచ్చి నురుగు ముత్యాల చెరంగుతో నడిచి తరగ మడతలతో తుడిచిన గోదారిలా___

తరువాత ఆ మాతృమూర్తి చేయి గోచరమయింది అతడికి! నాగార్జున కొండ దగ్గర అలిగిన కృష్ణవేణి, పాపికొండ దగ్గర బిగిసిన గోదారి...అనుమానం గదులు గదులుగా విడిపోయి, ఆనందం పొరలు పొరలుగా కదిలిపోయి, కదిలే ప్రతి కదలికా ఒక మృదుమధుర ప్రకంపనమై___ తూర్పును తాకి, పడమటను సోకి, ఉత్తరమున విస్ఫోటించి, దక్షిణాన్ని కదిలించింది.

ఇప్పుడు ఆమె పూర్తిగా దిగింది.

___ఏ తల్లిని నోరారా 'అమ్మా' అని పిలిచి నాలుకని సార్థకం చేసుకోవాలనుకున్నాడో, ఏ [illegible] పాటకి మంగళం పాడి పెదవుల్ని పవిత్రం చేసుకోవాలనుకున్నాడో, వళ్ళెమైన చేతుల్తో, పొరలయిన [illegible] ఇంటికి

ఆహ్వానించాలనుకున్నాడో, అమ్మా-అమ్మా అని కోటి కోటి గొంతుల్తో ఎవరినైతే ఇంతవరకూ గుండెల్లో ప్రతిష్ఠాపించాలనుకున్నాడో- ఆమే- ఈమె!

గౌతమి, తుంగభద్ర— పాలపిట్ట, గువ్వజంట- రెల్లు పూలు, ఏటి కెరటం— అన్నీ అందంగా కనపడే వేళ, విషాదం కూడా ఆనందాన్ని సంతరించుకున్న వేళ, అతడు అడుగు ముందుకేసి "అమ్మా" అన్నాడు.

ఆమె తలెత్తి చూసింది.

ఆ కళ్ళు దయని వర్షిస్తున్నాయి. కన్నీరు అతడిని సరిగా చూడనీయటం లేదు. అక్కడ ముఖ్యమైనది తల్లి కాదు... ప్రేమ!

ఏ ప్రేమ మహిమచే నీ ధారుణీచక్ర
మిరుసు లేకుండానే తిరుగుచుండు
ఏ ప్రేమ మహిమచే నెల్ల నక్షత్రాలు
నేల రాలక మింట నిలచియుండు
ఏ ప్రేమ మహిమచే పృథివిపై బనకుండ
కడలిరాయుడు కాళ్ళు ముడుచుకొనును
ఏ ప్రేమ మహిమచే నేరేడు భువనాల
గాలిదేవుండు సురటీలు విసరు

ఆ మహా ప్రేమ-శాశ్వతమైన ప్రేమ
అద్భుత మఖండ మవ్యక్తమైన ప్రేమ
నిండియున్నది బ్రహ్మాండ భాండమెల్ల
ప్రేయసీ! సృష్టి యంతయు ప్రేమ మయము.

ప్రకృతే ప్రేయసి! బీటవారిన హృదయంపై ఆ ప్రేమే క్షీరవర్షిణి!! ఆమె తనవైపు భూదేవిలా కదిలి వస్తూంటే అతడు వర్షించే కనులతో [illegible] ఉండిపోయాడు.

"నేను నా [illegible] ...న్నాను. ఇన్నాళ్ళ

నా బాధ్యత తీరిపోయింది. ఇక నాకు శెలవిప్పించు. మళ్ళీ కలుస్తాను" అని జి.కె. వెళ్ళిపోయాడు.

"బాబూ, ఇలా రా నాయనా! ఇన్నాళ్ళకి నిన్నిలా కలుసుకుంటా ననుకోలేదురా. ఈ ఆనందంలో నా మాట కూడా తడబడుతోంది. ఈ క్షణం కోసం ఎంతగా ఎదురు చూశాన్రా నా! కన్నా- ఎట్లా వున్నావురా- ఈ తల్లి జ్ఞాపకం రాలేదురా ఇన్నాళ్ళూ..." ఆమె చేతుల్లో అతడు అప్పుడే పుట్టిన పాప దయ్యాడు. అతడు ఆమెని పొదివిపట్టుకుని తన గదిలోకి తీసుకెళ్ళాడు.

ఆమెని మంచం మీద కూర్చోపెట్టి అతడు కాళ్ళ దగ్గిర కూర్చున్నాడు.

"అమ్మా! నువ్వు నా తల్లివో కాదో నాకు తెలీదు. నిజంగా నువ్వు నా తల్లివే అయితే, నువ్వన్నట్టు— మనం మొదటిసారి కలిసిన ఈ క్షణాల్ని ఇంతకంటే ఆనందంగా, గడపకుండా, ఇలా అర్థం లేని అనుమానాలతో వేధించినందుకు నీ కొడుకుని క్షమించు. కానీ... కానీ... నువ్వు నా తల్లివి కాకపోయినా ఏ కొడుక్కో తల్లివే అయ్యుంటావు. ఎవరో నాటకం ఆడిస్తున్నారని నాకు వార్త వచ్చింది. అందులో నిజమెంతో నాకు తెలీదు. ఇది నాటకమే అయితే దీన్ని నువ్వు నీ కొడుకుల కోసం, కూతుళ్ళ కోసం ఆడుతూ వుండి వుంటావు. ఏ తల్లి చేసినా వారి కోసమే కదా! అమ్మా! నా వూహ తెలిసినప్పటి నుంచి నేను తల్లి గురించే ఆలోచిస్తూ వచ్చాను. నా చుట్టుపక్కల వాళ్ళు ఎంత ఎగతాళి చేసినా ఈ ఆలోచన నన్ను విడిచిపోలేదు. నా ఈ దౌర్భాగ్యపు స్థితి ఎవరికీ రాకూడదు. ఇన్నాళ్ళూ ఎదురు చూసినది ముందుకొస్తే ఆమె తల్లో కాదో తెలియని పరిస్థితి! ఈ చేతులు చూశావా అమ్మా! అడవిలో రాళ్ళు, చెట్లు కొట్టి

గుర్తుందా
మీ మొదటి బహూమానం?

పట్టలేని ఆనందంతో గుండె ఎలా వేగంగా కొట్టుకొందో గుర్తుందా? ఉత్సాహంతో బిగ్గరగా నవ్విన ఆ రోజు గుర్తుందిగా. లిమ్కా త్రాగి ఎలా దాహం తీర్చుకొన్నారో గుర్తుందా? జిల్లనిపించే ఆ లిమ్కా రుచి? ఐసొటానిక్ లవణాలతో నిజంగా దాహం తీర్చే పానీయం. నిమ్మకాయ నీరులా మజానిచ్చే ఆ లిమ్కా రుచి మాధుర్యం. ప్రతిమారూ లిమ్కా త్రాగినప్పుడు వస్తుంది కదూ జ్ఞాపకం?



రాటుదేలిపోయాయి. కేవలం తల్లి కోసమే ఇన్నా[illegible] నీ పనులు చేశాను. ఇంతమంది చెప్పినట్టు విన్నా[illegible] చివరి క్షణంలో నన్ను మోసం చేయకు. నువ్వు [illegible] తల్లివి కాకపోతే ఆ విషయం చెప్పు."

ఆవిడ నిరుత్తరురాలై అతడి వైపు చూసింది. [illegible] చాన్ని ఏలినవాడు మోకాళ్ళ మీద కూర్చుని, [illegible] కుని అశ్రువుల్ని హృదయంలో దాచుకోవటానికి ప్రయత్నించటం ఆమెను కదిలించిందేమో. కొండల్ని కరిగించగలిగేది, సముద్రాల్ని కదిలించగలిగేది, అడవుల్ని సైతం కాల్చేయగలిగేదీ అయిన అతడి ఆవేదన ఆమెని కూడా ఉద్విగ్నురాల్ని చేసింది. ఒక్క ఉదుటున మంచం మీద నుంచి లేచి అతడి పక్కన నేల మీద కూలబడుతూ, చేతుల్తో మొహం కప్పుకుని "నే నిక ఈ నాటకం ఆడలేను. నే నిక ఈ నాటకం ఆడలేను" అంది రోదిస్తూ. పది రూపాయల కోసం నాటకమాడే రంగస్థల నటి కూడా అతడి నిజాయితీ ముందు తల వంచింది. తన ప్రాణాల కొచ్చే ప్రమాదాన్ని కూడా లెక్క చేయకుండా నిజం చెప్పేసింది.


అతడు నిర్వికారంగా ఆమెవైపు చూశాడు.

ఊహించినదే నిజమయింది. రహస్యం బైట పడింది.

"అయిపోయింది— అంతా అయిపోయింది" అనుకున్నాడు.

ఇన్నేళ్ళు దేని కోసమయితే ఎదురు చూశాడో అది ఇక దొరకదని తేలిపోయింది.

అతడి కళ్ళ ముందు గతం రీలులాగా తిరిగింది. తల్లిని చూపిస్తానని చెప్పి, అడవిలోకి తోలుకెళ్ళటం— ఎన్నో సంవత్సరాలు అక్కడ ఖైదీగా వుండిపోవటం— తల్లి కోసం జి.కె. పన్నిన వుచ్చులో చిక్కుబడిపోవటం— అంతా పరు



నగా గుర్తొచ్చాయి.

గిర్రున తిరిగే బొంగరం చివరకు ఇక్కడ కొచ్చి ఆగింది.

★ ★ ★

అక్కడ ఇసుక వేస్తే రాలనంతమంది జనం వున్నారు. రోడ్డుకి ఇరువైపులా బారులు దీర్చి నిలబడ్డారు. దాదాపు పదిలక్షలకి తక్కువగా వుండరు. అందరూ హర్షధ్వానాలు చేస్తున్నారు.

జానకీ రాముడి కారు నెమ్మదిగా సాగివస్తోంది. అతడు నిలబడి దారికి ఇటు అటు వున్నవారికి నమస్కారం చేస్తున్నాడు.

కారుకు ముందు రెండు మోటారు సైకిళ్ళు-వెనుక ఆరు గుర్రాలు వున్నాయి. ఎర్ర దుస్తుల్లో వున్న అంగరక్షకులు అటూ ఇటూ చూసుకుంటూ పయనిస్తున్నారు.

ప్రెసిడెంట్ తమని సమీపించగానే జనం హర్షాతిరేకంతో చప్పట్లు కొడుతున్నారు.

నాలుగు రోజుల విశ్రాంతికోసం నగరానికి వచ్చాడు జానకీ రాముడు. విమానాశ్రయం నుంచి విశ్రాంతి భవనం వైపుకి వెళుతుంటే చుట్టూ చేరిన జనం వీళ్ళు.

"అంతమంది వస్తారని వూహించలేదు" అంది వాణి.

"మొన్న సాయంత్రం అతడు ప్రకటించిన దానికి రెస్పాన్సు ఇది" అన్నాడు సింహం.

అంతకు ముందు రెండు రోజుల క్రితమే జానకీరాముడు కిరసనాయిలు, గోధుమలు, బియ్యం మీద ధరని 25 శాతం తక్కువ చేస్తున్నట్టు ప్రకటించాడు. భారతదేశ ఆర్థిక చరిత్రలో అంతగా ధరలు తగ్గించటం ప్రప్రథమం. ప్రెసిడెంట్ కి సలహాలు ఇచ్చే నిపుణుల సంఘం ఏర్పాటు చేసిన బృహత్ప్రణాళిక అది. అంతకుముందు ప్రవేశపెట్టిన స్కీములద్వారా వచ్చిన డబ్బుని ఈ సబ్సిడీలకోసం వినియోగించటం జరుగుతుంది- అని ప్రెసిడెంట్ ప్రకటించాడు.

ఏది ఏమైనా ప్రజలు థ్రిల్ అయ్యారు! ధరలు తగ్గటం!! దానికన్నా ముఖ్యంగా అది ఏమంత అసాధ్యమైన విషయం కాదని నిరూపింపబడటం!!!

జానకీరాముడు కూడా చేసిందేమీలేదు. ఇంతకాలం డబ్బు-మరింత డబ్బున్నవాళ్ళ ఎయిర్ కండిషన్డ్ గదుల తివాచీల అడుక్కి వెళ్ళేది-నిరోధించాడు- అంతే.

ధరలు తగ్గటం ఒకటే ప్రజలకు తెలిసింది. ఆర్థిక శాస్త్రవేత్తలు మరికొన్ని విషయాలను చూసి సంభ్రమం చెందారు. గత మూడు నెలలలో రూపాయి ధర రెండుసార్లు పెరిగింది. 18.15 వుండేది-పౌండ్ మిడిల్ రేటు- 17.508 ఒకసారి, 16.70 కి మరోసారి పెరిగింది. బ్యాలెన్స్ ఆఫ్ పేమెంట్స్‌లో మార్పు వచ్చింది.

ఈ విషయాలన్నీ అతడు గమనిస్తూనే వున్నాడు-నగరానికి రాబోయేముందు ఫోన్‌లో "ఈ మూడు రోజులూ నువ్వు నాతో వుండు" అని అతడిని జానకీరాముడు కోరాడు.

అతడు నిరాకరిస్తూ "వద్దు చీఫ్ మన రిలేషన్, ఇలా దూరంగానే వుండనీ" అన్నాడు.

జానకీరాముడికి అతడంటే గౌరవం, భయం, భక్తి, అన్నీ. చూస్తూ వుండగానే తనని ప్రెసిడెంట్ ఎలా చేశాడో అతడికి ఇప్పటికీ నమ్మశక్యం కాదు.

అతడికి మాత్రం ఆనందంగా వుంది- తన అంచనాలకు మించి జానకీరాముడు ఆ పదవిలో చాకచాక్యంగా పనులు నిర్వహించటం. అయితే ఇందులో చాలాభాగం ఖ్యాతి అడ్వయిజరీ బోర్డుకి వెళ్ళాలి. ఏదో ఒక 'భయం' వుంటే గానీ ఈదేశప్రజలు మాటమీద-సవ్యంగా నడుచుకోరు- అని గ్రహించిన ఆ కమిటీ దాదాపు మార్షల్ పద్ధతిలోనే పరిపాలన కొనసాగిస్తూంది.

అయితే దీనికి వ్యతిరేకులు కూడా వున్నారని ముందే చెప్పటం జరిగింది. పరిపాలనా యంత్రాంగంలో నష్టపోతున్న కాపిటలిస్టులంతా ఒక సిండికేట్‌గా ఏర్పడ్డారు.

సరిగ్గా ఆ రోడ్డుమీదే-రెండు గజాల దూరంలో రోడ్డుకి పక్కగా వున్న మేడమీద, ఒక గదిలోంచి-ఒకగన్-రోడ్డుమీదకు గురిపెట్ట బడివుంది. భద్రతాసిబ్బందిలో ఒకరు ఈ సిండికేట్‌తో కుమ్మక్కై, జానకీరాముడి హత్యకు తోడ్పడుతున్నారు. ఆసిబ్బంది మనిషి-జానకీ రాముడి వెనుక వస్తున్న గుర్రాల్లో ఒకదాని మీద వస్తున్నాడు. ఆ గుర్రం పేరు కూడా జానకీరాముడే.

ప్రెసిడెంట్ ఎన్నికలసమయంలో జానకీ రాముడిని ఎగతాళి చేయటంకోసం వంకచెక్క-రామ్మూర్తి తన గుర్రానికి ఆ పేరు పెట్టాడు. ఇప్పుడు ప్రెసిడెంట్‌ని చంప టానికి ఆ గుర్రాన్ని వుపయోగిస్తున్నాడు.

సిండికేట్ పథకం ఏమిటంటే—

నిర్ణీతమైన స్థలానికి వచ్చాక-వెనుక వున్న గుర్రా ల్లోంచి ఇది ముందుకి వచ్చి-ప్రెసి

కరుగెడుతుంది. చూసేవాళ్ళకి అది బెదురుతూ వచ్చిందను కొంటారు. ఈ లోపులో ఆ గుర్రం మీద వున్నవాడు గ్రెనేడ్ని ప్రెసిడెంట్ వున్న కారులోకి విసురుతాడు. విస్ఫోటనం జరిగి-ప్రెసిడెంట్ హత్య కావింపబడతాడు. ఆ గుర్రాన్ని నడిపేవాడికి అయిదు లక్షలు లంచంగా ఇవ్వ బడింది.

ఈ ప్లాన్లో ఏదైనా ఆటంకం ఏర్పడితే, మేడ మీద గన్ ద్వారా హత్య జరుగుతుంది. అందుకే దాన్ని కూడా సిద్ధంగా వుంచారు.

ఈ విధంగా రెండు రకాలుగా వ్యూహం పన్నబడింది.

ఇంకో అయిదు నిముషాల్లో జానకి ముషి కారు అనుకున్న స్పాట్ కి చేరుకుంటుంది.

ఇన్స్పెక్టర్ విజయ్ భద్రతా ఏర్పాట్లు చూసు కుంటూ ముందు వెళుతున్నాడు. అంతకు ముందు రెండు రోజుల ... ప్రెసిడెంట్ వెళ్ళబోయే దారికి ఇరుప్రైపులా వున్న ... గ్గా పరిశీలించబడింది.

... సిపాయిలతో అతడు ముందు జీపులో వెళు ... అకస్మాత్తుగా అతడి దృష్టి ఒక పోర్టికో మీద

పడింది. అక్కడ కూడా జనం వున్నారు. కాని అందులో ఇద్దరు వ్యక్తులు—

ఒకరు వంకచెక్క రామ్మూర్తి!

మరొకరు కృష్ణమూర్తి!!

వారిద్దర్నీ అక్కడ— ఆ ప్రదేశంలో చూసి అతడికేదో అనుమానం పొడసూపింది. మామూలు ప్రజల్లాగా ప్రెసిడెంట్‌ని చూడటానికి అలా రోడ్డు పక్కన నిలబడవలసిన అవసరం వారికి లేదు. అంతే కాదు. వారు నిలబడిన విధానం కూడా అనుమానాస్పదంగా తోచింది.

నెమ్మదిగా వెళుతూన్న జీపులోంచి అతడు ఒక్క గెంతులో క్రిందికి దిగాడు పక్కనే వున్న సింహం, వాణీలకు అత డెందుకు దిగాడో అర్థం కాలేదు. సింహం కూడా దిగాడు. వాళ్ళిద్దరూ జనంలో కలిసిపోయారు.

సరిగ్గా ఆ సమయంలో జి.కే. అతడిని చూశాడు.

తల్లిలా నటించమని పంపిన స్త్రీ, దొంగ తల్లి అని అతడికి తెలిసిపోయిందని తెలియగానే, తన ప్రాణాలకి గ్యారంటీ లేదనీ, ఇన్నేళ్ళూ మోసం చేసి పనులు చేయించుకున్నందుకు అతడు తనని చిత్రవధ చేస్తాడనీ అనుకున్నాడు. అతడు అదోలాటి వైరాగ్య భావంతో ఈ ద్వేషాలకి అతీతంగా మారాడని అనుకోలేదు.

అతడిని ఇలా అకస్మాత్తుగా చూడగానే జి.కే. భయభ్రాంతుడయ్యాడు.

అంతలో వంకచెక్క రామ్మూర్తి కూడా అతడిని చూశాడు! అతడిని చూడగానే అసంకల్పితంగా రామ్మూర్తి చూపు ఎదురింటి మేడవైపు సారించబడటం అతడి దృష్టిని దాటిపోలేదు. వెంటనే అతడు కూడా అటువైపు చూశాడు.

అదే సమయానికి కిటికీలోంచి బయటకు రాబోతూన్న

బారెల్ భవనం లోపలికి వెళ్ళిపోయింది. కొన మాత్రం కనబడింది.

అంతలో ప్రజల హర్షధ్వానాలు దగ్గరయినయ్!

ప్రెసిడెంట్ గారు సమీపిస్తున్న సూచన అది.

జానకీరాముడు ప్రెసిడెంట్ అయ్యాక సామాన్య ప్రజల అభిమానాన్ని సంపాదించిన మాట నిజమే. కానీ— దేశం అభివృద్ధి సాధించాలంటే అందరినీ సంతృప్తిపరచటం కష్టం. కిరసనాయిలు ధర తగ్గించాలంటే ఇన్‌కంటాక్స్ దాడులు మరింత పటిష్టం చేయాలి. అది కొందరికి నష్టం! ధాన్యం ధర తగ్గిస్తే వచ్చే నష్టాన్ని భర్తీ చేయటానికి స్మగ్లింగ్‌ని అరికట్టాలి. అది మరికొందరికి నష్టం... ఇలా నష్టపోయిన వారందరూ కలిసి ఒక సిండికేట్‌గా ఏర్పడ్డారని అతనికి తెలుసు. అయితే ఇంత తొందరలోనే ఆ సిండికేట్ ప్రెసిడెంట్ హత్యకి ప్లాన్ చేస్తుందని మాత్రం అనుకోలేదు. ఈ ప్రపంచంలో... నిజంగా ప్రజల అభివృద్ధి కాంక్షించే నాయకుడు పదవిలో గానీ, జీవితంలో గానీ ఎక్కువ కాలం మనలేడు అని నిరూపిస్తూ మరో సంఘటన కొద్ది నిముషాల్లో అక్కడ జరగబోతూంది.

అతడు మరి ఆలస్యం చేయకుండా ఆ మేడవైపు పరుగెత్తాడు.

అంతకు కొద్ది క్షణాల ముందే కృష్ణమూర్తి ఆ మేడ వెనక్కు చేరుకున్నాడు.

తన వైపే పరుగెత్తుకు వస్తున్న అతడిని చూడగానే జి.కే. అనుమానం బలపడింది. ఇన్నాళ్ళు పనులు చేయించుకుని చివర్లో దొంగ తల్లిని చూపించినందుకు అతడు పగ తీర్చుకోవటానికే వస్తున్నాడనుకున్నాడు. అతడు తల్లికోసం ఎంతగా ఎదురు చూశాడో జి.కే.కి తెలుసు. ఇక తనని

వదలడు.

జి.కే. మరి ఆలస్యం చేయకుండా జేబులోంచి రివాల్వర్ తీసి అతడిని కాల్చాడు. అయితే జి.కే. తన వెనుక వైపు నుంచి వస్తున్న ప్రమాదాన్ని గుర్తించలేదు. అతడు సింహం! జి.కే పేల్చిన గుండు అతడి భుజంలో దిగబడింది. కానీ సింహం. మరో బుల్లెట్ పేల్చబోతున్న జి.కే. మెడ మీద వెనుక నుంచి చరిచాడు. అది ఎంత బలంగా తగిలిందంటే—— ఉరితీత ఖైదీ మెడ వాలిపోయినట్టు జి.కే. మెడ విరిగిపోయింది. ఇన్నేళ్ళు అతడు ఆడిన నాటకానికి శాశ్వతంగా తెర పడింది.

ప్రజల హర్షధ్వానాల మధ్య ఈ బుల్లెట్ చప్పుడు ఎవరికీ అంతగా వినపడలేదు. పోలీస్ ట్రయినింగ్ పొందిన ఉన్నతాధికారులు మాత్రం ఏదో అపాయాన్ని శంకించారు. వారిలో విజయ్ ఒకడు. అతడు ఈ ఘర్షణ జరుగుతున్న ప్రదేశానికి మరీ దగ్గరగా వున్నాడు. దాంతో అతడూ జనంలోకి వచ్చాడు.

ఇదంతా దూరం నుంచి చూస్తున్న వ్యక్తి వంకర చక్రవర్తి రామ్మూర్తి!

అతడు మనసులోనే జి.కే.ని విపరీతంగా తిట్టుకుంటున్నాడు. తన అనవసర భయంతో అతడు మొత్తం ప్లాన్ అంతా బయట పెట్టేశాడు.

ప్రెసిడెంట్ హత్యకు సిండికేట్ రామ్మూర్తినే ప్రాణం పణ్ణమంది. రామ్మూర్తి వేసిన ప్లాను సామాన్యమైనదేమీ కాదు. మేడ మీద నుంచి పేలబోయే తుపాకి కేవలం అత్యవసరమైన సమయంలో ఆఖరి అస్త్రంగా వుపయోగింపబడుతుంది. ప్రెసిడెంట్ మరణించేది మాత్రం "సుద్రం" వలనే!



ఇందిరాగాంధి హత్య కేసులో హంతకుడు పట్టుబడ్డాడు. కానీ ఈ హత్యలో హంతకుడు గుర్రంతో సహా బ్లాస్ట్ అయిపోతాడు కాబట్టి ఇక సాక్ష్యాధారాలుండవు.

చాలా ఇరుకు సందు ఇది. రెండు వైపులా ఎత్తయిన భవంతులు... పురాతనమైన చెక్క బాల్కనీలు రోడ్డు కిరువైపులా అయిదారు అంతస్థులున్నాయి. కేవలం ఈ హత్యా ప్రయత్నంలో ఒక భాగంగా ఎన్నో లక్షలు లంచం ఇచ్చి ప్రెసిడెంట్ ప్రయాణానికి అలాంటి ఇరుకుసందు గుండా రూట్ ప్లాన్ వేయించింది సిండికేట్.

గుర్రం మీదున్న రౌతు తన కాళ్ళ దగ్గరున్న గ్రెనేడ్ సీలు విప్పాడు. అంటే ఇంకా సరిగ్గా పదిహేను సెకన్ల తరువాత అది పేలుతుంది అన్న మాట. పది సెకన్ల తరువాత గుర్రాన్ని ముందుకు దూకించాలి. అయిదు సెకనులలో గుర్రం ప్రెసిడెంట్ కారుని చేరుకుంటుంది.

చచ్చిపోయిన రౌతు కుటుంబానికి సిండికేట్ రెండు లక్షల రూపాయలు చెల్లించాలని కాంట్రాక్టు. సగం అడ్వాన్సు ఇచ్చేసింది కూడా ! ...జానకిరాముడు మరణిస్తే కలిగే లాభాలతో పోల్చుకుంటే ఆ కాపిటలిస్ట్ లకి ఇదో పెద్ద ఖర్చు కాదు.

జనం విడివడి భవంతి వైపు పరుగెడుతూన్న తండ్రిని చూసి, విజయ్ 'ఆగు' అని అరిచాడు. కానీ అతడి అరుపు రామ్మూర్తికి వినపడలేదు. వెనుక నుంచి ఇన్‌స్పెక్టర్ వస్తున్నాడని తెలుస్తే అతడు ఆ భవంతి వైపు వెళ్ళేవాడే కాదు. ఇప్పుడు పైన వున్న 'గన్ మెన్' పట్టుబడితే___ మొత్తం రహస్యం అంతా బయట పడుతుంది. అందుకే_ 'అతడి'ని_ నిరోధించటానికి రామ్మూర్తి పరుగెడుతున్నాడు.

గ్రెనేడ్ పేలటానికి ఇంకా సరిగ్గా ఎనిమిది సెకన్ల టైముంది. రాజు గుర్రం కళ్ళెం బిగించాడు. ఒక క్షణం ముందు గానీ, ఒక క్షణం వెనుక గానీ బయల్దేరటానికి వీల్లేదు.

జనం అంతా రోడ్డువైపు తిరిగి వున్నారు. రోడ్డు కిరు వైపులా కర్రలు కట్టబడి వున్నాయి. ప్రెసిడెంట్ కారుతో పాటు ప్రజలూ ఆ కర్రలకు ఇటువైపు పరుగెత్తుకుంటూ సాగిపోతున్నారు... ఫాలో అవుతున్నారు. పదవి నధిష్టించిన కొద్ది కాలంలోనే పెరిగిన ప్రెసిడెంట్ ప్రతిష్టకి ఆ ప్రజా వాహిని ప్రతీక.

రామ్మూర్తి మూడో అంతస్థు చేరుకొనే టైముకి___ అప్పుడు తెలిసింది_ వెనుక కొడుకు పరుగెత్తుకు వస్తున్న సంగతి !

మొత్తం సిండికేట్ అంతా బయటపడే తరుణం ఆసన్నమైంది.

రామ్మూర్తి మరి ఇంకేమీ ఆలోచించలేదు. స్థంభం వెనక్కి చేరి పిస్టల్ తీసి ఇన్‌స్పెక్టర్ వైపు గురిపెట్టాడు.

పై అంతస్థులో_ ఈ లోపులో___ గన్‌మెన్‌కీ అతడికీ ఘర్షణ జరుగుతూంది. అటువైపు తిరిగి, ప్రెసిడెంట్ వైపు బైనాక్యులర్‌లో చూస్తున్న గన్‌మెన్___ వెనుక నుంచి వచ్చిన 'అతడి'ని చూసుకోలేదు. గుర్రం మీద గ్రెనేడ్ పేలకపోతే అతడు రంగంలోకి దూకి గన్ పేల్చాలి.

అతడు గన్ మెన్ని క్షణంలో లొంగదీసుకుని– స్పృహ తప్పేలా చేశాడు. అక్కణ్ణుంచి క్రిందికి వస్తూంటే— స్థంభం వెనుక నక్కి వున్న రామ్మూర్తి కనపడ్డాడు.

గ్రెనేడ్ తో సహా గుర్రం బయలుదేరటానికి ఇంకా రెండు సెకన్ల టైముంది !

మెట్లెక్కి విజయ్ మూడో అంతస్థుకి రాగానే— రామ్మూర్తి స్థంభం చాటు నుంచి బయటకు వచ్చి రావటం తోనే పిస్టల్ పేల్చాడు. బుల్లెట్ విజయ్ భుజం పక్క నుంచి దూసుకుపోయింది. తెల్లబోయి 'నాన్నా' అన్నాడు. కొన్ని నెలల క్రితమే రొయ్యల గూడెం సముద్రం బ్యాక్ వాటర్స్ దగ్గిర అతడన్నాడు– "ఎలాటివాడైనా, నాన్న తన కొడుకుని చంపుకోడని నా వుద్దేశ్యం" అని. కానీ అది కళ్ళముందే నిజమవుతూంది. విజయ్ కదిలే ప్రయత్నం చేయిలేనంతగా స్థాణువై నిలబడిపోయాడు.

రామ్మూర్తి మరోసారి పిస్టల్ పేల్చబోయాడు. అంత క్లోజ్ రేంజిలో పిస్టల్ పేలి వుంటే విజయ్ శరీరం ఛిద్రమై వుండేది. కానీ అదే సమయానికి పైనుంచి మెట్ల మీద పరుగెత్తుకు వస్తూన్న 'అతడు' ఆదే వూపులో రామ్మూర్తి

మీాదకు పడ్డాడు. ఆ విసురుకి ఇద్దరూ నిలదొక్కుకోలేక బాల్కనీ మీాదకు తూలారు. పాత చెక్కలతో నిర్మించబడిన ఆ బాల్కనీ వారి వత్తిడికి తట్టుకోలేక విరిగిపోయింది. ఇద్దరూ అక్కణ్ణుంచి గాలిలోకి జారిపోయారు.

వెంట్రుక వాసిలో తప్పిపోయిన మృత్యువుని విజయ్ స్పష్టంగా గుర్తించాడు. ఒక్క గెంతులో విరిగిపోయిన బాల్కనీ దగ్గరకు వెళ్ళి క్రిందికి చూశాడు.

—సరిగ్గా అదే సమయానికి గుర్రాన్ని తోలబోయేడు రాజు.

అప్పుడు పడ్డారు పై నుంచి ఇద్దరూ...

ముందు రామ్మూర్తి.

ఆ విసురుకి గుర్రం ముందు కాళ్ళ మీాద కూలి పోయింది.

ఆ తరువాత అతడు పడ్డాడు.


మరుక్షణం అక్కడ బ్రహ్మాండమైన విస్ఫోటనం జరిగింది.

గుర్రం తాలూకు మాంసఖండాలు, రాజు కాళ్ళు-చేతులు గాలిలోకి ఎగిరాయి. రామ్మూర్తి శరీరం బంతిలా ఎగిరి దూరంగా పడింది. మాంసం కాలిపోయి, ఉడకపెట్టిన బంగాళాదుంపలా తయారైంది.

ఆ తరువాత పడిన అతడికి— వెన్నెముక ఎన్నిచోట్ల విరిగిందో పూర్తిగా తెలీదు. పక్కటెముక ఊపిరితిత్తుల్లో గుచ్చుకుని, నోట్లోంచి రక్తం చిప్పున చిమ్మింది.

ప్రజల్లో ఒక్కసారిగా హాహాకారాలు చెలరేగాయి. అందరూ అటూ ఇటూ పరుగెత్తసాగారు. అడ్డంగా కట్టిన బ్యారియర్లు విరిగిపోయాయి.

ప్రెసిడెంట్ కారు ... తీసుకుని ఆ హడావుడి



నుంచి తొందరగా ముందుకు సాగిపోయింది.

వెనుక వీధిలో జరిగిన హడావుడి, ఘోరం తెలియని ప్రజలు యథాప్రకారం ప్రెసిడెంట్‌ని గ్రీట్ చేయసాగారు, కానీ నెమ్మదిగా వెళ్ళవలసిన కార్లు అంత వేగంగా ఎందుకు సాగిపోయాయో వారికి అర్థం కావటానికి అయిదు నిమిషాలు పట్టింది.

జర్నలిస్టులు ఈ న్యూస్ అందించటానికి పత్రికా కార్యాలయాలకి పరుగెత్తారు. ప్రేలుడు జరిగిన ప్రదేశానికి అంబులెన్సులు వచ్చి ఆగాయి.

పోయే ప్రాణాల్ని ఎవరాపగలరు ?

మహా అయితే మరో పది రోజులు నిలపగలరేమో.

ఉపసంహారం :

దాదాపు ముప్పై రెండు గంటల తరువాత అతనికి స్పృహ వచ్చింది. నర్సు పరుగెత్తుకు వెళ్ళి డాక్టర్‌ని పిలుచుకు వచ్చింది. హాస్పిటల్ ఒక్కసారిగా చైతన్యవంతమైంది.

స్వయంగా ప్రెసిడెంట్ మూడు గంటల కొకసారి ఫోన్ చేస్తూ వుండటంతో అతడి కంత ప్రాముఖ్యత వచ్చింది.

అతడు కళ్ళు తెరిచాడు. డాక్టర్ గుండె వేగాన్ని పరీక్షిస్తున్నాడు.

"ఎ... ఎ... ఎన్నిచోట్ల... ఫ్రాక్చర్స్... డాక్టర్" ఒక్కొక్క పదమే కూడగట్టుకొంటూ అడిగాడు. డాక్టర్ చెప్పాడు. దాచే ప్రయత్న మేమీ చేయలేదు. లాజిక్ ఆలోచించగలిగే డాక్టర్ అతడు.

"వెన్నెముక—"

"అది కూడా."

"రక్తంలో మూలగ కలుస్తూందా?" ఇంగ్లీషులో, మెడికల్ క్రిమినాలజీ పరంగా అడిగాడు. డాక్టర్ మాట్లాడ లేదు. మౌనం కేవలం అర్ధాంగీకారం మాత్రమే అయ్యే స్థితి కాదది. పూర్తి అంగీకారమే!

సో—

ప్రపంచంలో ఇక ఏ వైజ్ఞానిక శక్తీ తనని రక్షించ లేదు. క్షణ క్షణానికీ మృత్యువు దగ్గరవుతూంటే— "డాక్టర్..." అని అతడి కంఠం బలహీనంగా పలికింది. "నేను... నే నెక్కువ... మాట్లాడలేను... వాదనలొద్దు... నా... నా... చివరి క్షణాలు... ఆ స్కూలు... విజయ్‌కి తెలుసు... సు.., సుమతి... ఆ, శ..."

అతడికి మళ్ళీ స్పృహ తప్పింది.

• • •

పధ్నాలుగు గంటల తరువాత అతడికి చివరిసారిగా స్పృహ వచ్చింది.

ఎంతో తర్జన భర్జన జరిగాక అతడికి మెడికేషన్ ఆపు చేసి, ఒంటరి గొర్రెకి వదిలేస్తున్నారు డాక్టర్లు. అప్పటికే

'మూడో' పూర్తిగా బ్లడ్‌లో కలిసిపోవటం ప్రారంభమై చాలా సేపయింది.

అతడు కళ్ళు విప్పాడు. ఒక సూర్య కిరణం తాటాకుల మధ్య నుంచి జారుతూంది. కిరణాన్ని చూసి తనెక్కడున్నదీ తెలియగానే అతడి మొహంలో వెలుగు రేఖ తొంగి చూసింది. కొద్దిగా తల తిప్పాడు... కేదారేశ్వరి, సుమతి, వాణి, సింహం... చివరగా విజయ్ ! విజయ్ కళ్ళు తడిగా వున్నాయి. తన మాటలు గుర్తొచ్చి కాబోలు... 'ఋణం తీర్చుకున్నాను సుమా' అన్నట్టున్న అతడి చూపుల పలకరింపును చూసి కళ్ళు దించుకున్నాడు.

తరువాత అతడి చూపు వాణి, సింహాల మీద నిలిచింది. 'వెళ్ళొస్తాను మిత్రులారా !'

అతడి మౌన సంకేతాన్ని వాళ్ళు— గతంలో అందుకున్న మిగతా అన్ని సూచనల్లాగే అందుకున్నారు. అయితే ఈ ఆఖరి సంకేతం మాత్రం విషాద భరితమైంది. కేవలం శూన్యాన్ని మాత్రమే మిగిల్చేది.

వాణి అతడి పక్కగా కూర్చుని అతడి చేతిని తన చేతిలోకి తీసుకుంది. ఎప్పుడూ అచంచలంగా, కొండ శిఖరంలా వుండే సింహం కూడా వేదనా భరితమైన వదనాన్ని అవనతం చేసుకున్నాడు.

స్మృతులు చేతులైతే అంజలే గీతాంజలి !... దుఃఖాశ్రువులు మెళ్ళో ముక్తాహారాన్ని అల్లితే, ఆ వియోగం దుఃఖ స్పందనమే !! రాత్రంతా నక్షత్రాన్నించి నక్షత్రానికి మౌనంగా కళ్ళు విప్పి చూసేది, ఆషాఢ వర్ష నిశీధిలో ఈ వియోగ ఖేదమే !!! భూమ్యాకాశాల్ని కలిపేది కూడా వియోగమే !

ఈ లోపులో నిశ్శబ్దాన్ని చీలుస్తూ కార్ల చప్పుడు. వరుసగా పది కార్లు వచ్చి ఆగాయి. జానకీరామయ్య హడా

తాపీగా లోపలికి వచ్చాడు.

"ఎలా వుంది ?"

డాక్టర్ మాట్లాడలేదు. జానకీరాముడు అర్థం చేసుకున్నాడు. అతడి పక్కనే మోకాళ్ళ మీద నేలపై కూర్చున్నాడు. కుర్చీ తీసుకుని రాబోతున్న ఎయిడ్‌కి వద్దని సైగ చేశాడు.

ఇద్దరి చూపులూ కలుసుకున్నాయి.

"ఏం... ఏం చేశావు... నా కి... చ్చిన... మాటని?"

దేశాన్ని పేల్చెయ్యటం !

ఆ సమాధుల్లోంచి కొత్త తరాన్ని పునర్నిర్మించటం !!

జానకీరాముడు ఇబ్బందిగా చూశాడు. అతడు ఆ కోరిక కోరినప్పుడు అందులో వున్న తీవ్రత అర్థం కాలేదు. ఇప్పుడు ఒక దేశాధినేత అయ్యాక అవుతూంది ! జానకీరాముడు నెమ్మదిగా అన్నాడు—

"చూడూ— నేను చాలా చేశానని చెప్పుకోలేను. కానీ ఏమేం చేస్తున్నానో నీకు తెలుసు. ముఖ్యంగా డయాస్ట్ బిల్ వచ్చాక అసమానతలు వూహించని రీతిలో తగ్గిపోతున్నాయి. రిజర్వేషన్‌ల నుంచి, పెర్ కాపిటా ఇన్‌కం పెంచటం వరకూ ఒక్కో అంశమే చేపడుతున్నాను. సమాధులు అవసరం లేకుండానే కొత్త పునాదులు తవ్వొచ్చని నా వుద్దేశ్యం. నా కొద్దిగా టైమివ్వు. నువ్వు కోరిన రూపంలో దేశాన్ని తీర్చిదిద్దుతాను."

అతడు నవ్వేడు. 'అప్పటి వరకూ నేను బ్రతికి వుండ' నని దాని వుద్దేశ్యం... అంతలో అతడి దృష్టి వరుసగా నిలబడిన పిల్లల మీద పడింది. వాళ్ళు పాడిన పాటలు గాలిలో అలలుగా తేలి వస్తున్న భావన కలిగింది.

అతడు కోమాలోకి వెళ్ళిపోతున్నాడు.

డెలీరియమ్ స్టేజి వస్తోంది.


మీ దంత సంరక్షణకు ఒక నూతన పద్ధతిని అవలంబించండి...
Trust DENTAL CREAM
Trust DENTAL CREAM
ట్రస్ట్
మీకు నవ్యోత్సాహాన్ని
ఆహ్లాదాన్ని చేకూర్చగలదు
ప్రతి నిత్యం ప్రొద్దున్నే మీ పళ్ళను ట్రస్ట్ (మార్నింగ్) టూత్‌పేస్టుతో పరిశుభ్రంగా తోముకోండి. ఇది మీ పళ్ళను సంపూర్ణంగా శుభ్రపరచి, ధళధళలాడుతూ ప్రకాశింప జేయగలదు. ట్రస్ట్ టూత్‌పేస్టు నోటిలోని దుర్గంధాన్ని, దంతక్షయాన్ని నిర్మూలించి శ్వాసను సువాసనలీనుతూ చేయగలదు. ట్రస్ట్‌తో పళ్ళుతోముకొనే సదభ్యాసాన్ని వెంటనే అలవరచుకోండి.
ట్రస్ట్... దీనిని దిన చర్యగా పాటించండి.
AKSHARA TP 248 86 (Tel) M

ఆ స్టేజీలో కూడా అతడికి దేశమే కనపడుతూంది. కొన్ని వేల మంది- లక్షల మంది పిల్లలు___ ముక్తకంఠంతో పాడుతున్నారు___


జయ జయ జయ ప్రియభారత
జనయిత్రి దివ్యధాత్రి ।
జయ జయ జయ శత సహస్ర
నర నారీ హృదయ నేత్రి ।

ఈ దేశం నాది అన్న హక్కు పోనీ ఇవ్వండి మాకు! మేము పడిన కష్టం అంతా మా దేశానికి చెందుతుంది అన్న హక్కు పోనీ ఇవ్వండి!! అప్పుడు మా వేళ్ళతో ఈ భూమిని దున్నుతాము. మా రక్తంతో ఈ పైర్లు తడుపుతాము. కాలే మా వేళ్ళ కొవ్వొత్తుల చివర్లతో ఈ దేశపు అంధకారాన్ని పారద్రోలుతాము.

జయ దిశాంత గత శకుంత
దివ్య గాన పరితోషణ ।
జయ గాయక వైతాళిక
గళ విశాల పథ విహరణ ।

మేము పిల్లలము. ఎగిరే పతాకాలము. మేము మహస్సులము. రోచిస్సులము. మమ్మల్ని నాశనం చెయ్యొద్దు. మమ్మల్ని కలుషితం చెయ్యవద్దు. మమ్మల్ని పెరగనివ్వండి. మా డిక్షనరీ నుంచి బ్యూరోక్రసీ, రెడ్ టేపిజం అనే పదాలు చెరిపేస్తాం. లంచం- పలుకుబడి- వత్తిడి అంటే మా కేమిటో తెలీదు. జ్ఞానం మీద దుమ్ము పెరగని దేశాన్ని నిర్మిస్తాం. పార్లమెంటుని గుడిగా భావిస్తాం. చరిత్ర సృష్టించిన దేశపు దౌర్భాగ్యాన్ని మా లేత అరచేతుల్తో చెరిపేస్తాం.

అతడి దృష్టి పిల్లల మీదుగా జానకీరాముడి వైపు తిరిగింది. అతడి కళ్ళల్లో భావాన్ని గుర్తించి జానకీరాముడి



మొహం విప్పారింది. అర్థం చేసుకున్నట్టుగా తలూపాడు. చేయిలో చెయ్యి బిగుసుకుంది.

అతడి కళ్ళు నెమ్మదిగా మూతలు పడసాగాయి. బలవంతంగా తెరిచాడు.

చివరగా మిగిలింది సుమతి.

ఆమె మీద చూపు నిలిచింది.

ఇద్దరి చూపుల్నీ పెనవేస్తూ—


వేల వేల గొంతులు అతడి చుట్టూ చేరి ఒకే పాట... ఒకే స్వరం... ఒకే కంఠం...

జ...య...భా...ర...త..........జనయిత్రీ... ది...వ్య...ధాత్రీ.

"నాకు... నాకు... నా... అమ్మ... వరో... తెలిసింది" అన్నాడు.

సుమతి చప్పున ముందుకు వచ్చింది. అతడు చెప్పబోయాడు.

అవును. నాకు నా తల్లెవరో తెలిసింది. ఇంత దగ్గరగా వున్న తల్లిని తెలుసుకోలేక [illegible], కోపలూ, వుట్టలూ, ఆకాశం— అన్నీ వెతికి [illegible] [illegible]యుని తల్లి కోసం రాత్రిళ్ళు



నిద్రకి మరణానికీ మధ్య తేడా రాజకీయమే !

రోదించాను. దాహార్తితో శోధించాను. నా జీవితపు జ్యోతి మినుక్కు మినుక్కుమని ఆరిపోయే ఈ చివరి క్షణంలో— ఇన్నాళ్ళూ నేను తపిస్తున్న ఎవరి కోసమో తెలుసుకున్నాను.

అంతా చెప్పాలి... కానీ గొంతు రాలేదు. 'అమ్... మ్మా—' అన్నాడు.

అతడి చెయ్యి బలహీనంగా క్రిందికి జారింది. పిడికిలితో మట్టి తీసుకోవటానికి ప్రయత్నించింది.


అయినా వారికి అర్థం అయింది.


అంతలో అతడి తల పక్కకి వాలిపోయింది.

డాక్టర్ వచ్చి పల్స్ చూసి, తల విదిలించాడు.

సుమతి బావురుమంది. వాణి చేతుల్లో మొహం దాచుకుంది.

అతడి మీదుగా విజయ్ దుప్పటి కప్పాడు. క్రిందికి జారిన చేతిని తిరిగి పైకి సర్దుతూ మోచేతి క్రింద పచ్చబొట్టు ఖాళీ స్థలాన్ని చూశాడు. తరువాత దాన్ని మామూలుగా సర్ది, దుప్పటి పూర్తిగా కప్పేశాడు.


ముస్తాబులో మార్పు!
సరిక్రొత్త ఆకర్షణీయమైన సీసాలలో
లోధ్ర
Lodhra
ఉచిత వైద్య సలహాకు ఈ కూపనును మీ వ్యాధి వివరములతో పంపండి.
పేరు:
విలాసము:
ఏజంట్లు:
సీతారామ్ జనరల్ స్టోర్స్ ఏజన్సీస్,
విజయవాడ - సికిందరాబాద్
కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్
రాయపేట, మద్రాసు-14


క్రివేణి® ఇంకు
గమ్
ఆఫీసు పేస్ట్
వాడి,
వాటి విశిష్టతను
గమనించండి.
kriveni
kriveni
OFFICE PASTE
IS:1221-71
తయారుచేయువారు:
కృష్ణవేణి ఇంకు ఫ్యాక్టరీ
751, తిరువత్తియూర్ హై రోడ్, మద్రాసు-600 081



అది పెరిగే ప్రాయం గదా? నా కర్థమవుతుందిగా, వయసులోని ఆడపిల్లకు ఎంత ఇబ్బందో—తల్లిని గదా మరి.

"మా అమ్మాయి కోసం కేర్‌ఫ్రీ ఎందుకు ఎంచుకున్నానంటే"

నిజానికి ప్రతి తల్లికీ తెలుసు అసలు, వయసొచ్చిన కొత్తల్లో, ఆ తరుణంలో, ఆడపిల్లకు ఎలా వుంటుందీ అన్న సంగతి— బాల్యం నుంచి యవ్వనంలోకి అడుగెట్టే ఆ తరుణంలో పడే తొట్రుపాటు, ఏదోలా అనిపించే ఆ ఇబ్బందీను.

తల్లిని గదా, నేనూ ఒకప్పుడు ఆ వయసులో వున్నదాన్నే గదా, తెలుసును నాకందుకే. మరందుకే తెలుసును నాకు నెలలోని ఆ అయిదు రోజులూ పడే ఇబ్బందీ, తొట్రుపాటూను.

నేనైతే ఎప్పుడూ ఆ అయిదు రోజులకోసం ఇంట్లో తయారు చేసుకున్నదే వాడేదాన్ని. ఎంత ఎబ్బెట్టో చెప్పలేనిక—అదంతా ఉతకడం, ఆరెయ్యడమూను.

అదంటే సంగతి, ఇన్నేళ్ళుగా ఇంట్లో తయారుచేసిన దాన్నే వాడేదాన్ని, ఎంతో ఎబ్బెట్టుగా వుండేది—

అదంతా చికాకరం, అసౌకర్యమూను. ఆ 5 రోజులూ మళ్ళీ వచ్చాయంటోయ్ అని చుట్టుపక్కల వాళ్ళందరికీ తెలిసేలా చెప్పినట్టుండేది. మరి ఎంతెంతో అసౌకర్యంగా వుండటం...పూర్తిగా రక్షణ వుండనే భరోసా ఉండేదే కాదిక...ఎప్పుడు ఏ 'ఉపద్రవం' చటుక్కున జరుగుతుందోననే భయం—మీ కర్థమవుతుంది అదేదో, నేనేం అనదల్చుకున్నానో.

అయితే యిప్పుడు నాకు క్రమేణా అలవాటైపోయింది అనుకోండి, యింట్లో చేసింది వాడటం. అయినా మా కాలంలో అంతగా పట్టించుకునేవారు కాదు. ఎందుకంటే, ఆ అయిదు రోజుల్లో మమ్మల్నసలు బయటకు వెళ్ళనిస్తే గదా?

మారేయి రోజులు యిప్పుడు—యీ కాలపు ఆడ పిల్లలు, నెలలో యిబ్బంది పెట్టే ఆ అయిదు రోజుల్లో కూడా చలాకీగా ఉండాలనుకుంటారు.

మారేయి రోజులు యిప్పుడు! వచ్చింది మార్పు, యీ కాలంలో కేర్‌ఫ్రీలాంటి అనువైన, రక్షణనిచ్చేది వుంది గదా.
ఆడపిల్లగా నేను పడ్డ అవస్థ, యిబ్బంది మా అమ్మాయి కూడా పడాలనుకోవడంలో ఏం అర్థం వుంది గనక. అదేగాక మా అమ్మాయి యిప్పటిమంటే కాలానికీ మా కాలానికీ కొండంత తేడా వుంది. నెలలో ఆ 5 రోజులు కూడా సరదాగా చలాకీగా వుండాలనుకుంటారు యీనాటి ఆడపిల్లలు. మా అమ్మాయి సంగతే చూడండి—మేం ఆ కాలంలో చేసిన దానికన్నా ఎంతెంతో చేసి నిలదొక్కుకోవలసి వస్తుంది...చదువేమిటి, యితర కార్యక్రమాలేమిటి, ఒకటి కావయ్యె. అది కాకుండా, ఏ వయస్సులో ఆ ముచ్చట వుండాలని నా ఉద్దేశ్యం—ఆ కాలంలో మాలాగ యింట్లో కూర్చోవడం కాదు.

అందుకే మరి మా అమ్మాయికోసం ఎంచుకున్నా కేర్‌ఫ్రీ. తను ఏం చేయదల్చుకున్నా నిస్సంకోచంగా చేస్తూ, ఆ భద్రతని పొందుతూ సంతోషించుకోవాలని. మరి దాని కోసం కేర్‌ఫ్రీ కన్నా మించినదేముంటుంది! కేర్‌ఫ్రీ అన్నది రెడీ-మేడ్ నేప్కిన్, వాడటానికి ఎంతో వీలు, మార్చడానికి వీలు. బట్టల్ని మడతపెట్టి, దూది వత్తి పెట్టి జాగ్రత్తగా సమయం వృథా చెయ్యనక్కర్లేదు. తల్లిగా నేను ఆలోచించేది ఏమిటంటే కేర్‌ఫ్రీ ఆరోగ్యరీత్యా మరింత శుభ్రమైనదని.

కేర్‌ఫ్రీ వుంది గనక, యిక మా అమ్మాయి చికాకరం, ఆరబెట్టడం అనే యిబ్బందిలో పడక్కర్లేదు. ప్రతిసారీ కొత్త శుభ్రమైన, తాజా నేప్కిన్ వాడటమే.

మొదట్లో అయితే యీ రెడీ-మేడ్ నేప్కిన్, అవసరమైన ఆ రక్షణ యివ్వగలుగుతుందా అని సందేహించా—యిప్పుడు మరి మా అమ్మాయి కొంతకాలంగా వాడుతోంది వీటిని. నాకు తెలియనిదేమిటంటే, పీల్చుకునే లక్షణం ఉండటానికి, శానిటరీ నేప్కిన్ అనేది అంత పెద్దదిగా, మందంగా ఉండనవసరం లేదని—మా అమ్మాయిని యిబ్బంది పెట్టే అవాంతరాలనుంచి రక్షణ యివ్వడానికీను. మా అమ్మాయే అంటుంది గదా తనకిది ఎంతెంతో సౌకర్యంగా, భద్రంగా ఉందని...బయటకు వెళ్ళినప్పుడు కూడాను. అందుకే మరింక మా అమ్మాయిని గూర్చి యిక బెంగలేదు.

కేర్‌ఫ్రీ మా అమ్మాయి జీవితాన్ని ఎంతో హాయిగా, తీరుగా చక్కగా వుండేలా చేసింది—ఎందుకంటే అది ఎంతెంతో వీలు గనక.

నిజానికి, కేర్‌ఫ్రీ మా అమ్మాయి జీవితాన్ని హాయిగా, తీరుగా చక్కగా వుండేలా చేసింది—ఎందుకంటే అది ఎంతెంతో వీలు గనక—నాకూ ఎంతో హాయిగా ఉందిక.

మా అమ్మాయికి, మా కాలంలో మాకు లేనిది యివ్వగలిగానని నాకెంతో సంతోషంగా వుంది. కేర్‌ఫ్రీ సౌకర్యం. కేర్‌ఫ్రీ రక్షణ. మరి మనం కూడా, మారే కాలంతోబాటు మారద్దా యిక.

10 నేప్కిన్ల ప్యాక్‌లోనూ, పొదుపైన 20 నేప్కిన్ల, 30 నేప్కిన్ల గల ప్యాక్‌లలోనూ దొరుకుతుంది.



కేర్‌ఫ్రీ ఎక్స్‌ట్రా లార్జ్ 10 గల ప్యాక్ కూడా దొరుకుతుంది.

కేర్‌ఫ్రీ శానిటరీ నేప్కిన్స్— పూర్తి సౌకర్యం, పూర్తి రక్షణ, మారుతున్న నేటి కాలంకోసం.

Johnson & Johnson

OBM/6746/R/T

ధైర్యం

నేను నవ మన్మథుడిలా

వసుంధర

ఉంటానని నేననుకోవడమే కాదు, కొందరాడపిల్లలనడమే కాదు-నాపరిచయస్థులోని యువకులు మగాళ్ళు కూడా ఒప్పుకున్నారు అటుపైన నాకు ఆడపిల్లలంటే భ్రమఉంది నాకునచ్చిన ఆడపిల్లల్ని వల్లోవేసుకునేందుకు నారూపం ఒక ఆయుధం వీలు దొరికి నప్పుడల్లా అమ్మాయిలపై నేను వల విసురుతూనే ఉంటాను.

నాలాంటి వాడికి తెలుయును-ఆడపిల్లల్ని వశపర్చు కోవడం ఎంత సులభమో! వాళ్ళెంత అందగత్తెలో అంత అమాయకులు. పొగడ్తలకు, మంచి మాటలకు లొంగిపోతారు. మనం వాళ్ళను మోసం చేసినప్పుడు-మన అసహాయస్థితి గురించి కల్పించి కన్నీళ్లతో కాకమ్మ కథ ఒకటి చెప్పుకుంటే-మనని క్షమించి వదిలిపెట్టేయడమే కాక జాలిపడతారు కూడా!

నాకులాగే నాలాంటి యువకులకు అమ్మాయిలను వశపర్చుకోవాలన్న కోరిక అంతర్గతంగా ఉంటుంది. అయితే ముందడుగు వేయడానికి వాళ్ళకు ధైర్యం చాలదు. ఓ సారిచవిచూస్తే, ఓ మాటమట్లాడితే ఓ ప్రేమలేఖరాస్తే ఆడపిల్ల లొంగి [illegible] కరువ చేయాలి. అందుకు ధైర్యం కావాలి.

ఆ ధైర్యం నాకుంది.

ప్రస్తుతం నేను ఆఫీసు పని మీద విశాఖపట్నం వచ్చాను. దూరపు బంధువులింట్లో మకాం పెట్టాను. నాఅదృష్టం కొద్దీ వాళ్ళు నేను వచ్చిన మర్నాడే ఇంటిల్లిపాదీ హైదరాబాదు వెళ్ళారు. నాకోసం ఓ గది ఖాళీగా ఉంచారు. ఇతర సదుపాయాలుండనే ఉన్నాయి. ఒక్క భోజనానికి మాత్రం హోటలుకు వెళ్ళాలి.

ఆఫీసు పని మీద నేను కనీసం రెండు వారాలుండాలి.

ఎదురింట్లో ఓ అందమైన యువతి ఉంది. ఆమెపేరు నాగేశ్వరి. వచ్చిన రోజునే ఆమెను చూశాను నేను. ఆరాత్రే ఆమెగురించి తెలివిగావాకబు చేశాను.

నాగేశ్వరికి రెండేళ్ళ క్రితం పెళ్ళయింది. కట్నం డబ్బు పూర్తిగా యివ్వలేదని. ఇతర మర్యాదలు సరిగ్గా జరుగలేదని పెళ్ళిలో పెద్ద గొడవయింది. ఆ తర్వాత నాగేశ్వరి కాపురానికి వెళ్ళలేదు.

పోయిన ఆర్నెల్లకు నాగేశ్వరి భర్త ఇక్కడకు వచ్చాడు. తన తల్లిదండ్రులకు అన్నీ నచ్చచెప్పు కుంటానని కూతుర్ని కాపురానికి పంపమని నాగేశ్వరి తల్లిదండ్రులనడిగాడు.

ఇకట్నం కోసం నీతల్లిదండ్రులు నా కూతుర్ని చంపేస్తారు. నిన్ననే సీతంరాజునుంచి ఉత్తరం వచ్చింది. ఆర్నెల్లలో కట్నం డబ్బులివ్వక పోతే విడాకులు తీసుకుందుకు సిద్ధంకమ్మని రాశాడాయన. అలాంటింటికి నాపిల్లనెలా పంపుతాను?" అన్నాడు నాగేశ్వరి తండ్రి.

"నేను హామీ యిస్తాను, మీ అమ్మాయిని నాప్రాణానికి ప్రాణంగా చూసు



కుంటాను-" అన్నాడు నాగేశ్వరిభర్త.

"ఇలాంటివి నాకు నచ్చవు. పిల్లను పంపాలంటే మీవాళ్ళు రావాలి. పెళ్ళిలో అసభ్యంగా ప్రవర్తించి నందుకు మాకు క్షమార్పణ చెప్పుకోవాలి-" అన్నాడు నాగేశ్వరి తండ్రి.

నాగేశ్వరి భర్త వెళ్ళిపోయాడు. తల్లిదండ్రులు నాగేశ్వరికి భర్తకు, అత్తమామలకు వ్యతిరేకంగా నూరిపోస్తున్నారు. జరిగిన పెళ్ళిపెళ్ళి కాదనీ, ఆమెకు మరో పెళ్ళి అసాధ్యం కాదనీ, ఆమె చదువు కొనసాగించి ఉద్యోగం చేసి తన కాళ్ళ మీదాధారపడి నిలబడాలనీ చెబుతున్నారు.

నాగేశ్వరి భర్తకు భార్యంటే చెప్పలేని మోజుంది. అతను ట్రాన్స్ఫర్ అప్లికేషను పెట్టి మరో ఊరికి ఉద్యోగం మార్చుకుంటున్నాడు. తల్లిదండ్రులిష్టము తన పక్షలేదు కాబట్టి భార్యను కాపురానికి పంపమని కోరాడు.

"సీతలిదండ్రులు తమ పొరపాటును గుర్తించే వరకూ అమ్మాయి కాపురానికి రాదు-విడాకులంటే మాకు భయంలేదు" అన్నాడు నాగేశ్వరి తండ్రి.

కట్నం గురించి నాగేశ్వరి అత్తమామలు పట్టుదలగా ఉన్నారు. "కట్నానికి వ్యతిరేకంగా ఆదర్శాలు వల్లించేవారు- అసలు కట్నమిస్తానని ఎందుకు మోసం చేయాలి?" అన్నది వారివాదన.

వీరి పట్టింపుల మధ్య నలిగి పోతున్నాయి రెండు ప్రేమజీవులు. వాటిగురించి ఎవరికీ అవసరంలేదు.

నాగేశ్వరి కథవినగానే నాలో ఉత్సాహం వచ్చింది. ఇలాంటి పిల్లను వల్లో వేసుకోవడం చాలా సులభం. ఒక్కటే రెండు అవకాశాలు కలిసి రావాలి. అటు పైన కొరవ ఉండాలి.

మొదటి అవకాశం-మర్నాడే నాబంధువులు పెళ్ళిగ్రాం కారణంగా ఇంటిల్లిపాదీ హైదరాబాదు తరలి వెళ్ళడం.


రెండవ అవకాశం-ఆసాయంత్రం నాగేశ్వరి మాయింటికి రావడం. మావాళ్ళెకి వెళ్ళినట్లామెకు నిజంగా తెలియదో-లేక నాకోసం వచ్చిందో తెలియదు.కానీ నన్నుచూసి కంగారు పడి వెళ్ళిపోతూంటే నేను మాటలతో ఆపాను. నన్ను నేను పరిచయం చేసుకున్నాను. ఆమెగురించి అడిగాను.

"మీరు మాచెల్లాయి గురించి వచ్చి ఉంటారు-కానీ నాతోకాసేపు మాట్లాడ కూడదా?" అన్నాను చనువుగా.

ఆమె మొహమాట పడి ఆగింది. అలాంటి మొహమాటమేమున్నందు ఇంకా బాగా ఉపయోగించుకోవాలను కున్నాను.

ముందామెకు నాఉద్యోగం గురించి చెప్పాను. ఈరోజు మధ్యాహ్నంతర్వాత ఏపనీలేక ఇంటికి వచ్చేశాను.

"నాకు మనుషులు కావాలి. కబుర్లుండాలి. ఫోనుకొట్టేస్తూంటే మీరొచ్చారు. మిమ్మల్ని మంచిస్నేహితురాలిలా భావించను తప్పితే ఆడపిల్లన్న ధ్యాసే లేదు నాకు. నావన్నీ ఆధునిక భావాలు. మన మనసుల్లో ఉండే కల్మషం స్త్రీపురుషుల నొకరినొకరికి దూరంగా ఉంచుతుంది. ఏం? ఇద్దరు స్నేహితుల్లా మనం సమకాలీన సమాజం గురించీ, అమెరికారాష్ట్రాలగురించి, రాజీవ్గాంధీ గురించి, ఇండియన్ క్రికెటరుల గురించీ మాట్లాడుకో కూడదా?....నాకు మీరెంతో నచ్చారు. అరమరికలు లేకుండా ఆగమనగానే ఆగారు అందరూ మీలాగే ఉండాలి. రోజూ



Prem
THE REFRESHING SOAP
సమృద్ధ పరిమళము
సరియైన ధరతో
ప్రేమ్ - తాజాతనము నందించు సబ్బు.
"గులాబి మఱియు ఆకుపచ్చ రంగులలో లభించును"
జయలక్ష్మి
గుంటూరు వారి
తయారీ
Imageads-2107 Tel

కాసేపిలాగే కాసేపు కంపెనీ యిస్తే సంతోషిస్తాను-" అని ఆమెకు చెప్పాను. అప్పుడామె కళ్ళలో మెరుపు కనిపించింది. అబద్ధమెందుకూ-అప్పుడు నాదృష్టి మాత్రం అమె అందచందాల మీదే ఉంది.

ఎన్ని కబుర్లు చెప్పండి-మగాడికి ఆడదెప్పుడూ ఆడదే!

ఆ తర్వాత నా ఆశయాల గురించి చెప్పాను. స్త్రీని సమాజం చిన్న చూపు చూస్తోందనీ-స్త్రీని గౌరవించని సమాజానికి విలువ లేదనీ అన్నాను.

ఆమెకూడా నాతో మగవారికి వ్యతిరేకంగా ఎన్నో మాట్లాడింది.

"మీరు చెప్పేది నిజం. మీ ముందు మగవాళ్ళ తరఫున సిగ్గుతో తలవంచుకుంటున్నాను-" అన్నాను.

"అయ్యో! నేను మీగురించి అనడం లేదు-" అందామె నొచ్చుకుంటూ.

"మీరన్నా అనకపోయినా పురుషుడు స్త్రీని బానిసలా చూస్తున్నాడు. నేనూ అందువల్ల ప్రయోజనాలుపొందుతున్నాను తప్పితే నిరసించడం లేదు-" అన్నాను.

అప్పుడామె నన్ను పొగిడింది.

తన్ను పొగిడినప్పుడు, తన అభిప్రాయాలతో ఏకీభవించినప్పుడు ఎదుటివ్యక్తి స్త్రీకి మరో పురుషుడిలా గోచరిస్తాడు. ఒక్కోసారి అమె మదిలో అటువంటి స్థానం సంపాదించ గలిగాకుంటే అమె పూర్తిగా మనకు దక్కినట్లే!

ఆరోజుతో మాపరిచయం ఆగిపోలేదు. ఇంట్లో కలుసుకుంటే బాగుండదని రోజూ బీచి వద్ద కలుసుకునే వాళ్ళం. ఎన్నో కబుర్లు చెప్పుకున్నాం.

ఆమె నాకు తన కథ చెప్పుకుంది.

"ఈపరిస్థితిల్లో ఏంచేయాలో నాకు తెలియడం లేదు. విడాకులు తీసుకొని మళ్ళీ పెళ్ళిచేద్దామని నాన్నఉద్దేశ్యం. మన సమాజమింకా అదశకు ఎదగలేదని నా అభిప్రాయం-" అందామె.

ఆమె కనులలోని విషాదాన్ని కానీ, గొంతులోని ఆవేదనను కానీ నేనర్థం చేసుకుందామని ప్రయత్నించలేదు. వచ్చిన అవకాశాన్ని వదులుకోకూడదన్నదే నా భావం.

"మీరు అందంలో, తెలివిలో-అద్భుత యువతి. మీవంటి యువతిని వదులుకోవాలనుకునే వారు స్వార్థంతో కళ్ళుమూసుకుని పోయుండాలి. నేను మీకు సాయపడగలను. కానీ మీకు ధైర్య ముండాలి.. ......" అన్నాను.

"అంటే"? అందామె

"జరిగిన పెళ్ళిజరుగలేదనుకోండి... ....." అని ఆగాను.

"అయితే?"

"నేను మిమ్మల్ని పెళ్ళిచేసుకుంటాను......"


ఆమె తెల్లబోయింది.

నేనామెకు నాప్రేమ గురించి చెప్పుకున్నాను. ఆమెకోసం ఏమైనా చేయగలనన్నాను. నేనామెకు తగనివాడినని తెలిసినా -ఈ సమాజం స్త్రీ పై విధించిన ఆంక్షల కారణాంగా-ఆమెకు నాప్రేమ గురించి చెప్పగల సాహసం చేశానన్నాను.

ఆమె నొచ్చుకొని-అలాగన అంది. నేను మీకు తగను-అంది.

ఆ మాత్రం మాట అన్నదంటే-ఆమె నాదారికి వచ్చిందనే అర్థం.

"మీఅర్హత నాకు తెలుసు. మన పెళ్ళి మీకిష్టమేనా?" అన్నాను.



"నాకు పెళ్ళి అయిపోయింది. ఇంకో పెళ్ళి ఎలా సాధ్యం?" అందామె.

"చాలా సింపుల్! మీకు పెళ్ళి అయిపోయినది కాబట్టి మీరు ఇల్లు వదిలేసి వచ్చేస్తే భర్తతో కాపురానికి వెళ్ళిందనే అంతా అనుకుంటారు.........

"కానీ అమ్మా,నాన్నా........"

"సినిమాకు వెడుతున్నానని ఇంట్లో బయలుదేరండి. వాళ్ళు చదువుకుందుకు వీలుగా ఓ ఉత్తరం ఇంట్లో ఉంచండి. అందులో మీరు భర్త వద్దకు వెళ్ళి పోతున్నట్లు రాయండి. వాళ్ళు ఇంక మాట్లాడరు. మనం కలసి కాపురం ప్రారంభించేక మీభర్త మాత్రం ఏం చేస్తాడు? మీ పెళ్ళికి లిఖిత పూర్వక సాక్ష్యాలేమీలేవు. మనం మాటుళ్ళో రిజిస్ట్రారాఫీసులో పెళ్ళి చేసుకుందాం. ఆ తర్వాత అంతా ఆశీర్వదిస్తారు........."

నాగేశ్వరి ఆలోచనలో పడింది.

"జీవితంలో మీరు తీసుకోబోయే అతి క్లిష్టమైన నిర్ణయమిది. కానీ ఇందువల్ల మన యిరువురి జీవితాలలోకి వెలుగు వస్తుంది-" అన్నాన్నేను.

నాగేశ్వరి ఆరోజుకు సెలవు తీసుకుంది.

మర్నాడు నా బంధువులంతా వచ్చేశారు. నాగేశ్వరి నిర్ణయం కోసం నేనుచాలా ఆత్రుతగా ఉన్నాను. ఆమె రావడానికి అంగీకరిస్తే ముందుగా ఏం చేయాలన్నది నా ఆలోచన!

నా భార్య పురిటికి వెళ్ళింది. పురుడు రావడానికింకా ఆరువారాలు వ్యవధి. అటుపైన మరో మూడునెల్లవరకూ ఆమెరాదు. సుమారు నాలుగు నెలలుపాటు నన్నడిగేవారు లేరు. అయితే నాగేశ్వరిని నా యింటికి తీసుకుని వెళ్ళలేను. చుట్టుపక్కల వాళ్ళు అనుమానిస్తారు. ముందుగా ఆఫీసుకు సిక్ లీవ్ కావాలని టెలిగ్రాం పంపాలి. అటుపైన నాగేశ్వరిని తీసుకుని మరో ఊరువెళ్ళాలి.

-ఏదో ఊరెందుకు? తిరుపతి వెడితే...

తిరుపతి రావడానికి నాగేశ్వరి కూడా అంగీకరిస్తుంది.

కొన్నాళ్ళపాటు ఆమెతో సరదాగా చలాకీగా గడిపివేశాక-ఓరోజున గుట్టు చప్పుడు కాకుండా ఆమెను వదిలి వెళ్ళిపోవడం-ఆఫీసులో జాయినవడం. ఆ తర్వాత అరాలు తీసుకుంటూ నాగేశ్వరి వచ్చినా-నన్నేం చేయగలదు?

భర్త వుండగా మరొకడితో కాపురం చేస్తున్న స్త్రీని సమాజం హర్షించదు.

సమాజంవల్ల ప్రయోజనాలు పొందుతున్న పురుషులలో నేనొకణ్ణి.

ఆరోజు నాగేశ్వరి నన్ను బీచి వద్ద కలుసుకుంది.

"నీతో వచ్చేస్తున్నాను......" అందామె.

ఒక్కసారి వేయివీణలు మ్రోగినట్లు వినిపించింది. అప్పటికప్పుడు - అంత మందిలో ఆమెను కౌగలించుకోవాలనిపించింది. కానీ నిగ్రహించుకొన్నాను.

"అయితే మనమిద్దరం ముందుగా తిరుపతి వెడదాం. ఆశ్రీనివాసుడి దీవెన అందుకుందాం-" అన్నాను.

నాగేశ్వరి అంగీకరించింది.

టికెట్స్ నేనే బుక్ చేశాను. సరిగ్గా ఆపరోజులుంది ప్రయాణానికి. ఆ తర్వాత కొన్నాళ్ళు.........

నాగేశ్వరిని చూస్తూంటే నాకు జాలి లేదు. నేనామెలో మనిషిని చూడ్డంలేదు. స్త్రీని చూస్తున్నాను. అదినాకు కొత్తకాదు. మనసులో జాలివున్నవాడు సుఖపడలేడు. స్త్రీని స్త్రీగా కాక మనిషిగా చూసేవాడికి సుఖముండదు. స్త్రీని స్త్రీగాకాక మనిషిగా చూసేవాడామెను కష్టపెట్టలేడు.

నాక్కావలసిందామె కష్టపడక పోవడం కాదు. నాసుఖం!

నేను టికెట్సు బుక్ చేశానని తెలిసేక నాగేశ్వరి- "మన మిక కలుసుకోవద్దు... అంది.

అది నిజమే! ఎవరికీ అనుమానం రాకూడదు..........

మనసు కాలమాగిందని భ్రమ పడుతుంది కానీ కాలమెప్పుడూ ఆగదు.

చూస్తూండగా మా ప్రయాణం రోజు వచ్చింది.

నేను బంధువులింట్లో సెలవుతీసుకుని స్టేషనుకు వెళ్ళి ట్రయినెక్కాను. ట్రయిన్లో కూర్చుని నాగేశ్వరి కోసం ఎదురుచూస్తున్నాను.

నాగేశ్వరి వస్తుందా?

ఆమెవస్తుందనే నామనసు చెబుతోంది.

నానవమన్మథరూపం, అంతకు మించిన పూలబాణాలు నామాటలు!

ఆమెస్త్రీ! నాలో పురుషుడిని చూడకుండా ఉండగలదా!

నేనాలోచిస్తూండగానే నాగేశ్వరి వచ్చింది.

కట్టుబట్టలతో వచ్చేసిందామె.

అవునుమరి-సూట్ కేసుతో బయల్దేర లేదుగదా! ఇంట్లో అనుమానిస్తారు........

ఎంత ధైర్యం-ఆడదానికి?

ఆధైర్యానికి కారణం-" ఆమెకు నాపై ఏర్పడిన నమ్మకం...

నాగేశ్వరి ముఖం నిర్మలంగా ఉంది. ఆమె కనులలో భయం లేదు. తప్పుచేస్తున్నానన్న భావనలేదు.

ఈ నాగేశ్వరి నాచేమోసగించబడ్డాక ఏమవుతుంది?


"ఆలోచించకు.... అంది మనసు.

వెంటనే మనసు చెప్పినట్లు విన్నాను.

అది తిరుపతి వెళ్ళే స్పెషల్ ట్రైన్. రాత్రి ఎనిమిది గంటలకు స్టేషను వదిలి పెట్టింది.

మేమిద్దరమూ ఎక్కువగా మాట్లాడ లేదు.

నాగేశ్వరి వెంటనే నిద్రలో పడింది. నాకు నిద్రపట్టలేదు.



నామనసు రకరకాల భావాలమధ్య ఊగిసలాడుతోంది. ఎందరో ఆడపిల్లల్ని మోసం చేశాను గానీ వాళ్ళను గాలికి వదలిపెట్టలేదు. కల్లబొల్లికబుర్లతో వాళ్ళ మనసులో కరిగించి తప్పించుకొన్నాను.

జీవితంపై ఎన్నో ఆశలలో, కొత్త కోరికలతో-పూర్తిగా నన్ను నమ్ముకొని నాగేశ్వరి యిల్లు వదలిపెట్టింది. ఇకమీదట ఆమెకు అటు తల్లిదండ్రులు, ఇటు భర్తకూడ ఆశ్రయమివ్వరు.

"ఇది చాలా దుర్మార్గం-" అంటోంది అంతరాత్మ.

"ఆలోచించకు-" అంటోంది స్వార్థం.

ఎప్పుడో చిన్నకునుకు పట్టింది. అందులో ఓకల. ఆకలలో నాగేశ్వరి ఆత్మహత్య చేసుకుంది.

ఉలిక్కి పడిలేచాను.

అప్పుడే నాగేశ్వరి కూడా లేచింది నన్ను చూసి - "బెజవాడొచ్చినట్లుంది-" అంది.

నేను బయటకు చూసి-"అవును"-, అన్నాను.

ఆమె అందం నన్ను మళ్ళీ మోహం లోపడవేస్తోంది. ఆమోహంలో నాలో స్వార్థాన్ని రేపుతోంది.

ట్రయిన్లో ఇద్దరు మంచి స్నేహితుల్లా మసిలాం. అయితే చాలా మంది మమ్మల్ని భార్యాభర్తలనే అనుకొన్నారు. ఓ బామ్మగారయితే-"చక్కనిజంట-" అనిమమ్మల్ని మెచ్చుకొంది.

నాగేశ్వరి అభ్యంతరపెట్టలేదు. సిగ్గుపడింది.

"తిరుపతి ప్రయాణం దేనికి? పిల్లల కోసం మొక్కుకొన్నారా?" అందా బామ్మగారు ముసిముసిగా నవ్వుతూ.

"శ్రీనివాసుని దీవెనలకోసం-" అంది నాగేశ్వరి.

నేనులిక్కిపడ్డాను. ఆమె నన్ను పూర్తిగా నమ్మింది.

దైవసాన్నిధ్యంలో నేనామెను మోసం చేయాలనుకుంటున్నాను. నన్ను దేవుడు కూడా క్షమించడు.

"దేవుడు లేడు. అ మనిషి కల్పించు కున్న భ్రమ-" అంది స్వార్థం.

నా స్వార్థం ఎంతో మంచిది.

ప్రయాణంలో నాగేశ్వరి పక్కనుంటే యుగాలలో క్షణాలలో గడిచిపోయాయి. తిరుపతి వచ్చేసింది.

తిరుపతిలో దిగేం. ప్రారంభమవు తాయి నాఖర్చులు. కట్టుబట్టలతో వచ్చే సిందామె. ఆమెకు బట్టలు కొనాలి...

ఇద్దరం ట్రయిన్ దిగి గేటువైపున నడిచాం.

అప్పుడో యువకుడు మాకు ఎదురొచ్చాడు. నాగేశ్వరిని చూస్తూనే "-నాగేశ్వరీ!" అన్నాడు.

ఆమె చటుక్కున అతడివైపు నడిచి -"వచ్చారా!" అంది.

"నీ పెలిగ్రాం-ఉత్తరం రెండు అందాయి. రాకుండా ఎలా ఉంటాను. నీ స్నేహితురాలింటికి నేనిచ్చిన టెలిగ్రాం అందలేదా?" అన్నాడతను.

"అందింది కానీ నా ధైర్యానికి అసలు కారణం అదికాదు. ఈయన..."అంటూ ఆమె నన్ను చూపించింది.

నేను తెల్లబోయాను.


"నీ దగ్గరకు వచ్చేయాలని ఉంది నాకు కానీ నాతల్లిదండ్రుల నెదిరించి రాలేక పోతున్నాను. ఆధైర్యం ఈయనే ఇచ్చాడు..." అంది నాగేశ్వరి మళ్ళీ.

నేను ధైర్యం చేసాననే అనుకున్నాను ఆమెను మోసగించడానికి! నామోసం ఆమెకర్థమయిందో లేదో తెలియదు. కానీ ఆమె కనులలో-"నాతో లేచి వచ్చేయ్-అని నావద్ద అనగల ధైర్యం ఏమగాడికీ ఉండకూడదంటే నేను నా భర్తతో ఉండక తప్పదన్న పరమ సత్యం నువ్వే చెప్పావ్. అదే నాలో ధైర్యాన్ని పెంచింది. నన్ను ప్రేమించే భర్త ఉండగా-పరాయి మగాడితో ఎందుకు లేచిపోవాలి! భర్తతో లేచిపోవచ్చుగా..." అన్న సందేశం నాకు అనిపించింది.


ఆ యువకుడు వెంటనే -"నాగేశ్వరీ మనల్నిద్దర్నీ కలిపిన ఈయనే మనకు శ్రీనివాసుని మించిన దేవుడు. పాదాభివందనంచేయ్యి-" అన్నాడు.

ఇద్దరూ నాకు పాదాభి వందనం చేశారు.

అంతకు మించిన శిక్షనాకు అవసరం లేదు నన్నెంతగానో అభిమానిస్తున్న అ దంపతులు అతర్వాత మళ్ళెప్పుడూ నా ఉనికి గురించి తెలియకుండా కాపాడుకో వడం ఎలాగో ఆలోచిస్తున్నాను.......*



తల్లి పాలు బిడ్డకు అన్నిటికీ మించిన పోషకాహారమేకాక ఎంతో మానసిక సంతృప్తిని కూడా కలుగచేస్తాయి



తల్లిపాలు తాగటం వలన మాతా శిశువుల ఆత్మానుబంధం ఎంతో దృఢతరమవుతుంది. తల్లి ప్రేమను బిడ్డకు పంచి పెట్టేందుకు యిదే ప్రకృతి సిద్ధమైన పద్ధతి. శిశువు సంతోషంగా సంతృప్తిగా పెరిగేందుకు దోహద పడుతుంది.

కేవలం తల్లిపాలు మాత్రమే బిడ్డకు కావలసిన పోషకాహారాన్ని, సమపాళ్ళలో అందించ గలుగుతాయి.

మీ బిడ్డను, మీ చనుపాలతోనే పెంచండి. అదే ప్రకృతి నిర్దేశించినది, మీ శిశువుకు కావలసినది.

కాని ఏదైనా అనుకోని ఇబ్బంది వచ్చినపుడు, అంటే ఏదైనా జబ్బు చేసినప్పుడో, పాలు సరిపడనప్పుడో విజయ స్ప్రేను వాడండి – చక్కగా పరీక్షించబడిన నమ్మకమైన శిశు ఆహారం. మీ బిడ్డ ఆరోగ్యం కాపాడడానికి డబ్బా మీద వ్రాసిన సూచనలను క్షుణ్ణంగా చదివి, అమలు పెట్టండి.

శిశు సంరక్షణ కొరకై విజయ స్ప్రే తయారీ దారులైన ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య వారిచే విడుదల చేయబడినది.

సైకాలజీలో సరదాలు-1


నిర్వహణ:- కంఠంనేని రాధాకృష్ణమూర్తి



ఈ రోజుల్లో ప్రతి వాడూ లోకంలో జరుగు తుండే అన్యాయాల గురించి, అక్రమాల గురించి, అవతలి వాడి వంచన గురించి నమ్మక ద్రోహం గురించీ మాట్లాడటం జరుగు తోంది. లోకం చెడి పోతోందనీ, మనుషుల్లో నిజాయితీ నశించి పోతోందనీ, పాపభీతి అనేది ఏమాత్రం కనిపించటం లేదనీ ప్రతి సగటు మానవుడూ వాపోతున్నాడు. చట్టపరంగా నేరమని నిర్వచించబడే దానికి ఆమడ దూరంలో ఉండే ఈ సగటు మానవుడు ఎవరో కాదు మీరే! ఇతరుల నిజాయితీ గురించి ఇంతగా బాధపడే మీరు ఏ మాత్రం నిజాయితీ పరులో ఎన్నడన్నా ఆత్మ విమర్శ చేసుకున్నారా? మిమ్మల్ని మీరు పరీక్షించు కోవటానికి క్రింద ఇరవై ప్రశ్నలను ఇస్తున్నాము. ఏ డొంక తిరుగుడూ లేని చాలా సాదా సీదా ప్రశ్నలివి. వాటికి ఎదురుగానే రకరకాలైన సమధానాలు ఉన్నాయి. మీకు అన్వయించే ఒక సమాధానాన్ని టిక్ చేయండి. ఆఖరున సూచించిన విధంగా మార్కులు వేసుకొని మీరు ఏ మాత్రం నిజాయితీ పరులో పరీక్ష చేసుకోండి.

1. షాపులో మీరు పదహారు రూపాయల వస్తువుల్ని కొని షాపువాడికి 50 రూపాయల నోటిస్తారు. పరధ్యానంలో వాడు దానిని వందరూపాయల నోటను కొని మీకు 84 రూపాయలు తిరిగి ఇస్తారు. పొరపాటుని వివరించి మీరతనికి ఎక్కువగా ఇచ్చిన డబ్బుల్ని ఇచ్చేస్తారా?

(ఎ) అవును (బి) లేదు.




2. మొత్తం మీద మీరు (ఎ) ఏడేళ్ళ క్రితం కంటే ఎక్కువ అబద్ధాల కోరుగా తయారయ్యారా? (బి) అబద్ధాల్ని తగ్గించుకోని కొంత నిజాయితీని వంట పట్టించుకున్నారా? (సి) అలాగే ఉన్నారా? (డి)

అప్పుడూ ఇప్పుడూ-ఎప్పుడూ నిజాయితీ గానే ఉన్నారా?




3. ట్రాఫిక్ నేరం క్రిందో మరే కారణం వల్లగానీ మీరు కోర్టులో నిలబడి ఉన్నారనుకుందాము. మీరు నేరస్తులని మీకు తెలుసు. అలాంటపుడు మీరు ఆ నేరారోపణను (ఎ) తృణీకరిస్తారా? (బి) వప్పుకుంటారా?

4. ఎప్పుడైనా ఏ కారణం వల్లనయినా గాని మీరు మీ ఇంటి అడ్రసును కావాలని తప్పు చెప్పారా? ఉదాహరణకు లాడ్జింగు రిజిస్టరులోను లేక ఏదైనా యాక్సిడెంటు జరిగినప్పుడు సాక్షిగా నిలబడాల్సి వచ్చినప్పుడో ఎందుకొచ్చిన గొడవ అనుకుంటూ...(ఎ) అవును (బి) లేదు.




5. అప్లికేషను పూరించేటప్పుడు మీరు తండ్రి వృత్తి, ఆదాయం గురించి ఎక్కువ తక్కువలు రాసుకున్నారా? (బిడాయికిగానీ స్కాలర్‌షిప్ వస్తుందని గానీ...) (ఎ) అవును (బి) లేదు.




6. మీ వయస్సు గురించి మీరు అబద్ధం చెబుతుంటారా? (ఎ) అవును (బి) లేదు

7. ఏ కారణం వల్లగానీ మీరు కొన్నాళ్ళపాటు ఒక అందమైన అమ్మాయి అబ్బాయితో ఒక చోట కొన్నాళ్ళపాటు సన్నిహితంగా ఉండాల్సివస్తే ఎన్నాళ్ళపాటు మీరు మీ భార్య/భర్త పట్ల నిజాయితీతో ఆమె జోలికి పోకుండా ఉండగలుగుతారు? (ఎ) ఒకరోజు (బి) ఒక నెల (సి) ఒక సంవత్సరం (డి) ఎన్నాళ్ళయినా గాని.




8. పురుషులకు మాత్రమే! చాలా మంది పురుషులు ఏదో కారణంవల్ల రాత్రి బాగా ఆలస్యంగా ఇంటికి చేరుకొని "ఆఫీసులో పని వత్తిడి ఎక్కువ ఉండటం వల్ల రాలేక పోయాను" అని సమాధానం


చెబుతుంటావు. మీరుకూడా ఎప్పుడన్నా అట్లా చేసారా? (ఎ) అవును (బి) లేదు.



9. స్త్రీలకు మాత్రమే: మీ గత జీవితానికి సంబంధించి మీరు భర్తకు చెప్పని రహస్యం ఏదయినా ఉందా? (ఎ) అవును (బి) లేదు (సి) ఎప్పుడో ఆయనకు చెప్పేసాను.




10. ఒక దొంగ మీ ఇంట్లోకి ప్రవేశించాడు. అతనొక గదిలో దూరి ఉండగా మీకు మెలకువ వచ్చి ఆ గదిబయట గొళ్ళెం పెట్టేసారు. తీరా చూస్తే అతను మరీ కుర్రవాడు. అతనికిదే మొదటి అనుభవమనీ, ఇంకెప్పుడూ ఇలాంటి పనులకు పాల్పడననీ అతను కళ్ళనీళ్ళతో మిమ్మల్ని ప్రాధేయ పడ్డాడనుకోండి అప్పుడు మీరేం చేస్తారు? (ఎ) హితబోధ చేసి వదిలేస్తారా? (బి) పోలీసులకు కబురంపుతారా?




11. మీకంటే చిన్నవాళ్ళు ఎలా ప్రవర్తించాలని మీ ఉద్దేశ్యం? (ఎ) మీ ప్రవర్తనను ఆదర్శంగా తీసుకొమ్మంటారా? (బి) "నాలాగా ప్రవర్తించవద్దు నేను చెప్పినట్లు ప్రవర్తించు" అంటారా?


12. మీరు విదేశాలకు వెళ్ళి వస్తున్నారనుకోండి, వాచీలు, సెంట్లు లేక బ్రాంది విస్కీ లాంటి వాటిని కస్టమ్స్ వాళ్ళ కళ్ళుగప్పి తెస్తే బాగుండునని అనుకుంటారా? (ఎ) అవును (బి) కాదు.




13. మీకు ప్రమోషను ఇవ్వగలిగే అధికారితో మీరు పేకాట ఆడుతున్నారనుకుందాము. అతను ఒకసారి కాదు, రెండుసార్లు కాదు, మూడోసారి కూడా ముక్కల్లో మిమ్మల్ని మోసం చేస్తున్నాడని మీకు తెలిసింది. అలాంటప్పుడు మీరు (ఎ) అతనితో ఆ పద్ధతి మంచిది కాదని చెబుతారా? (బి) ఇక ఆట ఆపేద్దాము అంటారా? (సి) మీరుకూడా మోసానికి ఒడిగడతారా? (డి) మాట్లాడకుండా అలా ఆట కొనసాగిస్తారా? (ఇ) తమరు ఆడే ఆట ఏ రూలు ప్రకారం స్వామీ అనీ అడుగుతారా?



14. వంచన విషయానికి వస్తే-మీరు ఇన్‌కమ్‌టాక్స్ వాళ్ళను అవసర మొస్తే మోసం చేస్తారా? (ఎ) అవును (బి) లేదు.



15. మీరు వేలు విడిచిన మేనత్తో ఎవరో ఒకామె చనిపోతూ చనిపోతూ మీ పేర్న తన ఆస్తినంతా రాసేసింది. అస లామె ఆ ఆస్తిని మీ బంధువుల్లో మరో వ్యక్తికి ఇవ్వాలనుకుంది కాని అతను అర్థాంతరంగా ఎటో దేశాలు పట్టి వెళ్ళి పోతే మీ పేర్న రాసింది. ఏమైనా చట్ట బద్ధంగా ఇప్పుడా ఆస్తంతా మీదే. అలాంటి పరిస్థితుల్లో మీరు (ఎ) ఆ ఆస్తిని వద్దంటారా? (బి) మీ కింద ఉంచేసు కుంటారా? (సి) అతను తిరిగి వస్తే అత నికి సగం ఇచ్చేద్దామనుకుంటారా?



16. మీకు సంబంధించిన ఒక పాత సంఘటనని వివరిస్తున్నారు. అప్పుడు మీరు (ఎ) ఆ పాత సంఘటనలో మీరు అన్న మాటలనే వివరిస్తారా? (బి) ఇలా అంటే బాగుండును అనుకున్న మాటల్ని మీరు అన్నట్లుగా చెబుతారా?

17. మీరు మీతోపాటు మీ కొలీగ్ ప్రమోషన్ పోటీలో ఉన్నారు. అలాంటి సమయాన మీ కొలీగ్ అక్రమార్జనకు పాల్పడ్డాడని మీకు తెలుస్తుంది. ఆ సంగతిని బయట పెడితే ఆ ప్రమోషన్ మీకే దొరుకుతుంది అలాంటి సమయాన మీరు (ఎ) అతని అక్రమాన్ని బయట పెడతారా? (బి) నిశ్శబ్దంగా ఊరు కుంటారా?



18. మీలో ఉన్నవీ లేనివీ మంచి గుణాల గురించి మీరు తరచుగా గొప్పలు చెప్పు కొంటుంటారా? (ఈ విషయంలో మీ కుటుంబ సభ్యులను సంప్రదించటం మంచిది.) (ఎ) అవును (బి) లేదు.

19. మళయాళ సినిమాని మీరు రహస్యంగా ఇష్టపడతారు. ఒకటి రెండు సినిమాల్ని చూసి కూడా ఉండవచ్చు. (వాటిలో ఉన్న సెక్సు కోసమే ననుకోండి! కాని పైకి మాత్రం వాటి గురించి చుల కనగా మాట్లాడతారు అసలు చూడలే దనే అంటారు. (ఎ) అవును (బి) కాదు.

20. దారిలో మీకు ఒక పర్సు దొరి కింది. దాని నిండా బరువుగా కరెన్సీ నోట్లున్నాయి. అప్పుడు మీరు (ఎ) ఒక సారి అటూఇటూ చూసి గభాల్న పర్సును జేబులో వేసుకుంటారా? (బి) కొద్దిపాటి నోట్లను జేబులోకి తీసుకుని మిగతా పర్సును పోలీసు స్టేషన్లో అప్పగిస్తారా? (సి) మొత్తం పర్సునీ పోలీసులకు అప్ప జెప్పుతారా? (డి) లేక అసలిప్పటికే మీకట్లాంటి పర్సు దొరికి ఉండి మీరు

దానిగురించి మాట్లాడటం లేదా?



ఇప్పుడు మీరు టిక్కు పెట్టిన వాటికి ఈ క్రింది రకంగా మార్కులు వేసుకోండి.

(1) ఎ-5 బి-0 (2) ఎ-0, బి-2, సి-0, డి-5. (3) ఎ-0, బి-5. (4) ఎ-0, బి -5. (5) ఎ-0, బి -5. (6) ఎ-0, బి-5. (7) ఎ-0, బి-1, సి-2, డి-5. (8) ఎ-0, బి-5. (9) ఎ-,0 బి-5, సి-0.


(మీ దురదృష్టానికి మీకసలు కొన్ని మార్కులు ఎక్కువ ఇవ్వాలి. కాని ఇవ్వటం లేదు, (10) ఎ-0, బి-5. (11)ఎ-0, బి-5. (ఇంత నిజాయితీగా సమాధానం చెప్పినందుకు) (12) ఎ-0, బి-5. (13) ఎ-5, బి-2, సి-0, డి-0, ఇ-4 (14) ఎ-0, బి-5. (15) ఎ-5, బి-0. సి-1. (16) ఎ-5, బి-0. (17) ఎ-5, బి-0.(18) ఎ-0, బి-5. (19) ఎ-0, బి-5. (20) ఎ-0, బి-మైనస్5 (మీరు నిజాయితీ లేని వాళ్ళే కాక వంచనా శిల్పులుకూడా), సి-5, డి-0 (అసలు మీరు క్విజ్ లో ఎందుకు పాల్గొంటున్నారు స్వామీ?

ఇప్పుడు మీకు వచ్చిన మొత్తం మార్కుల్ని బట్టి మీరేమాత్రం నిజాయితీ పరులో ఈ క్రింది విధంగా తేల్చుకోండి.

70 మార్కులు, ఆ పైన వస్తే! మీది మరీ భయంకరమైన నిజాయితే. ఒక పోలీసు ఆఫీసరు తన ధర్మం కోసం కన్న కొడుకునే అరెస్టు చేసాడని తెలిస్తే అరెస్టు చేయక ఏం చేస్తాడు, అదతని డ్యూటీ అంటారు మీరు. మాకందరికీ మీరు ఆదర్శ వంతులు సార్! మరీ తెలుగు సినిమాలో పాత్ర లాంటి వారు మీరు. మిమ్మల్ని ఈ జన్మలో అందుకో (ఆదుకో) లేము మేము.


30 నుంచి 69 మధ్య మార్కులు వస్తే! మీరు అబద్ధాల్ని చాలా తేలికగా చెప్పేయ గలరు. మనుషుల్ని ఇట్టే మోసం చేయగలరు. మీ కోసం మీ ఇంటికోసం, మీ సుఖంకోసం చేసారు మీరీ పనుల్ని. తమరు దొంగతనం చేయరు, ఎందుకంటే దొంగతనం చేయకుండానే మీరు కావాలనుకున్న వాటిని పొందగలరు. తమరి అంతరాత్మను తమరి కమగుణంగా మల్చుకుంటుంటారు. ఒక పద్ధతి ప్రకారం మీరు నిజాయితీకి దూరంగా ఉంటారు. కాబట్టి ఎవరూ మిమ్మల్ని చెడ్డవారు అని అనుకోలేరు.

29. ఆ క్రింద మార్కులు వస్తే! మీలో నిజాయితీ అసలు లేనేలేదు. మీరు ఇతరుల్నే కాదు, మిమ్మల్ని మీరుకూడా చక్కగా వంచించుకోగలరు. ఇతరులకే కాక మీకు కూడా మీరు ఉపయోగ పడరు. మీరు కాశీకి పోయి ఒకసారి మీ పాపాల్ని అన్నింటినీ కడిగేసుకు వస్తే బాగుంటుంది. సంస్కారం చాలా అవసరం మీకు! ●



"మెరి" ....మిరిమిట్లు గొలిపే ప్రపంచ ప్రసిద్ధిపొందిన 22ct గోల్డు కవరింగు నగలు!

తరములకు తారవంటిది! అందాన్ని అధికమించేది అందరిని ఆకర్షించేది, గ్యారంటీతో ఎనలేని డిజైన్లులతో మురిపించేది. అందులో మీకు కావలసిన నగల నెంబర్లు గుర్తించండి. ఆ నగలు మీకు పంపబడును. వి.పి.పి. చార్జీలు ఎక్స్‌ట్రా. క్యాటలాగు ఉచితముగా పంపబడును. వెంటనే వివరములకు వ్రాయండి.



మర్నాడు ఉదయం కారు వచ్చింది రామవర్మ ఆఫీసుకి.

రామవర్మ కారుకోసమే ఎదురుచూస్తున్నాడు. మనసంతా అల్లకల్లోలంగా ఉందతనికి. తను తన తండ్రి సీతారామ్ ఆశయాలకు, సిద్ధాంతాలకు ఇంకొద్దిసేపట్లో తిలోదకాలు వదలం బోతున్నాడు తను. అయితే ఈ విషయం తండ్రికి తెలీదు. అనారోగ్యంతో మంచం పట్టి ఉన్నారాయన. ఆయనకీ విషయం తెలుస్తే చాలా సమస్యలు తలెత్తుతాయ్.

కారు బయల్దేరింది.

రామవర్మలో అశాంతి ప్రారంభమయింది. విశ్వప్రయత్నం చేస్తున్నాడు దానిని పారద్రోలటానికి.

"రండి" అన్న గొంతు విని తలెత్తి చూశాడు.

కారు డోర్ తెరిచి పట్టుకున్నాడో వ్యక్తి.

జరిగిన కథ:-

అది 1945 వ. సంవత్సరం. ఆంధ్రప్రదేశ్‌లో అతిముఖ్యమయిన జననాలు నాలుగు జరిగాయ్: నిజాయితీగల స్వాతంత్ర్యోద్యమ నాయకుడు ప్రకాశ్‌రావ్‌కి సిద్ధార్థ— అవకాశవాది అయిన జమీందార్ మహేశ్వర్ రాజాకు గజపతిరాజా, నిజాయితీగల పత్రికాధిపతి సీతారామ్‌కు రామవర్మ, తెలంగాణా ఉద్యమ నాయకుడు కృష్ణారెడ్డికి జయలక్ష్మి అనే పాపాయిలు జన్మించారు.

సిద్ధార్థ తండ్రి ప్రకాశ్‌రావ్ మరణశయ్య మీదున్నారు. ఆయనకు కొడుకు రాజకీయాల్లో చేరటం ఇష్టంలేదు. కానీ సిద్ధార్థకు అదే జీవితాశయం.

గజపతిరాజా స్కూలుతోనే చదువాపి రాజకీయాల్లో ప్రవేశించాలనే నిర్ణయాన్ని తండ్రికి తెలియ చేస్తాడు.

ఆంధ్రదేశం దినపత్రికను తండ్రి అనారోగ్య కారణంగా రామవర్మ నిర్వహిస్తుంటాడు. కోట్లు గడించాలనే కోరికతో ఓ రాజకీయపార్టీతో రహస్య ఒప్పందం చేసుకొంటాడు.

ప్రకాశ్‌రావ్ మరణిస్తాడు. సిద్ధార్థ రాజకీయాల్లో ప్రవేశించటానికి నిర్ణయించుకుంటాడు.

కృష్ణారెడ్డి భార్య శ్రీలక్ష్మి నిజాం తొత్తులు మానభంగం చేస్తారు. ఆమె మానసికంగా కృంగిపోతుంది.

కృష్ణారెడ్డి అతని భార్య శ్రీలక్ష్మి ఇద్దరూ ఉద్యమపోరాటంలో మరణిస్తారు. ఆసాను భూతిలో ఎన్నికలలో కృష్ణారెడ్డి తల్లి గెలుస్తుంది. తరువాత ఎన్నికలలో కృష్ణారెడ్డి కుమార్తె జయలక్ష్మి నిలుచుంటుంది. స్నేహితుడైన ఇంద్రకాంత్ సహాయం కోరుతుంది.

మహేశ్వరరాజా ఎన్నికల్లో గెలుస్తాడు. గజపతిరాజా వలన త్రిపురసుందరి గర్భవతి అవుతుంది. గజపతిరాజా. త్రిపురిని పెళ్ళాడటానికి తిరస్కరిస్తాడు. కాంగ్రెసు పార్టీ తరపున గజపతిరాజా నామినేషన్ దాఖలు చేస్తాడు. మహేశ్వరరాజా రాజకీయాల్నుంచీ విరమించుకుంటాడు ... ...

ఇక చదవండి !.



రాబందుల రెక్కల చప్పుడు

దిగి లోపలికు నడిచాడు రామవర్మ.

రెండు గంటలసేపు సంభాషణలు జరిగాయ్. అంతవరకూ తండ్రి గురించీ, వార్తాపత్రికల ధర్మాల గురించి ఆలోచించిన రామవర్మ ఆ సంభాషణల్లో ఆ రెండు విషయాల గురించి పూర్తిగా మర్చిపోయాడు.

బ్రీఫ్‌కేస్‌తోపాటు బయటికొస్తూంటే అతని మొఖానికి చెమటలు పట్టినయ్. బ్రీఫ్‌కేస్ పట్టుకున్న చెయ్యి వణుకుతోంది. అడుగులు తడబడుతున్నయ్.

తను కనీ వినీ ఎరుగనంత డబ్బు-

కేవలం ఈ ఎన్నికల్లో ఒక పార్టీని సమర్ధించి మరోపార్టీని దుయ్యబట్టటం కోసం - తిన్నగా ఇంటికి చేరుకున్నాడతను.

మర్నాటినుంచే 'ఆంధ్రదేశం' పత్రికలో మార్పు కొట్టవచ్చినట్లు కనబడింది.

ఆరోజు 'ఆంధ్రదేశం' ప్రతి చూస్తూనే సీతారామ్‌లో కలవరపాటు కలిగింది. అంతకు ముందు రోజువరకూ నిష్పక్షపాత వైఖరిని అవలంబిస్తోన్న వార్తల సరళి ఆరోజు చాలా తేడాతో కనిపించింది. అతనికేదో అనుమానం కలిగింది.

తనకు తెలీకుండా తన పత్రికలో ఏవో మార్పులొచ్చినయ్. అలా ఎందుకు జరిగిందో అర్థం కావటంలేదు.

"సావిత్రీ !" నీరసంగా పిలిచాడతను.

సావిత్రి అతని దగ్గరకొచ్చి నిలబడింది. "ఏమిటి ?"

"రామవర్మను అర్జంటుగా పిలిపించు—"

"ఎందుకు ?"

"మాట్లాడాలి !"

"నాతో చెప్పకూడదూ ?"

అతను అంత నీరసంలోనూ శక్తినంతా వినియోగించి పేపరు ఆమె మీదకు విసిరి కొట్టాడు.

ఇందులో చూడు - నీకేమయినా "కనబడుతుందేమో-"

ఆమె చకచక పేపరంతా చూసింది.

అప్పుడు అర్థమయిందామెకి.

స్వతంత్ర పార్టీని బలపరుస్తోన్నట్లు స్పష్టంగా తెలిసిపోతోంది. అంతేకాదు మిగతా ముఖ్యమయిన పార్టీలమీద విమర్శలు.

అప్పటికప్పుడే రామవర్మకు కబురంపింది.


ఆ కబురొస్తుందని అతనికి అనుమానంగానే ఉంది. తండ్రి నిలదీస్తే ఏం చెప్పాలా అని తను ఎన్నో విధాల ఆలోచిస్తూనే ఉన్నాడు.

సాయింత్రానికి ఇంటికి చేరుకున్నాడతను.

"ఎందుకిలా మార్చావ్ పేపర్ని" ?" అడిగాడు సీతారామ్ కోపంగా చూస్తూ.

"లేపోతే ఎప్పటికి ఇలానే ఎందుకూ పనికిరాని పేపర్‌గానే ఉండిపోతుందండి!"

"అందే...వాళ్ళదగ్గర డబ్బు తీసుకున్నావా ?" అనుమానంగా అడిగాడు.



రామవర్మ కేం చెప్పాలో తెలీలేదు. చెప్తే ఒకతంటా చెప్పకపోతే ఒకతంటా

"పేపర్ అభివృద్ధికోసం..."

"ఛీ!" ఛీత్కరించాడు సీతారామ్

"అంతకంటె గడ్డితినటం నయం!"

అతని మొఖంలో అసహ్యం, కోపం, జుగుప్స-

రామవర్మ బయటికొచ్చేయబోయాడు గదిలోనుంచి.

"ఇదిగోచూడు! ఆ పేపర్ రేపట్నుంచీ మళ్ళీ అదివరలా నిష్పక్షపాతంగా నిజమైన న్యూస్‌పేపర్‌గా రావాలి! అలా జరక్కపోయిందంటే నేను అన్నంతినను- మందులు వేసుకోను-గుర్తుంచుకో-"

రామవర్మ గుండెల్లో రాయిపడింది.

ఇప్పుడేమిటి చేయడం? వెనుక నుయ్యి ముందు గొయ్యిలా వుంది పరిస్థితి.

తన గదిలోకి నడిచాడతను.

తనిప్పుడు చేయగలిగిందేమీలేదు — "కమిట్" అయిపోయాడు! ఇప్పుడు వెనుకంజ వేస్తే వాళ్ళడబ్బు వాళ్ళకిచ్చేయాల్సి వస్తుంది. అదే తనకిష్టంలేదు - ఎంత తపస్సు చేస్తేమాత్రం అంతడబ్బు దొరుకుతుంది?

మర్నాడు సీతారామ్ పేపర్ చూస్తూనే ఉగ్రుడయాడు.

గట్టిగా కోపంతో కేకలు వేయసాగాడు. టీపాయ్‌మీదున్న మందు సీసాలన్నీ విసిరి కొట్టాడు.

సావిత్రి రామవర్మ ఖంగారుగా వచ్చారు లోపలకు.

రామవర్మను చూస్తూ ఆవేశంతో తిడుతూ వణికిపోసాగాడతను. ఆ తరువాత ఆయనకు స్పృహ తప్పింది. మరి కాసేపట్లో అతను గవర్నమెంట్ హాస్పిటల్లో చేరటం, చేరిన కొద్దినిమిషాల్లో చనిపోవటంకూడా జరిగిపోయింది.

రామవర్మ ఆ షాక్‌నుంచి కోలుకోడానికి నాలుగయిదు రోజులు పట్టింది.

తను తన పేపర్నీ, నీతి నియమాలనూ అమ్ముకున్నందుకు బాధ పడటంలేదు.

అది తన తండ్రి మరణానికి కారణమయినందుకు బాధగా ఉంది.

దినవారాలన్నీ పూర్తయాక సావిత్రి రామవర్మతో మాట్లాడింది.

"నాకు ఇంక నీదగ్గరుండటం ఇష్టంలేదు. తిరుపతి దగ్గర ఒక ఆశ్రమం ఉందట ! అక్కడికెళ్ళి ఉంటాను-"

రామవర్మ నివ్వెరపోయాడు.

"ఎందుకనమ్మా-ఎవరూ లేనట్లు అలా చేయటం ?"

"ఆయన పోయాక ఇంకెవరూ లేరునాకు-"

"నేను నీ కొడుకుని కాదా ?" కోపంగా అడిగాడు.

"నీతి నియమాలను అమ్ముకున్న నువ్వు అలా అనటానికి సిగ్గనిపించటం లేదూ?"

రామవర్మ జవాబు చెప్పలేకపోయాడు. ఆమెను ఆపటం అనవసరమనికూడా అనిపించిందతనికి. తన దృక్పథం వేరు —— వాళ్ళ దృక్పథం వేరు - మరో వారం రోజుల్లో ఆమె ఆశ్రమానికి వెళ్ళిపోయింది ఒంటరిగా. ఆ తరువాత కొద్దిరోజులకే రామవర్మ తన కొత్త జీవితం ప్రారంభించాడు. విజయవాడలో మేడ కొనటం, ఆధునికమయిన ప్రెస్ మద్రాస్‌నుంచి తెప్పించడం, పేపర్‌ని విజయవాడకు మార్చటం కారు కొనటం జరిగిపోయింది.

ఎన్నికలు ముగిశాయ్.

స్వతంత్ర పార్టీకి కేవలం 19 స్థానాలుమాత్రం లభించాయ్. కాంగ్రెస్‌లోని అంతఃకలహాల మూలంగా వారిబలం 175కి పడిపోయింది. కమ్యూనిస్టల బలం 51కి పెరిగింది. స్వతంత్రపార్టీ బలం కేవలం నామమాత్రం అవడంతో ఆ పార్టీని బలపర్చిన పత్రిక 'ఆంధ్రదేశం' పరిస్థితి ఇరకాటంలో పడింది.

ఆ తరువాత ఏంచేయాలీ అనే విషయం అతనికి అర్థంకాలేదు. అదివరలాగానే కాంగ్రెస్‌లో అంతఃకలహాలను ఫోకస్‌చేసి కాష్ చేసుకోవాలా, లేక మరోకొత్త పాలసీ ఏదయినా పెట్టుకోవాలా అనేది సమస్య అయింది.

అప్పుడు మొదలయింది చైనాతో యుద్ధం. పాశ్చాత్య దేశాలు సామ్రాజ్య వాదదేశాలని ప్రచారం చేసిన కమ్యూనిస్టులే సామ్రాజ్యవాదులని చైనా రుజువుచేసింది. ఆ యుద్ధంవల్ల అన్ని పేపర్లకూ డిమాండ్ పెరిగిపోయింది. సర్క్యులేషన్ అతి దారుణంగా తగ్గిపోతున్న 'ఆంధ్రదేశం' వేగంగా తన బలాన్ని పుంజుకుంది. ఏ పేపరయినాసరే వెలుపడిన కొద్దిసేపట్లో అమ్ముడయి పోతోంది.

1963 లోనే కేంద్రంలో రాజకీయ ఒడిదుడుకులు ప్రారంభమయాయ్. కామరాజ్ ప్లాన్ అమలు జరిపారు. మురార్జీ, ఎస్. కె. పాటిల్, జగ్‌జీవన్‌రామ్, బెజవాడ గోపాలరెడ్డి, లాల్‌బహదూర్‌శాస్త్రి లకు ఉద్వాసన జరిగింది. ఆ సందర్భంలోనూ న్యూస్‌పేపర్ల డిమాండ్ మరింత పెరిగింది.

ఆ తరువాత కొద్దిరోజులకే తను రాజీనామా చేసి బ్రహ్మానందరెడ్డిని ముఖ్య మంత్రిగా చేశారు సంజీవరెడ్డి.



యస్.పి.వెంకన్నబాబు సమర్పించు
విజయలక్ష్మీ ఆర్ట్ క్రియేషన్స్
తప్పక చూడండి!
LAKSHMI PUBS
పవిత్ర
నిర్మాతలు: బి.ఆర్.మోహన్ కె.కె.విశ్వనాథం
స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: విపిఎస్
సహనిర్మాత: కె.యల్.యన్
మాటలు: సత్యానంద్
లక్ష్మీఫిలింస్

బ్రహ్మానందరెడ్డి నాలుగు నెలలు నిశ్శబ్దంగా ఊరుకుని - అన్నీ తెలుసుకుని సంజీవరెడ్డిని సంప్రదించకుండానే తోట రామస్వామినీ, చెంచు రామానాయుడుని, తేనేటి వీరరాఘవులను మంత్రివర్గంలో చేర్చుకున్నారు. అంతేకాదు! సంజీవరెడ్డికి వ్యతిరేకులయిన వారందరినీ కలుపుకుని, తన స్థానం సుస్థిరం చేసుకున్నారు.

మంత్రి పదవిని పోగొట్టుకున్న వి. బి. రాజుకు రోడ్డు రవాణా కార్పొరేషన్ అధ్యక్ష పదవి, ఎన్నికల్లో ఓడిపోయిన జె. వి. నరసింగరావ్‌కి విద్యుచ్ఛక్తి బోర్డ్ అధ్యక్ష పదవి, కందుల ఓబుల్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్ష పదవి ఇచ్చారు. గొట్టిపాటి బ్రహ్మయ్యను విధాన పరిషత్ అధ్యక్షునిగా చేసి, తిమ్మారెడ్డిని ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులుగా చేశారు.

కాకాని వెంకటరత్నం, వాసిరెడ్డి కృష్ణమూర్తి నాయుడులాంటి సంజీవరెడ్డి వ్యతిరేకులందరూ బ్రహ్మానందరెడ్డి వర్గంలో చేరిపోయారు.

సరిగ్గా అప్పుడే రాష్ట్ర ఎన్నికల కమిటీలో పదకొండవ స్థానానికి ఖాళీ ఏర్పడింది ఆ ఖాళీ ఏ గ్రూప్‌కి లభిస్తే ఆ గ్రూప్‌కి ఆధిక్యత ఏర్పడుతుంది. అంచేత ఆ ఖాళీకోసం మూడు గ్రూపులు పోరాటం జరిపాయ్. ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో చాలా ప్రతిష్టాకరమయిన పోరాటం అది.

ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి గ్రూపువారు కాకాని వెంకటరత్నాన్ని నిలబెట్టారు.

ఏ. సి. సుబ్బారెడ్డి ముఠా అభ్యర్థి సంజీవయ్య, సంజీవరెడ్డి అభ్యర్థి మూర్తిరాజు.

ఆ పోరాటంలో కాకాని వెంకటరత్నం గెలిచారు.

కాకానికి ఉక్కు కాకాని అని పేరు రావడానికి ఒక కారణం ఉంది. 1951లో ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్ష పదవికి ఆచార్య రంగాకూ సంజీవరెడ్డికీ పోటీ జరిగి నప్పుడు కాకాని కృష్ణా జిల్లాలోని తనవారందరి ఓట్లూ సంజీవరెడ్డికి వేయించి ఆయన గెలుపుకి ముఖ్య కారకుడయాడు. ఇప్పుడు మళ్ళీ ఆ కాకానె సంజీవరెడ్డి అభ్యర్థి అయిన మూర్తిరాజుని ఓడించి రాష్ట్ర రాజకీయాలనుంచి సంజీవరెడ్డిని శాశ్వతంగా దూరం చేశాడు.

ఆ సమయంలోనే విశాఖ ఉక్కు కర్మాగారం గురించి రాష్ట్రమంతటా ఆందోళన తలెత్తటం, కేంద్ర మంత్రి అయిన సంజీవరెడ్డి ఆ విషయంలో రాజీనామా చేయనందున విజయవాడ ప్రజలు ఆయన కంచు విగ్రహాన్ని ఊడబెరికి తమ నిరసన తెలియజేశారు.

ఆ ఆందోళనలోని ముఖ్య ఘట్టాలన్నీ చాలా పెద్దఎత్తున తన పేపర్లో ప్రచు రించే ఏర్పాట్లు చేయటంవల్ల "ఆంధ్రదేశం" మళ్ళీ ప్రజల్లోకి చొచ్చుకుపోయింది.

రామవర్మ అప్పటిగ్గాని తేలిగ్గా గాలి పీల్చుకోలేక పోయాడు.

ఆ గొడవ సర్దుమణిగేసరికి 1967 జనరల్ ఎలక్షన్స్ అందుకున్నాయ్.

"ఆంధ్రదేశం" పత్రికను మరోసారి ఉపయోగించుకోవాలన్న ఆలోచన మొద



లయిందతనిలో.

* * * * *

ప్రకాశరావ్ పెద్దకర్మకు రాజకీయ నాయకులు చాలామంది హాజరయారు. వారందరికోసం ఏర్పాట్లు పెద్ద యెత్తునే జరిగాయ్. అయితే అదంతా సిద్ధార్థ ప్రమేయం ఏమీ లేకుండానే జరిగిపోయింది. తన తండ్రిమీద ప్రత్యేకమయిన అభిమానం, గౌరవం ఉండటంవల్ల ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి స్వయంగా చొరవ తీసుకుని ఆ కార్యక్రమం సజావుగా జరిగే ఏర్పాట్లు చేశారు.

తన తండ్రికి ప్రాణమిత్రుడయిన నరసింహదాస్ ఆ కార్యక్రమానికి సంబంధించిన ఆర్థిక భారం తనమీద వేసుకున్నాడు. అంచేత ఆర్థికమయిన వత్తిడి లేకుండా పోయింది.

తండ్రి చనిపోయిన రోజునుంచీ పెద్దకర్మ జరిగేరోజువరకూ తనూ మోహన్రావ్ బాబాయ్ కలసి తండ్రి ఆర్థిక పరిస్థితి గురించి వివరాలు సేకరించారు. అందులో ఆశ్చర్యకరమయిన అంశాలేమీ కనిపించలేదు.

ఊహించినట్లుగానే ఆస్తి ఒక్క పైసాకూడా లేదు. అప్పులూ ఎక్కువగా లేవు. ఏదేమయినా తను కట్టుబట్టలతో రోడ్డుమీద నిలబడ్డ పరిస్థితిని క్షుణ్ణంగా అర్థం చేసుకున్నాడు సిద్ధార్థ. తననూ, తనను పెంచిన పెద్దమ్మనూ తను పోషించుకోవాలిప్పుడు. 'ఎలా' అనేదే తెలీదు.

పెద్దకర్మకు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులుకూడా హాజరయారు.

భోజనాలయ్యాక సిద్ధార్థను పిలిపించారాయన.

మోహన్రావ్, మరికొంతమంది కాంగ్రెస్ శాసన సభ్యులు ఉన్నారక్కడ.

“మీ కుటుంబ ఆర్థిక పరిస్థితి బావుండలేదని మీ చిన్నాయన మోహన్రావ్ గారు చెప్తున్నారు. ఈ విషయంలో నువ్వేమయినా ఆలోచించావా బాబూ?” అడిగారాయన.

సిద్ధార్థ ఏమీ మాట్లాడలేక పోయాడు.

ఏం చేయాలో తనే నిర్ణయించుకోలేదు. వెంటనే ఏదోక ఉద్యోగం అవసరం తనకు! ఆ తరువాత మిగతా విషయాలు. కానీ ఉద్యోగం కోసమని చదువుని బలి చేయటం ఇష్టంలేదు.

"ఏదయినా ఉద్యోగం ఇప్పించ గలుగుతే పెద్దగా సమస్యలేమీ ఉండవను కుంటానండి! ఉద్యోగం దొరికేవరకూ నేను చూసుకుంటాను" అన్నాడు మోహన్రావ్.

"ఏంబాబూ! ఉద్యోగం చూడమంటావా? లేకపోతే ఎలాగోలా ఎమ్.ఏ పూర్తి చేస్తానంటావా? నీకు అంతగా చదువు పూర్తిచేయాలని ఉంటే పోనీ మేము సహాయం చేస్తాం!"

సిద్ధార్థకు పౌరుషం పొడుచుకొచ్చింది.

తను చిన్నప్పటినుంచీ ద్వేషించేది ఒకరి సహాయం పొందటం! ఎందుకో తనకే తెలీదు! ఎవరయినా తనకు సహాయం చేస్తానన్నా, తనెవరయినా సహాయం అడిగినా ఎంతో అశాంతిగా ఉండేది.

తనమీద తనకు పూర్తి నమ్మకం ఉంది.

తనేంచేసినా విజయం సాధించ గలదన్న గట్టి నమ్మకం!

"ఎమ్.ఏ ఎలాగో అయిపోతుందిలెండి. దానికి సహాయమేమీ అవసరంలేదు. ఆ తర్వాత ఉద్యోగం గురించి ఆలోచిస్తాను-" అన్నాడతను.

"సంతోషం! నీకేమయినా అవసరం కలుగుతేమాత్రం మాదగ్గరకురా! మేమంతా నీకు తోడున్నాము అని గుర్తుంచుకో-" అన్నారాయన.

ఒక్కొక్కరే వెళ్ళిపోతున్నారు.

ఆఖర్లో వచ్చిందామె.

వయసు షుమారు ముప్ఫై అయిదు ఉంటుంది. చాలా ఆకర్షణీయంగా అలంకరించుకుని ఉంది. ఖరీదయిన చీర ఖరీదయిన అలంకరణ సామగ్రి.

అందాన్ని అలంకరణ పూర్తిగా డామినేట్ చేస్తోంది.

"నేను నీకు తెలుసోలేదో-నా పేరు భారతీదేవి! హైదరాబాద్ నియోజకవర్గం నాది-"

"నమస్కారమండీ!" అన్నాడు సిద్ధార్థ చప్పున లేచి నిలబడుతూ


"నాకు మీ నాన్నగారితో పెద్దగా పరిచయం లేదుకానీ ఆయన గురించి విన్న దానినిబట్టి ఆయనంటే చాలా గౌరవం" అందామె సిద్ధార్థకెదురుగ్గా ఉన్న కుర్చీలో కూర్చుంటూ.

సిద్ధార్థ ఏమీ మాట్లాడలేదు.

"నీకు తల్లికూడా చిన్నప్పుడే పోయిందని ఇప్పుడే విన్నాను - అయామ్ రియల్లీ సారీ! తల్లీ తండ్రీ ఇద్దరూ లేకుండా - కూర్చో - నిలబడ్డావెందుకు?"

సిద్ధార్థ కూర్చున్నాడు.

"ఇదిగో నా అడ్రస్! హైదరాబాద్‌కి ఒకసారి రా!" అందామె కార్డ్‌తీసి ఇస్తూ


రీటా
మీ కేశ సంపదకు
జుట్టు అద్భుతంగా ఉండేటట్టు చేసేది రీటా. దానిలో అటువంటి శక్తి, సువాసనా ఉన్నాయి - శిరోజాలు సహజంగా, చక్కగా పెరగడానికీ, చల్లదనానికీ, దీనికదే సాటి.
రీటా వాడి మీ కురుల సౌభాగ్యాన్ని వృద్ధి చేసుకోండి. మీ శిరోజాలు ఏపుగా, ఒత్తుగా పెరిగి నిగనిగలాడుతూ మెత్తగా ఉంటాయి.
RITA
RITA
GROWS LOVELY HAIR
స్త్రీలూ పురుషులూ వాడవచ్చును
రీటా
నేడే ఒక సీసా కొనండి
ప్రతిచోటా దొరుకును

"అలాగేనండీ !"

"మేము కొంతమంది కలసి. ఒక ఆలోచన చేస్తున్నాము. అది ఎంతవరకూ ఆచరణయోగ్యమో, ఎంతవరకూ అమలు చేయగలమో తెలీదు-"

సిద్ధార్థ బ్లాంకుగా చూశాడామెవేపు.

"ఏదేమయినా నువ్వు హైద్రాబాద్ రావాలి వీలు చూసుకుని! తిన్నగా మా ఇంటికొచ్చేసెయ్! నీ కెలాంటి సంకోచమూ అక్కర్లేదు-"

"అలాగేనండీ !"

"నీ పేరేమిటన్నావ్ ?"

"సిద్ధార్థండీ !"

"అవునూ-సాధారణంగా తండ్రి పోయినప్పుడు అందరూ గుండు చేయించుకుంటారు కదా ! నువ్వెందుకు చేయించుకోలేదు ?"

"అలాంటి వాటిమీద నాకు నమ్మకం లేదండీ !"

భారతీదేవి ఆశ్చర్యపోయింది.

అతను తననుకుంటున్నంత అమాయకుడేమీ కాదని అర్థమయిందామెకి.

"మరి కర్మమాత్రం ఎందుకు చేసినట్లు ?"

"మా పెద్దమ్మ, మా చిన్నాయనల సంతృప్తికోసం-

అతనంటే ఓ విధమయిన ఆసక్తి ఏర్పడిందామెకి. ఇంకా చాలా మాట్లాడాలనీ, ఇంకా చాలా తెలుసుకోవాలనీ-

"సరే-నేను వెళ్తున్నాను మరి. హైద్రాబాద్ రావటం మర్చిపోకు! చాలా ముఖ్యమయిన విషయం చర్చించాలి ! సరేనా ?"

"తప్పక వస్తానండీ !" అన్నాడతను.

ఆమె బయటకు నడిచి కార్లో కూర్చుంది.

సిద్ధార్థ గేటువరకూ వెళ్ళి తిరిగి వచ్చాడు.


ఆ తరువాత వారంరోజుల్లో తనున్న పెద్దయిల్లు ఖాళీచేసి చిన్న ఇల్లు తీసుకున్నాడతను.

అద్దె సగానికి సగం తగ్గిపోయింది.

సామానంతా అందులోకి మారుస్తూంటే తండ్రి పెట్టెలో డయిరీలు కనిపించాయ్. అక్కడక్కడ కొన్ని పేజీలు తిప్పి చదివాడతను.

"హైద్రాబాద్‌లో నిన్న రాత్రి పన్నెండు గంటలకు షోయబ్ ఉల్లాఖాన్ తన 'ఇమ్రోజ్' పత్రిక కార్యాలయంనుంచి ఇంటికి వెళ్తోంటే ఇత్తెహాదుల్ముసల్మీన్ తాలూకూ రజాకార్లు అతనిమీద కాల్పులు జరిపి అతని చేతులు నరకడానికి ప్రయత్నించారు. హాస్పిటల్లో చనిపోయేప్పుడు "ఇమ్రోజ్ పత్రికను ఇలాగే నడపండి ! ధర్మానికే జయం లభిస్తుంది - నేను వెళ్ళిపోతున్నాను" అన్నాడట అతను.

నిజాం నిరంకుశ ప్రభుత్వ క్రూర పరిపాలననూ, ఇత్తెహాదుల్ముసల్మీన్ దుశ్చర్యలనూ విమర్శించి, మత మూర్ఖత్వానికి వ్యతిరేకంగా పోరాడాడు షోయబ్



ఉల్లాఖాన్ ! పత్రికా ప్రపంచానికి ఆదర్శప్రాయుడతను !"

మరోపేజీ -

"డాక్టర్ పట్టాభిగారు కాంగ్రెస్ అధ్యక్షుడయ్యాక మొదటిసారిగా చెన్నపట్నం వచ్చినప్పుడు వారి బసకు తెన్నేటి విశ్వనాథం గారితోపాటు నేనూ వెళ్ళాను. ఆయన ఒక అరఠావు కాగితం విశ్వనాథంగారికిచ్చి దానిమీద సంతకం చేయమన్నారు. దాని మీద అప్పటికే అయన సంతకం, కామరాజు నాడార్ సంతకం ఉన్నాయి.

"చెన్నపట్నం మీద ఆంధ్రుల హక్కు వదులుకోడానికి తిరుపతి మీద తమిళుల హక్కు వదులుకోడానికి అంగీకరించటమైనది."

అని ఉందాకాగితంలో.

విశ్వనాథంగారు సంతకం పెట్టలేదు. అన్ని విషయాలు ప్రకాశంగారితో చర్చించి ఓ పద్ధతికి వస్తే బావుంటుందని చెప్పారు.

సాయంత్రం కాంగ్రెస్ శాసన సభ్యుల సమావేశానికి ముందు ఆయనకూ ప్రకాశానికీ సమావేశం ఏర్పాటు చేయబడింది.

మేమంతా బయట వేచి ఉన్నాం.

అయిదు నిమిషాలయినా కాకముందే పట్టాభిగారు గట్టిగా కేకలేసుకుంటూ బయటికొచ్చేశారు. "ఆ మూర్ఖుడితో ఎవరు వేగగలరు - ఏమయ్యా విశ్వనాథం నువ్వూ సంతకం పెట్టలేదు. మీ పార్టీ మీటింగుకి ఇంకెందుకు రావాలినేను - మీకు చేతనైనది చేసుకోండి !" అనేసి కార్లో వెళ్ళిపోయారు కోపంగా,

వ్యక్తులమధ్య తగాదాలు మన తెలుగువారికి ఎంతనష్టం కలిగిస్తున్నాయ్-"

మరోపేజీ తీశాడు సిద్ధార్థ !

ఈ జనరల్ ఎలక్షన్స్‌లో పండిట్ నెహ్రూకి ఎవరికీ రానన్ని ఓట్లు వచ్చాయని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది గానీ నిజానికి దేశంలో అత్యధిక ఓట్లు నల్గొండ నుంచి పోటీ చేసిన కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి రావి నారాయణ రెడ్డికి వచ్చాయ్.

ఇంకోపేజీ

ఢిల్లీలో గోవింద వల్లభ్‌పంత్‌గారి ఇంట్లో ఆంధ్ర తెలంగాణా నాయకుల సమావేశము జరిగినది. ఆ సమావేశానికి మౌలానా అజాద్, దేబర్, నెహ్రూగారలు

కూడా వచ్చారు.

"ఆంధ్ర తెలంగాణాలను ఒకేరాష్ట్రం చేయడం గురించి మీ ఉద్దేశం ఏమిటి?" అని పంత్‌గారు రంగారెడ్డి, చెన్నారెడ్డిగార్ల నుద్దేశించి అడిగారు.

"మాకు కొన్ని రక్షణలు కల్పించి రీజనల్ కమిటీ పెడితే అంగీకారమే" అన్నారు వాళ్ళు.

"మీలో మీరే సంప్రదించుకుని మీకేమేం రక్షణలు కావాలో ఒక అభిప్రాయానికి రండి" అన్నారు పంత్.

"ఒకేస్టేట్ చేయటం మాకిష్టమేగాని హైద్రాబాద్‌లో కొందరు వకీళ్ళకు, అడ్వకేట్లకు ఇంగ్లీష్ రాదు కనుక, హైకోర్టు ఇప్పుడున్నట్లుగా ఆంధ్రా హైకోర్టు గుంటూరులోనూ. తెలంగాణా హైకోర్టు హైద్రాబాద్‌లోనూ యధాతధంగా ఉంచాలి!" అన్నారు వాళ్ళు.

అందుకు అందరూ అంగీకరించటంతో అందరం కలసి హైద్రాబాద్ గెస్ట్ హౌసెకి వెళ్ళి ఒక ఎగ్రిమెంట్ రాసుకుని దాని 5 ప్రతులు తీసి తెలంగాణ పక్షమున కె వి. రంగారెడ్డి, బి. రామకృష్ణారావ్, చెన్నారెడ్డి, జె. వి. నరసింగరావ్, ఆంధ్ర పక్షాన నీలం సంజీవరెడ్డి, బెజవాడ గోపాలరెడ్డి, అల్లూరి సత్యనారాయణరాజు, గౌతు లచ్చన్న సంతకాలు చేశారు.

ఈ విధంగా విశాలాంధ్ర ఏర్పడింది.

ముఖ్యముగా హైద్రాబాద్ సంస్థానం గురించి పాకిస్తాన్ లేవదీసిన అభ్యంతరాలను దృష్టిలో ఉంచుకుని ఆంధ్రప్రాంతంతో కలిపి వేయటానికి కేంద్రం నిర్ణయించుకోవటం వల్లే ఇది సాధ్యమయింది.

"ఇవాళ ముఖ్యమంత్రి సంజీవయ్యా, ఏ. సి. సుబ్బారెడ్డిగారలు ఎన్నికల కమిషన్ విషయంలో పార్లమెంటరీ సాంప్రదాయానికి విరుద్ధమయిన భాషలో దూషించుకున్నారు" నిజంగా ఆశ్చర్యం వేస్తుంది. ప్రజలను పరిపాలించేవారూ మామూలువాళ్ళలాగానే ఏ స్థితికయినా దిగజారటం!

మరో పేజీ—

"అల్లూరి ముఠానుంచి సంజీవయ్యను చీల్చడానికని సంజీవయ్య ఒక్కనికే మంత్రివర్గంలో స్థానమిచ్చి అల్లూరిని దూరంగా ఉంచారు సంజీవరెడ్డి. అల్లూరికి కూడా మంత్రి పదవి ఇస్తేనేగాని తాను మంత్రివర్గంలో చేరనని మొండికేశారు సంజీవయ్య–" నిజంగా చిన్నపిల్లల తగాదాలు గుర్తుకొస్తున్నయ్ రాష్ట్రరాజకీయాలు చూస్తుంటే–

ఇంకో పేజీ–

కేంద్రంలో కామరాజ్, నిజలింగప్ప, సంజీవరెడ్డి మొ॥ ప్రముఖులందరూ కలసి సిండికేట్‌గా రూపొందారు. వీరే లాల్‌బహదూర్ శాస్త్రిని భారత ప్రధానిగా చేశారు. ముఠా రాజకీయాల్లో అధికారం ఎప్పుడూ ఎవరి చేతుల్లో ఉంటుందో ఎవరికీ తెలీదు.

ఆ డయిరీల్లో చాలాభాగం చదివాడతను. అన్నీ ఎంతో ఆసక్తికరంగా కనిపించాయతనికి !

నలభై సంవత్సరాల ఆంధ్రదేశ చరిత్ర కళ్ళకు కట్టినట్లు కనిపించింది.
వైజాగ్‌కి బయల్దేరుతూంటే శాంతాదేవి చెప్పిందతనికి.

"నాదగ్గర నగలున్నాయ్. నీ చదువు పూర్తయేవరకూ వాటితో గడుపుకుందాం! నువ్వేమీ గాబరా పడకు-"

సిద్ధార్థకు ఆమెమీద విపరీతమయిన అభిమానం కలిగింది.

"థాంక్‌యూ పెద్దమ్మా !" అన్నాడు కళ్ళనిండుగా చేరుకున్న నీటిని తుడుచుకుంటూ.

ఆ తరువాత పూర్తిగా చదువులో మునిగిపోయాడతను. భారతిదేవికి తను చేసిన ప్రామిస్ విషయంకూడాగుర్తు లేదు. ఓరోజు హఠాత్తుగా యూనివర్శిటీ రిజిస్ట్రారు నుంచి పిలుపు వచ్చేసరికి ఆశ్చర్యం కలిగింది. తనకు రిజిస్ట్రారుతో ఏంపనాఅని—

తనను చూస్తూనే కుర్చీ చూపాడతను,

"మీకు హైద్రాబాద్‌నుంచి ఫోన్ వచ్చింది-" ఫోన్ అతనికందిస్తూ అన్నాడు.

"ఎవరు చేశారుసార్ ?"

"భారతీదేవిగారు - ఎమ్మెల్యే"


అప్పుడు గుర్తుకొచ్చింది సిద్ధార్థకు. తను ఎంత తప్పుచేశాడు. ఆమె ఎంతో అభిమానంతో తనను హైద్రాబాద్ రమ్మని చెప్పిన విషయం పూర్తిగా మర్చిపోయాడు.

"హలో-" అంది భారతీదేవి గొంతు.


"హలో-గుడ్‌మార్నింగ్ మేడమ్ - నేను సిద్ధార్థను—"

"హౌ ఆర్ యూ సిద్ధార్థా ?"

"ఫైన్ థాంక్స్ !"



"హైద్రాబాద్ వస్తానని రాలేదేం నువ్వు ?"
"వద్దామని అనుకుంటున్నానండీ - ఇంకో పదిహేనురోజుల్లో -"
"వెంటనే బయల్దేరి వచ్చెయ్ సిద్ధార్థా ! నువురావటం చాలా అవసరం !"
"ఎప్పుడు రమ్మంటారు ?"
"ఇవాళ రాత్రికే బయల్దేరు ! రేపు ఉదయానికల్లా ఇక్కడుండాలి !"
"అలాగేనండీ !"
"చాలా ముఖ్యమయిన విషయం ఇది ! నీ భవిష్యత్తుకి సంబంధించిన విషయం -"
"అదేమిటో తెలుసుకోవచ్చాండీ -"
"ఇక్కడికొచ్చాక —"
"సరే - రేపు ఉదయానికల్లా మిమ్మల్ని కలుసుకుంటాను-"
"ఇంటి అడ్రస్ ఉందికదూ ?"
"ఉందండీ !"
"లేపోయినా ఫర్లేదులే ! అక్కడ ఎవర్నడిగినా చెప్తారు-"
"సరేనండీ !"
"డోంట్ నెగ్లెక్ట్ -"
తప్పకుండా వస్తున్నానండీ-"
ఫోన్ డిస్కనెక్ట్ అయింది.
అప్పటికప్పుడే ప్రిన్స్‌పాల్ పర్మిషన్ తీసుకుని రూమ్‌కి చేరుకున్నాడతను. త్వరత్వరగా తన బట్టలన్నీ సూట్‌కేస్‌లో సర్దుకున్నాడు.
బస్‌స్టాండ్‌కెళ్ళి సాయింత్రం బయల్దేరబోతూంటే విలియమ్స్ ఎదురయ్యాడు.
"హలో -" అన్నాడతను చిరునవ్వుతో
"హలో" అన్నాడు విలియమ్స్. "ఎక్కడికి ప్రయాణం ?"
"హైద్రాబాద్-"
"ఎందుకింత సడెన్‌గా ?"
"మా ఫాదర్‌కి తెలిసిన ఒక ఎమ్మెల్యేగారు ఫోన్ చేసి అర్జంటుగా రమ్మన్నారు—"
"విష్‌యూ బెస్టాఫ్‌లక్-!"
తను ఆశ్చర్యపోయాడు
"దేనికి !"
"నీ ధ్యేయానికి దగ్గరవుతున్నందుకు ?"
"అంటే ?"
"రాజకీయాల్లో ఉన్నవారి కంపెనీ సంపాదించడం మొదటి మెట్టు-"
"థాంక్యూ విలియమ్స్ !"
విలియమ్స్ ఆప్యాయంగా కరచాలనం చేశాడు.


ఎన్నిసార్లు తిన్నా యింకా,యింకా
తినాలనిపిస్తుంది
CRANE
SUGANDHI SUPARI
CRANE
SUGANDHI SUPARI
TRADE MARK
25P
C.B.N.P.WORKS
SPECIAL
TASTES COOL AND NICE
ENJOYED BY
MILLIONS OF PEOPLE
CRANE
BETEL NUT POWDER
TASTES COOL AND NICE
ENJOYED BY
MILLIONS OF PEOPLE
CRANE
BETEL NUT POWDER
క్రేన్
వక్కపొడి
దీనికి సాటి మరొకటి లేదు.

"నాకెందుకో అనిపిస్తుంది! ఏదోఒకరోజు నువ్వు చాలా పెద్దవాడివవుతావని-"
ఖాళీ ఆటోని ఆపాడు సిద్ధార్థ.

ఆటో బస్‌స్టాండ్ వేపు బయల్దేరింది.

అప్పుడే చల్లని సముద్రపుగాలి తిరిగింది. పట్టిన చెమట క్షణాల్లో ఆరిపోయింది.

బస్ సిద్ధంగా ఉంది.

సూట్‌కేస్ లోపల ఉంచి తనసీట్లో కూర్చున్నాడు.

రెండు నిమిషాలన్నా గడవకముందే కండక్టర్ వచ్చాడు.

"ఓ చిన్న సహాయం చేస్తారా?" అడిగాడతను.

"ఏమిటది?"

"ఈ సీట్ ఇద్దరు లేడీస్‌కివ్వాలనుకుంటున్నాను. మీరు ముందున్న ఎమ్మెల్యే సీట్‌లో కూర్చుంటే...."

సిద్ధార్థకు గాలిలో తేలిపోతున్నట్లుంది ఆ సీట్ దగ్గరకు నడుస్తోంటే

"ఇది ప్రారంభం కాదుగదా!" అనుకున్నాడతను చిరునవ్వుతో.

"కానూవచ్చు - కాకపోనూవచ్చు! కానీ తప్పక మంచి శకునం."

సీట్లో కూర్చున్నాడతను.

బస్ బయల్దేరింది.

భారతీదేవి ఎందుకు ఇంత అర్జంటుగా రమ్మన్నట్లు? ఏమిటాముఖ్యమయిన విషయం? ఏమిటి తన భవిష్యత్తుకి సంబంధించిన విషయం?

ఒకవేళ తనను రాజకీయాల్లోకి తీసుకునే ప్రయత్నాలు కాదుగదా ఇవి?

అతనికి నవ్వు వచ్చింది.

చాలా అతిగా ఆలోచిస్తున్నాడు తను.

బహుశా తనకు - తన తండ్రికున్న గౌరవ ప్రతిష్టలనుబట్టి - ఏదో సహాయం చేయాలని నిర్ణయించుకుని ఉంటారు.

ఎలాంటి సహాయమయి ఉంటుందది? ఎంత ఆలోచించినా ఏమీ అంతుబట్టటం లేదతనికి. "విష్‌యూ బెస్టాఫ్‌లక్" అన్న విలియమ్ మాటలు వినబడుతున్నాయ్.

చల్లని గాలి కిటికీలోనుంచి మొఖానికి తగులుతూంటే కళ్ళు మూతలు పడుతున్నాయ్. విలియమ్స్ - ఎంత మంచి ఫ్రెండ్—

• • • •


కానీ ఎలా ఓడిపోవడం?

ఎవరో హేళనగా నవ్వుతున్నారు. తను ఓడిపోతే వాళ్ళకెందుకంత ఆనందం? పైనుంచి కింద పడుతున్నవాడిని చూడడంలో ఉన్న థ్రిల్ అది.

ఊహూ ఆ థ్రిల్ వాళ్ళకు దక్కకూడదు.

మొండితనం ప్రవేశించింది తనలో.

ప్రాణం పోయినా ఫరవాలేదు అన్న తెగింపు.



ఆఖరిఛాన్స్—

ఈసారి విలియమ్స్‌ని నేల కూల్చకపోతే—తను కూలడం ఖాయం !

బలం కూడదీసుకున్నాడు తను.

తను ఎటాక్ చేస్తున్నాడన్న విషయం తెలీకుండా కొట్టాలి. మరోస్సారి మొఖం మీద చేయి పెట్టుకుంటున్నట్లు నటించి - హఠాత్తుగా అతని మొఖంమీద గుద్దాడు.

అంతే !

తన బలమంతా కేంద్రీకృతమయింది ఆ పిడికిలిలో !

విలియమ్స్ కిందనుంచి లేచి మోకాళ్ళమీద కూర్చుని మొఖం రెండుచేతుల్తోనూ మూసుకున్నాడు.

అప్పుడు జొరబడ్డారు మిగతావాళ్ళు.

అతనిచుట్టూకొంతమంది - తనచుట్టూ కొంతమంది.

"ఇంక పోనీండి !"

"లెట్ గోమాన్-"

తను విజయగర్వంతో చూశాడు.

అవును ! తను ఓడిపోలేదు.

సైకిల్ మళ్ళీ దూసుకుపోయింది.

అదేస్పీడ్, అదేహారన్ !

సైకిల్‌మీద వేగంగా కాలేజీకెళ్తున్నాడు తను. కొత్తసైకిల్-తండ్రికొనిచ్చాడు. వేగంగా నడపడం చాలా ఇష్టం తనకి ! దానికి కారుహారన్ పెట్టించాడు.

హారన్ అంతదూరంలో వినబడగానే అందరూ పక్కకు తప్పుకుంటూండే వారు. అది తనకెంతో గర్వంగా ఉండేది.

తనకెందుకో మొదటినుంచీ అలాంటి జీవితమే ఇష్టం ! నలుగురిలో ఓ ప్రత్యేకత ! నలుగురిలోనూ ఆధిక్యత !

ఆరోజు మామూలుగానే కాలేజీ వదిలాక సైకిల్‌మీద వేగంగా బయటికొస్తున్నాడు. హారన్ మోతకు అందరూ పక్కకు తప్పుకోవడం ప్రారంభించారు. కానీ

రోడ్డు మధ్యగా ఏదో మాట్లాడుతూ నడుస్తున్న విలియమ్స్ హఠాత్తుగా ఓ పక్కగా తొలగబోవటంతో - అటువేపునుంచే అతనిని ఓవర్ టేక్ చేయబోతున్న తన సైకిల్ మీదకొచ్చేశాడు. తను సడెన్ బ్రేకులు వేసినాగాని అతనికి స్వల్పంగా తగలడం - అతను తూలి కింద పడబోవడం జరిగింది.

అతని చేతిలోని పుస్తకాలు ఎగిరి రోడ్డు మధ్యగా పడినాయ్.

"అయామ్ సారీ!" నొచ్చుకుంటూ అన్నాడు తను.

స్ప్రింగులా ఎగిరి తన చొక్కా పట్టుకున్నాడతను. తనకు కోపం ఆగలేదు. చిన్నప్పుడు ఎలిమెంటరీస్కూల్లో ఆ ఇద్దరు పిల్లలూ కలిసి తనను కొట్టారు. ఆ తరువాత ఇంతవరకూ ఎవరికీ తనమీద చేయి చేసుకునే ధైర్యంలేక పోయింది. తనెవరి కొడుకో అందరికీ తెలుసు. తనతండ్రి పదవి - అంతస్తూ, ఆస్తి - ఇవన్నీ తనను చాలా ఎత్తున నిలబెట్టాయ్. సైకిల్ స్టాండ్ వేసి అతనిని ఛాతీమీద బలంగా పిడిగుద్దు వేశాడు.

కానీ అతను తన చేతికి తేలిగ్గా అతని చేతిని అడ్డుపెట్టటమే కాకుండా మరో చేత్తో తన మొఖంమీద గుద్దాడు.

అంతే! తనకు కళ్ళు బైర్లు కమ్మినయ్. అది చేతితో కొట్టిన దెబ్బలాగా లేదు. ఏదో ఇనుప వస్తువుతో కొట్టినట్లుంది. ఆ షాక్‌నుంచి తేరుకోడానికి కొద్దిక్షణాలు పట్టింది తనకు. విద్యార్థులంతా తమచుట్టూ మూగారు. విలియమ్స్ మరోసారి దాడి చేసేందుకు సిద్ధంగా ఉన్నాడు.

అతను కొట్టిన దెబ్బకు విపరీతమయిన బాధ. చెంపమీద చర్మం చిట్లిపోయిందేమో అన్నంత బాధ.

కానీ ఓటమినెలా భరించడం?

చుట్టూ తనవంకే - సస్పెన్స్‌తో చూస్తున్న కళ్ళు! ఇంతమందిలో రేపట్నుంచీ ఎలా తిరగట్టం? అంత ఎత్తునుంచి ఇంత కిందకు ఎలా దిగటం?

ఊహూ! ఓడిపోకూడదు!

శక్తినంతా కూడదీసుకుని అతనిని బలంగా కొట్టబోయాడుగానీ అతను మెరుపులా తప్పించుకుని మరో పిడిగుద్దు మొఖంమీదే వేశాడు.

ఆ దెబ్బతో ప్రాణం పోయినట్లనిపించింది.

కొట్టినచోట చేయిపెట్టి 'అబ్బా' అనుకున్నాడు బాధగా! చేతికి వెచ్చగా తగులుతున్న తడి.

చూచుకున్నాడు.


రక్తం!

నోటినుంచీ, ముక్కునుంచీ -

అలాంటిదే మరో పిడిగుద్దు పడితే చాలు! కింద పడిపోతాడు తను.

అలా ఉంది పరిస్థితి.

ఆరాత్రి తనకు నిద్రపట్టలేదు.



తను ఓడిపోలేదు నిజమే ! కానీ విలియమ్స్ తల్చుకుంటే ఏ క్షణంలోనయినా తనను చిత్తుగా కొట్టగలడు. అంత బలవంతుడు. వెయిట్ లిఫ్టర్ !

అతను అజాగ్రత్తగా ఉన్న సమయంలో తను అతనిని కొట్టగలిగాడు. లేక పోతే తనకు సాధ్యపడే విషయం కాదది !

మర్నాడు కాలేజి సైకిల్ షెడ్ దగ్గర సైకిల్ స్టాండ్ వేస్తోంటే ఎదురుగ్గా విలియమ్స్ నిలబడి ఉండటం కనిపించింది.

తనకు అర్థమయిపోయింది.

అతను ప్రతీకారం తీర్చుకోడానికే వచ్చాడు. ఏమి చేయడానికి తోచటంలేదు. అతను ఒక్కొక్క అడుగే వేస్తూ దగ్గరకొస్తున్నాడు. అతని పెదాలమీద చిరునవ్వు. తనను చిత్రవధ చెయ్యగలనన్న ధీమా !

తనకు తెలిసిపోయింది.

రెండే అవకాశాలు—

కానీ పారిపోవటం తన రక్తంలో లేదు. ఎదుర్కొని దెబ్బతిన్నా ఫరవాలేదు.

పిడికిళ్ళు బిగించాడు తను

మరింత సమీపంగా వచ్చేశాడు విలియమ్స్-

తను చిత్రంగా ఓడిపోతాడు - తప్పదు -

బిగుసుకున్న తన చేతిని గట్టిగా పట్టుకున్నాడు విలియమ్స్.

"సారీ ఫ్రెండ్ ! పోట్లాటలు నాకు గిట్టదు-నిన్న నీమీద చేయిచేసుకున్నందుకు రాత్రంతా బాధపడ్డాను ! నాకు బలం ఉందికదాని చేయి చేసుకోవటం - రియల్లీ అయామే బ్రూట్ -"

తను నివ్వెర పోయాడు.

కళ్ళవెంబడి నీళ్ళు తిరిగినయ్ -

ఇంత మొరటు బలం వెనుక ఇంత మంచి మనసా ?

"తప్పునాదే విలియమ్స్ ! ప్లీజ్ ఎక్స్‌క్యూజ్ మీ -"

అది పునాది - తమ మధ్య స్నేహానికి.

(—సశేషం)

వేలుమణి చేసింది చిన్న తప్పు-

అయినా ఆర్నెల్ల జైలుశిక్ష పడింది.

వేలుమణి తండ్రి ఫ్యాక్టరీలో కార్మికుడుగా పన్చేసేవాడు. ఆయన జీతం తిండికీ, బట్టకీగూడా చాలేదికాదు. అందువల్ల పిల్లల చదువు గురించి ఆలోచించే వీలుగాని, స్తోమతగాని కన్పించిందికాదు. ఆ కారణంగానే వేలుమణి చదువుకోలేదు. అది అతడి తప్పు కాదు. అతడి తండ్రిదీ కాదు. ఆర్థికస్తోమత, వ్యవస్థల తప్పు, కాని శిక్షననుభవించింది మాత్రం వేలుమణే. చదువులేని కారణంగా మంచి వుద్యోగం దొరికింది కాదు. తండ్రిని అనుసరిస్తున్న వాడిలా, పితృకార్య పరిపాలకుడిలా అదే ఫ్యాక్టరీలో ఇంకొంచెం చిన్న కార్మికుడిలా జీవితానికి శ్రీకారం చుట్టేడు. ఏ విష ఘడియల్లో ఆ ఫ్యాక్టరీలో అడుగు పెట్టేడోగాని, అప్పట్నుంచి పన్చేసిన రోజులకన్నా, ఫ్యాక్టరీ గేట్లకి వేసిన రాక్షసి తాళాల్ని చూసి తిరిగొచ్చే రోజులే ఎక్కువ. వేలుమణి అది తన దురదృష్టం

విషాదం

శంకరమంచి పార్థసారధి




అనుకున్నాడు. కాని ఫ్యాక్టరీ యజమాని దాన్ని నడపటంకంటె మూసెయ్యటమే అదృష్టంగా, లాభసాటిగా భావించాడు. ఫలితంగా వేలుమణి శాశ్వత నిరుద్యోగి అయ్యి, దేశంలోని మిగతా లక్షలాది నిరుద్యోగ సోదరులలో తనూ ఒకడయ్యాడు.

అప్పట్నించి అతడి జీవితంలో అంధకారం వ్యాపించింది. దారి కనిపించని చీకట్లలో, బుసలు కొట్టి భయపెడుతున్న సమస్యల కోరలనుంచి ఎలా తప్పించుకోవాలో, భార్య, ఇద్దరు పసికూనలని ఎలా బ్రతికించుకోవాలో, రక్షించుకోవాలో తెలీక రోడ్లవెంట పిచ్చిగాను, వెర్రిగాను తిరిగేను వేలుమణి. ఒంట్లో ఓపిక, భవిష్యత్తుపైని ఆశ మాయమైనాయి. కాని సమస్యకి పరిష్కారం, జీవితానికి దారి కనిపించినాయ్ కాదు. అతడిలో నిస్సత్తువ నిరాశ వ్యాపించి, తప్పుకి, ఒప్పుకి మధ్య నున్న సరిహద్దు రేఖపై అయోమయ స్థితిలో నిల్చునుండగా—

చిన్న సంఘటన జరిగింది.

ఆరోజు...

వేలుమణి భార్య లచ్చమ్మ పిల్లవాడికి పాలడబ్బా కావాలంది. తనకోసం ఏమీ అడగని ఆమె ముప్పై గంటలుగా పాలు లేక తల్లడిల్లి పోతున్న పిల్లవాడికోసం పాలడబ్బా అడిగింది. ధనస్వామిక ప్రపంచంనుంచి, కనికరం లేని మనుషుల నుంచి పసివాళ్ళని కాపాడటానికి ఆడదాని అధరాల్లోనే ఆహారాన్ని పొదిగిన ఆ పాలాక్షుడు లచ్చమ్మ విషయాని కొచ్చేసరికి మాత్రం ఆ సంగతి మర్చిపోయినట్లున్నాడు. క్షీరకుండలు కావలసిన ఆమె రొమ్ములు రబ్బరు తిత్తులుగా



ముగిసి పోయినాయ్. పసివాడి ఆకలి తీరింపకాదు. ఆకలి తీరాలంటే పాల డబ్బా కావాలి. పాలడబ్బా కావాలంటే డబ్బులు కావాలి.

భార్య చెప్పిన సంగతి వినంగానే వేలుమణికి వెన్నుపూస కదిలింది. ఒళ్ళంతా చెమటలతో నిండిపోయింది. పసివాడి ఆక్రందన చెవుల్లో సూదులు గుచ్చుతున్నట్లుగా అనిపించింది. భార్య కళ్ళలోకి చూడలేక రోడ్డుపైకొచ్చేడు. అలవాటైన రోడ్లపైని అలవాటు ప్రకారం కాళ్ళీడ్చుకుంటూ తిరిగేడు. కాస్సేపటికి కళ్ళు తిరగడంచేత కాళ్ళు నిశ్చలంగా నిల్చుండి పోయినాయ్.

వేలుమణి తిరుగుతున్న కళ్ళతోటే చుట్టూ తల త్రిప్పి చూసేడు. ఎదురుగా మెడికల్ షాపు. షాపు నిండా జనం. వాళ్ళ మధ్యనించి బీరువాల్లో వరుసగా కనపిస్తున్న పాల డబ్బాలు. అతడి కళ్ళు క్షణకాలం తళుక్కున మెరిసినాయ్. ఆ బీరువాలోని డబ్బా తన చేతిలోని సంచీ లోకి రావాలంటే పచ్చ కాగితాల మార్పిడీ కార్యక్రమముందన్న కఠిన వాస్తవికత గుర్తుకొచ్చి ఆ వెలుగు చప్పున మాయమై పోయింది. కదల్లి ముందుకెళ్ళబోయి ఖరీదెంతో తెల్సుకునే సదుద్దేశ్యంతో షాపులోకి అడుగు పెట్టాడు.

షాపు రద్దీగా వుంది. కల్తీ తిండ్తిన్న జనం ప్రాయశ్చిత్తంగా ఎగబడి విరుగుడు మందులు కొనుక్కుంటున్నారు. వేలుమణి కౌంటర్లో తల మునకలుగా వున్న కుర్రాడిని పాలడబ్బా ఖరీదెంతని అడిగాడు. అతడు బీరువాలోంచి ఆ డబ్బాని తీసి వేలుమణి ముందుంచి ఇరవై ఆరు రూపాయలని చెప్పి, ఎవరో పిలవటంచేత ప్రక్కకెళ్ళాడు.

వేలుమణి ఆ డబ్బాని తన రెండు చేతుల్లోకి తీసుకున్నాడు ఆప్యాయంగా. అప్పటికి అతడిలో ఎటువంటి దురుద్దేశ్యమూ లేదు. అన్నం పెట్టించిన తల్లిని, దాహం తీర్చిన నీళ్ళకుండని, దారి చూపించే భగవంతుణ్ణి చూసినట్లు ప్రేమగా ఆప్యాయంగా, భక్తిగా చూడాలని మాత్రమే ఆ డబ్బాని చేతుల్లోకి తీసుకున్నాడు.

కాని ఆ మరుక్షణం అతని ఆలోచనా ధోరణి మారింది.

ఈ డబ్బాలో నిక్షిప్తమైయున్న పదార్థం ఆకలి పొలిమేరలు దాటిన పసివాడి ప్రాణాలు నిలబెట్టగలదు. కాని దీనికో విలువ ఏర్పడింది. ఆ పసివాడిక్కూడా లేనిది. ఆ మాటకొస్తే ఏ మనిషికి విలువ లేదు. అయినా ప్రక్కింటివారి జామిచెట్టుపైకి రాయి విసిరి, ఫలాన్నందుకుని కడుపు నింపుకుంటే లేని తప్పు ఈ డబ్బాని ఆ సంచీలో వేసుకుని పోయి పిల్లాడి కడుపు నింపితే తప్పేమిటి? జానెడు పొట్టనింపుకోటానికి మనిషిచేసే ఏ పని తప్పుకాదని, అది నింపుకున్నాక చేసే చర్యలన్నీ చట్టాల పరిధిలోకి వస్తాయని గట్టిగా అనుకున్నాడు వేలుమణి ఆ క్షణంలో. కొడుకుపైని ప్రేమ, అతడి పట్ల తన బాధ్యత, తన నిస్సహాయస్థితి- అన్నీ అతడిని ఆపనికి పురికొల్పుంటాయ్.

అతడు అటూ ఇటూ చూసేడు. ఎవరూ తనని గమనించటం లేదని, ఎవరి పన్లో వాళ్ళున్నారని అనుకున్నాడు. అక్కడే అతడు ఘోరంగా తప్పుపడ్డాడు క్యాష్ కౌంటర్లో కూర్చున్న సిల్కులాల్చీ, బంగారు ఫ్రేం కళ్ళద్దాల్లోంచి తననే



కేవలం-తననే గమనిస్తున్నాయని అతను కనిపెట్టలేక పోయేడు. జీవితంలో మొదటి సారిగా వేలుమణి మంచికి చెడుకి నడుమనున్న సరిహద్దు రేఖని దాటి కుడి నుంచి ఎడంవైపుకొచ్చేడు. తడబడుతున్న చేతుల్లో వున్న ఆ డబ్బాని ఇంకో సారి అన్ని దిక్కులకి చూసి సంచీలోకి పుటుక్కున జార్చేడు. వెంటనే అక్కడ్నుంచి కదిలి మెట్లు దిగబోయేడు.

సరిగ్గా అప్పుడు సిల్కు లాల్చీ గట్టిగా అరిచింది. ఆ అరుపుకి బంగారు ఫ్రేం కళ్ళజోడు క్రిందికి జారింది. మెడ్ని బిగిసి గొలుసు పుచ్చిన కంఠనాళాలపై విస్తరంగా కదుల్తోంది. వేలుమణి తేరుకుని చూసేసరికి ఇద్దరు వ్యక్తుల చేతుల్లో బందీగా వున్నాడు. చుట్టూ జనం వాళ్ళ చూపుల్లో కోపం, అసహ్యం, నోళ్ళల్లో తిట్లు...చెట్టుపైకి విసిరినరాయి తిరిగొచ్చి నెత్తిన పడ్డట్టుగా ఫీలయ్యాడు.

వేలుమణి ఏం మాట్లాడకుండా నిలబడ్డ శవంలా చూస్తుండిపోయేడు. సిల్కు లాల్చీ ఫోన్ తీసింది ... జనంలో గుసగుసలు...పాపం దొంగిలించింది పాండవ్వాడి! పిల్లాడి కోసమేమో-క్షమించి వదిలేస్తే పోలా? అయినా దొంగతనం ఎందుకంటే అరువు కావాలంటే సేటు కాదంటాడా-ఆ పనిమీదొచ్చిన గుమాస్తా గారి గుసగుస.... ఇవ్వాళే కాదట గత నెలరోజులుగా షాపులో వస్తువులు పోతూనే వున్నాయిట....ఇవ్వాళ పట్టుబడ్డాడు.

వేలుమణి వులిక్కి పడ్డాడు. నెత్తి పైన రాళ్ళ వర్షం కురుస్తున్నట్లనిపించింది. తన గొంతుచుట్టూ ఎవరో చేతులు బిగిస్తున్నట్లనిపించి కళ్ళు మూసుకున్నాడు.

ఇనుప బూట్ల చప్పుళ్ళు, తప్పుకోండని కేకలు, వ్యాన్‌లో ఎక్కించటం, చీకటి కొట్లు, కోర్టుహాళ్ళు, నల్లకోట్ల వరుసలు, జడ్జీగారి విసుగుమొహం, ఆయన గుహలాంటి పెద్ద నోట్లోంచి బయటపడ్డ చిన్న మాట... ఆర్నెల్లు జైలుశిక్ష .... వేలుమణికి.

* * *

జైలు కటకటాల్లో వెళ్ళేముందు వేలుమణి పశ్చాత్తాప హృదయుడు, చేసిన పని సరైనది కాదని, జీవితంకూడా ఒక విధమైన ఆట లాంటిదని, నిబంధనలు, బాధ్యతలు వుంటాయని, గీసుకున్న గీతల పరిధిలోనే ఆపని ముగించుకోవాలని, గీత

దాటితే గీతాకారుడి జన్మస్థానంలో గీత గోవిందం చదువుకుంటూ కూర్చోవలసి వుంటుందని గ్రహించేడు.

చేసిన పనికి సిగ్గు పడుతూ, బాధ పడుతూ, పశ్చాత్తాపంతో జైల్లోకి ప్రవేశించేడు. ఈ ఆర్నెల్ల కాలంలో ఆలోచనని, ఆదేశాన్ని మరింత అదుపులోకి తెచ్చుకుని సంపూర్ణ వ్యక్తిత్వంతో బయటకు రావాలని అనుకుంటూ ప్రవేశించేడు.


కాని వేలుమణి ఆశ అక్కడకూడా అడియాశే అయింది. ఆ నాలుగ్గోడల నడుమనున్న ప్రపంచం, బయట ప్రపంచంకన్నా భయంకరమైనదిగా గుర్తించటానికి ఎంతోకాలం పట్టలేదు. తప్పు చేసినవాడి ఆలోచనని సక్రమమైన ధర్మ మార్గంవైపు మళ్ళించకపోగా, వాటిని రెచ్చగొట్టి మరింత తప్పుదోవన పరిగెత్తించే పరిస్థితులు ఎదురైనాయ్ వేలుమణికి.

సాయంత్రం అయ్యేసరికి జైలు అధికారులకోసం సారా అక్కడ పుష్కలంగా ప్రవహించేది. ఖైదీలకై కేటాయించిన తినుబండార పదార్థాలు నాలుగ్గోడలమధ్య మాయమయ్యి, అధికారుల ఇళ్ళల్లో ప్రత్యక్షమయ్యేవి. సెంట్రీ సెబాస్టియన్ సారా తాగేక, తూలుకుంటూ వేలుమణి సెల్‌లోకొచ్చేవాడు సుఖంకోసం, బయటికన్నా భిన్నమైన ప్రపంచం. అంతకన్నా భయంకరమైన ప్రపంచం. ఆడకి మగకి తేడా తెలీని ఆటవిక ప్రపంచం, కాదంటే ఇనుప చువ్వలు మర్మావయవాల్లోకి, గుండుసూదులు గోళ్ళ మధ్యకి కసుక్కున దిగేవి. ఇనుప కడ్డీలు కాళ్ళపైన నాట్యం చేసేవి. మర్నాడు మరింత కఠినమైన, కష్టతరమైన పన్లు అప్పగించబడేవి.

వేలుమణి శరీరం ఆ దెబ్బలని, ఆ బాధలని తట్టుకోలేక రాక్షస కృత్యాలకి తల వొగ్గిందేకాని, మనసు బండబారింది. నెత్తురు వుడికింది. వురకలు వేసింది. ఏళ్ళ తరబడి జైళ్ళతో మగ్గుతున్న ఆడ ఖైదీలు గర్భందాల్చటం, అదెలా సంభవమని అడిగే నాధుడు లేకపోవటం - నేరస్థుల మానసిక ప్రవృత్తిని మరింతగా రెచ్చగొట్టి మునుపటికన్నా పెద్ద నేరాలు చేసేందుకు సిద్ధం చేసే పరిస్థితులు వేలుమణికి ఈ ఆర్నెల్ల కాలంలో ఎన్నో కనిపించినాయ్.

జైలు సూపరింటెంటు పేరు రాంపండు. మనిషి ఎర్రగా, లావుగా జాంపండులా వుండేవాడు. జైలు నిర్వహణ గురించిగాని, ఖైదీల స్థితి గతుల గురించి బొత్తిగా పట్టించుకునేవాడు కాదు. అతడు భార్యకి బందీ. సెబాస్టియన్ అతడికి నమ్మిన బంటు. అంచేత అతడెంత చెబితే అంత. జైల్లో పండిన కూరలు, తయారైన అనేక వస్తువులు రాంపండు ఇంటికి పంపేవాడు సెబాస్టియన్. నిజంగా చెప్పాలంటే సెబాస్టియన్ అంటే రాంపండుకి కాస్త బెదురుకూడా వుంది. కారణం- అతడు రాంపండు భార్య ప్రాపకాన్ని విశేషంగా పొందేడు.

ఇప్పుడు వేలుమణి జాగ్రత్తగా గమనించేడు. తోటి ఖైదీల అనుభవాలు వింటు. ఎప్పుడు అతడికి వొళ్ళు గగుర్పొడిచేది. జైలుకొచ్చిన కొత్తల్లో భార్యాపిల్లల గురించి ఆలోచించేవాడు. బాధపడేవాడు. కాని కాలం గడిచేకొద్దీ అతడికి ఆశ్చర్యం కలిగించే మార్పొచ్చింది. పరిస్థితుల ప్రాబల్యం వల్లనో, ఆవేశంలోనో నేరస్థు



తని ముద్ర వేయించుకుని జైళ్ళలో మగ్గుతున్న తనలాంటి ఖైదీలందరూ జైలు అధికారుల ముందు, వాళ్ళ ప్రవర్తన ముందు చాలా అమాయకులుగా, సాధువులుగా కనిపించటం అతడికి మరింత ఆశ్చర్యం అనిపించింది.

వేలుమణి సహజంగా నిజాయితీపరుడు. అంచేత జైల్లోకూడా నిజాయితీగానే ఆలోచించేడు. తను చేసింది తప్పు. పాలడబ్బాని, దొంగతనం చెయ్యబోవటం నేరం. ఆ విషయం తను కోర్టులోనే ఒప్పుకున్నాడు. ఆర్నెల్ల జైలుశిక్ష విధించారు. ఆ షాపులో నెలరోజులుగా జరుగుతున్న దొంగతనాలకు తనే కారణం అన్నారు. నేరస్థుడని, దొంగని ముద్రవేసి ఇక్కడికి పంపేరు.

అంతవరకు బాగానే వుంది.

కాని ఇక్కడి పరిస్థితేమిటి? మనుషుల ప్రవర్తనేమిటి? ఘోరాతి ఘోరాలు జరిగి పోతున్నాయ్? అమానుష చర్యలు రాక్షస క్రీడలు నిరాటంకంగా సాగిపోతున్నాయ్? ఎవరూ పట్టించుకోరేం? అన్యాయం అని అనరేం? ఆ నల్లకోటు జడ్జీబాబు ఒకసారి ఇక్కడికి దయచేసి ఇవన్నీ తన కంటితో చూడడేం? అంటే ఈ జైళ్ళు ఈ దేశంలో భాగం కావా? బయట వర్ణించే నీతి నియమాలు, చట్టాలు ఇక్కడి వాళ్ళకి వర్తించవా?

వేలుమణికి తన అనుమానాలన్నిటికి జవాబులు దొరికేసరికి అతడికి శిక్షకాలం పూర్తయింది. చిన్న నేరం చేసి, చేసింది తప్పని పశ్చాత్తాప హృదయంలో జైలుకొచ్చిన అతడు ఆర్నెల్ల శిక్షకాలం తర్వాత బయటి ప్రపంచంలోకొచ్చేటప్పటికి అతడిలో పశ్చాత్తాపం పూర్తిగా మాయమైంది. దొంగతనం అసలు నేరమే కాదన్న స్థితికొచ్చేడు. కళ్ళు ఎర్రగాను, చేతులు పిడికిళ్ళుగాను, మొహంలో కసి, పగ, ద్వేషాలు నింపుకుని బోనులోంచి తప్పించుకుని వూరిమీద పడ్డ పులిలా బయటికొచ్చేడు.


కారాగారాలు నేరస్థుల మానసిక ప్రవృత్తిని మార్చి మంచి దార్లోకి మలచగలిగే ఆలయాలు, వాళ్ళల్లో ధర్మచింతన, నీతి నిజాయితీలపట్ల అభిలాష పెంపొందింపచేసే విద్యాలయాలు కావాలి గాని, వుగ్రవాదులను తయారు చేసే కర్మాగారాలు కాకూడదు.

విడుదలయ్యేక వేలుమణి ఇంటికెళ్ళకుండా పిడికిళ్ళు బిగించి "విప్లవం, విప్లవం" అనుకుంటూ అడవులు పట్టి తిరుగుతున్నాడని జనం చెప్పుకుంటారు.

వేలుమణి చేసింది చిన్న తప్పే!

కాని రేపు శిక్ష ననుభవించాల్సింది సమాజం.

కాదంటారా? ✱



బహుమతి పొందిన ప్రశ్న :

రేమిళ్ళ

హైదరాబాదు

ప్ర. రాజకీయనాయకులకు బందిపోట్లకు తేడా?

జ. బందిపోట్లు రోజూ దోపిడీలు వేయరు.

సి. హెచ్. ఆర్. శర్మ.

విజయ వాడ.

ప్ర. 'భారత దేశం' అధికారంలోకి వస్తే దేశభవిష్యత్తు ఏమిటి?

జ. తెలుగు దేశం.

బి. లక్ష్మి సారధి.

తెనాలి.

ప్ర. ఎవటి వాళ్ళకి ఒక వేలు చూపెడితే మూడు వేళ్ళు మనని చూస్తాయి అంటారు మరి ఐదో వేలు?

జ. ప్రక్క వారిని చూపుతుంది,

వి. కుటుంబరావు.

కోవూరు,

ప్ర. ఇళ్ళు కట్టేటపుడు దిష్టిబొమ్మ మగ వాళ్ళదే పెడతారెందువలన?

జ. కట్టడం పూర్తయేక కట్టేవాడెలా ఉంటాడో చూపటానికి.

పాట్నాడి. చక్రరావు.

విశాఖపట్నం

ప్ర. మన నాయకులు కొడుకుల్ని సినిమాల్లో చేర్పిస్తున్నారెందుకు?

జ. వారినుంచి తెలుగు ప్రేక్షకులేమీ ఆశించరు కనుక.

వేనమూర్తి.

హైదరాబాదు

ప్ర. రాజకీయ నాయకుడికి మినిమమ్ క్వాలిఫికేషన్ ఏమిటి?

జ. దొంగ వోట్లు వేసుకోగలగటం.

కస్తూరిలాల్

విజయనగరం

ప్ర. నాకు ఆకలేస్తోంది ఏం చేయను?

జ. ఆలసించక రాజకీయాల్లో చేరుము.

ఎమ్. రామకృష్ణారెడ్డి

పెనుగొండ

ప్ర. మన అన్న ఆశయం ఏమిటి?

జ. రామ్‌లాల్‌ని మళ్ళీ రాకుండా చూడటం.

ఎ. ప్రసాద్.

ఆత్మకూరు.

ప్ర. పోలీసులు గోధుమ రంగు (ఖాకీ) లాయర్లు నలుపు రంగు దుస్తులు ధరిస్తారు. మరి దొంగలు?

*జ. ఖద్దరు లేక మనం వాడే రంగులు.

పొనకాలు

గుంటూరు.

ప్ర. మగువలు దారి కొచ్చేదెపుడు?

*జ. వారి దార్లోకి మగవాళ్ళు వెళ్ళినపుడు.

వై. శ్రీరామచంద్రమూర్తి

గుంటూరు

ప్ర. హీరోలకి డూప్ ఎందుకు?

*జ. హీరో డూప్ అవకుండా ఉండటానికి.

పి.రాము.

గుంటూరు.

ప్ర. నేనో అమ్మాయిని ప్రేమించాను. ఆమెకెలా తెలియ చేయాలి?

*జ. ఆమె పని మనిషిని ప్రేమించుము.

కె. రామారావ్.

హైదరాబాద్.

ప్ర. సీరియల్ కి. అప్పడాల పిండికి తేడా ఏమిటి?

*జ. అప్పడాల పిండి రుచిగా ఉంటుంది.

గోపీ.

కడప

ప్ర. పెళ్ళి కాకుండానే గర్భం వస్తే ఏం చెయ్యాలంటారు?

*జ. పాపాయికి కర్ణుడు అని పేరు పెట్టాలి.

గెడ్డం రమేష్ బాబు.

ప్రత్తిపాడు.

ప్ర. అన్ని ధరలూ పెరిగాయి. మరి పెరగనిది ఏమిటి?

*జ. గెడ్డం.

కె. కిరణ్ కుమార్.

హైదరాబాద్.

ప్ర. పరీక్షలు దగ్గర కొస్తున్నాయ్! ఈ ఒక్కసారికి తమరే దయతలిచాలి?

*జ. 'దయతలచాలి' అని రాయలేని నిన్ను ఎవరూ రక్షించలేరు.

జి. బాలు

మండపేట.

ప్ర. రాక్షసుడెలా ఉంటాడు?

*జ. జి. బాలు, మండపేట.

ఎన్నికైన ఉత్తమ ప్రశ్నకు బహుమతిగా ఈ క్రింది పుస్తకాలలో మీరు కోరుకున్నది ఇవ్వబడుతుంది. మీకు కావలసిన పుస్తకం పేరు కార్డు వెనుక రాయటం మర్చిపోకండి.

—— ఎడిటర్

1. డబ్బు-డబ్బు -- యండమూరి వీరేంద్రనాథ్.
2. యుగాంతం -- యండమూరి వీరేంద్రనాథ్.
3. హాస్యామరాలకీ -- యర్రంశెట్టి సాయి.
4. నవ్వు నవ్వించు -- (3 భాగాల్లో ఏదైనా)
5. రైల్వే జంక్షన్ --

మైనంపాటి భాస్కర్ సీరియల్

హైజాకర్ రివాల్వర్‌ని తన నోట్లో ఉంచి, పేల్చడానికి సిద్ధంగా ట్రిగ్గర్‌మీద వేలు ఉంచినా, తొణకలేదు స్మిత. నిశ్చయంగా చూస్తూ నిలబడింది.

ఒక్క ఉదుటున శత్రుఘ్నని చేరి, రివాల్వర్ ఉన్న అతని చేతిని గట్టిగా పట్టేసుకుంది సుజాత.

"మీ ప్రతాపం చూపించడానికి ఆ పసిపాపే దొరికిందా? నేను శవంగా మారాకే మరో మనిషిని చావనిస్తాను." అంది రౌద్రంగా. కోపంతో ఆమె శరీరం నిలువెల్లా వణుకుతోంది.

"అడ్డంతే !" అన్నాడు శత్రుఘ్న, ఆమెని విసురుగా పక్కకి నెట్టేస్తూ-

గొడవ జరుగుతూ ఉండడం గమనించి త్వరత్వరగా అక్కడికి వచ్చాడు



ఇక్బాల్.

"ఇక్బాల్! ఈ పాపని సుప్పు పట్టుకో! ఈమె సంగతి నేను చూస్తాను." అన్నాడు శత్రుఘ్న.

స్మిత రెండు చేతులూ వెనక్కి విరిచి గట్టిగా పట్టుకున్నాడు ఇక్బాల్.

నెమ్మదిగా తల ఎత్తి అతని ముఖంలోకి చూసింది స్మిత.

"నీ పేరు ఇక్బాలా అంకుల్?"

"నాపేరేదైతే నీకెందుకు?" అన్నాడతను విసుగ్గా.

"ఇక్బాల్ అంకుల్! ఈ పాట రాసింది నువ్వేకదూ?"

"ఏ పాట?" అన్నాడతను ఆశ్చర్యంగా.

మహాకవి, దేశభక్తుడు అయిన ఇక్బాల్ రాసిన పాటను పాడడం మొదలెట్టింది స్మిత.

జరిగిన కథ:-

బ్యాంకు కాషియరు సుజాతకి ఢిల్లీలో పెళ్ళిచూపులు ఏర్పాటుచేసి ఉంటారు తల్లిదండ్రులు. ఆమెపని చేస్తున్న బ్యాంకుని దోచుకుంటారు శత్రుఘ్న, ఇక్బాల్, విక్టర్ ఆకేసుని దర్యాప్తు చేస్తుంటాడు ఇన్స్పెక్టర్ రెడ్డి.

బ్యాంకు దోపిడీలో ఆశించినంత డబ్బు దొరక్క ఒక విమానాన్ని హైజాక్ చెయ్యాలని ప్లాన్ వేస్తారు శత్రుఘ్న అతని ఫ్రెండ్స్.

విమానాన్ని తన అదుపులోకి తెచ్చుకున్న తర్వాత, ప్రభుత్వానికి తన డిమాండ్స్ తెలియజేస్తాడు శత్రుఘ్న, తనకి పదికోట్ల రూపాయలు ఇచ్చి, పాకిస్తాన్‌కి పోనివ్వాలని అడుగుతారు. ఆలోచించుకోవడానికి వ్యవధి కావాలని చెబుతారు ప్రభుత్వాధికారులు.

ఈ లోగా, విమానాన్ని ఫ్యూయెల్ అయిపోతుందని చెబుతాడు పైలట్ సవ్యసాచి.

విమానం ఉపయోగంలోలేని ఒక పాతకాలపు ప్రైవేట్ ఎయిర్‌స్ట్రిప్‌మీద దిగుతుంది

నిజాయితీ పరుడైన రెడ్డి అంటే గిట్టనివాళ్ళు అతన్ని ఆ మారుమూల ఊరికి ట్రాన్స్‌ఫర్ చేయించి ఉంటారు. అక్కడ దిగినవిమానం దగ్గరికి చేరుకుంటాడు రెడ్డి. ప్లేన్‌ని హైజాక్ చేస్తున్నది తన స్నేహితుడు శత్రుఘ్న అని తెలుస్తుంది రెడ్డికి.

తన జీవితం బలవత్తరమైన మలుపు తిరగడానికి కారణమైన మోహన అనే అమ్మాయి చెల్లెలే సుజాత అని తెలుస్తుంది శత్రుఘ్నకి.

అనారోగ్యంగా ఉన్న పాసింజెర్సుని విడిచిపెట్టెయ్య దలుచుకుంటాడు శత్రుఘ్న సుజాతని కూడా వెళ్ళిపొమ్మంటాడు. కానీ ఆమె వెళ్ళదు.

అయోమయం మనిషిలా కనిపించే ప్రొఫెసర్ సుందరం హైజాకర్లని లొంగదీసుకోవడానికి అమోఘమైన ప్లాను పైలట్ సవ్యసాచికి చెబుతాడు రహస్యంగా.

తను డిమాండ్లు తీర్చేందుకు అధికారులు తాత్సారం చేస్తే గంటకొకరిని చొప్పున చంపుతానని బెదిరిస్తాడు శత్రుఘ్న. కోటీశ్వరుడు జైన్ భయంతో చచ్చిపోతాడు.

శాలిని విక్టర్‌ని జాగ్రత్తగా టాకిల్ చేస్తూ తన పట్టులోకి తెచ్చుకోవడానికి ప్రయత్నిస్తుంది. యాదృచ్ఛికంగా బోస్, రంజన్ చనిపోతారు. శత్రుఘ్న స్మితతో హోం మినిష్టర్‌తో మాట్లాడిస్తాడు. స్మిత ఉన్నట్టుండి శత్రుఘ్నకి ఎదురు తిరగడంతో రివాల్వర్ బారెల్‌ని స్మిత నోట్లోకి తోసి ట్రిగ్గర్ బిగిస్తాడు.......

ఇక చదవండి!

"సారా జహాఁసే అచ్ఛా
హిందూ సితా హమార హమారా...
(ఈ ప్రపంచం మొత్తంలోకి ఉత్తమం,
ఈ మా భారతదేశం, మా ఈ భారతదేశం)

మార్దవంగా ఉంది ఆ పాప గొంతు. నిష్కపటంగా, నిర్మలంగా ఉంది. వింటున్న వాళ్ళ మనసు కరిగి పోయేటట్లు చేసే శక్తి ఉంది ఆ స్వరానికి. అణగారి పోయి, అణుమాత్రంగా మిగిలిన దేశభక్తిని అణు విస్ఫోటనం చేసినట్లు చండ ప్రచండంగా ప్రజ్వరిల్లజేసే అపారమైన శక్తి ఉంది ఆ గొంతులోని నిజాయితీకి.

స్మితని గట్టిగా పట్టుకుని ఉన్న ఇక్బాల్ చేతులు పట్టు సడలాయి.

"ఆ పాట రాసింది నేను కాదు పాపా! ఆ ఇక్బాల్ మహానుభావుడు! ఈ ఇక్బాల్ మహా కిరాతకుడు! అన్నాడు అతను మాత్రమే వినిపించేటంత మెల్లిగా.

"నువ్వు షేక్స్పియర్ నాటకాలు చదివావా అంకుల్?"

"షేక్స్పియర్ ... ఒకటి చదివాను ... గుర్తులేదు."

"కాన్వెంట్లో మా మదర్ సుపీరియర్ చెప్పింది. షేక్స్పియర్ గురించి. ఆయన ఒకచోట ఏమన్నాడో తెలుసా? కొంతమంది పుట్టడమే గొప్పవాళ్ళుగా పుడతారుట. కొంతమంది కృషిచేసి గొప్పతనాన్ని సాధిస్తారు. మరి కొంతమందికి గొప్పతనం ఆపాదించ బడుతుంది.

కానీ....కానీ పుట్టుకతోనే చెడ్డవాళ్ళు ఎవరూ ఉండరు అంకుల్! మేము దేశం కోసం తపించి పోతుంటే, మీరు దేశం నుంచి తప్పించుకు పోవాలని ప్రయత్నిస్తున్నారు. మీరెందుకు ఇలా అయిపోయారు అంకుల్? ఎందుకు?" ఆ అమ్మాయి మెల్లిగా, చల్లగానే పలికింది ఆ మాటలని. కాని వాటి తాలూకు తీవ్రత అతని రక్తాన్ని ఉడుకెత్తేలా చేసింది.

"మేము దేశంకోసం తపించి పోతుంటే, మీరు దేశంనుంచి తప్పించుకు పోవాలని ప్రయత్నిస్తున్నారు." ...... మేము దేశం కోసం తపించి ......"

ఆ మాటలు అతని చెవులలో గింగుర్లెత్తేలా పదేపదే వినబడటం మొదలెట్టాయి.

నెమ్మదిగా అతని కళ్ళలో పల్చటి నీటి పొర చేరింది.


అతను కలవరిస్తున్నట్లు అన్నాడు శత్రుఘ్నతో.

"విన్నావా షాబ్గన్! మేము దేశంకోసం..."

అతన్ని రూడ్గా కట్ చేశాడు శత్రుఘ్న.

"అన్నీ విన్నాను! ఆ చిన్నపిల్ల చెప్పే పెద్ద పెద్ద డైలాగులకి సెంటిమెంటల్ ఫూల్లాగా మారిపోతున్నావా ఏమిటి? మనం చెయ్యాల్సిందేమిటో గుర్తుంచుకో! ఆ పిల్ల గడుగ్గాయిలా ఉంది. మనం అజాగ్రత్తగా ఉంటే ప్రమాదం! ఏదన్నా గాడు తీసుకుని చేతులు కట్టెయ్! చూస్తావేం త్వరగా!"

ఇందాకటిదాకా, శత్రుఘ్న నోటి వెంబడి మాట రావడం ఆలస్యంగా, దాన్ని హనుమంతుడిలా అమల్లో పెట్టిన ఇక్బాల్, ఈసారి ఒక్క క్షణం తటపటాయించి, తర్వాత అయిష్టంగా కదిలాడు.



విమానానికి కుడివైపున—

విక్టర్‌కి చాలా సన్నిహితంగా, దాదాపు అతన్ని తాకుతూ నిలబడి ఉంది శాలిని. నిన్న ఎప్పుడో వేసుకున్న జడ వదులయి పోయింది. గాలికి జుట్టు కెరటాల్లా ఎగసి అతని చెంపలని తాకుతోంది.

కళ్ళార్పి అతని మొహంలోకి చూస్తోంది శాలిని. మనోహరంగా ఉంది ఆ తంగిమ.

విక్టర్....అదేనా నీపేరు ?" అంది గుసగుసగా.

"అవును" అన్నాడతను తబ్బిబ్బైపోతూ. తన పేరు ఎలా పట్టేసింది ఈమె?

"విక్టర్ మాచ్యూర్ అని హాలీవుడ్ యాక్టర్ ఒకతను ఉండేవాడు ఇదివరకు తెలుసా?"

తెలియదన్నట్లు తల అడ్డంగా ఆడించాడు అతను.

"శామ్సన్ అండ్ డెలైలా! శామ్సన్ అండ్ డెలైలా చూడలేదూ? గ్రేట్ క్లాసిక్! అందులో శామ్సన్‌గా వేశాడు అతను. అంటే మహా బలశాలి అన్నమాట! రియల్ లైఫ్‌లో కూడా విక్టర్ మాచ్యూర్ గొప్ప బాడీ బిల్డరు అనుకుంటాను - ఒకసారి మిస్టర్ యూనివర్స్‌గా కూడా సెలెక్ట్ అయినట్లు గుర్తు." అని ఆగి చూపులు దించుకుని, "నిన్ను చూస్తుంటే అతనే గుర్తొస్తాడు." అంది సన్నటి గొంతుతో.

ఆ గొంతులోని కవ్వింపు అతనికి పరవశం కలిగించింది.

బరువెక్కి పోతున్న కనురెప్పలని బలవంతంగా తెరుస్తున్నట్లు అభినయించి, అతని కళ్ళలోకి చూసింది శాలిని.

డైలీ ఎక్సర్‌సైజ్ చేస్తావా? రోజూ నాలుగుమైళ్ళు పరిగెడతావనుకుంటాను."

"అబ్బే! లేదే!" అన్నాడు విక్టర్ మొహమాట పడుతూ.

కనురెప్పలు సీతాకోక చిలుక రెక్కల్లా గబ గబ ఆర్పి ఆశ్చర్యం ప్రకటించింది శాలిని.

"నిజంగానే! ఓహ్ మైగాడ్! ఎక్సర్‌సైజు చెయ్యకుండానే ఇలా ఉంటే ఇంత ఎక్సర్‌సైజు చేస్తే ఛార్లిస్ అట్లాస్‌లాగా, స్టీల్ రీవ్స్‌లాగా, స్క్వార్జెన్నెగర్ లాగా అయిపోతావనుకుంటాను. అయినా మన పిక్చరు షూటింగ్ మొదలయ్యాక అది ఎలాగూ తప్పదులే" అంది.

అదిరిపడ్డాడు విక్టర్.

"మన పిక్చరా? అదేమిటి?"

"ఇప్పుడు నీతో మాట్లాడుతుంటే నాకు బ్రహ్మాండమైన అయిడియా తట్టింది. శామ్సన్ అండ్ డెలైలా కథని ఇండియనైజ్ చేసి, బాగా సెంటిమెంటు దట్టించి, నిన్ను హీరోగా పెట్టి నేను హీరోయిన్ యాక్ట్‌చేసి లాగించేస్తే ఎలా ఉంటుంది?"

"యూ...యూ ఆర్ జోకింగ్!" అన్నాడతను అపనమ్మకంగా. "నేను... నేను హీరోనా?"

"ఏం? ఎందుకు కాకూడదు?" అంది శాలిని చాలా సీరియస్‌గా గొంతుపెట్టి. "నువ్వేం అలా ఇన్‌ఫీరియారిటీ కాంప్లెక్సు ఫీలవనక్కర్లేదు. దిలీప్ కుమార్‌ని మొదటి సారి సెట్స్‌లో చూసినప్పుడు కెమెరామన్ అడిగాడుగ. ఎవరీ కోతి?" అని. శత్రుఘ్న సిన్హా వేషాలకోసం వెళితే, "అద్దంలో మొహమెప్పుడైనా చూసుకున్నావా?" అని ఈసడించారుట. మహా మహులనే మొదట్లో ఏకులాగా తీసి పారేసింది ఈ ఇండస్ట్రీ. నేను టేలెంటు ఎక్కడున్నా పసిగట్టెయ్యగలను. నా పక్కన నటించిన హీరోలంతా ఈరోజున సూపర్ స్టార్స్. నీలోకూడా ఆ స్పార్క్ ఉంది. యా! నువ్వు శామ్సన్. నేను డెలైలా!"

"నామీద అంత నమ్మకముంచి ఎవరు పెడతారు అంత పెట్టుబడి?"

"నేను!" అంది శాలిని స్థిరంగా.

"పెట్టిన డబ్బు తిరిగి రాకపోతే?"

"పోతేపోనీ! ఒక కోటి పోయిందనుకుంటాను."

"కోటా?" అన్నాడు విక్టర్ కొయ్యబారిపోతూ.

"అవును మరి! మనది భారీ బడ్జెటు పిక్చరు! నా దగ్గర డబ్బు ఎంత ఉంటుందనుకుంటున్నావ్?" అంది శాలిని అలవోకగా నవ్వుతూ.

"ఎంత ఉందేం?"

"ఇరవై కోట్లు! మద్రాసులో నాకొక స్టూడియో ఉంది. రెండు థియేటర్లు. మా సొంత ఊళ్ళో ఒక థియేటరు. పొలాలు, తోటలు. బంగళాలు. ఒక కోటి రూపాయలు కొట్టుకు పోయినా నేనేం బాధపడను. "అని హఠాత్తుగా అడిగింది శాలిని."

మమ్మల్నందరినీ వదిలెయ్యడానికి మీరు ఎంత డిమాండ్ చేస్తున్నారు. గవర్న మెంటు దగ్గర? పది కోట్లా?"

"అవును." అన్నాడు విక్టర్ ఇబ్బందిగా.

"గవర్నమెంటు మీకు అంత సులభంగా లొంగి పదికోట్లు ఇవ్వదు. ఒకవేళ

ఇచ్చిందే అనుకుందాం. మీరు పాకిస్తాన్‌లో దిగీ దిగగానే అక్కడ వాళ్ళు అరెస్టు చేస్తారు. ఇండియా అంటే ఎంత మంట ఉన్నా, హైజాక్కర్లకు ఆశ్రయ మిచ్చిందనే ఆరోపణను ఎదుర్కోవడానికి జంకుతుంది పాకిస్తాన్. అందుకని, కనీసం కంటి తుడుపుకోసం అయినా రెండు మూడేళ్ళపాటు మిమ్మల్ని నిర్బంధంలో ఉంచి విచారణలాంటి ఉత్తుత్త తతంగం ఏదో జరుపుతారు. ఇంత జరిగిన తర్వాత మీరు డబ్బుతోసహా బయట పడగలిగితే, నీ షేరుకి ఎంత వస్తుంది మహా! మూడుకోట్ల చిల్లర! అంతేనా?" నిశ్చబ్దంగా నిలబడ్డాడు అతను. "నేను డబ్బుకోసం హైజాక్ చెయ్యడంలేదు."

"మరి?"

"నీకోసం చేస్తున్నాను. నువ్వు కావాలి నాకు."

"అమాయకుడా!" అన్నట్లు జాలిగా చూసింది శాలిని. "విమానాన్ని హైజాక్ చేసినంత మాత్రాన నేను నీకు లొంగి పోతానని భ్రమపడ్డావా? నేనెంత మొండి దాన్నో నీకు తెలియదు. నాకు ఇష్టమైనా అంతట నేను దగ్గరవ్వాలిగానీ బలవంతం చేస్తే చచ్చినా లొంగను. ఇదేమిటో తెలుసా?" అని తన ఎడమ చేతికి ఉన్న ఉంగరం చూపించింది.

కళ్ళప్పగించి దాన్ని చూశాడు విక్టర్. ఎండలో ధగధగలాడుతున్న వజ్రపు టుంగరం అది.

"నన్నెవరైనా బలవంతం చేస్తే, క్షణంలో ఈ వజ్రాన్ని మింగేస్తాను. ఆ తర్వాత-అంత మోజు పడ్డవాళ్ళు నా శవంతో సరసాలాడవలసిందే! అందుకని, నన్ను బెదిరించి లొంగదీసుకునే ఆలోచన ఏమన్నా ఉంటే అది మానెయ్. కానీ, నాకు నువ్వంటే నిజంగా చాలా మంచి ఇంప్రెషన్ పడింది. నాకు నా సరసన నటించడానికి కొత్త హీరో కావాలి. నా ఆస్తి వ్యవహారాలు చూడడానికి సమర్థుడైన మేనేజరు కావాలి. అంతకంటే, మంచి సామర్థ్యం కల భర్త కావాలి. ఈ మూడు లక్షణాలు కలిసిన త్రీ ఇన్ వన్ లాంటి వాడివి నువ్వు. నువ్వు వీళ్ళని వదిలేసి

నావైపు చేరిపో నేను చెప్పినట్టు విను. మనం మెడ్రాసు వెళ్ళగానే శామ్సన్ అండ్ డెలైలా తెలుగులో తీసే ప్రయత్నాలు మొదలెడదాం. ముందు నీ పేరు మార్చెయ్యాలి. విక్టర్ అంటే ప్రేక్షకులు యాక్సెప్ట్ చెయ్యరు. దినేష్ అని పెడితే?"

రెండేసి పేజీల పొడుగున్న భారీ డైలాగులని తడుముకోకుండా, మంచినీళ్ళు తాగినంత సులభంగా చెప్పెయ్యగలదు శాలిని. ఆ ప్రతిభ అంతా ఇప్పుడు చూపిస్తోంది.

తనని శామ్సన్‌గా, శాలినిని డెలైలాగా ఊహించుకోవడానికి ప్రయత్నిస్తున్నాడు విక్టర్.

కానీ అతనికి శామ్సన్ అండ్ డెలైలా కథలో చివరికి ఏమవుతుందో తెలియదు.

మహా బలశాలి అయిన శామ్సన్ బలం అంతా అతని జుట్టులో ఉంటుంది. అతనితో ఎందుకో చెడుతుంది హీరోయిన్ డలైలాకి. ఆ కోపంలో మాయచేసి, అతని జుట్టు కత్తిరించేస్తుంది. బలం కోల్పోయిన శామ్సన్ కళ్ళు పొడిచేస్తారు విరోధులు. అలా సాగిపోతుంది సినిమా

ఈ కథంతా తెలిసి ఉంటే, విక్టర్ అంత ఉత్సాహంగా ఉండి ఉండేవాడు కాడు.

"చెప్పు! ఏం చెయ్యాను నేను?" అన్నాడు ఆత్రంగా.

"నువ్వు త్వరపడవద్దు. సమయం వచ్చినప్పుడు ఏంచెయ్యాలో నేను చెబుతాను-అంతవరకూ మీ వాళ్ళకి అనుమానం రాకుండా చూసుకో! వాళ్ళసలే నరరూప రాక్షసుల్లా ఉన్నారు."

"వాళ్ళ మొహంలే! వాళ్ళేంచెయ్యగలరు!" అని ఇంకా ఏదో అనబోయి, మనసు మార్చుకుని ఆగిపోయాడు విక్టర్.

"చూడు పాపం! ముక్కు పచ్చలారని ఆ పసిపాపను ఎంత నిర్దాక్షిణ్యంగా కట్టేశారో! మన పిక్చర్లో ఈ పాపకూడా ఉందంటే బంపర్ కలెక్షన్స్! ఆడవాళ్ళ చేత కంట తడి పెట్టించగలదు తను! ఆడవాళ్ళు ఏడిస్తే ప్రొడ్యూసర్లకి ఆనందమన్నమాట! ఇక వద్దంటే డబ్బే డబ్బు సినిమాకి." అని నవ్వింది శాలిని.

అక్కడికి దగ్గరలోనే కూర్చుని, ఇక్బాల్ తాటితో కట్టేసిన తన చేతులని చూసుకుంటోంది స్మిత. తాడు ఒరుసుకుపోయి ఎర్రగా కందిపోయాయి ఆ లేత చేతులు. ఎర్రటి ఎండలో కూర్చుని ఉన్న ఆ పాప, తనమీద చల్లటి నీడ పడగానే తల ఎత్తి చూసింది.

రాజేందర్ నిలబడి ఉన్నాడు అక్కడ.

"నొప్పిగా ఉందా పాపా?"

లేదన్నట్టు తల ఊపింది స్మిత. కానీ ఆ అమ్మాయి కళ్ళలో బాధ కనబడుతోంది.

పక్కనే చతికిలబడ్డాడు రాజేందర్.

"టైం పాస్‌కోసం మనమొక ఆట ఆడుకుందామా ? నేనొక జోక్ చెబుతాను. నువ్వు నవ్వకుండా ఉండాలి. నవ్వితే ఓడిపోయినట్లే !"

జోక్ చెప్పకముందే స్మిత పెదిమలు నవ్వుతో విచ్చుకున్నాయి.

"అదో! నవ్వితే ఓడిపోతావు! జాగ్రత్త! విను! ఒకసారి టాంక్‌బండ్ దగ్గర ఏమయిందో తెలుసా ? ఒక అమ్మాయి కాలు జారి నీళ్ళలో పడిపోయింది. అందరూ అయ్యో అయ్యో అనేవాళ్ళే గాని ఆమెని రక్షించే వాళ్ళెవరూ లేకపోయారు. అప్పుడు ఒక సర్దార్జీ దభేలుమని నీళ్ళలోకి దూకి, ఆ అమ్మాయిని దొరకబుచ్చుకుని, పైకి వచ్చాడు. అందరూ అతని ధైర్య సాహసాలని అభినందిస్తున్నారు. అది పట్టించుకోకుండా అతను నిప్పులు కక్కుతూ అడిగాడు. "ఎవడ్రా నన్ను నీళ్ళలోకి తోసింది ?" అని."

స్మిత నవ్వలేదు. సీరియస్‌గా చూస్తోంది. "నవ్వు రాలేదా?" ఇంకొక్క జోకు! ఈ జోక్‌కి నవ్వకపోతే నువ్వు గెలిచినట్లే! ఇంకొకసారి ఏమయిందంటే, కింగ్‌కాంగ్‌లా ఉన్న వస్తాదు ఒకడు మహాకోపంగా వచ్చి, "ఇక్కడ మీలో జోగీందర్ సింగ్ ఎవడ్రా ? అని అడిగాడు ఉరుముతూ.

"నేనే ! "అన్నాడు ఒకతను ముందుకొచ్చి.

వెంటనే అతన్ని కాలరు పట్టుకుని గాల్లోకి ఎత్తేశాడు వస్తాదు. గిరగిర తిప్పి నేలమీద పడేశాడు.

ఫుట్‌బాల్‌ని తన్నినట్లు కాల్తో పది తన్నులు తన్ని, కోపం శాంతించాక, అప్పుడు వెళ్ళిపోయాడు.

చూస్తూ ఉన్నవాళ్ళంతా తన్నులు తిన్న మనిషిని లేవనెత్తి బాగా గడ్డిపెట్టారు. "నువ్వే జోగీందర్ సింగ్‌వి అయితేమాత్రం, వాడి వాలకం చూసి గమ్మున నోర్మూసుకుని ఉండిపోక నేనేనని ఎందుకు చెప్పుకోవడం ?" అని.

"మీకేంతెల్సు నా గొప్ప ! నేనే వాణ్ణి ఫూల్‌ని చేశా ! నేనసలు జోగీందర్ సింగ్‌ని కానేకాను." అన్నాడతను కాలరెత్తుతూ." అని స్మిత మొహంలోకి నవ్వుతూ చూశాడు రాజేందర్.

స్మిత మొహం మరింత బిగుసుకు పోయింది.


"నువ్వే గెలిచావు బేబీ ! నవ్వకుండా ఉండగలిగావు." అన్నాడు రాజేందర్.

"కాదు అంకుల్ ! నేనే ఓడిపోయాను."

"అదేమిటి ?"

"ప్రతి జోకులో అవసరం ఉన్నా లేకపోయినా ఒక సర్దార్జీని పెట్టవద్దని చెప్పానా ? కానీ నీ అలవాటు మాన్పించలేక పోయాను. అంకుల్ ! ఇంకొకళ్ళని హేళన చేసి నవ్వుకోవటం తప్పు ! అవునా ?

రాజేందర్ మొహంలో నవ్వు మాయమయింది. నెమ్మదిగా అన్నాడతను "అవును ! చెప్పావమ్మా ! మర్చేపోయాను ! నేనుకూడా నీకోవిషయం చెప్పడం మర్చిపోయాను బేబీ!"



"ఏమిటది ?"

"నేనుకూడా ఒక సర్దార్జీనేనమ్మా ! గెడ్డం తీసేసిన సర్దార్జీని. నా పూర్తి పేరు రాజేందర్ సింగ్ మన్." "ఇంకోళ్ళమీద ఎప్పుడూ జోకులెయ్యడు ఈ సర్దార్జీ తన మీద తనే జోకులేసుకుంటాడు ! ఇప్పుడు నవ్వుతావా ?"

"ఆంకుల్ !" అంటూ ఆశ్చర్యంగా చూసింది స్మిత.

మిలిటరీ వాళ్ళలా బలంగా కనబడుతున్న ఇద్దరు ప్రయాణీకులు వీళ్ళిద్దరినీ నిశితంగా పరీకించి చూసి ఒకళ్ళ మొహాలు ఒకళ్ళు చూసుకున్నారు. చూపులతోనే వాళ్ళు జరిపిన సంభాషణ తక్కిన వాళ్ళెవరూ గమనించలేదు. తన సహచరుడి భావాన్ని అర్థం చేసుకున్నట్లు తల పంకించి, కన్ను గీటాడు వాళ్ళిద్దరిలో ఒకతను. రెండోఅతను పక్కకి తిరిగి నిలబడ్డాడు.

"సారీ అంకుల్ !" అంది స్మిత రాజేందర్‌తో.

"నెవర్ బీ సారీ బేబీ! నవ్వు! నవ్వుతూ గడపడానికి దేముడు మనకిచ్చాడమ్మా ఈ జీవితాన్ని! ఏడుస్తూ ఈడవ డానికి కాదు. నవ్వు ! ఆఁ ! అదీ ! దట్స్ మై గర్ల్ !"

నవ్వుతోంది స్మిత. అతను జోకరులా, బఫూన్‌లా చిత్రమైన చేష్టలు చేస్తూ ఆ అమ్మాయిని మరింత నవ్విస్తున్నాడు.

ఆ మిలిటరీ వాళ్ళలో ఒకతను రాజేందర్ దగ్గరికి జరిగాడు.

"ఎక్స్క్యూజ్ మీ ! మీరు సిక్కులా" అన్నాడు వినీ వినబడకుండా.

"నేను ముందర ఇండియన్‌ని. తర్వాత పంజాబీని, ఆ తర్వాతే సిక్కుని ! సత్‌శ్రీ అకాల్ ! అవును ! ఏం?"

"మీతో కొద్దిగా మాట్లాడాలి."

తర్వాత వాళ్ళు అతన్ని తగ్గుస్వరాలతో ఏవేవో ప్రశ్నలు అడగడం మొదలెట్టారు.

* * * *

"మిమ్మల్ని ఒక ప్రశ్న అడగవచ్చా ?" అంది సుజాత, శతృఘ్నతో.

ఒకసారి ఆమెవైపు నిర్లక్ష్యంగా చూసి, తల పక్కకు తిప్పేసుకున్నాడు శతృఘ్న.

మోహన అక్కయ్య చెప్పిన శతృఘ్నకీ, ఇప్పుడు నేను చూస్తున్న శతృఘ్నకీ పోలికే లేదు. ఎందుకింత మార్పు? ఎలా వచ్చింది?"

అతను మాట్లాడలేదు.

"నాకు జవాబు కావాలి."

"జవాబు కావాలా?" "అన్నాడు శతృఘ్న తన కసి అంతా గొంతులో పలికిస్తూ." మనిషిని మనిషిలా బతకనివ్వకపోతే ఏమవుతాడు? పశువులా బతుకుతాడు! లేదా రాక్షసుడిలా మారతాడు. నేను మంచి మనిషిలా బతకాలను కున్నాను. ఈ సొసైటీ నన్నలా బతకనివ్వలేదు. పశువులా నోరెత్తకుండా పడిఉండ డానికి నేనొప్పుకోలేదు. తిరగబడి రాక్షసుడిగా మారాను. దట్ సింపుల్!

కాసేపు మౌనంగా ఉండి పోయింది సుజాత.

"రంజన్ గురించేనా మీరు చెప్పేది? అతను ఎలాగూ చనిపోయాడు. ఇంక మీకోపం ఎవరిమీద?"

"రంజన్...అఫ్టరాల్ రంజన్‌గాడెవడు? వాడు ఈ దరిద్రపు దేశంలోని దౌర్భాగ్యపు వ్యవస్థకి ఏజంటు లాంటివాడు. వాడు చచ్చినంత మాత్రాన నాకు వచ్చేదేమీ లేదు. పీతల బుట్టలాంటి ఈ దేశంలోనుంచి బయట పడితేగానీ బాగు పడను నేను. పీతల బుట్ట సంగతి చెప్పానా నీకు? పీతల్ని బుట్టలో పెట్టాక ఇంక దానికి మూత పెట్టనక్కర్లేదుట. ఒక్క పీత శ్రమపడి బుట్టపైకి ఎగబాక గలిగినా, తక్కిన పీతలు కష్టపడి మళ్ళీ దాని పీక పట్టుకు కిందికి లాగేస్తాయి. అందే బుట్టలోనుంచి ఒక్క పీతకూడా తప్పించుకోలేదన్నమాట. అలాంటి దరిద్రపుగొట్టు దేశంలోనుంచి పారిపోవాలి నేను. తక్షణం!"

సునిశితంగా అతని కళ్ళలోకి చూసింది సుజాత.

"మీరు నాణానికి ఒకవైపే చూసి పొరబడి మాట్లాడుతున్నారు. ఈదేశం లొ త్తిగా మనకేం చెయ్యలేదనడం అన్యాయం. అసలు మనం మాత్రం ఈదేశానికేం చేశాం? ఆ సంగతి ఆలోచించరేం ఎవరూ?"

"నాతో వాదన పెట్టుకోకు! నాకు తిక్క రేగుతుంది."

అతని మాటలు పట్టించుకోనట్లు చెబుతూనే ఉంది సుజాత. "ఆ మాటకొస్తే నాకూ ఎన్నో విషయాల్లో నిరాశ కలిగింది. సంగీతాన్ని నమ్ముకొని బతకాలన్న ఆశ వమ్మయి, ఇష్టం లేకపోయినా గానుగెద్దులాంటి రొటీన్ ఉద్యోగానికి జీవితాన్ని అమ్మేసుకోవడం, అందులోనన్నా ఇంటరెస్టు కలిగించుకుని పైకి వద్దామంటే పీల్దే కుండా అక్కడా ఎన్నెన్నో రాజకీయాలు, అసమర్థత అవినీతి, రెడ్ టేపు, రిజర్వే షన్లు! నో డవుట్! చాలా చాలా నిస్పృహగా ఉంటుంది! కానీ పారిపోవడమా వీటికి పరిష్కారం మిస్టర్ శతృఘ్నా? నీతని చూసి పీడ అని చీదరించుకుని ఎంత దూరం పారిపోగలం?

మా ఆశలూ, నిరాశలూ, మా సమస్యలూ పరిష్కారాలూ, అన్నీ ఈ దేశం తోనే ముడిపడి ఉన్నాయి శతృఘ్నా! మంచో చెడో, ఇక్కడే ఉంటాం మేము మంచి రోజులకోసం ఎదురుచూస్తాం. చెడుని మంచిగా మార్చడానికి శాయశక్తులా ప్రయత్నిస్తాం. జన్మంతా ధారపోస్తాం.

'ఖాన్ !' అన్నాడు ఇక్బాల్ గట్టిగా.

'ఖాన్ ! ఖాన్ ! విక్టరీ ! విక్టరీ !'

ఎంత పొడ పడి, తేనెరంగులో కనబడుతున్న కాలిని విశాల నయనాలలోకి చూస్తున్న విక్టర్ ఉలిక్కి పడ్డాడు, తనని పిలుస్తున్నారేమోనని. కాలిని కూడా భయ పడుతూ దూరంగా జరిగింది.

చివుక్కున వెనుదిరిగాడు శతృఘ్న. విస్మేరపోయి చూస్తోంది సుజాత.

ప్రయాణీకులూ, పైలట్లూ, క్రూ అందరూ అలర్టుగా అయిపోయారు.

ఏం జరిగింది?

'విక్టరీ ఖాన్ ! జయం మనదే! మన డిమాండ్సుకి ఒప్పుకుందిట గవర్నమెంట్. నిన్ను పిలుస్తున్నారు.' అన్నాడు ఇక్బాల్.

అతను అప్పటిదాకా విమానంలో రేడియో దగ్గర కూర్చుని, దాన్ని మోనిటర్ చేస్తున్నాడు.

శతృఘ్న మొహం సంతోషంతో వెలిగి పోయింది.

“నువ్విక్కడికిరా !” అని ఇక్బాల్ని పిలిచి, అతను అందర్నీ కంట్రోలులో ఉంచి ఛార్జీ తీసుకున్న తర్వాత, ఎయిర్ క్రాఫ్టులోకి వెళ్ళాడు శతృఘ్న.

హోం మినిస్టరు స్వయంగా మాట్లాడారు. అతని డిమాండ్సు అన్నిటికీ ఒప్పుకుంటోంది ప్రభుత్వం. పదికోట్ల రూపాయలు-అవును-అమెరికన్ డాలర్లలోనే అందజేయబడతాయి. మద్రాసులో ఫ్యూయెలింగ్ చేస్తారు విమానానికి. ఇస్లామాబాద్

ఎయిర్ పోర్టులో దిగాడానికి అనుమతిస్తారు.

అయితే ఒక్క షరతు.

ప్రయాణీకులల్లో మరొక్కరి ప్రాణాలకు ముప్పు కలిగించంటే, ఈ ఒప్పందం ఆటోమేటిక్‌గా రద్దు అవుతుంది దబ్బు మద్రాసు ఎయిర్ పోర్టులో అందజేయ బడుతుంది.

అవును-పాతనోట్లు, చిన్న నోట్లలోనే ఉంటుంది రాన్‌సమ్ మనీ.

రేడియో ఆఫ్‌చేసి, చేతులు రెండూ ప్యాంటు జేబుల్లో పెట్టుకుని, ఉల్లాసంగా కింవికి దిగి వచ్చాడు శతృఘ్న.

"హలో మిస్టర్ సవ్యసాచీ!" అన్నాడు హుషారుగా. "ఆపరేషన్! టేకాఫ్‌కి రెడీగా ఉండండి."

తాపీగా చెప్పాడు సవ్యసాచి- "ఆపరేషన్ సక్సెస్‌ఫుల్! కానీ పేషెంటు ఛచ్చిపోయాడు! అన్నట్టు ఉంది మీపని!

శతృఘ్న మొహంలో రంగు తగ్గింది.

"అంటే!"


"ఈ పాడుపడ్డ ఏరొడ్రోమ్‌లో ఈ ఎయిర్ బస్సుని నానాకష్టాలుపడి దింపాం గానీ, ఇక్కడనుంచి టేకాఫ్ చెయ్యడం బ్రహ్మదేవుడి తరం కూడా కాదు."

"ఎందుకని?" అన్నాడు శతృఘ్న కఠినంగా.

"వెరీ సింపుల్! ఎయిర్ బస్ గాల్లోకి లేవాలంటే ఇంజన్‌లు స్టార్ట్ కావాలి. ఇంజన్‌లు స్టార్టుకావాలంటే గ్రవుండ్ జెనరేటర్ కావాలి. అది ఇక్కడ లేదు కనక విమానం ఇక్కడనుంచి కదలదు. సెపర్!"


నోటమాట రాకుండా అలాగే నిలబడి పోయాడు శతృఘ్న.

(ఇంకావుంది)






కె. నరసింహానాయుడు
తప్పక చూడండి!
YUVA CHITHRA
యువ చిత్ర
సీతారామకళ్యాణం
దర్శకత్వం జంధ్యాల
నిర్మాత కె. మురారి
సంగీతం కె.వి. మహదేవన్
ఫోటోగ్రఫీ నందమూరి మోహనకృష్ణ
నైజాం: రామకృష్ణ; సీడెడ్: వి.యం.సి;



ఆరుద్ర గళ్ళనుడికట్టు 24



పరిష్కారం:

ఆధారాలు

అడ్డం:

1. సామెత ప్రకారం పిల్లి బుర్ర గొరిగేవాడు. 6. తెలుగులో భయము 8 కసిగట్టి మధ్యలో తరిగేది. 10. రోట్లో పచ్చడి చేయడం, నోట్లో భట్టీ పెట్టడం. 12. ఇదిలేకపోతే నటోత్తరమ్. 13. వార్తా పత్రిక శీర్షికలో గలాభా అంటే ఇవి వస్తాయి. 15. గుడ్డలాగే గూడు కోసం వేసేది. 17. విందు చంద్రుడు రాకుండా

లేక రావడం. 19. పై 15 లోన వుంచే ఎందులోన ఉన్నట్టు. 21. పడవలో కట్టేది: బాకళ్ళ పెట్టేది. 22. దిండునుండి రమారమీ అతిగా ఉడికిన అన్నం వస్తుంది. 23. చిత్తాలో పద్దు. 25. కట్టి సింగారించు. 27. నాలూగోపంతు ధర్గమైన మార్గాలం

నిలువు:

2. అబద్ధం మాత్రం కాదు. 3. ఉత్తరాల రచయితలు. 4 ఇందులో తవ్వుకుంటూ పోతే ఏమైనా దొరకొచ్చు. 5. ఉస్కో అంటూ వదిలిన సరే చుట్టుపక్కలలో చెట్టెక్కే కుక్క. 7. దండ తాడిత భుజంగం కాదు వాలమట్టితసర్పం. 9 దొమ్మరులు కట్టేది పడవవాడు పట్టేది. 11. చివరకు కట్టేది. 14. నిలువ సారాయి నుండి పంచాది. 16. కడపటిలో మొదట వచ్చే ఊరు. 18. శ్రీమంతులకు ఆదిలో వచ్చే స్వప్నం. 19. పర్వత వనవాటిక. 20. ముఖక్షవరం లేని షేలోఖావ్ 24. దొక్కచింపి కద్దేదా? 26. శుకపికశాలికలలో మరుగునపడ్డ తిమ్మన్న.

పాఠకులకు విజ్ఞప్తి!


గతసంచిక (మే 86) లో ఆరుద్ర గళ్ళనుడికట్టు 24 లో ఆధారాలు అసంపూర్తిగా ఇవ్వడం జరిగింది.

ఈ పొరపాటుకు చింతిస్తున్నాము. గళ్ళనుడికట్టు అభిమానులకు కలిగిన అసౌకర్యానికి మన్నించమని వేడుకొంటూ ఈసంచికలో తిరిగి పూర్తి ఆధారాలు ఇస్తున్నాము. 20 తారీఖు వరకూ ఎంట్రీలు పంపవచ్చును.

ఈ ఒక్క నుడికట్టు (24) తెల్ల కాగితం పైనైనా పూర్తి చేసి పంపవచ్చు.

పాఠకులకు కలిగిన ఈ అసౌకర్యానికి మరోసారి మన్నించమని కోరుతూ

—ఎడిటర్.




సినిమా కోరిక —

వాలి హిరణ్మయీదేవి

ఆనందరావ్ 'తెలుగు పిక్చర్స్' అంటే ప్రాణం ఇస్తాడు.
అంటే నిజంగా ఇవ్వడుగాని అంత ఇదన్నమాట.
ఆ తెలుగు సినిమాలు చూడగా చూడగా అతనికో కోరిక పుట్టుకొచ్చింది.
అదేమిటంటే....
అందులో హీరో హీరోయిన్లు లాగా తనూ తన భార్యామణితో ఓ కొలనులో ...్నానం చేయాలని.
సరే మన ఆంధ్రదేశంలో అలాంటి కొలనులు కేవలం
సినిమా స్టూడియోల్లోనే తప్ప ఇంకెక్కడా ఉండవ్ కాబట్టి
కొలనుకి బదులు బాత్‌రూమ్ అని మార్చుకున్నాడు.
ఇక మరి కోరికకు తెండో నేసెనిటీ అమ్మాయి
కాబట్టి ఓ మంచి రోజుమూసి సౌమ్యను పెళ్ళి చేసేసుకున్నాడు.
ఇక చదవండి.

ఇవాళేమైనా సరే! అమీ
...మీ తేల్చేయవలసిందే! ఏమైందండీ-
...మలింకా కుడుతున్నాయా? అడిగింది
...మ్య.
కాదు—హూంకరించాడు ఆనంద
...వు.
మరేంటి బాబిగాకు-కొంపదీసి ప్ర
...గానీ తడిపాం- ఏంటి? కంగారుగా
...ంది సౌమ్య.
కానే కాదు.
మరేమయిందని ఆలా గొంతుకోసిన
...కలా అరిచారు. విసుగ్గా అంది సౌమ్య.

"అవునూ ఏమైందసలు—" ఆమెనే అనుకరిస్తూ వెటకారంగా అన్నాడు.
"అదేనే-నా కోరిక గురించి..." మాటలు దిగమింగాడు.
జీడిపప్పు ఉప్మానేగా-ఈనెల్లో ఇప్పటికే రెండుసార్లు చేశాం... జీడిపప్పంతా అయిపోయింది. ఇక చేసేది లేదు. ఖరాఖండిగా చెప్పేసింది సౌమ్య.
అస్తమానం జీడిపప్పుప్మా అడగడానికి నేనేమన్నా బకాసురుణ్ణను కొన్నావా? నీకు బాగా వేళాకోళంగా ఉందమ్మాయ్...నా కోరిక అనగానే నీకు మన



"శోభనం" రోజు గుర్తుకు రావాలనీ వ్యాయంగా చూస్తే..."ష్యూర్" అంటించాడు ఆనందరావ్.

అంతే! సినిమాల్లోలాగా -గ్గిరున చక్రాలు తిరిగి సౌమ్య మనసుమీద దిక్కు-కుపోయింది.

అదో స్టోర్ రూం...ఓ మూలగా పెట్టెలు - వాటి వానుకొని రెండు బీర్వాలు-బీర్వాలమీద కట్టలుగా పడివున్న పుస్తకాలు- మోటుగా గది వుంటుందన్న ఉద్దేశ్యంతో మేకులవి కొట్టకుండావుంచిన ఫ్రేం కట్టించిన ఫోటోలు ఎక్కడెక్కడో... మరోమూలగా ఏముందోగాని రాజకీయ నాయకుడి బొజ్జంతవున్న ఓ బోషాణం పెట్టె-ఓ మూలగా కుప్పగావున్న పూలు-కొబ్బరి బోండాలు-పళ్ళు- పిల్లలు తినకుండా వుండాలని దాచిన లడ్డూలడబ్బా మినపపప్పు పేర్చిన బిందెలు- తాటాకు బుట్టలో నింపి బట్టకప్పిన అరిసెలూ... ఇవన్నీ గమనించి కిటికీ వైపువున్నమంచాన్ని చూస్తే తెలుస్తుంది-శోభనపు గది వాసన—పాకసామాన్ల...పళ్ళ...పూల-వాసనతో కలగలిసి వస్తున్న ఆ పరిమళం...పెళ్ళింటివాసన వేస్తోంది.

ఎవరో కాస్త "సెన్సాఫ్ సెక్స్" అన్పొచ్చు అలా...అదివున్నవారు డెకరేట్ చేశారేమో-సినిమాల్లోని మంచంలా మల్లెపూలతో డెకరేట్ చేసి మధ్యలో "గుండెల్లో బాణం" గుర్తుని గూడా పూలతో డెకరేట్ చేశారు. ఆ అలంకరణని చూసాక—ఇక ఆ గదిలోని పాకసామాను కన్పించలేదు ఆనందరావ్ కళ్ళకి. క్షణమొక యుగంలా "అభిసారికలా" లా ఎదురుచూస్తోంటో— అమ్మలక్కలంతా హాస్యం పట్టిస్తూ... గదిలోకి త్రోసిన సౌమ్య...ఓ శృంగార రసాధి దేవతలా ప్రత్యక్షమయింది.

తీరా సౌమ్యని చూడగానే ఏం చేయాలో తోచలేదు. మంచంమీద నుండి లేచి వెళ్ళొచ్చిన- ఛ ఆఫీసులో ఆఫీసరొస్తే లేచి నిలబడే అలవాటు—ఆ అమ్మాయి గుర్తుపెట్టుకొనేలా ఏంటిది... ఛ...ఛ. అనుకొంటూ కూర్చొని మళ్ళీ చూడసాగాడు. మల్లెపూల జడతో-తెల్లటి చీరలో వున్న సౌమ్య భువనమోహనంగా కన్పిస్తూ వుందే ఇక ఆగలేక మంచంమీదనుండి దిగి ఆమెవైపు నడిచాడు— బెదురుగా తన పెద్దపెద్ద కళ్ళెత్తి చూసింది సౌమ్య. ఆమెని చేతుల్లోకి తీసుకొని ఆమె నుదుటిమీద నిలిచిన ముత్యాల్లాంటి స్వేదబిందువులని తన బుగ్గలతో సుతారంగా స్పృశించాడు-ఆమె వంటిమీదనుండి వస్తున్న పరిమళాల తాకిడికి ఉక్కిరిబిక్కిరవుతూ ఆమెను చుట్టేశాడు. ఆమె ఆ తదాత్మ్యతని అనుభవిస్తున్నట్లు—కళ్ళు మూసుకొంది. ప్రథమ సమాగంవల్లనేమో-స్త్రీకి సహజంగా వుండే ఉద్వేగ్నతవల్ల సగం మైకంలో-సగం స్పృహలోవుంది--చిగురాకుల్లా పెదవులు వణుకుతుండగా తనకై తనే అతణ్ణి పెనవేసింది- అంతే ఇద్దరికీ కాలం స్తంభించింది.

ఓ రెండు గంటల తర్వాత.... మందస్వరాన ఆనందరావు ఆమె చెవిలో గుసగుసగా అన్నాడు...నే కన్న కలల్లో ఒకటి నిజమైంది-ఇక రెండోది తీరాలి అన్నాడు.

కిసుక్కున నవ్వింది సౌమ్య.

"ఓహో...ఇక పిల్లలేగా అనుకొంటున్నావా?

అదేం కాదు...అన్నాడు కంగారుగా

ఆనందరావ్...

మరేంటన్నట్టు...చూసింది సౌమ్య.

"మనిద్దరం కలిసి తెలుగుసినిమాల్లో లాగాఒకర్నొకరుకవ్వించుకొంటూహాయి గా తనివితీరా స్నానం చేస్తుంటే.భావావే శంలో ఏదో చెప్పుకుపోతున్న ఆనంద రావ్‌తో.

అబ్బ-ఏంటండి ఆ మాటలు ఎవర యినా పొంచివుండి వింటే మీమాటలు అంది సౌమ్య.

అంటే ఎవరూ వినకపోతే ఫర్వా లేదా? కొంటెగా అన్నాడు ఆనందరావు.

అహహ. నా ఉద్దేశ్యం అదికాదుగానీ —మా అమ్మవాళ్ళింట్లో....అదేం వీలు పడదు-మా చెల్లెళ్ళూ మీ అక్కా-చెల్లెళ్ళూ మనల్నే అనుక్షణం కనిపెడుతున్నారు. మన ఇంట్లోకి వెళ్ళాక అవన్నీ అలా అంటుంటే-ఆమె బుగ్గల్లోకి వెచ్చటి ఆవి ర్లొచ్చాయి...

ఏంటోయ్...ఇప్పుడేంటి ఈ బుగ్గ లిలా ఎర్రబడుతున్నాయ్...ఆమెనే గమ నిస్తున్న ఆనందరావ్ అడిగాడు. సౌమ్య శోభనంలోనుంచి ప్రస్తుతంలోకి వచ్చి పడింది.ఛీ...పొండి.వేళాపాళా లేదుమీకు కామన్ బాత్‌రూం వున్న ఇంటిలో మీ కోరిక ఎలా తీరుతుందన్న ఇంగితజ్ఞానం లేదేం? గంటసేపు నిలబడితేగాని మూ ణ్ణి ముషాల స్నానానికే నోచుకోవడం లేదా యె

అందుకే సెపరేట్ పోర్షన్ అన్నాను నువ్వే నా మాట చెవిని పెట్టడంలేదు.... ఉక్రోషంగా అంటున్న ఆనందరావ్‌ని చూస్తే నవ్వొచ్చింది సౌమ్యకి.

సెపరేట్ పోర్షన్ తీసుక్కొని...రోజుకి కలిసి స్నానాలు మాత్రం చేస్తూ...కడు పులో తాళ్ళెట్టుకునిద్రపోదాం-జీతమంతా అద్దెకిచ్చేసి...మొన్న బాత్‌రూంలోనుంచి త్వ ర గా ర మ్మ న్నా న నే గా ప్రక్కింటి మీనాక్షి గొడవపెట్టుకొంది. మర్చిపోయారా?

అయితే నా బంగారంలాంటి కోరికనీ గుండె ఖజానాలోనే నిక్షిప్తం చేయాలా?

ఆహా పదిలంగా...నవ్వుతూ అంది సౌమ్య.

అంతేనా... దిగులుగా అన్నాడు ఆనందరావ్.

ఇంకో మార్గముంది....ఫోజుపోడుతూ అంది సౌమ్య.

ఏంటది? అతని గొంతులో దాగని ఆత్రుత.

దీపం వుండగానే ఇల్లు చక్కదిద్దుకో వాలని మా బామ్మ చెపుతూ వుండేది.

ఆవిడొకర్తె మధ్యలో...మా సోమాదికి గొణుక్కున్నాడు ఆనందరావ్.

ఏంటి...అంటున్నారు...చురుగ్గాఅడి గింది సౌమ్య.

అబ్బే....నిన్నేమంటానోయ్... అని బ్రతగ్గలనా?

ఈ అద్దె యింటిలో వుంటూ ఓనాల్గు రాళ్ళు వెనకేసుకొంటే మనం కోరినట్లుగా అటాచ్‌డు బాత్‌రూంవున్న బెడ్‌రూం కట్టుకొంటే అందులో ఆ కోరిక తీరుతుం దని చెప్పింది బామ్మ.

అమ్మబాబోయ్! ఎంతహీనంగాలెక్క లేసినా... పదిహేను- ఇరవై ఏళ్ళవు తుంది...కోరిక ముసలిదయిపోతుంది. అదిగాక వేరే మార్గమే లేదా?

వుండేమో తీరిగ్గా ఆలోచించుకోండి నా కవతల బోల్డెంత పనివుంది-అంటూ

విసావిసా నడుస్తూ వెళ్ళింది సౌమ్య.

○ ○ ○

ఇప్పుడున్న ఇల్లు బాగానే వుందిగా-ఆఫీసుకింత దూరంగా వున్నట్లున్న ఈ ఇల్లెందుకండీ బాబూ. అందులోనూ అద్దె మునుపటికన్నా ఏకంగా డెభ్భై రూపాయలు పెన్కాపంటున్నారు. అంత ఎలా ఇచ్చుకొంటాం? మిగతా ఖర్చు ఎలా? ఏవి తగ్గించుకోగలం చెప్పండి

కాఫీ మానేద్దాం...సూచించాడు ఆనందరావ్...

చచ్చినా మానను. ప్రొద్దుటే కాఫీ లేకుంటే తలనొప్పి వచ్చేస్తుంది నాకు...

పోతే-సినిమాలు మానేస్తే?

అక్కడికి మనం నెలనెలా డెభ్భై రూపాయల సినిమాలు చూసినట్లు-విసుక్కుంది సౌమ్య.

పోనీ-బాబిగాడి పాలడబ్బాలు మానేస్తే....

మీరు తినడం మానెయ్యండి....వాడికయ్యే ఖర్చుకి గుండెలు బాదుకొంటున్నారన్నమాట-కయ్యిమంది ఒక్కసారిగా సౌమ్య.

అహహా-అదికాదు వాడి మంచికే.... అన్నం తిండం అలవాటవుతుంది గదాని ...నసుగుతూ అన్నాడు ఆనందరావ్....

ఏదీకాదు...ఎక్కడన్నా ఏ ఖాతాలో రాయండి-ఆపార్ట్ టైంజాబ్ కొచ్చే డబ్బుతో అడ్వాన్స్ ఎమౌంట్ కట్టండి-జడ్జిమెంట్ ఇచ్చే జడ్జికన్న హుందాగా నిలబడి చెప్పిన భార్యమొహంలోకి చూస్తూ-తలపంకించాడు ఆనందరావ్.

ఎలాగైతేనేం-క్రొత్త యింట్లోకొచ్చేశాను ఆరోజంతా సర్దుకోవడంతోనే సరిపోయింది. ఒళ్ళు బాగా అలసిపోయి-మరుసటిరో[illegible]యిది గంటలకు గానీ మెలకువ రా[illegible]కి.

లేచేటప్పటికి ఏం వుంది: 'నల్లా' బంకయిపో[illegible]ది.

ప్రక్క[illegible]ంటావిడ దగ్గరకు వెళ్ళింది. వంటకి-తాగడానికి ఓ బిందెడు నీళ్ళు తెచ్చాము[illegible]

ఇవాళ[illegible]క్కరోజుకంటే ఏమోగానీ-రోజూతం[illegible]త్రం మావల్లకాదండోయ్ ఈ బస్తీలో [illegible]కి మహాకరువు. ఏడులోపలే బంద్ అయిపోతాయి-ఓ గంట మాత్రమే అదీ ప్రొద్దుటి పూట మాత్రమే వస్తాయి-మిగతా వాడకానికి ఆమడ దూరంలో వున్న బోరింగ్ వెడతాం మేం...అంటూ చల్లగా దా[illegible]వార్త చెప్పిందావిడ.

ఆమా[illegible]కు పై ప్రాణాలు పైనే పోయినట్టయింది సౌమ్యకి.

ఇంట్లోకొచ్చి సౌమ్య చెప్పే అవసరం లేకుండానే ఆనందరావు కన్నీ విన్పించి-బిగుసుకుపోయాడు.

“ఇప్పుడు కలసి స్నానం అన్నాడా-రొష్టైల కర్రకి పని చెప్పినా చెబుతుంది. అనుకొంటూ నోరు మూసుకొన్నాడు... కానీ తనని వదలిపోనని మారాం చేస్తున్న ఆ కోరిక నెలా బుజ్జగించాలో అతని వశం కావడం లేదు.

ప్రొద్దుట్నుండీ ఆఫీసు పనీ-ఆఫీసు నుండి దుకాణంలో ఖాతాలు వ్రాసేపనీ-ఆనందరావ్ని పీల్చిపిప్పిచేస్తుంటే-కోరిక దానంతటదే మరుగున పడిపోసాగింది. దానికి తోడూ రోజూ నీళ్ళకై సౌమ్య పడుతున్న పాట్లు చూసి-నోరు మూసేసుకొన్నాడు.

నాలుగు గంటలకే అలారం మ్రోత విని విసుక్కొన్నాడు ఆనందరావ్...

"ఏవండీ లేవండిక- నిద్రమత్తుతోనే అంది సౌమ్య.

దిక్కుమాలిన గడియారం- రెండు గంటల ముందుగానే మోగుతోందేంటి? తీసి పెంటలో పారేయ్-ఓసలహా ఇచ్చి మళ్ళీ నిద్రపోబోయాడు.

ధాల్చారు-లేవండి. నిన్న జరిగిన గొడవ గుర్తు లేదూ... ఆవిడ రాకాసి నోటికి నేనెదురు చెప్పలేను బాబు. కష్టమయితే అయిందిగాని రోజు నాలుగంటలకే లే పట్టుకుందాం నీళ్ళు. రోజూ నేను నీళ్ళుకొడుతూవుంటే మీరు మోస్తున్నారు. ఇవాళ మీరు నీళ్ళు కొట్టండి-నేను మోస్తా రోజుకొకరం ఇలా డ్యూటీలు మార్చుకొందాం...అబ్బ ప్లీజ్ లేవండి...

అబ్బ సౌమ్యా! ప్లీజ్ ఒక్కగంట సేపు లేపకు...

అసలు ఇంత ఇబ్బందివున్న ఇంటికి నన్నడుగకుండానే ఇల్లుమార్చింది తప్పు. అందులో నేను ప్రొద్దుటలేచి నీళ్ళు కొడుతుంటే-మీరు కొట్టేది పోయినన్నా బోరింగ్‌పాలు చేయడం మహాతప్పు- పైగా ఇంత అరవాచాకకిరి చేస్తున్న నన్ను... ఇంకా ఏమేమో అనబోతున్న సౌమ్య నోటిని-చూసి బుద్ధొచ్చింది తల్లి. ఇక దండకం ఆపు.. వెధవది-దేనికో కక్కుర్తిపడితే-ఏదో అయిందని. బుద్ధొచ్చింది లెంపలు వేయిసార్లు వేసుకున్నా బుద్ధి రాదు...అంటూ తప-తప వాయించుకొని బకెట్టూలు రెండూ ఓ చేత్తో రెండు బిందెలూ చేత్తో పట్టుకొని బయల్దేరాడు.

అబ్బ "మీకిప్పుడు 'సవ్యసాచి' అని బిరుదు ఇవ్వొచ్చండి- అంది భర్తనే మురిపెంగా చూస్తూ సౌమ్య.


ఎందుకు పాపం? అయోమయంగా అడిగాడు. ఆనందరావ్.. ఏదొక్కటీ తక్కువగా వున్న భర్త మొహం చూసి జాలి కల్గినా-అణిచేసుకుంటూ భావాన్ని సౌమ్య...

బోరింగ్ దగ్గరికి వెళ్ళి వరుసగా అన్నింట్లో నీళ్ళు నింపి "పాపం రోజూ సౌమ్య చేతులెంత నొప్పులు పుడుతున్నాయో" అనుకొంటూ జాలిపడేలాగా.. ఉరుకులు పరుగులతో హిడింబిలా వచ్చింది చండిక గారు—

ఏవిటి-ప్రతిరంగంలోనూ స్త్రీలకే ప్రాముఖ్యత ఇవ్వాలని తెలియదూ— లేవండి నీళ్ళు కొట్టుకోవాలి: అవన్నీ తర్వాతా అంది కాలితో ఆనందరావు బకెట్‌ని తన్నేస్తూ

సౌమ్యకి చాలా కోపం వచ్చింది. "నీళ్ళు మగాళ్ళకి-ఆడాళ్ళకి అందరికీ అవసరమే. ఎవరు ముందొస్తేవాళ్ళు కొట్టుకోవాలి. అంతే..అంది ఆవిడ నుద్దేశించి అయితే నువ్వొచ్చి కొట్టుకో-మీ ఆయన్తో ఎందుకావని చేయించడం-అన్నిటికి-అవారిలా తయారవుతాడేం మీ ఆయన.

ఆనందరావుకి బాగా కోపం వచ్చి ఎర్రబడిపోయింది. తీవ్రంగా ఏదైనా అనాలనుకొన్నాడుగాని-ఒక మాట నోటి నుండి రాలేదు. భర్త అవస్థ గమనించి, మీ ఆయనలా కర్కోటకుడు గాదీయన. మీరు గొడ్డులా కష్టబడుతున్నా-మీ ఆయన వొచ్చి సాయంచేయడవేగా నీ బాధ మా ఆయనవాళ్ళు చేసే సహాయానికి కళ్ళలో నిప్పులు పోసుకొంటున్నావ్: మాటలు మీరితే చూడు ఆ...



ఏమంటున్నావే అంటూ జుట్టు పట్టు కోడానికి వచ్చిన ఆమెను చూస్తూనే భయ పడి తర్వాటున దాక్కుంది సౌమ్య..

ఆనందరావ్ తెల్లబోయి-చేతులుజో డించి-అమ్మా మీకో సమస్కారం-మీ రెన్ని నీప్పు పట్టుకొంటారో పట్టుకోండి-మీతర్వాతే మేం-సరేనా. అంటూ తెల్ల ఝండా చూపించాక గాని శాంతించలేదా విడ.

○ ○ ○

సుందరం ఇచ్చిన ప్రసాదాన్ని భక్తి గా అందుకొని' ఏరోయ్-తిరుపతి ప్రయా ణం ఎలా జరిగింది-అన్ని వసతులూ సౌఖ్యంగా అమిరాయా-అన్నాడు ఆనం దరావ్ లడ్డుముక్క నోట్లో పెట్టుకొంటూ.

ఆహో-ఈ షవరం ఏమోగానీ ఆషవ రం బాగానే అయిందిరోయ్.... రోజుకి ముప్ఫయిరూపాయలు పోస్తేగాని రూం దొరకలేదు. కానీ అటాచ్‌డు బాత్‌రూం వుండి రూం సౌఖ్యంగానే వుందనుకో... వేన్నీళ్ళకి హోటల్ బాయ్‌కో ఐదురూపా యలిచ్చా— రూంలోకి కావలసినన్ని నీళ్ళు సప్లయిచేశాడు... డబ్బూరా భాయ్ డబ్బు—అన్ని పన్లనీ చేసిపెడుతుంది-గుండు నిమురుకొంటూ చెబుతున్న సుం దరం—మాటలకి లడ్డూముక్క గొంతు న అడ్డం పడింది ఆనందరావ్‌కి—

తన కోరిక తీరే మార్గం కళ్ళకి కట్టి నట్లయింది. ఎలాగూ బాబిగాడి తలనీలా లివ్వాల్సివుంది. సౌమ్య ముచ్చటతీర్చి నట్లూ వుంటుంది. ముఖ్యంగా తన చిర కాలవాంఛా... నెరవేరుతుంది.... అను కొంటూ లోన్‌కి వెంటనే— అరోజే— అప్లయిచేశాడు ఆనందరావ్. కనీసం ఈ రెళ్ళిన నాలుగురోజులయినా 'పెళ్ళమొత' తప్పుతుందని సంతోషపడుతూ—

○ ○ ○

ఈ తెల్లవారుఝామున గాలిలో తేలి వచ్చే ఆ సుప్రభాతం వింటూంటే మన స్సెక్కడెక్కడో విహరిస్తున్నట్లుగా వుం ది కదండీ...అంది శ్రవణానందంగా వున్న ఆ సుప్రభాతాన్ని వింటూ సౌమ్య.

నీ భావుకత చాల్లేగాని...గుడికి అదే వున్న హోటల్‌లో ఓ రూం బుక్ చేసి వస్తా....

సరే, రూం బుక్ చేసేసిరండి....నే నీలోగా "కళ్యాణకట్ట" క్యూలో నిలబడ తాను. బాబిగాడి తలనీలాలిచ్చేసి, స్నానం చేసి, గుడికివెళ్ళి స్వామిని దర్శించుకొని....

ఇంకా...ఏం పనులూ మిగల్లేదూ.... అసహనంగా అన్నాడు ఆనందరావ్.

విసుగ్గా కనుబొమలు చిట్లించుకొన్న సౌమ్య మొహంచూస్తూనే కొద్దిగా జంకి "అదికాదు సౌమ్యా! కాస్త రూంకి వెళ్ళి రిలాక్సయి—రేపు నువ్వు చెప్పిన పనులన్నీ ముగించుకొని — గుడ్నుంచి అటే మన ఊరెళ్ళిపోదాం".

నథింగ్ డూయింగ్. మీరన్నీ తలా-తోకా లేని మాటలే మాట్లాడుతారు గానీ ముందు నేచెప్పినట్లు చేయండి. సామాన్లన్నీ రూంలో వేసి, బాబిగాడి పాలసీసా కడిగి, పాలు పోయించుకొని, మనకీ-వాడికి బట్టలూ-టవల్స్ సోపూ తీసుకొని రండి....చూశారా చూస్తూండగానే ఎంత లైన్ పెరిగిపోతోందో...ఇంకా నిలబడ తారేం వెళ్ళండీ...

"సరెసరి.... అరవకు. వెడుతున్నాగానీ...అందరూ మనల్నే చూసేలా ఎంతగట్టిగా మాట్లాడుతున్నావ్" అంటూ సౌమ్య చెప్పిన పనులని పునశ్చరణచేసుకొంటూ...నీరసంగా కదిలాడు. రూం కోసం. రూం బుక్ చేసి వచ్చేసరికి బాబిగాడికి గుండుచేయించి నిలబడివుంది. పదండిక స్నానాలు చేద్దాం అంటూ పుష్కరిణివైపు దారితీసింది సౌమ్య.

అశుభ్రంగా వున్న ఆ నీళ్ళు అక్కడి అపరిశుభ్ర వాతావరణముచూసి-స్నానం చేయబుద్ధి కాలేదసలు సౌమ్యకు. అంతలోనే ఆ భావం వచ్చినందుకు లెంపలు టపటపా వాయించుకొని — చూస్తారేం మీరూ స్నానం చేయండి బాబిగాడి కీ లోగా చేయించి మీకిచ్చి—నేనూచేస్తాను.

ఏంటి ఇంతమంది జనంముందు—నువ్వు తడిబట్టలతో బయటికి వస్తావా? హోరున ఆశ్చర్యపోతూ అడిగాడు ఆనందరావు. అందరూ ఆమెని చూస్తారని ఆతని భయం.

శతకోటి లింగాల్లో బోడిలింగమని—ఇంతమందిక్కడ స్నానాలుచేస్తూ—గుళ్ళోకి పరుగులు తీస్తుంటే-ఎవరండి పనిగట్టుకొని మీ భార్య అందచందాలు చూసేది-అన్నీ వెధవతుక్కుబుద్ధులు....

అబ్బబ్బ ఆపు—చేస్తాగానీ అంటూ నీళ్ళలోకి దిగాడు.

ఎలాగైతేనేం స్నానాలు గావించి గుళ్ళోకి వెళ్ళారు.

చాంతాడంత లైన్ చూసేసరికి కళ్ళు తిరిగాయి ఇద్దరికి.

స్పెషల్ దర్శనం టికెట్‌లైన్‌లో కూడా తక్కువేమీలేదు.

హు! ఈ లైన్లో నిలబడి దర్శనం వచ్చేసరికి ఏ మూడవుతుందో- నాల్గవుతుందో-అనుకొంటూ అందరితోపాటూ అప్రయత్నంగా "గోవిందా-గోవిందా" ముందుకి కదిలారు.

గుడినుండి బైటకొచ్చి హోటల్‌లో భోంచేశారు. సర్వం కొబ్బరిమయం—కానీ నకనకలాడుతున్న కడుపులకవి అమృతతుల్యంగానే తోచింది. బయటకి వస్తూనే మురుగుకాల్వల వాసనకిముక్కు మూసుకొంది సౌమ్య.



'మొనగాళ్ళకు ఛాలెంజ్' లో సిల్క్ స్మిత, విజయకాంత్, ముచ్చెర్ల అరుణ.

అబ్బ! గుళ్లో ఘుమఘుమలాడేమంచి నేతివాసనతో, చక్కని పూల-పళ్ళ పరిమళాలతో-గుండెల్నిండా ఊపిరి తీసుకోబుద్దేసింది. ఇప్పుడు చచ్చినాసరే ముక్కు మూసుకునే వుండాలనిపిస్తోంది. అయినా ఇంత ఆదాయం వస్తున్నా పారిశుధ్యవిషయంలో ఏమాత్రం కేర్ తీసుకోకపోవడం చాలా శోచనీయం.


గాబరాగా చుట్టూ చూశాడు ఆనందరావ్. ఇప్పుడోగంట స్పీచ్ ఇవ్వకుగానీ —రూం కెళ్ళి ఓకునుకు తీద్దాం.

"కునుకట కునుకు—ఆకాశగంగా- పాపనాశనం చూద్దాం-ఇంతదూరంవచ్చి చూడకపోతే ఎలా?

ఆకాశగంగా, పాపనాశనం చూసివచ్చేసరికి ఎనిమిదయింది. అలసినఒంటికి కమ్మగా నిద్ర పట్టేసింది.

ప్రొద్దుటే బద్ధకంగా కళ్ళువిప్పిన ఆనందరావ్‌కి తమరూంకున్న అటాచ్‌డు బాత్‌రూం చూడగానే "కోరిక" విజృంభించింది—కల నిజమాయెగా— కోరిక తీరెగా" అని హుషారుగా పాడుకుంటూ "సౌమ్యా-సౌమ్యా" అంటూ పిలిచాడు.

అబ్బబ్బ ఏంటా గావుకేకలు—పసివాడు జడుసుకొనేలా? నేనిలా బాల్కనీలో జుట్టు ఆరబెట్టుకొంటూ వుంటాగానీ, చప్పున స్నానం చేసేసిరండి! అంది



...నొప్పి.

అసలావు [illegible] — ఇక్కడ చాలా [illegible] సంగతి విశ్రమానికి నాందిగా [illegible].

[illegible] పుష్కలంగా [illegible] దొరకటం [illegible]. ఇంకా ఆ [illegible] — [illegible] జబ్బులు [illegible].

ఆ [illegible] తీర్చుకొచ్చేసరికి ఇక తన మనసులోని మాట చెప్పేయడం మంచిదనుకొన్నాడు ఆనందరావ్.

రామా! నువ్వు నా బంగారుకొండవి గా! [illegible] బాత్‌రూం కదా— కలిసి స్నానం చేస్తే ఎంత రొమాంటిక్‌గా వుంటుందో ఆలోచించు— [illegible] కలిసి స్నానం [illegible] అంటూ దగ్గరికివెళ్ళ [illegible].

అపచారం— అపచారం. దైవదర్శనానికి వచ్చి—అందునా పసిపిల్లవాడితో వచ్చి—ఏంటండి ఈ గోల— పవిత్రమైన ఈ స్థలంలో—రామ రామ అన్నీ పాపిష్టి ఆలోచనలేంటసలు?

ఏం ఇక్కడున్నవారంతా కాపురాలు చేసుకోవటంలేదా? ప్రతి శుక్రవారం అమ్మవారికి-అయ్యగారికి ఏకాంత సేవలంటూ చేయరూ.

రామరామ! ఆ భగవంతుడితో మనకి పోలికెక్కడ? నీతో వాదిస్తూ కూర్చోలేను. ఆ బాత్‌రూం అసలే "యూ-ఇన్-యన్" కళ్లు మూసుకొని స్నానం [illegible] ఇంతో [illegible] అందువాటికి [illegible] స్నానం కూడానా [illegible]! అసలే లేటెంత టైము యిపోయింది. అసలే అమ్మవారి దర్శనం చేసుకోకుండా వెళ్ళకూడదు. అక్కడా పెద్ద క్యూ వుంటుంది. అమ్మవారి దర్శనం చేసుకొనేసరికి మనకి ట్రయినుకి టైమవుతుంది. లేకుంటే ట్రయిన్ అందదు. "ఏంటో రెండురోజులు లీవు పొడిగించి. మూడో రోజుకల్లా ఆఫీసులో వుండకపోతే ఆఫీసర్ నాతో చెడ్డా-సంచేసుకొంటా"నన్నాడుగా ఆయన తిట్లు తిని-జ్వరం తెచ్చుకొని వచ్చేమాత్రం ఈ సారి ఏ సేవలూ చేయను.

ఆఫీసర్ని తల్చుకోగానే- పొంగే పాలపై నీళ్ళు చిలకరించినట్లుగా చల్లబడిపోయాడు ఆనందరావ్.

ఆఫీసర్ ఉగ్రరూపం- "త్రీ-డి"లోలా కళ్ళముందు వికటాట్టహాసం చేస్తూంటే కాళ్లు చకచకా బాత్‌రూంలోకి దారి తీశాయి-మనసు ఉసూరుమంటున్నా...

ఆ తరువాత ఆనందరావ్ తెలుగు సినిమాలు చూడలేదెప్పుడు.

ధ్యాం

యీ మధ్య రామారావుకి నిద్ర పట్టటం లేదు. నిద్ర లేని రాత్రుళ్ళలో చాలాసేపు మెలకువగానే గడుపుతున్నాడు. అటువేపు ఒత్తిగిలి పడుకోవటం ఎక్కువ కనపడుతుంది...

పెరటి గుమ్మంలోంచి ఆ యింటిని చాలాసార్లు చూశాడు. పెద్దలో, చిన్న వసారా....యీ మధ్య కట్టుకున్నారు ఆ యిల్లు... భార్యా భర్తా... యిద్దరు పిల్లలు...చాలా అందమైన సంసారం వాళ్ళది.

పెరటి వేపు రాగానే అసంకల్పితంగా యీ పెరటి వేపు చూపు అలవాటై పోయింది. ఆ రాత్రీ అలాగే చూశాడు... వసారాలో వొంటరి కుర్చీ... కుర్చీలో చలనం లేని బొమ్మలా ముసలావిడ.... అటువేపు అలా చూశాక ... ఆవిడలో చలనం కనిపించింది తెల్లటి జుట్టుకప్పు ఆ రాత్రి యింకేం కనపడలేదు...ఆ మర్నాడు భార్య చెప్పిందట .... "అర్థ రాత్రయినా ఎవరా ముసలావిడ ... అలా కూచుంది ...." అని.

ఆ యింటావిడ తల్లి ... యీమధ్యే హాస్పిటల్ నుంచి తీసుకొచ్చారు ... మనకి యిక్కడిక్కొంచి కనపడదు. క్యాన్సర్ ఆపుకున్న తలమీద జుట్టులేదు. పెద్ద ఆపరేషన్ చేశార్ట. కేన్సరనీ, ఎన్నాళ్ళో బతకదని అన్నారట...."

అలా చెపుతున్న భార్య గొంతులో దిగులు ధ్వనించింది రామారావుకి. ఆ తర్వాత రాత్రులు, అలా వొంటరిగా కుర్చీలో....ఆ ముసలావిడ చాలాసార్లు కనిపించింది.

యీమధ్య అర్థం పరమైన రామారావు అంచనాల్ని తప్పించుకున్నాయి. కష్టపడటం తప్పటం లేదు ... ఫలితం దక్కటం లేదు...నానా రకాల వస్తువులు, వస్తువు చేస్తే గాని సంపాదించటం కుదరటం లేదు. అలా సంపాదించింది అందాల రూపంలో, పెట్టెల రూపంలో మంచి నీళ్ళలా ఖర్చు చెయ్యాల్సి వస్తోంది. మనసుని పూర్తిగా చంపుకుని నానా రకాలు చెయ్యలేడు. చేతులు కట్టుకుని చేతకాని వాడిలా కూచోనూలేడు. అంతర్గతమైన అలజడి ... ఆ అలజడి వల్ల ఏపని చెయ్యాలన్నా ఉత్సాహం ఉండటం లేదు... ఏ ఆలోచనా సాగటం లేదు.

ఏం తోచక రాత్రుళ్ళు పెరట్లో తిరిగే రామారావు ఆలోచనల్ని ఆ ముసలావిడ పట్టుకుంది.

"రాత్రిళ్ళు గంటలు ... గంటలు వొంటరిగా ఎలా కూచుంటుందో ... ఏం ఆలోచిస్తుందో ... తెలిసీ తెలియని చావు గురించా ... మనిషినుంచి విడిపోని జ్ఞాపకాల గురించా ... తనవాళ్ళ గురించా.... ఒకవేళ చావేమో. శారీరకంగా ఎక్కడో తనలోనో ... గుండెల్లోనో ... మరో

వి. రాజారామమోహనరావు

బోవో ... తట్టుకోలేని నెప్పేమో ... రాత్రి సాయంతో ... ఆ పసారా సాయంతో యింట్లోవున్న తన వాళ్ళకి యిబ్బంది కలిగించ కూడదని.... బాధని తన లోపలే దాచుకుంటోందేమో ... కేన్సరన్నాక ... అందులో ఆ స్థితిలో బాధ వుండదా ... వున్నా లేకపోయినా యింట్లోవాళ్ళని లేపి తనతో వుండమని గొడవ చెయ్యొచ్చుగా .... అయినా అంత బాధలోనూ వా... తనవాళ్ళమీద ఎంత ప్రేమ ... " .... ప్రేమ అన్న భావనలో రామారావు తన జీవితంలోకి వచ్చేశాడు.

నిజమే ప్రేమే జీవితాన్ని నడుపు తుంది. తనవాళ్ళకి యింకా సుఖాల్ని. యింకా సెక్యూరిటీని కూర్చి పెట్టాలని దావాలయం రాకపోతే తనకి మాత్రం ఎందుకి తపన ....

రాత్రీ పగళ్ళ మధ్య జీవితం దొర్లు తూనే వుంది. మామూలు బతుక్కి కావల సినవన్నీ వుంది ... పొందుతూ .... యింకా ఏదో లోటు. గట్టిగా బాధ పెట్టన్ని అస్థిమితంలో రామారావుకి రాత్రులు గడుస్తూనే వున్నాయి.

కొన్నాళ్ళకి ... ఆ ముసలావిణ్ణి అలా వొంటరిగా చూడ్డంకూడా అర్థం కాని బాధలా మారింది రామారావుకి.

"వోసారి వెళ్ళి ... ఆవిడతో మాట్లాడి వస్తే .... అనుకున్నాడు ఏదో భయం... పిరికితనం .... అనాహ్లాద విషయం ఎందుకులే అన్న నాగరికపు తెలివితేటలు....

రామారావు భార్య ఆ యింటికెళ్ళి ఆ ముసలావిడని పలకరించి వస్తూనే, వుంది. వో రోజు....

"ఆముసలావిడకి ఎంత తెలివండీ.... ఎన్ని విషయాల గురించి మాట్లాడు తుందో... తెలుగే కాదు...ఎంత చక్కటి ఇంగ్లీషో.... పెద్దావిడ నిండుగా బతికింది. ఆవిడ చచ్చిపోయినా పరవా లేదనుకోండి అయినా చచ్చిపోతుందంటే అందరికీ బాధే...ఎవరేంచేస్తాం చెప్పండి. చావుని ఎవరం మాత్రం తప్పించగలం...." అని రామారావు అడక్కుండానే వివరాలు చెప్పి, మరు నిమిషంలోనే ఏదో యింటి పనిలో మునిగి పోయింది లక్ష్మి.

"లక్ష్మి ధోరణి ఎంత చిత్రం...." అనుకున్నాడు రామారావు. "సో సింపుల్...అమ్మా అంటే ఎవరికేనా కష్టం వొచ్చిందని తెలిస్తే పని కట్టుకుని వెడుతుంది. అక్కడ వాళ్ళని వోదార్చి యిందికొచ్చి వాళ్ళ కష్టానికి బాధపడి... వినేవాళ్ళుంటే అవన్నీ చెప్పి తెల్లారేసరికి ఆ గొడవ మరిచి పోతుంది .... వాళ్ళకీ తనకీ ఏమిటి తేడా...ఎంతో సింపుల్‌గా అనిపించే ఆ జీవితం తన కెందుకు అందుబాట్లోకి రావటం లేదు ...

ముసలావిణ్ణి చూసిందగ్గర్నించీ కేన్సర్ గురించి ఆలోచన ... సరైన వైద్యం లేనివాళ్ళు ఎందరో...."ఎలాగూ చచ్చిపోయే కేసే ట్రీట్‌మెంట్ ఎందు కులే..." అని నిర్ణయించుకుని ఏదో వొంకతో పంపించేసే డాక్టర్లు ఎందరో అమానుషం అయినా ... చచ్చేంత వర కేనా వీలున్నంత వరకూ బాధని తగ్గిం చాలని అందరికీ ఎందుకు అనిపించదో ?

పేద వాళ్ళయితే సరేనూ... అంత దారుణమైన రోగం వచ్చిన వ్యక్తిని కనీసం చచ్చి పోయే వరకేనా జాగ్రత్తగా చూసుకోలేని మనం ...

అసలు కేన్సరేమిటి... యింకా ఎన్ని

దారుణాలు లేవు...నిత్యం కేన్సర్‌కన్నా అన్యాయంగా బతుకు చావుని అనుభవిస్తున్న వాళ్ళు ఎందరు లేరు .... పైగా కరువులు...వరదలు ... గొడవలు... అల్లర్లు....యిన్నింటి మధ్యా ఎవరికి కావల్సింది వాళ్ళకే ... తనుమాత్రం ఏం లోటుగా బతుకుతున్నాడు...

అయినా ఎందుకీ ఆలోచన ... ఏం చెయ్యలేనప్పుడు యిదంతా ఆ ముసలావిడ శారీరిక ఇన్సోమ్నియాలా తన మానసిక ఇన్సోమ్నియాయేమో అనిపించింది రామారావుకి.

"వుద్యోగం వుంది ... సంసారం వుంది. రోజు గడుస్తూనే వుంది. విజ్ఞాన కాలక్షేపానికి న్యూస్ పేపర్ వుంది. క్రికెట్... లైవ్ టెలికాస్ట్‌లూ వున్నాయి. మరి కొన్నాళ్ళకి ఆ ముసలావిడ ఎలాగూ చచ్చిపోతుంది. ఎందుకీ గొడవ ..." అని బలవంతంగా మళ్ళీ అనుకున్నాడు.

అయినా ఏదో తెలియని ఆరాటం... రాని నిద్ర పోవాలని, బతుకులో యిమిడిపోవాలని ప్రయత్నించినా రామారావుకి కుదరటం లేదు...ఆ యింటిని చూస్తూనే వున్నాడు....అందమైన ఆయింటి సంసారంలో ఆ ముసలావిడలా ... అతని లోలోపలే ఏదో బాధ ... ప్రయత్నాల మధ్య రోజులు గడుస్తూనే వున్నాయి....


ఆ ముసలావిడ కొడుకింటికి వెళుతోందని తెలిసింది. లక్ష్మి వో రకంగా బలవంతంగానే రామారావుని వాళ్ళింటికి తీసికెళ్ళింది. పెద్దగా ఎవరితోటి ఎక్కువ మాటలు సాగక పోయినా అంత యిబ్బంది అనిపించలేదు.

తిరిగి వచ్చేసే ముందు... "మీ అబ్బాయి దగ్గరికి వెళుతున్నారటగా..." అడిగాడు రామారావు ఆ ముసలావిడతో ఏదో ఒకటి మాట్లాడాలనే ధోరణిలో

"అవును,.. వాడు దగ్గర కూడా కొన్నాళ్ళు వుండాలిగా బాబూ...వెళ్ళొస్తాను..." అంది ముసలావిడ నవ్వుతూ. లైఫ్ యీజ్ లీడ్ అన్నట్టు కనపడింది. ఆ నవ్వు రామారావుకి.

అన్నాళ్ళ తన అలజడిలోంచి ఒక్కసారి వులిక్కి పడ్డాడు రామారావు. కన్నీళ్ళల్లో, కలతల్లో కూడా వుండే వెలుగు తనని స్పృశించినట్లైంది రామారావుకి...నా వాళ్ళు అన్న శక్తి...అనుబంధంతోటి సహజమైన అనుభవంతోటి పెనవేసుకున్న దీర్ఘప్రయాణ సారంలా కనిపిస్తోంది. ఆ ముసలావిడ... 'ఆవిడున్న పరిస్థితితో పోలిస్తే తన అలజడి ఎంత అర్థరహితం... మనోబంధాన్ని గుర్తించని తన చూపెంత వరకు సంపాదించి యివ్వటమే తప్ప... వున్నది అందుకోలేని తాపత్రయం...' తిరిగి వస్తున్న దారంతా లక్ష్మి ఏవేవో చెపుతూనే వుంది.రామారావుకి ఆ మాటలు ముఖ్యమైనవి కావు...కానీ చెప్పటంలో పంచి యివ్వటంలో ధీమా....ఆ మాటలు వింటుంటే కొత్త ధైర్యం అనుభవిస్తున్నట్టుంది రామారావుకి.

ఎంత కాలంగానో కూరుకు పోయిన అలజడిలోంచి. అర్థం చెప్పుకో లేనిదైనా హాయైన మనో స్థితిలోకి ప్రయాణిస్తున్నట్టుంది. చాలా ఏళ్ళకి తిరిగి పక్కనే నడుస్తున్న లక్ష్మి చెయ్యిని రోడ్డుమీద తన చేతిలోకి తీసుకున్నాడు రామారావు వో క్షణం....వో అడుగు ఆగి...అర క్షణం అయోమయంగా చూసి తిరిగి మాట్లాడ్డం ఆరంభించింది లక్ష్మి... ●


టి.సుబ్బరామిరెడ్డి సమర్పించు
శ్రీసురేష్ ఎంటర్‌ప్రైజెస్
అగ్రనటుల అపూర్వ సమ్మేళనం!
అన్నికేంద్రాలలో అఖండ విజయం!
జీవనపోరాటం
దర్శకత్వం
రాజాచంద్ర
నిర్మాత
పి.శశిభూషణ్
చక్రవర్తి గణేష్‌పాత్రో తివారి భాస్కరరాజు రాజగోపాల్
AJAY ADS

పశ్చాత్తాపం

చీకటి కొయ్యను వెలుగు రంపం కోస్తూంది.

రాత్రంతా అల్లకల్లోలమైన ఆలోచనలు మనసిని కవ్వంలా చిలికేయటంతో నిద్రపట్టలేదు.

నిద్రపట్టని వాళ్ళు నల్గురే నన్నాడు. "విదుర" నీతుల్లో కామంధుడు, డబ్బును పోగొట్టుకున్నవాడు, దాన్ని దొంగిలించాలని చూసిన వాడు, తృప్తిలేనివాడు.

వీటిలో నేనే కోవకు చెందుతాను?

బహుశా చివరి వాడినేమో!?

ఔను నాకు తృప్తిలేదు.

నిజానికి మనిషి రెండురకాల మనస్తత్వాలు జీర్ణించుకున్న స్వార్థ జీవి. అవకాశవాది...అసంతృప్తి పరుడు.

వర్షాకాలంలో చిత్తడిగా వున్న వాతావరణాన్ని ఛీత్కరించుకుని ఎండాకాలమే నయమనుకుంటాడు. అదే మనిషి ఎండాకాలం రాగానే ఆ ఉక్కకి ఉస్సురని నిట్టూర్చి-వర్షాకాలమే మిన్నగా భావిస్తాడు.

అటువంటి ద్వంద్వ నీతి గల మనిషిలా ఆలోచించే వాడినే నేనూను.

రెండు నెలల క్రితం-మామయ్య తన పలుకుబడి ఉపయోగించి-ఎమ్మెల్యే గారితో చెప్పి మా సమితిలోనే దగ్గర ఊళ్లో టీచర్‌గా ఉద్యోగం వేయించాడు.

అంత కాలం నిరుద్యోగంతో అతలాకుతలమైన మనస్సులో హరివిల్లు విరిసింది.

"ఒరే! మన ఊరికి రెండుమైళ్ళ దూరం అగ్రహారం. అక్కడే స్కూలు ఉందిట. వర్షాకాలంలో తప్ప ఇబ్బంది పడాల్సిన అవసరం లేదు. రెండుమూడు నెలలు ఓపిక పడితే మనూరు బదిలీ చేయిస్తాను." అని నన్ను ఉద్యోగంలో చేర్చాడు మామయ్య.

నాకా క్షణంలో ఉద్యోగస్తుడునైనా నన్న గర్వం సంతృప్తి తప్ప దూరమనేది ఇబ్బందిగా తోచలేదు.

అసలు చిన్నతనం నుండి యిబ్బందుల్లోనే గడిపాను.


పదవ తరగతి ప్యాసయినాక నెల్లిమర్ల జూనియర్ కాలేజీకి నడిచి వెళ్ళి ఇంటర్మీడియట్ అవగొట్టాను. తదుపరి విజయనగరంలో సింహాచలం వారి సత్రం మెతుకులు కతికే బి. ఏ బి. యిడి చేసాను.

ఆ తర్వాత నాన్నకి పక్షవాతం రావటం-అన్నయ్య ఆకస్మిక మరణం నా జీవితంలో గోటిమీద రోకటి పోటులైనాయి

కె. కె. రఘునందన

అయితే ఇంతగా ఇబ్బది ముబ్బడిగా నెట్టుకొచ్చిన జీవితంలో ఉద్యోగం కొంత ఉపశమనం కలిగించిన మాట సత్య దూరం కాదు. కానీ అసంతృప్తి తామ రాకు మీది నీటిబొట్టులా నిలువక జారి పోయింది.

దానికి కారణం-ఇంటి పరిస్థితులకు అనుకూలంగా లేని ప్రదేశంలో నన్ను



అపాయింట్ చేయటం-మావారసత్వం అయిన ఆయుర్వేదం వైద్యాన్ని చూసుకోవలసిన బాధ్యత నాపై ఉండటం వల్ల ఉదయం వెళితే కాని సాయంత్రంకి కానీ తిరిగి రావటాన్కి వీలు పడక పోవటం లో ఇరుకు సమస్యలా బాధించింది.

ఈ విషయమై రెండుమూడు సార్లు నా బదిలీ విషయం మామయ్యకు గుర్తు చేసాను.

ఒరే! ఈ వేసంగి సెలవుల తర్వాత "షఫ్లింగ్స్" ఉంటాయిట అందులో నిన్ను యిరికించి మనూళ్లో వేస్తారుట మరో రెండు నెలలు ఓపిక పట్టు అని నన్ను ఓదార్చాడు మామయ్య. రెండు నెలలు కళ్ళుమూసుకుని గడిపాను.

తర్వాత నాకు తెలిసిన ఓ టీచర్ "ఏమండీ! మీరేమైనా బదిలీ విషయంలో ప్రయత్నిస్తున్నారా! లేదా! ఈ పది రోజుల్లోనే వారికి తెలీకుండా లోపాయికారీగా ట్రాన్స్ఫర్ లిస్టు తయారు చేస్తారుట" అన్నాడు తెగ కలవర పాటుగా!

నాలో మరింత గాభరా పెరిగింది. అదే విషయం మామయ్యకు చెప్పాను ఆ సాయంత్రం ఎమ్మెల్యే గార్ని కలిసిన మామయ్య నన్ను నిబ్బర పరిచాడు...

ఏదైతేనేం ఆ రోజునాడు నాలో ఆనిష్ఠరం నస్తుగిల్లి పోయింది. దానిక్కారణం మా యూనియన్ సెక్రటరీ వద్ద నేను చూసిన బదిలీల జాబితా!

అందులో నాపేరు ఎక్కడా కనిపించలేదు. ఎందుకిలా జరిగిందో నాకెంత మాత్రం అర్థం కాలేదు.

మామయ్య అబద్ధం ఆడడే!

ఈ విషయంలో మామయ్యని నిలదీసాను.

రెండో లిస్టు ఉందని సముదాయించాడు

అదీ వచ్చింది!

నాపేరు లేకపోవటంతో రాజకీయ నాయకులకు రెండు నాలుకలన్న మాట రుజువైంది.

నేను ఎంతగానో కావాలని ప్రయత్నించిన నా 'నేల'ని ఎవరో ఆక్రమించేసారు.

బంగారం లాంటి అవకాశం చేజారి పోయింది. మళ్లా చాలా కాలందాకా బదిలీ ప్రసక్తి ఉండదు.


"ఏమండి ఎమ్మెల్యేగారికీ, మీ మామయ్యగార్కి బాగా దోస్తు కదా! మీ ఊళ్లో మీకు వేయించలేరా అమాత్రం..." అంటూ ప్రశ్నలు...అందులో వెక్కిరింతలు...వేళాకోళాలు...

సెలవులు పూర్తిచేసి నాసటితో వెక్కిరించే వ్యక్తులు ఎక్కువ. ఆక్రోశంతో మరెందుకని డైరెక్టుగా ఎమ్మెల్యే గారినే కలిసాను.

ఆయన నా రాకలోని అర్థం గ్రహించి-"మీ మామయ్యతో చెప్పాగదా! ప్రస్తుతం తప్పని పరిస్థితుల్లో రామరాజుని ఓ. టి. బి. పేషెంట్ని వేయవలసివచ్చింది. అతను బ్రతకటం కల్లో మాట అందుకే అతనెలాగూ చచ్చిపోతే నువ్వు మీ ఊళ్లో స్థిరంగా ఉండిపోవచ్చు." అని చెప్పారు.

నివ్వెర పోయాను.

ఇంటికెళ్లాక నా ఆలోచనలన్నీ రామరాజు మీదకే మళ్లాయి. రామరాజు పద్దెనిమిదేళ్ల సర్వీసున్నవాడు. ఒకప్పుడు అందంగా బలిష్టంగా ఉండేవాడు. దురదృష్టవశాత్తు సంవత్సరం క్రితం టి.బి. ప్రవేశించింది. చాలా మంచి విశాఖపట్నం



వెళ్ళమని చెప్పారుట. కానీ ఎవరి మాట పట్టించుకోలేదు. హాస్పిటల్స్ పట్లిరోత, మందుల పట్ల అశ్రద్ధ అతని జబ్బుని తీవ్రతరం చేసాయి.

ఒక్కొ మనిషిలో ఒక్కో రకమైన మానసిక రుగ్మతలుంటాయి. మందులు వాడకపోవటం అతని మానసిక రుగ్మత కావచ్చు-ఇది రామరాజు గురించి నేను తెలుసుకున్న వివరాలు.

ఇవి తెలిసి ఎంతో చింతించాను.

ప్రస్తుతం రెండు మైళ్ళ నడకని సాగిస్తున్నానంటే రేపోమాపో నేను పుట్టిన నేలపై నేను స్థిరపడ్తాననే. ఆశతోనే!-

తర్వాత రానురాను నాలో రామరాజును గురించిన ఊహలు మొదలైనాయి. నాకెంతదాకా అతను తెలీకపోయినా అతను నాకేదో ద్రోహం తలపెట్టినట్లుగా- నేను సిద్ధపెట్టుకున్న అన్నాన్ని కబళించేసినవాడిలా అనిపించసాగింది. అలా ఎందుకు అనిపిస్తూందో నాకు స్పష్టంగా తెలిసిరావటం లేదు.

కొన్నాళ్ళు గడిచాయి.

ఒకరోజు రామరాజు జాయిన్ అయి వెంటనే సెలవుపెట్టేసి వెళ్ళిపోయాడుట. అతను బతికేలాలేదని మాఊరి పంతులు మాస్టరు చెప్పాడు.

ఎందుకో అవతలి మనిషి జీవితంలో చేదు-ఇవతలి వ్యక్తి మనసులో తీపి పుట్టిస్తుందేమో!

రామరాజు పరిస్థితి గురించి అంతా జాలిగా చర్చించుకుంటుంటే ఆసక్తిగా వినేవాడ్ని.

"రామరాజు గారికి నయమయ్యే జబ్బే! కానీ చేజేతులా ముదరబెట్టుకున్నాడు ...ఇంకేమిటి బతుకుతాడు!" అని ఎవరైనా నిట్టూరుస్తే ఎందుకు నామనస్సు నాకు తెలీకుండా పరమానందం పొందేది.

అతని స్థానంలో నాకు బదిలీకావాలనే స్వప్రయోజనాపేక్ష కారణంగా నాకు అతనిపట్ల పిసరంత జాలి కూడా ఈ పిసి కెడు గుండెలో పుట్టలేదు మరి.

ప్రతీ మనిషీ తనకోసమే ఆలోచిస్తాడు. తప్ప ఇతరుల సౌభాగ్యాన్ని సుఖాన్ని కాంక్షించడు....కొన్ని కొన్ని సమయాల్లో తన స్వార్థానికి-అయిన వాళ్ళని

కూడా త్యజించుచున్నాడు. అదే మనిషిని ద్విపాద పశువుని చేస్తుంది.

•అటువంటిది-నేను నా సౌకర్యం కోసం-ఎవరో నాకింత కాలం తెలీని ఒక వ్యక్తిపై యిలా అనేక విషయాల్ని ఘోషించటం ఏమాత్రం అసందర్భం కాదనిపించింది.

గతం వీడాను.

రాత్రంతా ఇదే విధమైన యోచనల తో గడిపాను. కళ్లు మండుతున్నా లేచాను.

శ్రీమతి బెడ్ కాఫీ అందించింది.

"ఏమండీ సెంటర్ క్లాసు వుంటే? ఆలస్యంగా లేచారు! మిమ్మల్ని చూస్తే జాలి వేస్తూంటుందండీ! మీరేమో రెండుమైళ్లు నడిచివస్తూంటే నేనేమో, హాయిగా యింట్లో కూర్చుంటున్నాను. ప్చ్! మీబదిలీ విషయం ఏమైంది? అయినా ఆ జబ్బు వాడ్ని వేసే బదులు మిమ్మల్ని వేస్తే పోయేదిగా! ఇప్పుడు మాస్కూల్లో పిల్లలకి చదువులు చట్టుబండలైనాయి ఒక్క రోజు చెప్పిన పాపాన పోలేదు. దీంట్లో ఏదో లొసుగుందని!" అని మరోసారి సమస్యని కెలికింది.

శ్రీమతి మాటల్లో తప్పులేదు. రామరాజు లాంటి వాళ్ని ఎక్కడ వేసినా ఒక్కటే?

కానీ అన్నింటికీ రాజకీయనాయకులదే తుదితీర్పు!

స్నానపానాదులు గానిచ్చి సెంటర్ క్లాసుకి బయలుదేరేను.

సెంటర్ క్లాసంటే-మేస్టర్లంతా కలిసి ఒకచోట సమావేశమై బోధనా పద్ధతులు పై చర్చించుకోవటం. కాని భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో బయలుదేరిన ఉపాధ్యాయులమైన మేమంతా-ఎవడికి ఇంక్రిమెంట్ ఎప్పుడో? డి.ఏ.ఎరియర్స్ ఏనెల్లో డ్రాచేస్తామో! ట్రిబ్యునల్ తీర్పులు ప్రభుత్వం అమలు చేస్తుందో లేదో...ఎల్టీసీకి గ్రాంటు శాంక్షన్ ఔతుందో లేదో...ఇదేగొడవ.

డబ్బు గొడవ... ఆతర్వాత టీలు త్రాగటం...అంతే జనగణమన...

ఆరోజు కూడా యివే చర్చలు.

"ఏమండీ! రామరాజుగారని ఒకాయన్ని వేసారు కదా! ఏ సెంటర్ క్లాసుకి రాలేదే!" అడిగాను ఉండబట్టలేక.

"ఇంకేంవస్తాడు లెండి? పాపం! ముక్కు నుంచి ప్రాణం!" దీనంగా పలకాడొక టీచర్!

"అయ్యో! అలాగా" ఏదో అన్నానే కాని మనస్ఫూర్తిగా కాదు.

ఇది విన్నాక నా అణువణువునా ఆశా కిరణాలు సోకాయి. తేజోవంతమైన ఆలోచనల్ని పునర్నిర్మితం చేసాయి. చెప్ప లేని ఉత్సాహం పొంగు కొచ్చింది.

రామరాజు చనిపోవటమే జరిగితే నేను బదిలీ కావటం ఖాయం అని మానయ్య ఆసాయంత్రం చెప్పటంలో నా హృదయంలో ఒక విధమైన సంతృప్తి మాటు నిండాయి.

ఆరోజు రాత్రి ఆనందంతో నిద్ర నాదరికి రాలేదు.

అర్థరాత్రి ప్రాంతంలో ఎవరో తలుపు తట్టినట్టయింది. ఎవరని అడిగి తలుపు తెరిచాను.

ఎదురుగా శాంతయ్య!

నేను ప్రస్తుతం పనిచేసే అగ్రహారంలో ఓపేదరైతు.

"ఏం రామయ్యా! ఇంత రాత్రి

వచ్చావు. ఏమిటి సంగతి?"
వృలు కనపడిదాను.

"బాబయ్యా! తఘరు పేంచేసుకుని రావాల" అందోళనగా చెప్పాడు.

ఏదో ప్రమాద పరిస్థితిలో వున్నట్టుగా అతని ముఖంలోని-అప్రసన్నత.... స్వేద బిందువులు పేరుకోవటం సాక్ష్యంగా నిలుస్తున్నాయి.

చొక్కా వేసుకుని శాంతయ్యతో పాటు బయలుదేరాను. రోడ్డుమీదికి వెళ్ళాం.

"నేను ఇటునారం నుండి వస్తున్నా. ఎవరో లారీవాడు సైకిల్ని గుద్దేసాడు. మనిషి పడిపోయాడు బాబు! డొంకల్లోకి తుళ్ళి పడ్డాడు. పదండి ఇద్దరం సాయం పట్టి ఆసుపత్రికి చేరుద్దాం!" అన్నాడు శాంతయ్య.

రోడ్డువారగా వున్న ముళ్ళ పొదల మధ్య పడి వున్నాడు. వీధి దీపపు వెలుగులో అస్పష్టంగా అతని గాయాలు ఎర్రగా మెరుస్తున్నాయి.

"రా శాంతయ్యా! మనం ఏక్సిడెంట్ అయిన మనిషిని కదప కూడదు తర్వాత ఏదైనా కొకటి జరిగితే పోలీసుల గొడవ...అన్నాను ముందు జాగ్రత్తగా.

"బాబూ! తమరిలా కొట్టి పారేయ కండి....పాపం! కొసప్రాణంతో కొట్టుకు చస్తున్నాడు ఈ బెసం తీసుకెళ్తే బతుకుతాడు సాయంపట్టండి... ఇద్దరం ఆసుపత్రికి చేరుద్దాం," అన్నాడు బాధగా

శాంతయ్య ఇంత తాపత్రయ పడ్తున్నాడంటే ప్రమాదంలోకి గురైనవాడు తప్పకుండా అతనికి అయినవాడై వుంటా డని ఊహించి నా సాయం అందించాను.

వెంటనే ఆ యువకుడి తలవైపునేను. కాళ్లవైపు శాంతయ్య పట్టుకుని-అక్కడికి రెండుకిలోమీటర్ల దూరంలో ఉన్న నెల్లి మర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకి తీసుకెళ్లాం!

డాక్టర్ పరిస్థితిని అవగాహన పరుచు కుని మొదటి ప్రాథమిక చికిత్స జరిపి తెలివి రావటానికి ఇంజక్షన్ చేసారు.

"మరొక మూడుగంటలదాకా అతనికి తెలివి రాదు. ప్రాణభయం లేదు." అని చెప్పిన మాటలతో శాంతయ్య ముఖమండలంలో తారట్లాడుతున్న నీలినీడలు కొద్దిగా మాయమైనాయి.

బయట వరండాలో మేమిద్దరం బెంచిపై కూర్చున్నాం. "బాబు! మిమ్మల్ని అర్థరాత్రి లేపి అనవసరంగా నిద్ర పోగొట్టాను. క్షమించండి." అన్నాడు నా మీద కృతజ్ఞత భావం కురిపిస్తూ.

"పోనీలే! శాంతయ్యా! దానికేముంది మని షిగా నావిధి. నిద్ర పోతేపోయింది. నీ మనిషి బ్రతికాడు అంతేచాలు...అసలు ఈకుర్రాడు నీకేమౌతాడు..."అడిగాను కుతూహలంగా!

నాకా! "వింతగా అడిగాడు శాంతయ్య."

"ఔను నీకే...ఆకుర్రాడు నీ అయిన వాడా!" ప్రశ్నించాను.

"నాకా! అప్పా అసలా కుర్రాడు నా కేమీ అవడు. ఎవరవంటో బ్రతుకున్న వాడు. చూస్తూంతగానే గాతుకం ఒరి గింది. ప్రేనం కొట్టుకు లాడిపోతుంటే నేచూరుకోలేకపోయాను. తోటి మనిషిగా సాయం చేయాలనిచూసాను. మీరే సెప్పండి బాటయ్యా! అలాగ ఒక ప్రేనం గింజుకులాడిపోతుంటే మనసెలా ఒప్పు ద్ది' అందుకే కుర్రాడు బతకాలని దేవుణ్ని

రాసేవాళ్ళు చీమల్లా పుట్టుకొస్తున్న సమయంలో - బాగా రాసే వాళ్ళని భూతద్దంతో వెదకవలసిన తరుణంలో కొద్దికొద్దిగా స్వాతిచిప్పలో ఆకృతి దాల్చిన స్వాతిముత్యంలా వచ్చాడొక రచయిత! రాలే కన్నీటి చుక్కని కూడా బుగ్గమీద ఆపి నవ్వించగల సవ్యసాచి ఇప్పుడిప్పుడే సస్పెన్స్ మెట్లెక్కి, థ్రిల్లర్ మేడమీద రొమాన్స్ ఒంటి స్థంభపు గదిలో తనదంటూ ఒక శిల్పాన్ని, శైలిని స్వంతం చేసుకున్న శేషసాయి-


యర్రంశెట్టి శాయి రచనలు......

అమ్మాయీ... ఓ అమ్మాయీ!	30.00
రైల్వే జంక్షన్	20.00
హ్యూమరాలజీ-1	20.00
హ్యూమరాలజీ-2	16.00
నవ్వా - నవ్వించు-1	12.00
నవ్వా - నవ్వించు-2	15.00
నవ్వా - నవ్వించు-3	15.00
జీవితం మైనస్ సెంటిమెంట్	22.00

పుస్తకం ధర M.O చేయండి. పోస్టుఖర్చుల నిమిత్తం 1రూపాయికి V.Pలో పంపగలం...

నవసాహితి బుక్ హౌస్

ఏలూరు రోడ్ • విజయవాడ - 520 002



వేసుకున్నాను...." అన్నాడు.

అతని మాటల్లో మానవత్వం-సుఖంలో అమాయకత్వం స్పష్టంగా ద్యోతకమైనాయి.

ఒక్కసారిగా నా హృదయంలో-సంచలనం... అంతరంలో సంఘర్షణ...

ఆక్షణంలో నాకనుల ఎదుట రామరాజు దైన్య పరిస్థితి నిలిచింది.

వాస్తవానికి తానెంత నీచంగా ఆలోచించాడు.

తన స్వార్థం కోసం...స్వలాభాపేక్ష కోసం- ఒకనాటి ఉపాధ్యాయుడు చనిపోతే తన ప్రదేశంలో స్థిరపడవచ్చనుకొని-అతని అనారోగ్యానికి పైశాచిక ఆనందం అనుభవించాడు.

కాని శాంతయ్య అలాకాక తనకా కుర్రాడు ఏమీకాక పోయినా కొడిగట్టుకు పోతున్న ప్రాణజ్యోతిని నిలబెట్టాలని పైనున్న భగవంతుడ్ని మనసారా ప్రార్థించాడు.

నేనెంత చదువుకున్నాను....విజ్ఞానాన్ని సంపాయించాను. శాంతయ్య నిరక్షరాస్యుడైనా కానీ నాకున్న మహోన్నత శిఖరాన్ని అధిరోహించిన సంస్కారుడు.

నాతల నేలకు కొట్టుకు చావాలనిపించింది.

కళ్ళు జలపూరితాలైనాయి.

పశ్చాత్తాపంతో దహించుకు పోయింది మది.

కుంచించుకుపోయిన మనసుని విశాలం చేసుకోడానికి ప్రయత్నించాను.

డాక్టర్ కుర్రాడికి తెలివి వచ్చిందని చెప్పాక ఓసారి అతన్ని చూసి శాంతయ్యతో చెప్పి వచ్చేసాను.

ఇంటికి రాగానే శ్రీమతి-"డాక్టర్ సుందరరామయ్య ఉత్తరం వ్రాసారండీ" అని యిచ్చింది.

ఉత్తరం చదివాను.

సుందరరామయ్య గారికీ నాకు ఎంతో స్నేహం ఉండేది. ఆయన కథలు కూడా వ్రాసేవాడు. ఆయనకి తొలి పాఠకుడ్ని నేనే ఉండేవాడ్ని. ప్రస్తుతం హైద్రాబాదులో టి. బి. స్పెషలిస్టుగా పని చేస్తున్నానని వ్రాసారు.

ఆ ఉత్తరం నా మనస్సులో క్రొత్త వెలుగుని నింపింది.

ఔను! సుందర రామయ్య హస్తవాసి మంచిది.

రామరాజు గార్ని కలసి నచ్చచెప్పి వెంటనే హైదరాబాద్ తీసుకెళితే!

నా ప్రవృత్తిలో పరివర్తన కల్గింది.

రామ రాజు ఆరోగ్యవంతుడైతే బాగు న్నని పించసాగింది.

వెంటనే నా మనోభిప్రాయాన్ని అమలు పరచాలని రామరాజుండే నెల్లిమర్ల వెళ్ళాను.

మొయిద జంక్షన్ దగ్గర విపరీతమైన జనం వస్తున్నారు మా ఊరి పంతులు మేస్టరు కనిపించాడు.

"ఏమిటైంది!" ఆదుర్దా!

"పాపం! రామరాజు మేస్టారు ఈ లోకం విడిచి వెళ్టారు" బాధతో గొంతు తొట్రుపడింది.

"ఆ!" అప్రయత్నంగా నా కళ్ళలోంచి వడివడిగా కన్నీటి ప్రవాహం.

బ్రతికి వున్నంత కాలం రామరాజుని చూడలేక పోయినాను. చనిపోయినాక చూడటం జరిగింది.

"ఇప్పుడు చంకలు గుద్దుకో...చచ్చి పోవాలని కోరుకున్నావు. కదా, ఒకప్పుడు" అంతరాత్మ గతంని హృదయంలోకి తెచ్చి వెర్రి కేకలేస్తూంది.


నేను తిరిగి యింటికి చేరాను.

నన్ను పశ్చాత్తాపం బడబాగ్నిలా కాల్చసాగింది.

ఒక వారం అనంతరం మామయ్య యింటిలో నేనుండగా ఎమ్మెల్యేగారు వచ్చారు!

"ఏమోయ్! రామరాజు చచ్చిపోయాడు తెలుసా! ఇంక నీ బదిలీకి అడ్డు లేదు...పదిహేను రోజుల్లో నువ్వు మా ఊళ్ళో వుంటావు!" అని నవ్వుతూ చెప్పారు.

"ప్లీజ్ దయచేసి నన్ను బదిలీ చేయకండి! నేను అగ్రహారంలోనే ఉంటాను..." దృఢంగా చెప్పి-మరి అక్కడ వుండలేక వడివడిగా లోనికి వెళ్ళిపోయాను. ●



6-4-86 విజయవాడ హోటల్ మనోరమలో పుణ్యస్త్రీ చిత్రం యిష్టాగోష్ఠి సమావేశంలో ప్రసంగిస్తున్న చిత్రరచయిత-సాయినాధ్, నిర్మాత: కె. బెనర్జి సహాధ్యక్షులు: పోలవరపు సూర్యప్రకాశరావు, దర్శకులు: పినిశెట్టి రవిరాజా.

ప్రపంచంలో విపరీతంగా తేళ్ళు దొరికే దేశంలో నేను ప్రస్తుతం కారులో ప్రయాణిస్తున్నాను. బీ రాడ్ సలీవ్‌లో ఒక పెట్రోల్ బంకు దగ్గరకి వెళ్ళేలోగా ఆగి తేళ్ళు కోసం వెతకాలని నాకు చాలా ఆత్రంగా ఉంది. గంట క్రితం ఇస్మాలియా వదిలిన తర్వాత ఒక


విజిటర్

ఆంగ్లమూలం

రోల్డ్ డాల్

అనువాదం


వీరభద్రరావ్ పమ్మి



కారునిగానీ - ఒక్క ప్రాణిసిగాని నేను చూళ్ళేదు. ఈ విషయం తల్చుకుంటే నాకు చాలా ఆనందంగా ఉంది. ప్రపంచంలోకెల్లా అద్భుతమైనది సినాయ్ ఎడారి. కారుని పక్కకి పోనిచ్చి ఇంజన్ ఆపాను. నాకు చాలా దాహంగా ఉంది. ఓ నారింజ పండు తిన్నాను. నా తెల్ల టోపీ నెత్తిమీద పెట్టుకుని, మెల్లిగా కారులోంచి బైటికి - ఎండలోకి వచ్చాను. ఒక్క నిమిషం కదలకుండా చుట్టూ ఉన్న అద్భుత దృశ్యాన్ని చూస్తూ నిలబడి పోయాను.

మండుతున్న సూర్యుడు విశాలంగా వేడిగా ఉన్న ఆకాశం, దాని కింద పసుపు రంగులో ఉన్న ఇసుక సముద్రం. నిశ్శబ్దంగా రాజ్యం చేస్తోంది. ఓ పక్షి కూతగాని, ఓ పురుగు చప్పుడుగాని లేదు. వేరే గ్రహంమీద ఒంటరిగా నుంచున్నాననే భావన కలిగింది.

కారు డిక్కీలోంచి తేళ్ళ పెట్టి, తేళ్ళను పట్టడాని కుపయోగించే వల, ట్రావెల్ తీసుకుని రోడ్ దాటి ఇసుక వైపు నడిచాను. కాల్తున్న ఇసుకలో వంద గజాలు నడిచాను. నా కళ్ళు నేలమీద వెతుకుతున్నాయి. తేళ్ళకోసం కాదు. తేళ్ళు దాక్కునే ప్రదేశాలకోసం. తేలు పగలంతా రాయికింద గాని, చిన్న చిన్న బొరియల్లోగాని దాక్కునే వింత ప్రాణి. సూర్యాస్తమయం తర్వాత మాత్రమే అవి ఆహారం కోసం బైటికి వస్తాయి.



నాకు కావల్సిన అపిస్తోఫ్థాల్మస్ అనే రకం తేళ్ళు రాళ్ళకింద దాక్కుంటాయి కాబట్టి - రాళ్ళని దొర్లించడం మొదలెట్టాను. పది పదిహేను నిమిషాలు గడిచినా ఏవీ దొరకలేదు. అప్పటికే ఎండకి, వేడికి తట్టుకోలేని పరిస్థితి ఏర్పడింది. కారు దగ్గరకి వెళ్ళి పోవాలని నిర్ణయించుకున్నాను. మెల్లిగా నడుచుకుంటూ అటూ ఇటూ చూసుకుంటూ వెడుతున్నాను రోడ్ దగ్గరికి చేరి రోడ్‌మీద కాలు పెడుతున్నాను- సరిగ్గా అప్పుడే చిన్న బొరియ కనిపించింది.

తేళ్ళను దాచే పెట్టె, వల, పక్కన పెట్టి పారలాంటి చిన్న ట్రొవెల్‌తో బొరియను కెలకడం మొదలెట్టాను. అలా ఇసుకను తవ్వడం నాకు గొప్ప ఆనందాన్ని, ఆవేశాన్ని కలిగిస్తుంది. రక్తాన్ని పరుగులెత్తించి భయపెడుతుంది. అదెంత ప్రమాదమో నాకు బాగా తెలుసు. అలా తవ్వుతుంటే నా గుండె ఊపిరి తిత్తుల దగ్గరకు చేరి కొట్టుకుంటున్నట్టుగా అనిపిస్తుంది.

ఆశ్చర్యం...హఠాత్తుగా "అది" అక్కడ కనిపించింది.

ఓహ్...ఎలాంటి తేలు! నేను కోరుకున్నది కాదు - పాండినస్ అనే ఆఫ్రికన్ తేలు. అంతేకాదు - మరో గొప్ప నమ్మలేని నిజం. ఒకటి...రెండు...మూడు...నాలుగు...అయిదు పధ్నాలుగు చిన్న చిన్న పిల్లలు. తల్లి కనీసం ఆరంగుళాల పొడవు ఉంటుంది! పిల్లలు రివాల్వర్ బుల్లెట్లలా ముద్దుగా ఉన్నాయి. అదినన్ను చూసింది. బహుశ మొదటి సారిగా మనిషిని చూసి ఉంటుంది. డెక్కలు విప్పింది. తోక ప్రశ్నార్థకంలా పైకి లేపి - కుట్టడానికి సిద్ధంగా ఉంది. వల తీసుకుని దాని మీద దొర్లించి - ఒడుపుగా పైకి లేపాను. అది ఇటు, అటు కదులుతూ తోక ఎత్తుతూ దించుతూ నానా హడావుడిగా కదులుతోంది. వల కన్నంలోంచి విషపు చుక్క ఇసుక మీద పడటం నాకు కనిపించింది. వెంటనే దానిని, పిల్లల్ని పెట్టెలో వేసి పెట్టె మూత బిగించాను. కారులోంచి ఈథర్ తీసుకొచ్చి పెట్టె కన్నంలోంచి కింద స్పాంజ్ తడిసేదాకా పోశాను.

నాకు చాలా ఆనందంగా ఉంది, పెట్టె పైకి ఎత్తాను. లోపల తేలు కోపంగా అటు, ఇటు కదలడం నాకు తెలుస్తోంది. పెట్టెను జాగ్రత్తగా దాచి కారు సీట్లో కూర్చుని సిగరెట్ వెలిగించి కారుని పోనిచ్చాను

ఎక్కువ తృప్తిగా ఉన్నప్పుడు కారుని మెల్లగా నడపడం నా కిష్టం. నాకు బీనాద్ సలీమ్ చేరుకోడానికి గంట పైగా పట్టింది. అక్కడే రోడ్‌కి ఎడమ వైపున ఒకే ఒక్క పెట్రోలు బంకు ఉంది. దాని పక్కనే చెక్కతో కట్టిన ఇల్లులాంటి పెట్టె ఉంది. వాటి ఎదురుగా రోడ్‌కి అవతల వైపున అలాంటివే మరో మూడు ఇళ్ళు ఉన్నాయి. మిగిలినదంతా ఎడారి. ఎటు తిరిగినా ఒక్క మనిషి కనబడ లేదు. అప్పుడు టైము పది నిముషాలు తక్కువ రెండయ్యింది. కారు లోపల 106 డిగ్రీల టెంపరేచర్ ఉంది.

ఇస్మాలియా వదిలే ముందు పెట్రోలు పోయించు కోవాల్సింది. మరచి పోయాను. కారులో రెండు గాలన్లు మాత్రం ఉన్నట్టుగా తెలుస్తోంది. పెట్రోలు

పంపు దగ్గరగా కారుని ఆపాను. కాని ఎవరూ రాలేదు. హారన్ నొక్కాను. నా "లాగొండా" కారు అద్భుతమైన సంగీతాన్ని పలక బోసింది. అయినా ఎవరూ రాలేదు.

ఆరు సార్లు అలా హారన్ మోగించగా - పెట్రోలుబంకు వెనకాల ఉన్న చెక్క ఇంటి తలుపు తెరుచుకుంది. నేను కారు కిటికీలోంచి బైటికి చూస్తూనే ఉన్నాను. పొడుగాటి మనిషి బైటికి వచ్చాడు. అక్కడే నిలబడి షర్టు గుండీలు పెట్టుకుంటున్నాడు అది పూర్తయితేగాని అతను నా "లాగొండా" కేసి చూళ్ళేదు. ఓ క్షణం తర్వాత అతను నా వైపు నడవడం మొదలెట్టాడు. నెమ్మదిగా మొదటి అడుగు వేసాడు. అతి మెల్లగా రెండో అడుగు వేసాడు...

అతనికి కీళ్ళ జబ్బు ఉన్నట్టుగా స్పష్టంగా తెలుస్తోంది. ప్రతి అడుగు వేసేముందు కాలు గాలిలోకి ఎత్తి - ఏదో పురుగుని చంపడానికి ప్రయత్నిస్తున్నంత బలంగా పాదం నేల మీద మోపుతున్నాడు.

నాకు అక్కడ్నుంచి వెళ్ళిపోవాలనిపించింది. కారు స్టార్టు చేసి అక్కడ్నుంచి బైటపడాలని పించింది. కాని ఎలా? నాకు పెట్రోలు కావాలికదా! కారులో కూర్చుని రాక్షసుడిలా నడిచి వస్తున్న అతని కేసి చూస్తూ ఉండి పోయాను. ఎన్నో సంవత్సరాలుగా అతనికాజబ్బు ఉండి ఉంటుంది. సిఫిలిస్ లాంటి జబ్బులు ఎంతో కాలం శరీరంలో ఉండి పోతే వచ్చే జబ్బు అది. డాక్టర్లు ఆ జబ్బుని టేబ్సు "డోర్సాలిస్" అని పిలుస్తారు. ఈ జబ్బు వెన్నెముక మీద తన ప్రభావాన్ని చూపుతుంది. నరాల పక్కన ఉండే దారం లాంటి కండరాల్ని, దారుణంగా పాడు చేస్తుంది జబ్బు.

ఆ మనిషి-అతను అరబ్ మనిషి-నాకారు దగ్గరగా వచ్చి కిటికీలోంచి లోపలికి తొంగి చూశాడు. నాకసలే రోగగ్రస్తుల్ని చూస్తే భయం. అతను ఒక అంగుళం కూడా దగ్గరకు రాకుండా ఉంటే బాగుండు నని పించింది. నేను కొంచెం పక్కకి జరిగాను నా జీవితంలో అలాంటి రోగిష్టి మనిషిని చూడటం అదే మొదటి సారి. ఎన్నాళ్ళనుంచి అతనా రోగంతో బాధపడున్నాడో కాని అతని మొహం పాతబడి పోయిన చెక్క బొమ్మలా ఉంది. అతన్ని చూస్తే సిఫిలిస్ కాకుండా మరెన్ని రోగాలతో బాధపడు తున్నాడో అని పించింది.

"సలాం" అతను గొణిగాడు.

"పెట్రోలు టాంకు నింపు"

అతను కదలకుండా నాకారు లోపల భాగాన్ని ఆశ్చర్యంగా చూస్తున్నాడు. ఏదో దుర్వాసన అతన్నుంచి దూసుకు వచ్చింది.

"త్వరగా కానియ్-నాకు పెట్రోలు కావాలి."

అతను నాకేసి వింతగా చూశాడు. "చూపులో ఏదో హేళన నాకు గోచరించింది..."నేను బీరాడ్ సలీంకి రాజుని, నీకు దమ్ముంటే నాతో గొడవ పెట్టుకో చూస్తాను." అన్నట్టుగా ఉంది. ఒక ఈగ అతని కంట్లో మూల చేరింది. అతను

దాన్ని గురించి పట్టించుకోలేదు.

"నీకు పెట్రోలు కావాలా?"

నాకు కోపం వచ్చింది. కాని తమాయించుకుని "అవును బాబూ! మీకు ఎంతో కృతజ్ఞుడి నై వుంటాను." అన్నాను.

నా ప్రవర్తనలో సంతృప్తి పొందిన వాడిలా తల ఊపి కారుముందు వైపుకి వెళ్ళాడు. నేను నాసీసా తీసుకుని గ్లాసులో వంపుకుని సిప్ చేశాను. అతని మొహం నాకు గజం దూరంలో మాత్రమే ఉంది. అతని ఊపిరి తీసుకుంటున్నపుడెల్లా ఎన్ని లక్షల క్రిములు నావైపు వస్తున్నాయో నాకే తెలియదు. మరో రెండు గుక్కలు తాగే సరికి కాస్త ధైర్యం వచ్చింది. అయినా నేను తాగుతున్నది విస్కీ కాబట్టి అతన్నుంచి వచ్చే క్రిములు నా నోటిని, గొంతుకను ఏమీచెయ్యలేవని ధైర్యం కలిగింది. కారు వెనుక సీట్లో ఉన్న పుచ్చకాయతీసి-పెద్దముక్క-కోసి తినడం ప్రారంభించాను. అటాంటి వేడి వాతావరణంలో పుచ్చకాయ ఎంతో బావుంటుంది. విస్కీ తాగుతూ, పుచ్చకాయ తింటూ కాలక్షేపం చేస్తున్నాను.

"పెట్రోలు నింపాను. నీళ్ళు, ఆయిల్ ఉన్నాయో లేవో చూస్తాను." కిటికీ దగ్గరకి వచ్చి అరబ్ నాతో అన్నాడు.

అతను నాకారు జోలికి పోకుండా ఉంటే బాగుండు ననిపించినా అతనితో వాదనకి దిగడం ఇష్టం లేక ఊరుకున్నాను. అతను కారుకి ముందువైపు వెళ్ళాడు. అతను నడుస్తూంటే రాగిన హిట్లర్ ఒరిలాడు పట్టుకుని నడుస్తున్నట్టుగా ఉంది.

"డేబ్సుదోర్న్యాలెస్"- ఊపిరి పీలుస్తున్నా, వదులుతున్నా అదే జ్ఞాపకం వస్తోంది. మరో పుచ్చకాయ ముక్క కోసుకుని కత్తితో దాని గింజలు తీసే ప్రయత్నంలో ఉన్నాను. తల పైకెత్తి చూసేసరికి - అరబ్బు మనిషి బోనెట్ కుడిభాగం పైకెత్తి ఇంజన్ మీదకి వంగి ఉండటం కనిపించింది. అతని తలకాని, చేతులుకాని, భుజాలుకాని నాకు కనబడ్డంలేదు. అతను అక్కడే ఏం చేస్తున్నట్టు. కారు విండ్‌షీల్డుమీద కొట్టాను. అతను వినిపించుకోలేదు. తల కిటికీలోంచి బైటికి పెట్టి "ఏయ్-నువ్విలా రా!" అని గట్టిగా పిలిచాను.

ఒంగున్న మనిషి లేచి నిలబడ్డాడు. బానెట్‌లోంచి చేతులు బైటికి తీశాడు. అతని చేతిలో నల్లగా, పొడుగ్గా, వంకర్లు తిరిగి, సన్నగా......

"భగవంతుడా! వాడికి ఇంజన్ దగ్గర పాము కనిపించి నట్టుంది."

అతను వెనక్కి తిరిగి నావైపు వస్తూ వెకిలిగా నవ్వాడు. చెయ్యి పైకెత్తి ఆ నల్లటి ఆకారాన్ని నాకు చూపిస్తూ పట్టుకున్నాడు. దగ్గరగా చూశాను. అది పాము కాదు. నా కారు ఫ్యాన్ బెల్ట్.

ఏమీ తెలియని ఎడారిలో, జన సంచారం లేని ఎడారిలో ఈ రకంగా చిక్కుకు పోతానని ఎప్పుడూ ఊహించ లేదు నాకు చాలా చిరాకుగా ఉంది. తెగి పోయిన ఫ్యాన్ బెల్ట్‌కేసి చూస్తూ ఉండి పోయాను. ఏం చెయ్యాలో అర్థం కాలేదు.

"అది తెగిపోయిందని నేను గుర్తించడం మంచి దైంది." అరబ్ అంటున్నాడు.

బెల్టు అతని చేతిలోంచి తీసుకుని పరీక్షగా చూస్తూ

"కోసేసావా" అనడిగాను.

కోసేసానా? నాకేం అవసరం?" అతను మెల్లగానే సమాధానం చెప్పాడు.

నిజం చెప్పాలంటే దాన్ని వాడు కోసేసాడా లేదా అన్న విషయం నిర్ధారించడం అంత సులభమైన విషయం కాదు. దానంతట అదే తెగిపోయినట్టు కనిపించడానికి అతను ఓ పని ముట్టును కూడా ఉపయోగించి ఉండవచ్చు. నిజంగా నా ఊహ కరెక్టయినా - దాని పరిణామాలు వేరే రకంగా ఉంటాయని నేను ఇంకేమీ అన్లేదు.

"ఫ్యాన్ బెల్టు లేకుండా నేను వెళ్ళలేనన్న విషయం నీకు బాగా తెలుసు."

అతను పుచ్చిబడ్డట్టుగా ఉన్న చిగుళ్ళు కనిపించేలా నవ్వాడు.

"అలా వెడితే నువ్వు మూడు నిమిషాల్లో మాడి మసై పోతావు." అన్నాడు.

"మరేం చెయ్యమంటావ్?"

"ఇంకో బెల్టు సంపాయించి పెడతాను."

"నువ్వా? ఎలా?"

"నా దగ్గర టెలిఫోన్ ఉంది దానికి డబ్బు కడితే ఇస్మాలియా ఫోన్ చేసి చెప్తాను. అక్కడ లేదంటే కైరోకి ఫోన్ చేస్తాను."

"అల్లాగా" కారులోంచి బైటికి వస్తూ ఓ కేక వేశాను ఆనందంగా-

"అది సరేగాని ఈ భూతాల ప్రదేశానికి ఫ్యాన్ బెల్టు ఎలా వస్తుంది?"

"రోజూ మెయిల్ ట్రక్ ఒకటి వస్తుంది. రేపు ఉదయం పది గంటలకి ఇక్కడికి వస్తుంది."

ఏమడిగినా ఆలోచించకుండా ఠక్కున సమాధానం చెప్తున్నాడు. "అసలీ వెధవే ఫ్యాన్ బెల్టు కట్ చేసి ఉంటాడు." అనుకున్నాను. ఈ క్షణం నుంచి జాగ్రత్తగా ఉండి వీణ్ణి ఓ కంట కనిపెడుతూండాలి.

"ఈ రకం కార్లకి కావల్సిన ఫ్యాన్ బెల్టు ఇస్మాలియాలో దొరకదు, కైరోలో ఏజంట్లున్నారు. వాళ్ళ దగ్గర దొరుకుతుంది. ఉండు! నేనే ఫోన్ చేస్తాను." అన్నాను.

అసలక్కడ ఫోన్ ఉందన్న విషయమే నాకెంతో తృప్తిని కలిగించింది.

"వెంటనే ఏదైనా ప్రత్యేక కారులోనైనా ఫ్యాన్ బెల్టు పంపించమని ఏజంట్సుకి చెప్తాను."

అరబ్ మనిషి కైరో వైపు రోడ్ కేసి చూపిస్తూ "ఆరుగంటలు రావడానికి, ఆరు గంటలు తిరిగి వెళ్ళడానికి నాలుగొందల మైళ్ళు కారు నడుపుకుంటూ ఫ్యాన్ బెల్టుకోసం ఎవడొస్తాడు?" అన్నాడు.

నేను ఊరుకున్నాను.

"అసలాటైముకి మెయిల్ ట్రక్ వచ్చేస్తుంది కదా!"

"నాకు ఫోనెక్కడుందో చూపించు." అతని చెక్క ఇంటికేసి చూస్తూ అడిగాను. అంతలో నాకు మరో ఆలోచన వచ్చింది.

"అసలీ రోగిష్టి మనిషి ఉపయోగిస్తున్న టెలిఫోన్ నేను ఎలా ఉపయోగించ

గలను. మౌత్‌పీస్ నోటికి దగ్గరగా ఉంటుంది. ఏమాత్రం అవకాశం ఉన్నా సిఫిలిస్ వచ్చేస్తుంది. అదెంత అంటురోగమో డాక్టర్లు చెప్పారు. ఏమైనా జాగ్రత్తగా ఉండాలి! అసలు వాడి కొంపలోకి వెళ్ళడమే మానుకోవాలనుకున్నాను.

సకల రోగ భూయిష్టమైన అరబ్ మనిషి మొహంలోకి చూస్తూ అలా నిలబడి పోయాను. పైన ఎండ పేల్చేస్తోంది.

"ఫోన్ కావాలా?"

అఖ్ఖర్లేదు. నీకు ఇంగ్లీషు చదవడం వచ్చా!"

"ఆ-వచ్చు."

"వెరీగుడ్. కైరోలో ఏజంట్ పేరు, నా కారు పేరు, నాపేరు నీకు రాసిస్తాను. నేనెవరో వాళ్ళకి బాగా తెలుసు. ఏం కావాలో వాళ్ళకి చెప్పు – అసలా మనిషిని ప్రత్యేకంగా కారిచ్చి ఇక్కడికి పంపించమని నా మాటగా చెప్పు. వాళ్ళ కయ్యే ఖర్చంతా భరిస్తానని కూడా చెప్పు. అలా కుదరకపోతే మెయిల్ ట్రక్ డ్రైవరే సమయానికి ఇస్మాలియా పంపించ మని చెప్పు. అర్థమైందా?"

"అయ్యింది."

విషయమంతా ఓ కాయితంమీద రాసి అతనికి అందించాను. కాళ్ళు ఎత్తి ఎత్తి వేస్తూ అతను తన చెక్క ఇంట్లోకి వెళ్ళిపోయాడు. నేను కారులోకి వెళ్ళి సీట్లో కూర్చుని ఏంచెయ్యాలా అని ఆలోచిస్తున్నాను.

గ్లాసులో విస్కీ పోసుకుని-మళ్ళీ సిగరెట్ అంటించుకున్నాను. ఈ రోడ్ మీద ట్రాఫిక్ ఉండదా? ఎవరో ఒకరు ఇటు వైపుగా రారా? వచ్చినా ఉపయోగం? నా కారు, సామాను, అరబ్బు మనిషి దయకి వదిలేసి-ఏదైనా కారు వస్తే అందులో వెళ్ళాలి. అలా చేయగలనా? ఏమో-నాకే తెలియదు. ఒకవేళ ఆ రాత్రి అక్కడే ఉండి పోవల్సి వస్తే కారులో ఉండిపోయి తాళం వేసేసుకుని - సాధ్యమైనంతసేపు మెలకువగా ఉండటానికి ప్రయత్నిస్తాను. అంతేగాని ఎట్టి పరిస్థితుల్లోను ఆ మృగం ఉండే చెక్క ఇంట్లోకి మాత్రం వెళ్ళను. వస్తే వాడు ఇచ్చే భోజనం చెయ్యను. నా దగ్గర విస్కీ ఉంది. నీళ్ళున్నాయి. సగం పుచ్చకాయ ఉంది. పెద్ద చాక్లెట్ స్లాబ్ ఉంది. ఆ రాత్రికి నాకవి చాలు.

వేడి భరించ లేనట్టుగా ఉంది. కారులో థర్మామీటరు 104 డిగ్రీలు చూపిస్తోంది. బైట ఇంకా ఎక్కువ వేడిగా ఉంది. విపరీతంగా చెమట కారి పోతోంది. భగవంతుడా! ఎలాంటి ప్రదేశంలో చిక్కుకు పోయాను! పైగా ఎలాంటి మనిషి తోడు ఉన్నాడు !!

పదిహేను నిముషాల తర్వాత అరబ్ మనిషి వచ్చాడు. వాడు కారు దగ్గరికి నడచి రావడం జాగ్రత్తగా గమనించాను.

"కైరో వాళ్ళతో ఫోన్లో మాట్లాడాను-ఫ్యాన్ బెల్టు రేపు ఉదయం మెయిల్ ట్రక్‌లో వస్తుంది. అంతా ఎరేంజ్ చేసేసాను." కిటికీలో తల పెట్టి చెప్పాడు.

"వెంటనే పంపడం కుదురు తుందేమో అడగలేదా?"

"ఏ మాత్రం పడదని చెప్పారు."

"నిజంగా అడిగావా?"

అతను అమాయకపు నవ్వొకటి విసిరాడు. అతను వెళ్ళిపోవాలని ఆశిస్తూ పక్కకి తిరిగి చూస్తున్నాను.

"విజిటర్స్‌కోసం ఇక్కడ వేరే ఇల్లు ఉంది. అక్కడ హాయిగా పడుకోవచ్చు. నా పెళ్ళాం వంటచేసి పెడుతుంది. కాని అందుకు డబ్బు ఇవ్వాలి."

"నువ్వు, నీ పెళ్ళాం కాకుండా ఇంకా ఎవరు ఉంటున్నారిక్కడ ?"

"మరొకరుంటున్నారు !" అని రోడ్‌కి అవతల ఉన్న చెక్క పెట్టెల్లాంటి ఇళ్ళ కేసి చూపించాడు. అంతలో మధ్య ఇంటి దగ్గర ఓ మనిషి నిలబడ్డాడు. మనిషి పొట్టిగా, లావుగా ఉన్నాడు. ముతక బట్టలు వేసుకున్నాడు. కదలకుండా గుమ్మం దగ్గర నిలబడి నా కేసి చూస్తున్నాడు.

"ఎవరతను ?"

"మా బావమరిది."

"అతనేం చేస్తుంటాడు."

"నాకు సాయం చేస్తుంటాడు."

"నేను కారులో పడుకుంటాను. నాకు భోజనం తయారు చెయ్యక్కర్లేదు. నా దగ్గర ఉంది." తల ఊపి అతను టెలిఫోన్ ఉన్న ఇంటివైపు వెళ్ళి పోయాడు. నేను కారులో ఉండిపోయాను. అంతకన్నా ఏం చెయ్యగల్ను. సమయం రెండున్నరే అయ్యింది. రెండు, మూడు గంటలు గడిస్తే కాస్తంత చల్ల బడుతుంది. అప్పుడు కాసేపు అటు ఇటు తిరగొచ్చు. తేళ్ళ కోసం వేట ప్రారంభించ వచ్చు. కారులో వెనక్కి వంగి పుస్తకాలు పెట్టెలోంచి ఓ పుస్తకం తీసుకున్నాను. నా కారులో ఉన్న నలభై పుస్తకాలు ప్రపంచంలోకల్లా గొప్ప పుస్తకాలు, అవి ఎన్నిసార్లు చదివినా మళ్ళీ మళ్ళీ చదవ్వొచ్చు.

పుస్తకం తెరిచాను.

కాసేపు చదివాక తలపైకెత్తి చుట్టూ చూశాను. రోడ్ అవతల ఇంటిదగ్గర నిలబడ్డ మనిషి ఇప్పుడు అక్కడ లేడు. చుట్టూ కనుచూపు మేరలో ఏ మనిషి లేడు. నిశ్శబ్దం, భయంకరమైన నిశ్శబ్దం, ఒంటరితనం. ఘోరమైన ఒంటరితనం కాని నన్ను ఎవరో ఒకరు గమనిస్తున్నారని నాకు తెలుసు. నా ప్రతి కదలిక, నేను చేస్తున్న ప్రతి విస్కీ సిప్-నేను తాగుతున్న ప్రతి సిగరెట్ దమ్ము ఎవరో ఒకరు గమనిస్తూనే ఉన్నారు. నాకు హింసలో నమ్మకం లేదు. అందువల్ల ఎప్పుడూ నేను తుపాకి తీసుకెళ్ళను. కాని నా దగ్గర ఒకటి ఉంచుకోవాల్సిందనిపించింది. అసలు కారు స్టార్టుచేసి ఇంజన్ వేడెక్కేదాకా ముందుకి వెళ్ళిపోదామనికూడా అనిపించింది.

కాని ఎంతదూరం వెళ్ళగలను?

ఎండ పేల్చేస్తోంది. ఫ్యాన్ లేకుండా కారులో వెళ్ళడం ఎంత ప్రమాదం!

మహా అయితే ఓ మైలు లేదా రెండు! ఆ తర్వాత ... ... ఏదైనాకానీ! నేను కదలను. అక్కడే ఉండి పుస్తకం చదువు కుంటాను - అనుకున్నాను.

ఓ గంట గడిచాక - జెరుసలం వైపునుంచి నల్లటి ఆకారం ఒకటి వస్తున్నట్టుగా దూరంనుంచి కనిపించింది. పుస్తకం పక్కన పెట్టి కళ్ళు కదప కుండా అటే చూస్తున్నాను. అది పెద్దదిగా పెరుగుతూ దగ్గరౌతోంది. అది వేగంగా చాలా వేగంగా కదిలి వస్తోంది. మరి కొన్ని క్షణాల్లో అదో కారని తెలిసింది. నేను కారు లోంచి బైటికి వచ్చి - ఆపమని సౌంజ్ఞ చెయ్యడానికి రోడ్ పక్కకి వెళ్ళి నుంచున్నాను.

మరో పావు మైలు దూరంలో ఉందనగా కారు స్పీడు తగ్గించి. అది రోల్స్ రాయిస్ కారన్న విషయం నాకు అర్ధమైంది. నేను ఓ చెయ్యి పైకెత్తి అలానే ఉంచాను. ఆకుపచ్చ రంగు రోల్స్ రాయిస్ కారు - వచ్చి నా లాగొండా పక్కనే ఆగింది.

నా ఆనందానికి హద్దులేదు. అక్కడికి వచ్చిన కారు ఫోర్డుకాని, మారిస్ కాని అయితే మామూలుగా సంతోష పడేవాణ్ణి కాని ఇంత అమితానందం కలిగేది కాదు. కాని అది రోల్స్‌రాయిస్. అంటే నాకు తప్పకుండా అతన్నుంచి సహాయం లభిస్తుంది. ఇక్కడ మీకో చిన్న రహస్యం చెబుతాను. రోల్స్ రాయిస్, ఇసోటా, లాగొండా-ఇలాంటి పెద్ద కార్లు ఉన్నవారి మధ్య ఓ రకమైన సౌభ్రాతృత్వం ఉంటుంది. ఒకరి నొకరు గౌరవించు కుంటారు. దీనిక్కారణం ఒకటే ధన వంతుడు ధనవంతుణ్ని గౌరవిస్తాడు.

రోల్స్ రాయిస్ నడుపుతున్నతను కారు దిగి నా దగ్గరకు వచ్చాడు. అతను నల్లగా పొట్టిగా ఉన్నాడు పాలరంగులో ఉన్న తెల్లని సూటు వేసుకున్నాడు. అతను సిరియా దేశస్థుడు అనిపించింది. అంత వేడిలోను అతను ఎంతో ప్రశాంతంగా కనిపిస్తున్నాడు.

"మీకేమైనా ఇబ్బంది వచ్చిందా?" అనడిగాడు. నేనతన్ని పరిచయం చేసుకుని జరిగినదంతా వివరించి చెప్పాను.

"మైడియర్ ఫెలో - ఎంత కష్టం! ఎంత దురదృష్టం! చిక్కుకు పోడానికి ఇది అనువైన ప్రదేశం కాదు."

"నిజంగా!"

"కొత్త ఫ్యాన్ బెల్టుకి ఆర్డరిచ్చారుకదూ!"

"ఆ - ఈ పెట్రోలు పంపు యజమానిని నమ్మవచ్చా!"

"తన చెక్క ఇంట్లోంచి బైటికి వచ్చిన అరబ్ మా దగ్గరికి వచ్చాడు. కారులో వచ్చినతను నా తరపున అరబ్బు భాషలో అతన్ని ప్రశ్నించడం మొద లెట్టాడు. వాళ్ళిద్దరూ మంచి పరిచయస్థులని, అరబ్బుకి కారులో వచ్చినతనిమీద చాలా గౌరవం ఉందని నేను గ్రహించాను. అతను వంగి వంగి మాట్లాడుతున్నాడు.

"అతను ఫ్యాన్ బెల్ట్‌కి ఆర్డర్ చేసాడు - కాని ఎట్టి పరిస్థితుల్లోను మీరు రేపు

ఉదయం వరకు ఇక్కడ్నుంచి కదల్లేరు. ఇంతకీ మీరు ఎటు వెడుతున్నారు?"

"జెరుసలం వెడుతున్నాను. కాని ఇక్కడ రాత్రి గడపటం నా వల్ల కాదు." అన్నాన్నేను.

"నిజమే - ఇక్కడ గడపటమంటే చాలా కష్టం" అని తన తెల్లని పళ్ళు కనిపించేలా నవ్వాడు. అతడు జేబులోంచి సిగరెట్ కేస్ తీసి నాకో సిగరెట్ ఇచ్చి - తనోటి తీసుకున్నాడు - సిగరెట్ కేస్ కేసి దీక్షగా చూశాను. అది బంగారంతో చెయ్యబడి రాళ్ళు, రత్నాలు పొదగబడి ఉంది. అది ఎంతో అందంగా ఉంది. నా సిగరెట్ అంటించి, తనూ అంటించుకున్నాడు.

అతను సిగరెట్ దమ్ము గట్టిగా పీల్చాడు.

తల పైకెత్తి పొగ ఆకాశం వైపు ఊదాడు.

"మనం ఇంకాస్సేపు ఇక్కడే ఉంటే ఎండకి మాడిపోతాం. మీకు అభ్యంతరం లేకపోతే ఓ సలహా చెప్తాను."

"చెప్పండి."

"ఇలాంటి సూచన నాలాంటి కొత్తవాడి నుంచి రావడం మీకు ఆశ్చర్యంగా ఉండొచ్చు........"

ఫరవాలేదు - చెప్పండి."

"మీరు రాత్రి ఇక్కడే ఉండట మన్నది కష్టం. అందుచేత మీరు నాతోవచ్చి రాత్రి మా ఇంట్లో ఉండండి."

అది! రోల్స్‌రాయిస్ లాగొండాకేసి చూసి నవ్వుతోంది. ఫోర్డుకాని, మారిస్ కాని కనబడితే అలాంటి నవ్వు దానికి రాదు.

"అంటే ఇస్మాలియా వెడదామా?"

"కాదు - కాదు-మా ఇల్లు ఇక్కడికి దగ్గర్లోనే ఉంది. అదిగో అక్కడే..." తను వచ్చిన వైపు చేయి చూపిస్తూ అన్నాడు.

"మీరు ఇస్మాలియా వెడుతున్నట్టున్నారు. నా కోసం మీరు ప్రోగ్రాం మార్చుకోడం నా కిష్టంలేదు."

"నేనసలు ఇస్మాలియా వెళ్ళటం లేదు. నేను పోస్టు కలెక్ట్ చేసుకోడానికి వచ్చాను. ఓ విషయం చెప్తే మీరు ఆశ్చర్యపోతారు. ఆ పర్వతం లేదూ! దాని పేరు మమరా! నేను సరిగ్గా దాని వెనకాలే ఉంటున్నాను."

నేను పర్వతంకేసి చూశాను. అది పదిమైళ్ళ దూరంలో ఉంది. బహుశా రెండువేల అడుగుల ఎత్తు ఉంటుంది.

"అంటే ఇలాంటి ప్రదేశంలో మీ ఇల్లు ఉందంటారు?" నేను అడిగాను.

"మీకు నామీద నమ్మకం లేదా?" నవ్వుతూ అడిగాడు.

"అఫ్ కోర్స్, నమ్మకం లేకనికాదు. నాకు ఆశ్చర్యంగా అనిపించడం లేదు-కాకపోతే ఎడారి మధ్యలో ఒక ఆగంతకుడు కనిపించి ఇంత ఆదరంతో ...."

"నాన్సెన్స్- నా ఉద్దేశ్యాలు స్వార్థంతో కూడుకున్నవి. నాగరికులైన

మనుషులు మాకు ఓ పట్టాన ఇక్కడ దొరకరు. ఒక అతిథి ఈ వేళ మాతో కలిసి డిన్నర్ తీసుకుంటూవున్న విషయమే నాకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తోంది - అన్నట్టు...నాపేరు అజీజ్..." అని కొద్దిగా వంగి షేక్ హేండ్ ఇచ్చాడు.

"నాపేరు-ఆస్వాల్డ్ కార్నియన్....మిమ్మల్ని కలవడం ఎంతో ఆనంద దాయకం." అన్నాను.

"నేను అప్పుడప్పుడు బీరూట్‌లో ఉంటాను." అతను చెప్పాడు.

"నేను పారిస్‌లో ఉంటాను."

"చాలా బావుంది. మరి మనం బైల్దేరదామా? మీరు రెడీయేనా?"

"కాని-నా కారు? దాన్ని ఇక్కడ వదిలితే క్షేమంగా ఉంటుందా?"

"దాన్ని గురించి బెంగ పడక్కర్లేదు. జియక్ నాకు మంచి స్నేహితుడు. మీరు నాతో ఉన్నారంటే మరింత జాగ్రతగా ఉంటాడు. రెండో వాడు మంచి మెకానిక్. రేపు ఉదయం ఫ్యాన్ బెల్టు రాగానే కారుకి అమర్చి పెడతాడు. ఆ విషయం వాడికి చెప్తాను.

మేమిద్దరం మాట్లాడుకుంటుంటే రోడ్‌కి అవతల వైపునుంచి అతను మా దగ్గరకి వచ్చాడు. అజీజ్ అతనికి చెప్పాల్సిందంతా చెప్పాడు. నా కారుని జాగ్రత్తగా కాపలా కాయమని ఇద్దరికీ చెప్పాడు. వాళ్ళిద్దరూ అజీజ్ దగ్గర ఎంతో వినయంగా తలొంచుకుని నిలబడి ఉన్నారు. అతను తక్కువ మాటలు, ఖండితంగా మాట్లాడాడు. నేను బట్టలు మార్చుకోవాలి. నా సూట్‌కేసుకోసం కారు దగ్గరకి వెళ్ళాను.

"అన్నట్టు చెప్పడం మరిచాను. డిన్నర్‌కి నేనుసాధారణంగా నల్లటై వేసుకుంటాను."

"అల్లాగా" అని సూట్‌కేసు బైటికి తీస్తున్నాను.

"అదైనా ఆడాళ్ళకోసం-వాళ్ళకి మంచి డ్రెస్‌లో డిన్నర్ తీసుకోవడం ఇష్టం."

నేను వెంటనే అతనికేసి చూశాను. అప్పటికే అతను కారులోకి ఎక్కుతున్నాడు.

"ఏమి?" అతను అడిగాడు.

సూట్‌కేసు అతని కారు డిక్కీలో పెట్టి కారు ఎక్కాను. కారు కదిలింది.

మేం కారులో అవి ఇవి మాట్లాడుకున్నాం. అతను తివాసీల వ్యాపారం చేస్తాడు-అతనికి బీరూట్‌లోను, దమాస్కస్‌లోను ఆఫీసు లున్నాయట. అనేక వందల సంవత్సరాలుగా అతని కుటుంబం అదే వ్యాపారంలో ఉందట.

పదిహేడవ శతాబ్దానికి చెందిన తివాసీ పారిస్‌లో నా ఇంటి వాకిట్లో ఉందని అతనికి చెప్పాను.

"అది సిల్కు, ఊలు కలిపి నెయ్యబడి ఉంటుంది. మధ్యలో బంగారం, వెండి రంగుల్లో దారాలు ఉండి ఉంటాయి." అతను ఎంతో ఉత్సాహంగా అడిగాడు.

"అవును-సరిగ్గా అదే!"

"మైడియర్ ఫెలో! అలాంటి తివాసీని నేలమీద వెయ్యకూడదు:"

"కాని - ఉత్తి పాదాలతో మాత్రమే దాన్ని తాకుతాం." అన్నాను. ఆమాట అతనికెంతో ఆనందం కలిగించింది.

కాసేపట్లో మేం ఎడంవైపుకి తిరిగి తారురోడ్ వదిలి రాళ్ళు పరచ బడిన రోడ్ మీదకి ఎక్కాం. కారు పర్వతం వైపుగా పోతోంది.

"ఇది నేను మాత్రం ఉపయోగించే స్వంత రోడ్. దీని దూరం అయిదు మైళ్ళు." అజీజ్ చెప్పాడు.

"మీకు ఫోన్ కూడా ఉందా?" రోడ్ పక్కనే ఉన్న టెలిఫోన్ స్తంభాలకేసి చూస్తూ అడిగాను.

అంతలో నాకోభయంకరమైన ఆలోచన వచ్చింది. అక్కడ పెట్రోలు బంకు నడిపే అరబ్ వాడిక్కూడా ఫోన్ ఉంది. అజీజ్ అక్కడికి రావడానికి అది కారణం కాదు కదా!

అతను తెలివిగా కుట్రపన్ని-అరబ్బుతో "కాస్తంత మనిషిగా నదరుగా కన బడితే కారుకున్న ఫ్యాన్‌బెల్టు కట్ చేసి నాకు ఫోన్‌చెయ్యి. నేను వచ్చి చూసి మనిషి బాగున్నాడంటే కూడా తీసికెడతాను." అని చెప్పి ఉంటాడు. స్వలింగ సంపర్కం అలవాటు ఉన్న మనుషులు ఏమైనా చెయ్యగలరు.

అంతలోనే నా ఆలోచన తప్పేమో అనిపించింది.

"ఇలాంటి ప్రదేశంలో నేను ఇల్లు కట్టుకోడం, ఇలాంటి చోట నేను నివాసం ఉండటం మీకు చాలా ఆశ్చర్యంగా ఉండొచ్చు. అవునా?" అతడు నన్ను అడిగాడు.

"అవును."

"అందరూ ఆశ్చర్య పోతారు.!"

"అందరూనా?"

"ఆ - అందరూ"

"నేనిక్కడ నివాసం ఉండటానికి మొదటి కారణం - నాకీ ఎడారితో ఓ చిత్రమైన అనుబంధం ఉంది. నావికుడికి సముద్రంతో ఉన్న అనుబంధం లాంటిది. ఆశ్చర్యంగా వుందా?"

"లేదు అర్థం చేసుకోగల్ను."

ఓ క్షణం ఊరుకుని సిగరెట్ దమ్ము లాగి "మీకు పెళ్ళయ్యిందా?" మిస్టర్ కాన్ఫిలయన్!" అనడిగాడు.

"దురదృష్టవశాత్తు కాలేదు." నేను కొంచెం ఆలోచించి చెప్పాను.

"నాకు ఒక పెళ్ళాం ఒక కూతురు ఉన్నారు." నా ఉద్దేశ్యంలో, ఏరకంగా చూసినా వాళ్ళిద్దరూ గొప్ప అందగత్తెలు. మా అమ్మాయికి పద్ధెనిమిదేళ్ళు. ఆమె ఇంగ్లండ్‌లో మంచి బోర్డింగ్ స్కూల్లో చదువుతుంది. ఆమె... ..ఆమె ఇంట్లోనే ఉంటూ పెళ్ళివయసు కోసం వెయిట్ చేస్తోంది. ఇదే చాలా ప్రమాద కరమైన సమయం. ఆమెలాంటి కూతురున్న తండ్రి ఏం చేస్తాడు? ఆమెను ప్రపంచంలోకి వదల లేను ముఖ్యంగా నాకూతురు విషయంలో అది నిజం! ఆమెను బీరూట్ తీసి కెళ్ళినపుడల్లా

యువతులు దూకడానికి సిద్ధంగా ఉన్న తోడేళ్ళల్లా ఆమెకేసి చూస్తారు.అది చూసి నా మనసు పాడై పోతుంది. నాకు మొగాళ్ళ గురించి బాగా తెలుసు. వాళ్ళు ఎలా ప్రవర్తిస్తారో నాకు బాగా తెలుసు. ఈ సమస్య ఉన్న తండ్రిని నేనొక్కణ్ణే కాదు-నిజమే. మిగిలిన వాళ్ళు దాన్నో జీవన సత్యంగా ఒప్పుకుని రాజీపడి పోతారనుకుంటాను. వాళ్ళ కూతుళ్ళని ప్రపంచం మీదికి వదిలేస్తారు. చూసీ చూడనట్టుగా ప్రవర్తిస్తారు. కాని... నేనలా చెయ్యలేను. నావల్ల కాదు. ఆమెను ప్రతివెధవ అహ్మద్, అలి, హమీద్-ఎవడో వెధవ అనుభవిస్తుంటే చూసీ చూడనట్టుగా ఉండలేను. అది రెండో కారణం నేను ఈ ఎడారిలో నివసించడానికి. ఆ ప్యాగాం సంబ్ వాదిస్తూ మరో కొన్ని సంవత్సరాలు రక్షించుకోడానికి. మీకు కుటుంబం లేదని చెప్పారు కదూ మిస్టర్?"

"అవును-లేదు."

"అంటే మీరు ఎప్పుడూ వివాహమే చేసుకోలేదా?"

"లేదు-అసలింత వరకు పెళ్ళి చేసుకోలేదు."

తర్వాత ప్రశ్న నేను ఊహించాను.

ఓ నిముషం తర్వాత అరబు అడిగాడు.

"పెళ్ళి చేసుకోవాలని, పిల్లల్ని కనాలని ఎప్పుడూ అనుకోలేదా?"

"ఒక సారి అనుకున్నాను."

"మరి ఏం జరిగింది."

"జీవితంలో ఇప్పటి వరకు ఒకే ఒక్క స్త్రీతో సంబంధం ఉంది. ఆమె పోయాక...." అంటుండగా ఆపుచేశాను.


"అంటే ఆమె చనిపోయిందా?"

తల ఊపాను. సమాధానం చెప్పడానికి గొంతులో ఏదో అడ్డుపడ్డట్టుగా అనిపించింది.

"వ్యక్తిగత విషయాల్లో కలగ చేసుకున్నందుకు క్షమించండి."

కొంతసేపు ప్రయాణం నిశ్శబ్దంగా ఉన్నా-కారు సాగిపోతోంది.





ఆశ్చర్యం-అలాంటిది ఓసారి జరిగాక ఆకదాని శరీరం అంటే ఎటువంటి ఉత్సాహం కలగదు. అదో షాక్ లాంటిది. అందులోంచి బైట పడటం కుదరదు.

"ప్రస్తుతం ఆవిషయం మర్చిపోయే ఉద్దేశ్యంతో ప్రపంచమంతా తిరుగుతుంటాను."

మహారా పర్వతం దగ్గరకి చేరుకున్నాం. దాని పక్కనే మలుపులు తిరిగిన రోడ్డెమ్మట కారు పోతోంది.

మనం ఆ మలుపు దాటగానే మాఇల్లు కనబడు తుంది. అన్నాడు మిస్టర్ అజీజ్.

మలుపు తిరిగాం-ఆశ్చర్యం!

నేను కళ్ళు నలుముకుని, కళ్ళు మరింత పెద్దవి చేసుకుని తేరిపార జూశాను. నాకళ్ళ

గుండు ఓ తెల్లని భవంతి. అద్భుతమైన భవంతి. నేను నమ్మలేక పోయాను.

రాజుల కథల్లో వర్ణించే భవనంలా ఉంది-భవనం పక్కనే ఆకుపచ్చ రంగులో లాన్స్, తోట ఉన్నాయి.

"ఒప్పుకుంటారా?"

"అద్భుతం! ఆశ్చర్యం!! ప్రపంచంలోని అద్భుతమైన భవంతులన్నిటి కన్నా అందంగా ఉంది."

"అవును. నేను అల్లాగే కట్టాలనుకున్నాను. కట్టాను. నా అందమైన రాకుమారికోసం అందమైన భవనం." అన్నాడు అజీజ్...

[అవును అంత అందమైన రాకుమారిని నిర్దయుడు, అసూయా పరుడుఅయిన ఆమె తండ్రి అబ్దుల్ అజీజ్ రాజు ఈ గోడల వెనకాల బంధించాడు. ఆమెకు పురుష సౌఖ్యం లేకుండా కాపలా కాస్తున్నాడు. కాముకోండి! ఆమెను రక్షించడానికి రాకుమారుడు ఆస్వాల్డ్ కార్నిలియస్ వస్తున్నాడు. రాజుకి తెలియకుండా రాకుమారి అందాన్ని, శరీరాన్ని దోచి ఆమెను సుఖపెడతాడు.]

"ఈ ప్రదేశం భవనం అద్భుతంగా ఉన్నాయని మీరు ఒప్పుకుంటారనుకుంటాను."

"ఒప్పుకుంటాను."

"ఇక్కడ నేను హాయిగా, ప్రశాంతంగా నిద్ర పోతాను. నా రాకుమారికూడా! వెధవలు ఎవ్వరూ ఇక్కడికి రాలేరు"

"అవును."

"ఇది పూర్వం ఒయాసిస్ ప్రాంతం. దీన్ని నేను గవర్నమెంటు నుంచి కొన్నాను. మాకు మంచి నీటి సౌకర్యం ఉంది. స్విమ్మింగ్‌పూల్ ఉంది. మూడెకరాల తోట ఉంది."

కారు మెయిన్ గేటులోంచి లోపలికి వచ్చింది. చుట్టూ పచ్చని లాన్స్, పూల మొక్కలు, అశోక వృక్షాలు - ఎంత అందంగా ఆహ్లాదంగా ఉంది. మానవుడు సృష్టించుకున్న చిన్న స్వర్గంలా ఉంది, ఫౌంటెన్లో నీళ్ళు లాన్స్‌మీద పడుతున్నాయి.

కారు ఇంటి మెయిన్ గుమ్మం దగ్గర ఆగే సరికి ఇద్దరు నౌకర్లు తెల్లటి బట్టల్లో వచ్చి, కారుకి చెరో వైపున నిలబడి డోర్లు తీశారు.

ఇద్దరు నౌకర్లు ఎలా వచ్చారు?

కారులో ఇద్దరు మనుషులు వస్తారని తెలియకుండా ఇద్దరు నౌకర్లు బైటికి ఎలా వచ్చారు? స్వలింగ సంపర్కం అలవాటు ఉండి అజీజ్ నన్ను డిన్నర్‌కి గెస్టుగా తీసుకొచ్చాడేమో అన్న సందేహం మరింత దృఢపడింది. ఇదంతా నాకు భలే సరదాగా ఉంది.

అతను నన్ను ఇంటి లోపలికి తీసికెళ్ళాడు. అంత ఎండలోంచి ఒక్క సారిగా ఎయిర్ కండిషన్డు గదిలోకి వెళ్ళగానే వచ్చే "చలి" ఒంటినిండా పాకింది. నేను హాల్లో నిలబడి ఉన్నాను. అక్కడ నేలంతా పచ్చని రాళ్ళు పరచబడి ఉంది.

గుప్త ధనము

కొద్ది సంవత్సరాల వెనుక ఒక బీద వృద్ధుడు తన పూర్వీకుల పుస్తకాల మధ్య తన మేనత్త తనకు 35 సంవత్సరాల వెనుక బహూకరించిన ఒక విలువైన బైబిలును కనుగొన్నాడు. తాను పాతికేళ్ళ యువకుడుగా నున్నప్పుడు అతని మేనత్త మరణించింది. ఆమె చేసిన అప్పులకు ఆమె ఉత్తర క్రియలకు కొంతధనం పోగా, మిగిలిన ధనం యావత్తు ఆ బైబిల్‌తో సహా తన మేనల్లునికి చెందవలసినదని తన మరణ శాసనములో లిఖించింది. ఆమె ఉత్తర క్రియలకు, అప్పులకు ద్రవ్యం చెల్లించిన తరువాత మిగిలినవి కొన్ని వందల డాలర్లు మాత్రమే, వాటిని ఖర్చు పెట్టుకున్న తరువాత ఆ మేనల్లుడు తన చాలీచాలని జీతముతో 35 సంవత్సరాలు కాలం గడిపాడు ఇంక ఎటువంటి పనులను చేయలేని పరిస్థితి ఏర్పడినప్పుడు తన దూరపు బంధువు గృహములో తన శేష జీవితం గడుపుదామని బయలుదేరాడు. వెళ్ళక మునుపు ఆ దుమ్ము కొట్టుకుని పడియున్న తన మేనత్త బైబిల్‌లోని పుటములను తిరుగ వేస్తుంటే పుటముల మధ్య ఆ మేనత్త దాచి ఉంచిన 5 000 డాలర్లు కనిపించాయి. కటిక దారిద్ర్యం ఇంత వరకు అనుభవిస్తూ కేవలం దాని వంకచూచి తృప్తి పడేవాడు కాని దానిని విప్పి చదివినట్లయితే ఆ దాచిన గుప్త ధనం కంటబడేది.

"దేవుని న్యాయ విధులు, సత్యమైనవని, అవి బంగారు కంటెను విస్తారమైన మేలిమి బంగారు కంటెను కోర తగినవని, తేనె కంటెను ఝుంటి తేనె ధారల కంటెను మధుర మైనవి" దైవభక్తు డొకడు పాడాడు. ఆస్తిపాస్తులు అందింపే ఆనందము కన్న, గొప్ప పిత్రార్జితమకన్న మంచి ఆరోగ్యం, కుటుంబం గృహం కలిగి యుండుటకన్న, దేవుని వాగ్దానములు ఆయన బిడ్డలకు అంతులేని ఆనందాన్ని కలుగ చేస్తాయి. దేవుని ప్రేమ, ఆయన పరిశుద్ధత, ఆయన ప్రభావము అన్నిటిని ఆయన కుమారుడైన క్రీస్తులో మనము చూడవచ్చు. పాప జీవితములో మునిగిపోయి, ఏ నిరీక్షణ లేక కేవలం నిస్సహాయ స్థితిలోనున్న మానవుని పునర్జీవింప చేసి వానిని పరిశుద్ధునిగా, మహిమాస్వరూపిగా మార్చగలిగే జీవజల ఊటలు మనమీ గ్రంథములో చూడగలము. కేవలం దుమ్ము దులిపి కళ్ళకద్దుకొని అలంకార ప్రాయంగ ఒక ప్రత్యేక స్థలములో ఉంచకుండ భక్తిశ్రద్ధలతో పఠించినప్పుడే అది మన ఆత్మీయ దాహాన్ని ఆకలిని తీర్చగలదు. మీ జీవిత మార్గం శాంతి, ఆనందం, ఆశీర్వాదములతో కూడిన మార్గముగా మార్చాలనుకుంటే ఈనాడే పరిశుద్ధ గ్రంథమైన బైబిల్‌ను పఠించండి.

తెల్లటి గోడలు-వాటి మీద అందమైన బొమ్మలు, 15వ లూయిస్ కాలానికి చెందిన అద్భుతమైన ఫర్నిచర్-సినాయ్ ఎడారిలో ఎలాంటి ప్రదేశం తయారు చేసుకున్నాడు!

సరిగ్గా అప్పుడే! ఒక స్త్రీ మెల్లగా మెట్లు దిగి క్రిందకి వస్తోంది. అజీజ్ నౌకర్లతో మాట్లాడు తున్నాడు. అతను ఆమెకేసి వెంటనే చూడలేదు. ఆమె ఆఖరి మెట్టుదగ్గరికి రాగానే అక్కడే నిలబడి తెల్లటి చేయి చాచి మెట్ల రైలింగ్ మీద పెట్టింది. ఆమె జుట్టు నల్లగా, చీకటంత నల్లగా ఉంది. ఆమె శరీరాకృతి ఎలా వుందంటే ఆమెను చూడగానే నేను పెదాలు తడుపుకున్నాను.

అజీజ్ అటుతిరిగి ఆమెను చూడగానే.

"ఓ డార్లింగ్! వచ్చారా - నేను వస్తూ ఒక అతిథిని కూడా తీసుకొచ్చాను. పెట్రోలు ఫిల్లింగ్ స్టేషన దగ్గర అతని కారు చెడిపోయింది - ఎంత దురదృష్టం - నాతో వచ్చి ఈ రాత్రికి మనింట్లో ఉండమని చెప్పాను. మిస్టర్ కార్నిలియస్.... ఈమె నా భార్య."

"ఎంత అదృష్టం." అంది కొద్దిగా ముందుకు వచ్చి.

నేను ఆమె చేతిని తీసుకుని పెదాలదాకా పైకెత్తి "మీ దయతో నేను ఆనందంతో ఉక్కిరి బిక్కిరౌతున్నాను మేడమ్!" అన్నాను.

ఆమె నుంచి అద్భుతమైన సువాసనని గాలి మోసుకొస్తోంది. నేను మర్యాద పూర్వకంగా ఆమె చేతివేలిని ముద్దు పెట్టుకుంటున్నపుడు ఆమె బొటన వేలు నా చేతి కిందుగా ఉంచి - ఏదో అర్థం వచ్చేట్టుగా నా చేతిని నొక్కింది.

"దయానా ఏది?" అజీజ్ అడిగాడు."

"స్విమ్మింగ్ పూల్ దగ్గరుంది" అని చెప్పి నావైపు తిరిగి "ఫిల్లింగ్ స్టేషన్ దగ్గర ఎంతలో వేగిపోయుంటారు - మిస్టర్ కార్నిలియస్ మీరు స్నానం చేస్తారా?" అనడిగింది.

ఆమెకు నల్లని కళ్ళున్నాయి. అవి కదిలినప్పుడల్లా ఆదోరకమైన కాంతిని వెదజల్లుతున్నాయి. ఆమె నవ్వినప్పుడల్లా ఆమె ముక్కుపైకి కదలి మరింత అందంగా కనబడుతోంది.

[రాకుమార్తె గురించి పట్టించుకో కూడదని, అంత అందంగా ఉన్న రాణిని- ఆమె శరీరాన్ని, మనసుని దోచాలని అప్పటి కప్పుడు, అక్కడి కక్కడే రాకుమారుడు ఆస్వాల్డ్ కార్నిలియస్ నిర్ణయించు కున్నాడు]

"తప్పకుండా స్నానం చేస్తాను." అన్నాను

"నేను కూడా కాసేపు ఈతకొడతాను." అన్నాడు అజీజ్.

"అంతరం కలిసి ఈత కొడదాం - మీకు ఒక స్విమ్మింగ్ డ్రెస్ ఇస్తాను." అందామె.

నేను గదిలోకి వెళ్ళి స్నానం చేసాక వేసుకోడానికి మంచి బట్టలు తెచ్చుకుంటానని చెప్పాను! "అల్లాగే" అని ఓ నౌకర్ని పిలిచి నా గది చూపించమని పురమాయించింది.

నన్ను రెండో అంతస్థులోకి తీసికెళ్ళి ఓ గది చూపించాడు. అది తెల్లగా ఉంది. దాంట్లో పెద్ద మంచం ఉంది. దాని మీద మెత్తని పరుపు ఉంది. పక్కనే అధునాతనంగా ఉన్న స్నానాలగది ఉంది. ఇంట్లో ప్రతిచోటు శుభ్రంగా, అందంగా నాకు నచ్చేవిధంగా ఉంది. నౌకరు నా సామానంతా విప్పదీస్తుంటే నేను కిటికీ దగ్గరకెళ్ళి బైటికి చూశాను - ఎడారి! ఆకాశం, భూమిని కల్సుకున్న చోటునుంచి పచ్చని తోట వరకు పసుపు రంగులో ఉడుకుతున్న ఎడారి. నాకు స్విమ్మింగ్ పూల్ స్పష్టంగా కన్పిస్తోంది. దాని పక్కనే పెద్ద గొడుగు నీడలో వెల్లికిలా పడుకుని పుస్తకం చదువుకుంటున్న అమ్మాయి కనిపించింది. ఆమె తెల్లని స్విమ్మింగ్ డ్రెస్ వేసుకుంది. ఆమెకు పొడవైన సన్నటి కాళ్ళు, నల్లని జుట్టు ఉన్నాయి.

ఆమె...రాకుమారి!

ఎంత అద్భుతం!

తెల్లటి రాజ మందిరంలాంటి భవనం, సౌఖ్యాలు, శుభ్రత, ఎయిర్‌కండిషనర్ ఇద్దరు అందమైన ఆడాళ్ళు, కాపలా కుక్కలాంటి మొగుడు, ఆలోచించడానికి, ప్రయత్నించడానికి ఓ సాయంత్రం............

పరిస్థితులన్నీ ఎంతో అనుకూలంగా, నాకోసం కూర్చినట్టుగా ఉన్నాయి. ముందున్న సమస్యలు నాకు ఉత్సాహాన్ని, ఉల్లాసాన్ని కలిగిస్తున్నాయి.

మామూలుగా, సాధారణంగా ప్రయత్నించడంలో నాకు ఆనందం లేదు. నా చేతిలో మంత్రదండం ఉంటే - అజీజ్‌ని ఆ రాత్రికి మాయం చేసేద్దును అని మీరను కుంటే అది పొరపాటు. నాకు మంత్ర శక్తులు అక్కర్లేదు.

నేను గది వదిలి కిందకు వస్తుంటే నౌకరు నాకూడా వచ్చాడు. మొదటి అంతస్థుకి వచ్చాక "మొత్తం కుటుంబమంతా ఈ అంతస్థులోనే పడుకుంటారా?" అనడిగాను. "ఆ - అదిగో అది అయ్యగారి గది. దాని పక్కనే ఉన్నది అమ్మగారి గది. ఎదురుగా ఉన్నది అమ్మాయిగారి గది." అని చెప్పాడు నౌకరు.

మూడు వేర్వేరు గదులు - అన్నీ ఒకదాని కొకటి దగ్గర్లోనే. విషయాన్ని మెదడులో ఓ మూలకి నెట్టేసి స్విమ్మింగ్‌పూల్ దగ్గరకి వెళ్ళాను. మొగుడూ పెళ్ళాం అక్కడే నాకోసం వేచి చూస్తున్నారు.

ఈమె నా కూతురు దయానా!" అజీజ్ పరిచయం చేసాడు. తెల్లటి స్విమ్మింగ్ డ్రెస్‌లో ఉన్న ఆమె లేచి నిలబడింది. నేను మర్యాద పూర్వకంగా ఆమె చేతిని ముద్దుపెట్టుకున్నాను.

"హల్లో మిస్టర్ కార్నిలియన్" అంది.

ఆమె నుంచికూడా అద్భుతమైన సువాసన వస్తోంది.

ఆమె తల్లికన్నా అందంగా ఉందని పించింది. ఆమె కాళ్ళు సన్నగా పొడవుగా ఉండి తల్లిని మించిన అందగత్తెలా ఉంది. కాని తల్లి కళ్ళలో ఉన్న ఆకర్షణ, వెలుగు ఆమెకు లేవు.

[కొద్ది సేపటి క్రితమే రాకుమారి గురించి పట్టించుకోకుండా రాణీని మాత్రమే

దోచుకోవాలని రాకుమారుడు అస్వాల్డ్ నిర్ణయించుకున్నాడు. కాని ఇప్పుడు రాకుమారిని చూశాక ఇద్దరిలో ఎవరిని దోచుకోవాలని తేల్చుకోలేని పరిస్థితి అతనికి ఏర్పడింది. ఇద్దరిలోను వేర్వేరు ఆకర్షణ ఉంది. అందం ఉంది ఇద్దరూ ఆనందింప చెయ్యగలరు. ఈ క్షణం, ఇక్కడ - రాకుమారుడు అస్వాల్డ్ ఓ నిర్ణయానికి వచ్చాడు, అదేమిటంటే-ఇద్దర్నీ దోచుకోవాలని.........

"ఆ గదిలోకి వెళ్ళి స్విమ్మింగ్ డ్రెస్ వేసుకోండి." అన్ని సలహా ఇచ్చాడు అజీజ్. నేను తిరిగి వచ్చేసరికి ఆ ముగ్గురూ అప్పటికే నీళ్ళలోకి దిగారు. నేను కూడా నీళ్ళలోకి దూకాను. నీళ్ళు ఎంత చల్లగా ఉన్నాయంటే - నాకు ఆయాసం వచ్చింది.

"మీకు ఆశ్చర్యంగా ఉండవచ్చు. ఇవి కూల్డ్ వాటర్. ఎప్పుడూ 65 డిగ్రీల దగ్గర ఉంచుతాం. ఇక్కడి వాతావరణానికి చాలా బావుంటాయి."

సూర్యాస్తమయం అవుతుండగా మేం తడిబట్టలతో గట్టుమీద కూర్చుని ఉండగా నౌకరు డ్రింకులు తీసుకొచ్చాడు. అప్పుడే నేను మెల్లగా. జాగ్రత్తగా, ఆ ఇద్దరు ఆడాళ్ళని ఆకర్షించడం మొదలెట్టాను. నాకు పూర్తి స్వేచ్ఛ ఉండాలేగాని ఇది నాకేమీ కష్టమైన విషయం కాదు. నాకున్న ఈ గుణం-మాటలతో ఆడదాన్ని వలలో వేసుకోడమన్నది ఎప్పుడూ ఫెయిల్ కాదు. వలలో వేసుకోడమన్నది ఒక్క మాటలతోనే కాదు—నే చెప్పదలచుకున్న విషయం ప్రతి అవయవం ద్వారా చెప్పగలను. అన్ని కదలికలు కలిసి కళ్ళద్వారా అసలు విషయాన్ని చెప్తాయి. ఇంతకు మించి నేనేం చేస్తాను అన్నది మీకు నిజంగా చెప్పలేను. అసలు రహస్యం నా ప్రయత్నం సఫలమవుతుంది.

పెద్ద మతాచార్యుడి పెళ్ళామయినా సరే—నాతో ఒంటరిగా వదిలేస్తే పదిహేను నిముషాల్లో టేబుల్ మీదకి వంగి పెదాలు వెతల్పుచేసి కళ్ళనిండా కోరిక కను నింపుకునేట్టు చెయ్యగలనని నా నమ్మకం.

ఇది గొప్ప విషయం కాకపోవచ్చు. కాని ఆడాళ్ళని వల్లో వేసుకోడమనే చిన్న విద్యలో నేను అఖండుడనని చెప్పగలను. ఇలాంటి విద్య ఉన్నందుకు నన్ను నేనే అభినందించుకుంటూ, ఈ విద్య ఎప్పుడూ వృధా పోలేదని మాత్రం చెప్పగలను.

వాళ్ళకి ఎన్నో కబుర్లు చెప్పాను. నా తేళ్ళ గురించి నేను సంపాదించిన సాలీళ్ళగురించి ఎన్నో వివరాలు కధలు చెప్పాను. వాళ్ళు నా మాటలకి నవ్వుతో తబ్బిబ్బు అయిపోయారు. భయంతో వణికి పోయారు. ఆశ్చర్యంతో ఆనంద పడ్డారు.

నాకేసి చూస్తున్న అజీజ్ కళ్ళల్లో పొగడ్త, ఆనందం కనబడ్డాయి. అతను తన తెల్లటి పళ్ళన్నీ కనబడేట్టుగా నవ్వాడు. నేనూ తిరిగి నవ్వాను. ఆడవాళ్ళ మీద నేను చూపిస్తున్న శ్రద్ధకి అతను ఎంతో ఆనంద పడుతున్నట్టుగా కనిపించాడు.

అర్ధరాత్రి దాటేవరకు ముఖ్యమైన సంఘటనా ఏదీ జరగలేదు. అందుచేత అంతకు ముందు జరిగినవన్నీ చిన్న చిన్న పాయింట్లకింద చెప్పేస్తాను:—

ఏడు గంటలకి మేం అంతా స్విమ్మింగ్ పూల్ వదిలి డిన్నర్ కి రెడీ కావడానికి ఇంట్లోకి వెళ్ళాం.

ఎనిమిది గంటలకి మరోసారి డ్రింక్స్ తీసుకోడానికి హాల్లో అందరం కలిశాం. ఆడవాళ్ళిద్దరూ అద్భుతంగా తయారై నగలు పెట్టుకుని హాజరయ్యారు. చేతులు లేని లోకట్ బట్టలు వేసుకున్నారు. తల్లి నల్లటి డ్రెస్ వేసుకుంటే, కూతురు నీలం రంగు డ్రెస్ వేసుకుంది. మత్తు గొలిపే పరిమళం హాలంతా వస్తోంది.

ఇద్దరి శరీర సౌష్టవం నన్ను వివశుణ్ణి చేస్తోంది.

ఎనిమిదిన్నరకి మేం డైనింగ్ హాలులోకి వెళ్ళాం. డిన్నర్ ఎంతో ఖరీదైంది. ఇక్కడ డిన్నర్ని వర్ణిస్తూ కాలం వృధాచెయ్యడం నాకిష్టంలేదు. భోజనం చేస్తున్నంత సేపు నాకు వచ్చిన విద్యలన్నీ ప్రయోగిస్తూ ఆడాళ్ళిద్దర్నీ ఆకర్షించడానికి, వల్లో వేసుకోవడానికి ప్రయత్నిస్తూనే ఉన్నాను. భోజనాలు ముగించే సమయానికి వాళ్ళిద్దరూ ఎండకి కరిగిపోయే వెన్నపూసలా అయిపోయారు.

డిన్నర్ పూర్తయాక మళ్ళీ హాల్లోకి వచ్చి - కాఫీ బ్రాంది తీసుకున్నాం. అజీజ్ కోరిక మీద కాసేపు బ్రిడ్జి ఆట ఆడాం.

ఆ సమయానికి నా ప్రయత్నం బాగా చేసాననే నమ్మకం నాకు కలిగింది. నా పూర్వపు మంత్రం పనిచేసింది. పరిస్థితులు అనుకూలిస్తే ఇద్దరాడవాళ్ళు పిలిస్తే వచ్చి నా వళ్ళో వాలే పరిస్థితిలో ఉన్నారు. నా ఆలోచనలో ఏమ్మాత్రం అతిశయోక్తి లేదు.

తల్లి మొహం ఆనందంతో వెలిగి పోతోంది. కార్డులు ఆడుతున్నప్పుడు ఆమె నాకేసి చూసినప్పుడల్లా ఆమె కళ్ళు మరింత పెద్దవై-నాలుకతో మాటి మాటికి పెదాలు తడుపుకుంటోంది. దాని వెనకాల ఉద్దేశ్యం నా కర్థమైంది.

కూతురికి అంత ధైర్యం లేదుగాని-ఆమె మనసు కూడా స్పష్టంగా తెలిసి పోతోంది. ఆమె కళ్ళు నా కళ్ళను కలిసినప్పుడల్లా కళ్ళను పైకెత్తి ప్రశ్నిస్తున్నట్టుగా ఉంచి-జవాబు తానే చెప్తున్నట్టుగా నవ్వుతోంది.

"మనం ఇంక నిద్రపోయే టైం అయిందనుకుంటాను." అన్నాడు అజీజ్ తన వాచీకేసి చూస్తూ.

"పదకొండు దాటింది. రండి పోదాం."

అప్పుడో వింత జరిగింది. ఒక్క సెకను కూడా ఆలోచించకుండా, కనీసం ఒక్కసారైనా నాకేసి చూడకుండా ఆడాళ్ళిద్దరూ లేచి అతని వెనకాలే నడిచారు. నేను ఆశ్చర్య పోయాను. పోనీ అజీజ్ కోపంగా మాట్లాడాడంటే అదీ లేదు. అతని కంఠం చాలా మామూలుగా ఉంది. మేం విడిపోయేముందు ఇద్దరిలో ఒక్కరైనా ఎక్కడ కల్సుకోవాలో ఎలా కల్సుకోవాలో చెప్తారనుకున్నాను. అదేమీ జరగలేదు. ఒక్కణ్ణే టేబుల్ దగ్గర నిలబడి ఉండగా అజీజ్ అక్కడి లైట్లు ఆర్పివేయడం మొదలెట్టాడు. అంటే నన్నుకూడా వెళ్ళి నిద్ర పొమ్మని దాని అర్థం. అప్పటికే ఆడాళ్ళిద్దరూ అక్కణ్ణుంచి వెళ్ళి పోయారు.

నేను, అజీజ్, మేడమీదకి వెళ్ళాం. మొదటి అంతస్తు చేరుకునే సరికి తల్లి, కూతురు పక్క పక్కనే నిలబడి వెయిట్ చేస్తున్నారు.

"గుడ్‌నైట్, మిస్టర్ కార్నిలయస్." తల్లి అంది.

"గుడ్‌నైట్ మిస్టర్ కార్నిలయస్." కూతురు అంది.

"గుడ్‌నైట్ మైడియర్ ఫెలో-మీకు అతిథి మర్యాదలన్నీ సక్రమంగా జరిగాయని తలుస్తాను." అని అజీజ్ అన్నాడు.

ఎవరి గదుల్లోకి వారు వెళ్ళిపోయారు. నేను చేసేదేమీ లేక నిరుత్సాహంగా, నిరాసక్తంగా రెండో అంతస్థుకి వెళ్ళడానికి మెట్లెక్కుతున్నాను.

నేను నా గదిలోకి వెళ్ళి తలుపులు మూసేశాను. కిటికీలకున్న తెరలు మూసేసి ఉన్నాయి. నేను వాటిని పక్కకి తొలగించి కిటికీలోంచి బైటికి చూశాను. గాలి కదలిక లేదు—వేడిగా ఉంది. ఎవరి మీద చంద్రుడు వెన్నెల కురిపిస్తున్నాడు. వెన్నెల్లో స్విమ్మింగ్‌పూల్ లాన్‌లో అద్దం పరచినట్టుగా ఉంది.

ఇప్పుడు ఏం జరుగుతుంది?

ఎట్టి పరిస్థితుల్లోను నేను గది వదలి బైటికి వెళ్ళి కారిడార్లలో తిరగడానికి వీల్లేదు. అలా చెయ్యడం ఆత్మహత్యా సదృశం. చాలా సంవత్సరాల క్రితమే తెలుసుకున్న విషయమేమిటంటే మూడు రకాల భర్తలతో చాలా జాగ్రత్తగా ఉండాలి. ఐర్లేండియా, గ్రీకు, సిసిలియాలకు చెందిన భర్తలతో రిస్కు తీసుకోకూడదు. ఈ ముగ్గురిలో ఎవరైనా సరే-తన పెళ్ళాంతో వ్యవహారం నడుపుతున్నాడని తెలిస్తే చాలు—వెంటనే చంపేస్తారు. అజీజ్ సిసిలియాకు చెందినవాడు. అందుచేత ప్రస్తుత పరిస్థితుల్లో నేను అడుగు ముందుకి వెయ్యడం మంచిది కాదు. అదే ఆడాళ్ళయితే వరవాలేదు. ఏది ప్రమాదమో, ఏది కాదో వాళ్ళకి బాగా తెలుసు. కాని ఇందాక అతను వాళ్ళని పిలిచిన విధానం, వాళ్ళు అతని వెంట పరుగెత్తిన విధానం చూస్తుంటే—వాళ్ళు ఇంకా ముందుకి వెళ్ళడానికి ధైర్యం చేస్తారని నాకు అనిపించలేదు. సమస్యల్లా నేను మానసికంగా ఎంతో ఊహించుకుని, రెడీ అయ్యాను. ఫలించకపోతే నిరుత్సాహం......

బాత్రూం కెళ్ళి చల్లటి నీళ్ళ స్నానం చేసాను. అది ఎంతో ఉపకరించింది. నాకు గదిలోకి వెలుతురు పడుతుంటే నిద్ర పట్టదు. అందువల్ల కర్టెన్లు దగ్గరగా జరిపాను. మంచంమీద పడుకుని పుస్తకం తీసి చదవటం మొదలెట్టాను. అర్ధరాత్రి ఒంటిగంట దాటాక లైటు ఆర్పేసి నిద్ర కుపక్రమించాను.

నాకు నిద్ర పట్టినట్టుగా ఉంది. నాకు చిన్న చిన్న శబ్దాలు వినిపిస్తున్నాయి. అవేమిటో నేను వెంటనే గుర్తుపట్టాను. అంత క్రితం అలాంటి శబ్దాలు చాలాసార్లు విన్నాను-కాని ఆ శబ్దాలు నాకు ప్రపంచంలో ఏ ఇతర విషయమూ కలిగించనంత థ్రిల్‌ని కల్గిస్తాయి. ఆ శబ్దాలు .... లోహాన్ని లోహం రాసుకుంటున్న శబ్దం. బైటనుంచి ఎవరో మెల్లిగా, జాగ్రత్తగా, ఎంతో మెలకువగా బోల్టు తీస్తున్నచప్పుడు. నాకు వెంటనే పూర్తిగా మెలకువ వచ్చేసింది. కాని నేను అస్సలు కదల్లేదు. నేను

తలుపుకేసి కన్నార్పకుండా చూస్తూ అలానే పడుకున్నాను. కిటికీ కర్టెన్ల మధ్య కొద్దిగా ఖాళీ ఉంటే—అందులోంచి వచ్చే వెన్నెల వెలుతురులో లోపలికి వచ్చిన మనిషి శరీరపు ఆకృతి కొద్దిగానైనా తెల్సుకుందును కదా అనిపించింది. కాని— కన్ను పొడుచుకున్నా కనబడనంత చీకటి......

తలుపు తీసిన చప్పుడుగాని, వేసిన చప్పుడుగాని వినబళ్ళేదు. కొద్ది గాలి మాత్రం ఎంతో స్పీడుగా గదిలోకి ప్రవేశించి కిటికీ కర్టెన్లను కదిపినట్టుగా తెలుస్తోంది. చెక్క చెక్కను తాకిన చప్పుడు మాత్రం మెల్లిగా వినిపించింది. అంటే తలుపు మూసుకుందన్నమాట. తలుపుకున్న బోల్టు వేసినట్టుగా క్లిక్ మన్న శబ్దం వినిపించింది.

తర్వాత మునికాళ్ళమీద తివాసీమీద నడుస్తున్న అలికిడి నాకు తెలుస్తోంది.

అబ్దుల్ అజీజ్ చేతిలో పెద్ద కత్తితో నా మీదకు వచ్చాడేమోనని ఒక్కక్షణం అనిపించింది. కాని అంతలో మృదువైన శరీరం నా మీదకు వంగి నా చెవిలో గుసగుసలాడుతున్నట్టుగా "అస్సలు శబ్దం చెయ్యకు." అని చెప్పింది.

"ప్రియాతి ప్రియమైన ప్రియురాలా! నాకు తెలుసు నువ్వు వస్తావని...."

ఆమె తన చేతిని నా మూతికి అడ్డంగా పెట్టి 'ప్లీజ్. ఒక్క మాట కూడావద్దు' అంది చాలా మెల్లగా.

వచ్చినామె ఎవరో నాకు తెలియదు. తల్లా? కూతురా? నేను వాదించలేదు. మాట్లాట్టం కన్నా మంచి పనులు నా పెదాలు చెయ్యగలవు. ఆమె పెదవులు కూడా.

ఇక్కడే కొంచెం ఆగుతాను...

తర్వాత జరిగినదంతా నేను వర్ణించి చెప్పను. ఇలా చెప్ప లేనందుకు మీరు నన్ను క్షమించాలి కాని ఒక్క విషయం-నా జీవితంలో ఇంత వరకు ఏ స్త్రీ నన్ను ఇంత గొప్పగా సుఖపెట్టలేదు. ఆమె శరీరపు సున్నితత్వం అమోఘం. ఆమెకోరిక అద్భుతం.

ఒక్క మాటలో ఆవిద్యలో ఆమె నేర్పరి. అంతే! ఇలా అంటే గదిలోకి వచ్చినామె తల్లి అని మీరనుకునే ప్రమాదం ఉంది. కాని నేను ఖచ్చితంగా తల్లే వచ్చిందని చెప్పలేను. ఏకళలోనైనా నిష్ణాతత సంపాయించడానికి వయసు ఒక్కటే కారణం కాదు.

ఓ సారి తల్లి అని-మరోసారి కూతురు అని నేను తికమక పడ్డాను. నిజంగా వచ్చినది ఎవరైనది నేను పోల్చుకోలేక పోయాను.

ఈ సమస్యను ఛేదించడానికి సిగరెట్ ముట్టిద్దామనుకున్నాను. మరు క్షణంలో ఆమె చేయి నాచేతినుంచి సిగరెట్ పెట్టి, అగ్గిపెట్టె లాక్కొని దూరంగా విసిరేసింది. ఆమెతో మాట్లాడాలని చాలా సార్లు ప్రయత్నించాను. మూడోమాట పైకి రాకుండానే ఆమె చేయి నానోటి మీద మూతపడేది.

సరే-గదిలోకి వచ్చిన మనిషి ఎవరైనది రేపు ఉదయం తెలుసుకుంటాను. కళ్ళలో కనబడే తృప్తినిబట్టి పోల్చుకుంటాను. ఆమె నాకేసి చూసే చూపుల్ని బట్టి పోల్చుకుంటాను. మరో వంద పద్ధతుల్లో పోల్చుకుంటాను. ఏదీకుదరకపోతే ఆమె

ఎడమ భుజం మీద నేను పళ్ళతో చేసిన గాటు వల్ల తెల్సుకుంటాను. నేను ఎందుకు గాటు పెట్టానో ఆమెకు తెలియదు. ఆ ఉద్విగ్నత ఆమెను తెలుసుకోనివ్వదు.

ఆ రాత్రి నా జీవితంలో మరచి పోలేని మధురమైన రాత్రి. నాలుగు గంటల తర్వాత ఆమె చివరి సారిగా నన్ను కౌగలించుకుని ఎంత త్వరగా లోపలికి వచ్చిందో అంత త్వరగా వెళ్ళి పోయింది.

మర్నాడు ఉదయం పది దాటితే గాని నాకు మెలకువ రాలేదు...మంచం మీంచి లేచి కిటికీ కర్టెన్లు పక్కకి తొలగించాను. మరో వేడిరోజు. ఎడారిలో నే.గడప బోయేరోజు. నేను చాలాసేపు స్నానం చేసి, చక్కగా డ్రెస్ చేసుకున్నాను. ఈ వయసులో కళ్ళతో మాట్లాడి ఒక స్త్రీని గదికి రప్పించుకో గలిగానని ఎంతో తృప్తిగా అనిపించింది. అందులో ఎలాంటి స్త్రీ? ఇంతకీ వచ్చినామె ఎవరో? త్వరలో తెలుస్తుంది.

నేను మెల్లగా మెట్లుదిగి కిందకి వచ్చాను.

"గుడ్ మార్నింగ్-డియర్ ఫెలో! రాత్రి బాగా నిద్రపట్టిందా?" అజీజ్ తను రాసుకుంటున్న టేబుల్ దగ్గర లేచి నిలబడి అన్నాడు.

"అద్భుతం-థాంక్యూ" ఏ మాత్రం అనుమానం పలక్కుండా అన్నాను.

అతను నాదగ్గరగా వచ్చి తన తెల్లని పళ్ళు కనిపించేట్టుగా నవ్వాడు. అతని కళ్ళు కాసేపు నామొహం మీద ఆగి-మెల్లిగా శరీరమంతా వెతుకు తున్నట్టుగా కదిలాయి.

"మీకో శుభవార్త. ఇందాక ఫోన్ వచ్చింది. మీకారుకి ఫ్యాన్ బెల్టు వచ్చిందట అతను కారుకి ఫిక్స్ చేస్తున్నాడు. ఓ గంటలో సిద్ధంగా ఉంటుంది. మీరు కాస్త టిఫిన్ తినగానే మిమ్మల్ని తీసికెళ్ళి అక్కడ దిగ బెడతాను. మీరు అక్కణ్ణుంచి మీ యాత్ర కొన సాగించవచ్చు."

అతనికి నాకృతజ్ఞతలు మరీ మరీ తెలియ చేసాను.

"మీరు వెళ్ళి పోవడం మాకు చాలా బాధ కలిగిస్తోంది. మీరాక మమ్మల్ని ఎంతో ఆనందంలో ముంచింది. నిజంగా ఎంత ఆనందమో!"

డైనింగ్ రూంలో నేనొక్కణ్ణే టిఫిన్ తిన్నాను. సిగరెట్ కాల్చుకో డానికి హాల్లోకి వచ్చాను. అజీజ్ ఇంకా ఏదో రాసుకుంటూనే ఉన్నాడు.

"క్షమించండి కొద్దినిముషాల్లో నాపని పూర్తయి పోతుంది మీ సూట్ కేసు సర్ది కారులో పెట్టమని నౌకరుకి చెప్పాను. మీరు వర్రీ పడాల్సిందేమీ లేదు. ఆడాళ్ళు ఏ క్షణంలోనైనా ఇక్కడికి రావచ్చు."

అతని భార్య ముందుగా అక్కడికి వచ్చింది. ఆమె ఎంతో అద్భుతంగా తయారై సైలు దేశపు రాణిలా వచ్చింది. ఆమె రాగానే నేను గమనించిన విషయం-ఆమె మెడచుట్టూ ఆకుపచ్చరంగు పెద్దరుమాలు కట్టుకుంది. అందువల్ల మెడచుట్టూ ఉన్నశరీరం ఏమాత్రం కనబడ్డం లేదు. ఆమె భర్త దగ్గరకి వెళ్ళి "గుడ్‌మార్నింగ్ డార్లింగ్" అని అతని బుగ్గ మీద ముద్దు పెట్టుకుంది.

ఎంత తెలివైనజాణ-అనుకున్నాను.

నాఎదురుగా కుర్చీలో కూర్చుని "గుడ్ మార్నింగ్ మిస్టర్ కార్నిలయస్-రాత్రి బాగా గడిచిందా? మీకు ఇక్కడ సౌఖ్యంగా గడిచిందను కుంటాను." అంది.

ఆమె కళ్ళల్లో కనిపించిన ఆనందం మరే ఆడదానిలోను నేను ఇంత వరకు చూడలేదు. ఆమొహంలో ఎంత ఆనందమో.......

"రాత్రి చాలా బాగా గడిచింది. థాంక్యూ!" అన్నాను అర్థవంతంగా.

ఆమె నవ్వి సిగరెట్ అంటించింది. నేను అజీజ్ కేసి చూశాను. అతను బిజీగా ఏదో రాసుకుంటున్నాడు.

నాచేత మోసగింప బడ్డమరో ప్రాణి తన వెనకాల జరిగిన తతంగం అతడికి తెలియదు....పాపం!

"అందరికి గుడ్ మార్నింగ్...' గాలి దుమారంలా హాల్లోకి వస్తూ అంది అతని కూతురు!

గుడ్ మార్నింగ్ డాడీ-గుడ్ మార్నింగ్ మమ్మీ." అని ఇద్దరికీ చెరో ముద్దు ఇచ్చింది,

"గుడ్ మార్నింగ్ మిస్టర్ కార్నిలయస్"

ఆమె మంచి బట్టలు వేసుకుని మెడ చుట్టు రుమాలు కట్టుకుంది.

"రాత్రి బాగా గడిచిందా?" అని అడుగుతూ నేను కూర్చున్న కుర్చీ చేతి మీద కూర్చుంది. ఆమె శరీరం నాచేతికి తగులుతోంది. నేను వెనక్కి ఒరిగి ఆమె కేసి చూశాను. ఆమె కన్ను కొట్టింది. నిజంగా కన్ను కొట్టింది. ఆమె మొహం తేజస్సుతో, ఆనందంతో వెలిగిపోతోంది. ఆమె కళ్ళల్లో మెరుపు చూస్తే క్రితం రాత్రి గదిలోకి వచ్చిన మనిషి ఈమే ననిపిస్తోంది.

నాకు తికమకగా ఉంది. ఇద్దరిలో ఒకరికీ భుజంమీద పంటిగాటు ఉంది. కాని ఇద్దరూ మెడచుట్టూ రుమాళ్ళు కట్టుకున్నారు. ఇది యాదృచ్ఛికంగా జరిగిందా? లేక ఇద్దరూ కలిసి కుట్ర పన్నారా? ఇద్దరూ కల్సి నిజం తెల్సుకోకుండా నన్ను కట్టడి చేస్తున్నారేమో ననిపించింది. అయినా అంత అవసరం ఏముంది? ఇద్దరూ లాటరీ వేసుకుని ఒకరు నన్నుగెల్చుకున్నారా? లేక నాలాంటి విజిటర్స్ని ఒకరొకసారి-మరొకరింకొకసారి.......

నేను మళ్ళీ ఓసారి ఇక్కడికి రావాలి. అప్పుడు ఏం జరుగుతుందో చూడాలి. జెరుసలం నుంచి ఒకటి రెండు రోజుల్లో ఇక్కడికి వస్తేసరి! అసలు నన్ను అజీజ్ మళ్ళీ రమ్మని ఆహ్వానించేటట్టు చేసుకుంటే సరి!

"మీరు రెడీయేనా మిస్టర్ కార్నిలయస్." తన టేబుల్ దగ్గర్నుంచి లేస్తూ అజీజ్ అడిగాడు.

"ఆ-నేను రెడీ" అని చెప్పాను.

ఆడాళ్ళిద్దరూ నవ్వు ముఖాల్తో ముందుగా బైటికి నడిచి రోల్స్‌రాయిస్ దగ్గర నిలబడి ఉన్నారు. నేను వాళ్ళ చేతుల్ని ముద్దుపెట్టుకుని కొన్ని లక్షల థాంక్స్ చెప్పాను.

అప్పుడు ముందు సీటులో అజీజ్ పక్కనే కూర్చున్నాను. అంతే కారు వెళ్ళిపోయింది. తల్లి కూతూరు చేతులు ఎత్తి వీడ్కోలు చెప్పారు. బదులుగా నేను చేతులు ఆడించాను కారు తోటదాటి ఎడారిలోకి ప్రవేశించింది.

ప్రయాణిస్తూ మేం ఇద్దరం అవి ఇవి మాట్లాడుకున్నాం. నేను ఎంతో వినయంగా, మన్ననతో మాట్లాడు తున్నాను. నన్ను మళ్ళీ వాళ్ళింటికి ఆహ్వానింప చేసుకోవాలని నా కోరిక. ఒక వేళ అతను తనంతటతాను అడగకపోతే-నేనే అడగాలి ఆ విషయం చివర్న అడుగుతాను.

గుడ్ బై మైడియర్ ఫ్రెండ్. తిరుగు ప్రయాణంలో మీ ఇంటికి వచ్చి మీతో కాసేపు ఆనందంగా గడిపే అవకాశం నాకు ఉంటుందా? అనడుగుతాను,

అతను "అలాగే" అంటాడు.

"మా అమ్మాయి చాలా అందంగా ఉంటుందని చెప్పడంలో అతిశయోక్తి లేదు కదూ!" అజీజ్ అడిగాడు.

"మీరు మరోలా అనుకోనంటే-మీ అమ్మాయిది మగాడికి పిచ్చెక్కించే అందం. మిమ్మల్ని అభినందిస్తున్నాను అంత మాత్రం చేత మీ భార్య తక్కువని కాదు. వాళ్ళిద్దర్నీ చూసే సరికి నాకాళ్ళు పైకి తేలిపోయాయంటే నమ్మండి."

"ఆ విషయం నేను గ్రహించాను. వాళ్ళిద్దరూ అల్లరి ఆడాళ్ళు. మిగిలిన మగాళ్ళతో సరదాగా ఉండి, వారిని ఆకర్షించాలని అనుకుంటారు. నాకు అందులో తప్పేమీ కనబడదు."

"అవును తప్పేమీ లేదు."

"సరదాగా, హాయిగా ఉంటారు."

"అవును-అలాగే ఉండాలి."

అరగంటలో మేం ఇస్మాలియా-జెరుసలెం రోడ్డుకి చేరుకున్నాం. అజీజ్ తన





కారుని నల్లటి తారురోడ్డు మీదకి తిప్పాడు ఫిల్లింగ్ స్టేషన్ వైపు డెబ్బై మైళ్ళ స్పీడులో కారు దూసుకు పోతోంది. మేం మరి కొద్ది నిముషాల్లో అక్కడికి చేరుకుంటాం అందువల్ల మెల్లిగా మళ్ళీ రావాలనే విషయానికి దగ్గరగా రావాలని నిర్ణయించు కున్నాను.

"మీ ఆతిథ్యాన్ని, మీ ఇంటిని మరిచి పోలేక పోతున్నాను. నిజంగా అద్భుతం! అన్నాను.

"థాంక్స్"

"మీరు ముగ్గురే ఉంటారు కాబట్టి-అప్పుడప్పుడు మీరంత ఒంటరితనం ఫీలవు తారనుకుంటాను."

"ఎక్కడైనా అది తప్పదు, ఎడారి అయినా-సిటీ అయినా అంతే! కాని మాకు విజిటర్స్ ఎక్కువగానే వస్తుంటారు. మీరు వచ్చినట్టుగానే ఎవరో ఒకరు వస్తుంటారు మీరు మాతో గడపడం మాకు ఎంతో ఆనందకరమైన విషయం."

"నేను ఎప్పటికీ మర్చిపోలేను. ఈ రోజుల్లో అలాంటి ఆతిధ్యం ఇచ్చే వారెవరు?"

నన్ను మళ్ళీ రమ్మని చెప్తాడని ఆశించాను. కాని అలాంటిదేమీ జరగలేదు.

మా ఇద్దరి మధ్య ఓ రకమైన నిశ్శబ్దం. నెలకొంది. ఇబ్బందికరమైన నిశ్శబ్దం. దాన్ని పూడ్చాలని "మీలాంటి తండ్రిని నేనెక్కడా చూళ్ళేదు." అన్నాను.

"నాలాంటి తండ్రినా?"

"అవును. ఇంతదూరంలో ఇల్లుకట్టి కూతుర్ని అతి భద్రంగా దాచుకుంటు న్నారు. ఇది చాలా చిత్రమైన విషయం."

అతను చిర్నవ్వు నవ్వి ఊరుకున్నాడు. అతని కళ్ళు రోడ్డుమీదే ఉన్నాయి. ఏమీ మాట్లాడ లేదు.

పెట్రోలు బంక్ ఇంకా ఓ మైలుదూరంలో ఉంది. అప్పటికే ఎండ ముదురు తోంది. కారులోపల వేడిగా ఉంది.

"మీలాంటి తండ్రులు చాలా అరుదు." నేను కొనసాగించాను.

అతను మళ్ళీ నవ్వాడు. ఈసారి అదోరకంగా నవ్వాడు.

ఈమీ పొగడ్తలకి నేను అర్హుణ్ని కాదు. మీతో నిజం చెప్పాలంటే అందగత్తె అయిన కూతురొక్కత్తె కారణం కాదు—నేనీ ఎడారి ప్రాంతంలో నివసించడానికి."

"ఆ విషయం నాకు తెలుసు."

"మీకు తెలుసా?"

"అవును మీరు చెప్పారు. మీకు ఎడారి అంటే ఇష్టమని - నావికుడికి సము ద్రంతో ఉన్న అనుబంధం లాంటిది మీకు ఎడారితో ఉందని."

"అదీ నిజమే-కాని మరో కారణం—మూడోకారణం ఉంది.

"అల్లాగా! ఏమిటది?"

అతను జవాబు చెప్పలేదు, సీట్లో వెనక్కి ఒరిగి చేతులు చక్రం మీదుం రోడ్ కేసి చూస్తున్నాడు.

"క్షమించండి-నేను ఆ ప్రశ్న అడక్కుండా ఉండాల్సింది. అయినా నా కనవసరం."

"వద్దు - అలా అనకండి — క్షమాపణ కోరాల్సిన అవసరం లేదు."

నేను కిటికీలోంచి ఎడారి వైపు చూస్తున్నాను." నిన్నటికన్నా ఎక్కువ వేడిగా ఉన్నట్టుంది. ఇప్పుడే 100 డిగ్రీలు ఉంటుందనుకుంటాను."

"అవును."

అతను తన సీట్లో కొద్దిగా కదలి "మీకు ఆ ఇంటి గురించి పూర్తి నిజం ఎందుకు చెప్పకూడదు-అనిపిస్తోంది. మీరు ఈ విషయం ఎక్కడా చెప్పరని నమ్మకముంది."

మేం పెట్రోలు పంపుకి దగ్గరౌతున్నాం. తాను చెప్పేందుకు టైం తీసుకోవా లన్నట్టుగా అతను కారు స్పీడు తగ్గించాడు.

అరబ్బులిద్దరూ నా కారు పక్కనే నిలబడి మాకేసి చూస్తున్నారు.

"మీరు చూసిన అమ్మాయి ఒక్కతే కాదు నా కూతురు."

"అల్లాగా - నాకు ఇంకో కూతురుంది. దయనాకన్నా అయిదేళ్ళు పెద్దది."

"ఆమెకూడా అంత అందంగానూ ఉండి ఉంటుంది. అనుమానం లేదు. ఆమె ఎక్కడుంటుంది? బీరూట్ లోనా?"

"కాదు-ఆమె ఇంట్లోనే ఉంటుంది."

"ఏ ఇంట్లో? మనం ఇంత క్రితం వదిలేసిన ఇంట్లోనా?"

"అవును."

"కాని నేను చూళ్ళేదు "

"అవును-మీరు చూసి ఉండరు."

"అదే ఎందుచేత ?"

"ఆమెకు......ఆమెకు కుష్టువ్యాధి ఉంది."

నాగుండె కడుపులోకి దిగిపోయింది.

"అవును. అదెంత భయంకరమైందో నాకు తెలుసు. అందులోను ఆమె కున్నది మరీ భయంకరమైన రకం. అది మందులకి లొంగదు-అది నయమవడం కల్ల. అందుచేత ఇంటికి విజిటర్ ఎవరేనా వస్తే ఆమె మూడో అంతస్థులో తన గదిలో ఉండి పోతుంది."

కారు పెట్రోలు పంపు దగ్గరకి చేరుకుంది. అజీజ్ నా ముఖ కవళికలు చూసి "మైడియర్ ఫెలో-మీరేం కంగారు పడకండి. నిదానంగా ఉండండి. మిస్టర్ కార్నిలయస్ నిదానంగా ఉండండి. మీరు భయపడాల్సిందేమీ లేదు. అదేమీ అంటురోగం కాదు.

జాగా దగ్గర శారీరక సంబంధం ఉంటేగాని ఆ జబ్బు అంటుకోదు."

నేను మెల్లగా కారు దిగాను.

రోగిష్టి మొహంతో ఉన్న అరబ్ "ఫ్యాన్ బెల్టు బిగించాను. అంతా రెడీ." అన్నాడు నన్ను చూస్తూ.

నేను జేబులో చెయ్యి పెట్టి సిగరెట్ పెట్టె తీసుకున్నాను. నా పరిస్థితి ఎలా ఉందంటే వణుకుకి చేతిలో సిగరెట్ పెట్టె జారి కింద పడిపోయింది. వంగి సిగరెట్ పెట్టె తీసుకుని సిగరెట్ నోట్లో పెట్టుకుని అంటించుకున్నాను. నేను తల ఎత్తి చూసేసరికి రోల్స్‌రాయిస్ కారు అరమైలు దూరంలో ఉంది.

అతి వేగంగా కారు వెళ్ళిపోతోంది.

నానృషిః కురుతే
కావ్యం

కవిని నేను కావాలనుకుని
మూడ్ నాకు రావాలనుకుని
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible] మద్యం
కోరాలని మాటల జిలిబిలి
కోరా నాక భామను కౌగిలి
వ్యసనాలకు బానిస నైతిని
రచనలకే స్వస్తి పలికితిని
కవులు ఎవరు కావాలన్నా
నానృషిః కురుతే కావ్యం
అన్న సూక్తి స్ఫురణకు కావ్యం —వసుంధర.

Edited & Published by V. Leelavathy Raghavaiah at 1-8-519/11, Chikkadapalli, Hyd-20, & Printed by P. Ramakrishna at Raghava Printers 1-8-4/1/1, Chikkadapalli, Hyderabad-20.